మీకొరకు మీరు ఒక ఉపకారము చేయండి...

# క్షమించండి

క్షమించుట ద్వారా
మీ జీవితమునెలా
స్వాధీనపరచుకోవాలో
నేర్చుకోండి.



జాయిస్ మేయర్

# 1 న్యూయార్క్ టైమ్స్ వారి ఉత్తమ రచయిత్రి

మీకొరకు మీరు ఒక

# **ఉపకారము** చేయండి...

# **క్షమించండి**

# మీకొరకు మీరు ఒక **ఉపకారము** చేయండి... **క్షమించండి**

క్షమించుట ద్వారా
మీ జీవితమునెలా స్వాధీనపరచుకోవాలో
నేర్చుకోండి

## జాయిస్ మేయర్

JOYCE MEYER MINISTRIES®

Nanakramguda, Hyderabad - 500 008

Copyright © 2013 by Joyce Meyer Ministries

All rights reserved. In accordance with the US Copyright Act of 1976, the scanning, uploading, and electronic sharing of any part of this book without the permission of the publisher is unlawful piracy and theft of the author's intellectual property. If you would like to use material from the book (other than for review purposes), prior written permission must be obtained by contacting the publisher at permissions@hbgusa.com. Thank you for your support of the author's rights.

Unless otherwise indicated, Scriptures are taken from the Amplified® Bible. Copyright © 1954, 1962, 1965, 1987 by The Lockman Foundation. Used by permission.

Scriptures noted NKJV are taken from the NEW KING JAMES VERSION. Copyright © 1979, 1980, 1982, Thomas Nelson, Inc., Publishes.

All rights reserved. No part of this publication may be reproduced, distributed, or transmitted in any form or by any means, or stored in a database or retrieval system, without the prior written permission of Joyce Meyer Ministries - Asia.

Joyce Meyer Ministries - Asia
Nanakramguda, Hyderabad - 500 008
Phone: +91-40-2300 6777
Website: www.jmmindia.org

Do Yourself a favor...Forgive - *Telugu*

*Printed at:*
Caxton Offset Pvt. Ltd.
Hyderabad-500 004

# విషయసూచిక


| | |
|---|---|
| *పరిచయం* | vii |
| 1. అది మంచిది కాదు! | 1 |
| 2. కోపము యొక్క ఉద్రేకము | 9 |
| 3. కోపము యొక్క వేరులు | 17 |
| 4. అసూయ యొక్క వేరులు | 29 |
| 5. కోపము దాచుట | 41 |
| 6. మీరు దేని మీద కోపమును కలిగియున్నారు? | 51 |
| 7. నాకు సహాయం చేయుము: నేను కోపముగా ఉన్నాను | 73 |
| 8. సహాయం చేయండి: ఒక కోపిష్టితో నేను సంబంధం కలిగియున్నాను | 81 |
| 9. ఎందుకు క్షమించాలి? | 91 |
| 10. నేను క్షమించాలనుకుంటున్నాను, కానీ ఎలా క్షమించాలో నాకు తెలియదు | 105 |
| 11. నిగూఢమైన క్షమించలేనితనమును కనుగొనుట | 123 |
| 12. ఐక్యతలోని ఆశీర్వాదము మరియు శక్తి | 131 |
| 13. ఓ దేవా, నన్ను కనికరించుము | 143 |
| 14. మీ భారమును తేలికపరచుకొనుము | 155 |
| 15. దేవుని బహుమానము | 167 |

# పరిచయం

యేసు మన పాపములు క్షమించబడుటకు మరియు ఆయన ద్వారా దేవునితో మన సన్నిహిత సంబంధమును తిరిగిపెంపొందించుకొనుటకు ఈ లోకమునకు వచ్చియున్నాడు. క్షమాపణయే ఆయన ఉచిత బహుమానము. అందమైనది మరియు పోల్చలేనిది. దేవుడు మనకు దేనినైతే ఉచితంగా ఇచ్చాడో మనము కూడా దానినే ఇతరులకు ఉచితముగా ఇవ్వాలని కోరుకుంటున్నాడు. మనము దేవుని క్షమాపణను పొందియున్నాము కాబట్టి మనకు ఏవిధంగానైనా హాని చేసిన వారిని లేక మనయెడల పాపము చేసిన వారిని మనము క్షమించబద్ధులమై యున్నాము.

మనము ఇతరులను క్షమించనియెడల మనము దౌర్భాగ్యులమవుతాము మరియు మన మనస్సు ద్వేషము, పగ అపకారబుద్ధి అనే చేదుతో విషభరితమైపోతుంది. మనలను గాయపరచిన వారిని క్షమించుట ద్వారా మనకు మనమే ఉపకారము చేసుకుంటున్నామని నేను నేర్చుకున్నాను మరియు ఆ జ్ఞానము ద్వారా నేను ఇతరులను త్వరగా మరియు పూర్తిగా క్షమించుటకు నాకు సులభమైంది. నేను నా జీవితములో ఈ సూత్రమును త్వరగా నేర్చుకున్నాను కాబట్టి నా జీవితములోని క్షమించకపోవుట ద్వారా ప్రశస్తమైన సమయమును వ్యర్థం చేసుకోలేదు కానీ ఒకటి మాత్రం నేను చేయలేకపోయాను. నేను ఈ పుస్తకములో మీతో పంచుకోవాలని ఆశించిన దానిని నేర్చుకొనుటకు నాకు దశాబ్దాలు పట్టింది.

దురదృష్టవశాత్తు, మన జీవితములో ఎన్నడూ గాయపరచబడకుండుట, బాధపరచబడకుండుట మరియు మనస్తాపం చెందకుండుటయనే అనుభవాలగుండా వెళ్లము. మన అనుభవాలు మనకు జీవితమనేది అన్యాయముతో నిండియున్నదని మనకు నేర్పిస్తాయి. ఏదియేమైనప్పటికీ, మనము దేవుడు న్యాయవాదియని నమ్ముచు మన జీవితములలో న్యాయమును జరిగించునట్లు ఆయనను మనము అనుమతించుట ద్వారా ఈ గాయముల బాధనుండి మనము విడుదల పొందగలము.

క్షమించలేనితనము యొక్క వేరులు చాలా భయంకరమైనవి. అవి ఉపరితలములోనుండి క్రిందికి వేరుతన్ని మనలను లోతుగా ఆక్రమిస్తాయి. అవి కపటమైనవి ఎందుకనగా మనము

తప్పు చేశాము గనుక ఎవరైనా ఒకరు శిక్షించబడాలి మరియు అవి ఉన్నంతవరకు మనము సంతోషముగా ఉండలేము మరియు ఉండనివ్వవు. మనము పొందవలసిన బాధను మనము తిరిగి చెల్లించవలెను కానీ దేవుడు మాత్రమే మనకు తిరిగి చెల్లించగలడు మరియు మీరు ఆయనయందు నమ్మికయుంచిన యెడల ఆయన చేయగలడు మరియు మనకు ఆయన చెప్పినట్లుగా మనము మన శత్రువులను ప్రేమించాలి.

ఈ పుస్తకమును చదివేవారంతా ఖచ్చితంగా వారి హృదయములో కోపమును పొందుకుంటారు. ఎవరో ఒకరు వారిని గాయపరిచారు లేక జీవితం వారిని నిరుత్సాహ పరిచింది. వారి హృదయములు దేవుని కొరకు తెరువబడవలెనని మరియు ఎటువంటి చేదు, క్షమాపణలేనితనము మరియు గాయపరచబడుటయనే విషయములనుండి త్వరగా విడిపించబడవలెననే అవసరతను వారు గుర్తిస్తారనేది నా ప్రార్థనయైయున్నది.

మనము గాయపరచబడుటకు మరియు కోపగించుటకు మనకు అనేక అవకాశములు ప్రతివారము ఎదురవుతాయని నేను నమ్ముతాను, కానీ దేవుని చిత్తమును గూర్చిన సరియైన జ్ఞానముద్వారా దేవుడు మనకిచ్చిన జీవితములో కోపమును అధిగమించి ఆనందించుటకు సహాయపడుతుంది. మిమ్ములను గాయపరచిన ఒక వ్యక్తిమీద కోపమును కలిగియుండుట అనునది విషమును తీసుకుంటూ మీ శత్రువు మరణిస్తారని ఆశించుటయే. మన క్షమించలేనితనము ఇతరులకంటే మనలను ఎక్కువగా గాయపరుస్తుంది. దేవుడు మనలను ఏదైనా చేయమని చెప్తే అది మనకు మేలుకలిగించేదే కాబట్టి మనము ఆయనయందు విశ్వాసముంచవలెను మరియు ఉచితంగా క్షమించుట నేర్చుకొనవలెను.

మీరు ఈ పుస్తకమును చదువుతుండగా మీరు ఆరోగ్యకరమైన విధముగా మీ కోపమును నిగ్రహించుకొనినయెడల మరియు మీరు ఒక వ్యక్తిని క్షమించినయెడల దానివలన మీకు మీరే సహాయపడుతున్నారని అర్థము.

మీకొరకు మీరు ఒక

**ఉపకారము** చేయండి...

# క్షమించండి

అధ్యాయము

# 1

# అది మంచిది కాదు!

48 సంవత్సరముల వయస్సుగల సూసన్న అనబడే స్త్రీ టెక్సాస్ పట్టణములోని ఒక మారుమూల వ్యవసాయకుటుంబములో పెరిగింది. ఆమె తల్లిదండ్రులు ఆరుగురు సంతానమును కలిగియుండి, చాలా తక్కువ ఆదాయముతో ఉన్న నిరుపేదలు.

సూసన్న అందరిలో ఆఖరిసంతానం, ఆమె మేని ఛాయ, అందమైన ముఖము మరియు అసాధారణ ప్రతిభ ఆమెను చిన్నతనములో పైస్థాయికి ఎదుగునట్లు చేసింది. ఆమె తన హైస్కూల్ విద్యను అభ్యసించిన, ఆమె ఉత్తమమైన సేల్స్ చేయువారిలో ఒకరిగా చేరాలనుకుని, తరువాత వస్త్రములు తయారుచేయు ఒక చిన్న సామాన్య కంపెనీలో పనిచేసింది. కాలక్రమేణా, స్త్రీల వస్త్రములను తయారీ చేసే తన స్వంత వ్యాపారమును ప్రారంభించింది. ఆమె తన వ్యాపారమును ప్రేమించింది మరియు అది ఆమెకు గొప్ప దానిని సాధించాననే తృప్తి మరియు విలువను అందించింది, మరియు ఆమె దానికి తనను తాను హృదయపూర్తిగా సమర్పించుకున్నది. ఆమె తాను కన్న కలల వరుని కలిసింది మరియు అతనిని వివాహమాడగా, వారికి ఇద్దరు పిల్లలు కలిగిరి. సంవత్సరములు గతించుచుండగా తన వ్యాపారముకూడా అభివృద్ధిచెందుతూ వచ్చింది మరియు 40 సంవత్సరాల వయస్సులో ఆమె మరియు ఆమె భర్త కలిసి మల్టిమిలియన్ డాలర్ కంపెనీని నడపడం ప్రారంభించారు.

సూసన్న మరియు ఆమె భర్త ఆ సౌభాగ్యమునంతా–అనగా అందమైన భవనం, కార్లు, పడవలు మరియు వేసవికాలవిడిది అంతయు అనుభవించారు. వారు తమ సెలవు దినములలో ప్రపంచమంతా తిరిగివచ్చేవారు. వారిద్దరి కుమార్తెలు సమాజములో పేరుగాంచిన ఉత్తమమైన పాఠశాలలో విద్యనభ్యసించేవారు. వారు పెరిగి పెద్దవారై

విజయవంతమైన వృత్తులను చేపట్టి వారి స్వంత కుటుంబాలను కట్టుకున్నారు. జీవితము ఆశించినంత ఉత్తమముగాలేదు. ఆ దంపతులు ఒక బాధ్యత ప్రకారము అప్పుడప్పుడు చర్చికి హాజరవుతున్నప్పటికీ, దేవునితో వారి సంబంధము వ్యక్తిగతముగా లేదు. అంతేకాక వారు నిర్ణయములు తీసుకునేటప్పుడు కూడా యథార్థముగా దేవుని చిత్తమును వేదికేవారు కాదు. వారు కుటుంబ సంబంధాలు కూడా లోతుగా, నిజాయితీగా మరియు సన్నిహితముగా ఉండక నామమాత్రంగా ఉండేవి.

ఒకరోజు హఠాత్తుగా సూసన్న ఎటువంటి హెచ్చరిక లేకుండా తన భర్త వేరొక స్త్రీతో అక్రమ సంబంధమును కలిగియున్నట్లుగా తెలుసుకున్నది మరియు అది మొదటిసారి మాత్రమే కాదు. ఆమె ఆ సంఘటనను విని అవాక్కయింది మరియు మానసికంగా గాయపడింది. ఆయన కేవలం అపనమ్మకముగా ఉండుట మాత్రమే కాక తరువాత అతడు కంపెనీని అప్పులతో నింపినట్లు మరియు ఎంతో విలువ గల ధనమును లెక్కలు లేకుండా వాడినట్లు ఆమె తెలుసుకున్నది. ఆమె ప్రారంభించిన వ్యాపారములోని ధనమును తీసుకొని తన ప్రియురాండ్రకు ఖర్చుపెడుతూ రహస్య జీవితాన్ని జీవిస్తూ ఉండేవాడు.

వారి వైవాహిక జీవితము త్వరగా తెగిపోయింది, మరియు సూసన్న అప్పులలో కూరుకుపోయిన తన వ్యాపారముతో పాటు అతనిని వదిలిపెట్టి కృంగిపోయిన స్థితిలోకి ప్రవేశించింది. ఆర్థిక పరిస్థితి అణగారిపోయి అమ్మకము పడిపోయింది. దీని ఫలితంగా సూసన్న వ్యాపారము దిగజారిపోయింది. ఆమె మాజీ భర్తయెడల ఆమె కలిగియున్న చేదు అనుభవముతో ఆమె ఎవరినైతే నిందిస్తున్నదో అది దినదినము అధికమవసాగింది.

పరిస్థితులను అవగాహన చేసుకొనుటకు మరియు ఆదరణకొరకు తన పిల్లలవైపు తిరిగింది, కానీ ఆమె అనేక సంవత్సరములు వ్యాపారములో తన సమయమును గడుపుతూ వారిని నిర్లక్ష్యం చేయుటను బట్టి వారు ఆమెను తృణీకరించారు. వారి తండ్రి ఇలా మారుటకు కారణం, వారి తల్లి ఈలోకంలో తన వ్యాపారముపై తప్ప మరి ఎక్కడా దృష్టి పెట్టక పోవుటయేనని వారు భావించారు. వారు తమతమ స్వంతజీవితాలను జీవించుటలో నిమగ్నమై వారి తల్లి యొక్క అవసరలతలను మరియు సమస్యలను గురించి పట్టించుకోలేదు ఎందుకంటే ఆమె వారికి అవసరమైనప్పుడు వారిని పట్టించుకోకపోవడమే అందుకు కారణము. సూసన్నకు సహకారం అవసరమైయుంది, కాని ఎవ్వరూ లేక పోయెను.

ఆమె తన సోదరి దగ్గరకు వెళ్ళినది, కానీ మీరు నమ్మినా నమ్మకపోయిన సూసన్న వేదనను చూసి ఆమె సంతోషపడింది. తాను విజయం సాధించిన సంవత్సరములు మరియు సమస్యలేకుండా జీవించిన జీవితము ఆమె స్వార్థంగా మరియు లెక్కలేనితనముగా మార్చిందని తలంచింది. వారిమధ్య పెరిగిన ఎడబాటు ఎంతో పెద్దది మరియు ఎనిమిది సంవత్సరాలతరువాత కూడా వారి మధ్య ఇప్పటికీ మాటలు లేవు.

ఆమె పిల్లలు మర్యాదగా ఉన్నప్పటికీ, ఆమెను అప్పుడప్పుడు కూడా పిలిచేవారు కాదు లేక ఒక్కసారి కూడా ఆమెను రమ్మని ఆహ్వానించేవారు కాదు. సూసన్నలోని చేదు క్రమముగా పెరుగుతూ ఆమె అసంతోషమునకు ప్రతి ఒక్కరినీ నిందించుట మొదలుపెట్టింది. కనీసం ఒక్కసారికూడా తాను చేసిన పొరపాటులు తన సమస్యలకు కారణమని గుర్తించలేదు మరియు ఆమె ఒక్కసారి కూడా క్షమించలేదు మరియు క్షమించమని ఇతరులను అడుగలేదు.

ఆమె తన మాజీ భర్త మీద చాలా కోపంగా ఉంది. (తన వైవాహిక జీవితము మరియు తన వ్యాపారములు తన కళ్ళముందే పడిపోవడం తట్టుకోలేక తన మీద తనకే కోపంగా ఉంది). తన పిల్లలు తనకు ఏమాత్రం సహాయపడనందుకు వారిమీద కూడా కోపంగా ఉంది మరియు తన జీవితం చాలా నిరాశాజనకంగా మారినందుకు దేవునిమీద కూడా కోపంగా ఉండేది.

## ఎవరు కోపంగా ఉండరు?

ఈ పరిస్థితిలో అనేకమంది ప్రజలు కోపంగా ఉంటారు, కానీ వారు దేవుని ప్రేమను అర్థం చేసుకొనియున్నట్లయితే మరియు ఇటువంటి బాధలలోనుండి బయటపడునట్లు దేవుడు ఇప్పటికే మార్గమును సిద్ధం చేసియున్నాడని తెలుసుకొనినట్లయితే వారు కోపమును కలిగియుండేవారు కాదు. అనేక జీవితాలు ఈ కోపము మరియు క్షమించలేనితనముతోనే నాశనమైపోవుట చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వారిలో కొంతమంది ఎటువంటి మంచిని చూడలేరు, కానీ వారిలో అనేకమంది క్రైస్తవులైయుండి కూడా ఎటువంటి ఉత్తమమును చూడలేకపోతున్నారు మరియు వారు సరియైన నిర్ణయాలను తీసుకొనుటలో కూడా అననుకూలంగా ఉంటున్నారు. వారు సరియైన విధానములలో నడుచుకొనునట్లు ముందుకు సాగుట కాక తమ భావనలమీద ఆధారపడి జీవిస్తున్నారు. వ్యతిరేకమైన ఉద్రేకములలో తమను తాము బంధించుకొని సంపూర్ణమైన జీవితమును జీవించక ఆ కుంటి జీవితమునే జీవిస్తూ ఉంటారు.

అవును, అనేకమంది ప్రజలు కోపంగా ఉండవచ్చు, కానీ ఒక ఉత్తమమైన మార్గము కలదు: వారు క్షమించుట ద్వారా తమకుతామే ఒక ఉపకారము చేసుకొనగలరు. వారు తమ నిరుత్సాహములను దేవుని సన్నిధిలో విదిలించివేసి దేవునిలో తిరిగి అనుసంధానము చేసుకొనవలెను. వారు గతమును కాక భవిష్యత్తువైపు చూడగలరు. వారు తమ పొరపాటులనుండి నేర్చుకొని వాటిని తిరిగి చేయకుండా ఉండుటకు ప్రయత్నించవలెను.

మనలో అనేకమంది సూసన్న ప్రస్తుతమున్న పరిస్థితిలో ఉండకపోయినప్పటికీ, మనము ఖచ్చితముగా కోపంగా ఉండము అని చెప్పుటకు అనేక పరిస్థితులను మనము ఎదుర్కొంటాము, ఉదాహరణకు...ప్రక్కింటి వారి కుక్క, ప్రభుత్వ సుంకములు, ఆశించినంతగా

జీతము పెరగకపోవుట, ట్రాఫిక్, బాత్‌రూం నేలమీద విడిచిపెట్టిన డ్రాయరు లేక సాక్సులు లేక మీరు మీ చిన్నారులపట్ల చేసిన మేలును వారు గుర్తించకపోవుట మొదలగునవి. కొంతమంది మనకు అన్యాయము చేసి దానికి క్షమాపణ అడుగకపోవుట, ఎన్నడూ ప్రేమను చూపని తల్లిదండ్రులు, తమ తోబుట్టువులను మాత్రమే ప్రేమించుట, తప్పుడు నేరారోపణలు, మరియు ఇలా చెప్పుకుంటూ పోతే ముగింపులేకుండా కోపమును కలిగించే పరిస్థితులమీదే ఉండిపోకుండా వాటిని క్షమించి ముందుకు వెళ్ళాలి.

మన సాధారణ ప్రక్రియ ఏదనగా మనస్తాపం, పగ, చేదు, కోపము మరియు క్షమించలేనితనము.

మనము ఈ వ్యతిరేక భావనలను పెంచుతూ ఎవరిని మనము బాధపరచుచున్నాము? తప్పుచేసినవారినా? మనము కొన్నిసార్లు కోపముతో ఇతరులను మన జీవితంలో నుండి దూరంగా ఉంచినట్లయితే అది ప్రజలను బాధపెడుతుంది గానీ కొన్నిసార్లు మనము ఎందుకు వారిమీద కోపముగా ఉన్నామనే విషయము వారికి తెలియదు లేక దానిని వారు లెక్కకూడా చేయరు! మనము మన బాధలను మరలా మరలా నెమరువేసుకుంటూ మన మనస్తాపం చుట్టూనే మన మనస్సు తిరుగుతూ ఉంటుంది. నీకు కోపం కలిగించిన వ్యక్తికి తాను ఏం చేశాడనే విషయం తెలియజేయడానికి నిన్ను నీవు ఎంతగానో మనస్తాపం కలిగించుకుంటూ ఎంత సమయం వృధాచేశావు? మనం దీనిని చేయుటకు మనల్ని మనము అనుమతించినప్పుడు మనల్ని గాయపరచిన వారిని కాక మనలను మనమే అధికంగా గాయపరచుకుంటున్నాము.

వైద్యపరమైన అధ్యయనాల్లో తేలిందేమనగా, కోపమనునది అల్సరు వ్యాధినుండి మరే ఇతర చెడు వైఖరికైనా దారితీయవచ్చు. తక్కువలో తక్కువగా ఆలోచించినా దీనివలన ప్రశస్తమైన సమయం వృధాకి దారితీస్తుంది. మనము కోపములో గడిపే ప్రతి ఘడియ మనకు మరలా తిరిగిరాదు. సూసన్న మరియు ఆమె కుటుంబ పరిస్థితిని గమనించినట్లయితే వారు సంవత్సరాల తరబడి సమయాన్ని వృధాచేశారు. వారి మధ్యలోవున్న కోపము వలన వారు సహవాసమును కోల్పోయిన సమయాలను గురించి ఆలోచించండి. జీవితము ఊహించలేనిది. మనము ప్రేమించేవారితో గడపాల్సిన సమయమును ఎంత వ్యర్థము చేశామనే విషయము మనకు తెలియదు. కోపము వలన మనము జ్ఞాపకాలుగా మిగుల్చుకోవలసిన సంబంధాలను వృధాపరచుట ఎంత సిగ్గుకరము? నా జీవితంలోని పసిప్రాయంలో నేను అనుభవించిన అన్యాయమునుబట్టి అనేక సంవత్సరములు కోపములో మరియు చేదులో జీవిస్తూ అనేక సంవత్సరాలు వృధా చేశాను. నా వైఖరి అనేక వ్యతిరేకమైన విధాలుగా నన్ను ప్రభావితం చేసింది, మరియు అది నా కుటుంబం మీద పొర్లిపారింది. మనలో ఏదైతో ఉన్నదో అది బయటికివస్తుందిగనుక కోపంతో నిండిన ప్రజలు ఆ కోపమును ఇతరుల మీద చూపిస్తూ ఉంటారు. మనలో నిగూఢమైయున్న కోపము ఎవ్వరికీ తెలియదని

మనం అనుకోవచ్చు గానీ తుదకు దానిని వ్యక్తపరచుటకు దాని మార్గమును అది వెతుకుంటుంది.

అనేకమార్లు మన జీవితాలలో సంభవించే సంఘటనలు అనుకూలమైనవి కావు, కానీ మనము దేవునియందు నమ్మికయుంచి ఆయనకు లోబడినయెడల మనకు ప్రతిఫలమును అనుగ్రహిస్తాడు. పగతీర్చుకొనుటయనునది సాధారణ కోరిక, కానీ మనము దానిని ఆశిస్తే వచ్చేది కాదు. జరిగిన నష్టమునకు మనము తిరిగిచెల్లించబడవలెనని కోరుకుంటాము మరియు దేవుడు కేవలం దీనిని చేయుటకే వాగ్ధానంచేయుచున్నాడు.

> "పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమిత్తుననియు మరియు–ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చును అనియు చెప్పిన వానిని ఎరుగుదుము గదా!"
>
> *హెబ్రీయులకు 10:30*

ఈ లేఖనములు మరియు ఇటువంటి ఇతర లేఖనముల ద్వారా నేను నా కోపం మరియు చేదు అనుభవాలనుండి నేను బయటపడుటకు ప్రోత్సహించబడ్డాను మరియు దేవుడు తన స్వంతమార్గములో తిరిగి సమకూర్చునట్లు ఆయనను నమ్ముచున్నాను. మీరు ఎప్పుడైనా అన్యాయముగా చూడబడినట్లయితే మీరు ఎప్పుడూ ఇటువంటి విశ్వాసపు అడుగునే తీసుకోవాలని నేను మిమ్మును బలముగా ప్రోత్సహిస్తున్నాను.

మనము క్షమించే ప్రజలు నిజముగా దానికి అర్హులు కాకపోవచ్చు మరియు కొన్నిసార్లు వారు దానిని కోరుకొనకపోవచ్చు. వారు మనలను బాధపెట్టారని వాళ్ళు గ్రహించకపోవచ్చు లేక దానిని లెక్కచేయకపోవచ్చు, అయినప్పటికీ వారిని క్షమించమని దేవుడు మనకు తెలియజేస్తున్నాడు. దేవుడు ఇతరుల విషయంలో మనలను ఏమి చేయమని చెప్పాడో దానిని ఆయన ముందుగానే చేసియున్నాడు లేనియెడల అది చాలా అన్యాయముగా మనకు అనిపించేది. ఆయన మనలను మరలా మరలా తిరిగి క్షమించుచున్నాడు మరియు నిబంధనలేకుండా మనలను ప్రేమిస్తూనే ఉన్నాడు.

నేను చేసిన తప్పులన్నీ జ్ఞాపకం చేసుకొనుటకు కొంత సమయం తీసుకున్నట్లయితే మరియు కేవలం దేవుని క్షమాపణయే కాక మనుష్యుల క్షమాపణ కూడా నాకు అవసరమైయున్నది. నా బాల్యదశలోని అనేక సంవత్సరముల మానసిక వ్యధనుండి స్వస్థతపొందే సమయంలో నా భర్త నా పట్ల దయగలవానిగా మరియు కరుణగలవానిగా ఉండియున్నాడు. నా నమ్మకమేదనగా "గాయపడినవారు గాయపరుస్తారు." నేను నా కుటుంబాన్ని గాయపరచానని నాకు తెలియును మరియు సౌఖ్యమైన సంబంధాలను నేను నిర్మించుకోలేకపోయాను, కానీ వాటిని నేను ఉద్దేశ్యపూర్వకంగా చేయలేదు. అది నా స్వంత బాధ మరియు అజ్ఞానముయొక్క ప్రతిఫలమే. నేను గాయపరచబడ్డాను, అని మాత్రమే

నాగురించి నేను ఆలోచించేదానను. నేను గాయపరచబడ్డాను, కాబట్టి నేను ఇతరులను గాయపరుస్తున్నాను. నాకు నిజంగా సరియైన సమయంలో అవగాహన, ముఖాముఖి మరియు టన్నులకొద్దీ క్షమాపణ అవసరము కాబట్టి దేవుడు డేవ్ ద్వారా పనిచేసి ఆయన దానిని నాకు అనుగ్రహించాడు. ఇప్పుడు దేవుడు నా జీవితములో పనిచేస్తూ నేను కూడా ఇతరులకు దీనిని చేయునట్లు నాకు సహాయం చేస్తున్నాడని నేను జ్ఞాపకము తెచ్చుకొనుటకు ప్రయత్నిస్తున్నాను.

నీకెప్పుడైనా ప్రజలనుండి అలాగే దేవునివద్దనుండి–క్షమాపణ అవసరమైనదా? నీకు అవసరమని ఖచ్చితముగా నాకు తెలియును. ఆ రోజులను జ్ఞాపకం తెచ్చుకొనుము, మరియు నీవు చేయవలసివచ్చినప్పుడు నీవు క్షమించునట్లు ఇది నీకు సహాయపడుతుంది.

## నీ కోపమును గుమ్మము వద్దే పరీక్షించుకొనుము

మీరెప్పుడైనా పాత ఇంగ్లీషు సినిమాల్లో కౌబాయ్ బార్‌లోనికి (Saloon) వెళ్ళబోయేముందు గుమ్మము వద్ద ఆయుధములను పరీక్షించేవారని ఎప్పుడైనా చూశారా? నేను చూశాను, మనము మన కోపమును గురించి ఆలోచించినప్పుడు ఇది మనకు మంచి ఉదాహరణగా ఉంటుంది. కోపమనునది మనము మనతో మోసే ఆయుధమువంటిది కాబట్టి మనల్ని ఎవరైతే గాయపరిచారో వారివద్దే దానిని పరీక్షించుకొని వదలివేయుట ఉత్తమము. కౌబాయ్స్ ఎలాగు తమను తాము రక్షించుకొనుటకు తమ పిస్టల్స్‌ను బయటికి తీస్తారో మనము కూడా దినదినము మన కోపమును మనలను మనము కాపాడుకొనుటకు బయటికి తీస్తూ ఉంటాము. మనము మన కోపమును ఎల్లప్పుడూ గుమ్మమువద్దే వదలివేసే అలవాటును అలవర్చుకొని ఏ ప్రదేశములోకైనా ప్రవేశించాలి. మనము ప్రతిరోజు బయటికివేళ్లేముందు మనతో తీసుకెళ్లే అలవాటును వదిలిపెట్టాలి. మనస్ఫూర్తిగా ఇలా చెప్పండి, “నేను కోపములేకుండా ఈ రోజు బయటికి వెళ్తున్నాను. నేను నాతో పాటు ప్రేమ, కనికరము మరియు క్షమను నాతోపాటుగా తీసుకువెళ్తున్నాను మరియు అవసరమైన ప్రతిచోట నేను దానిని ఉదారముగా వాడతాను.”

నాతో నేను మాట్లాడుకొనుట నాకు గొప్ప సహాయమని నేను కనుగొన్నాను. నేను నా పరిస్థితులలో మరియు పరిస్థితుల బయట కూడా నాతో నేను మాట్లాడుకుంటాను. నేను కోపమును తెచ్చుకొనుటలో మాట్లాడుతాను మరియు కోపముగా ఉండుటలో కూడా నాతో నేను మాట్లాడుకుంటాను. నిన్ను నీవు ప్రశ్నించుకొనుటకు ప్రయత్నించుము. నీతో నీవిలా మాట్లాడుము, “కోపములో నిలిచియుండుట అనునది నా సమయమును వ్యర్థపరుస్తుంది మరియు అది దేవునికి అయిష్టమైనదిగా ఉంటుంది, కాబట్టి దానిని నేను ఉద్దేశ్యపూర్వకముగా బయటికి పంపివేస్తున్నాను.” నేను సమాధానమును కోరుకుంటూ కోపమును వ్యతిరేకిస్తూ నా కొరకు ఉపకారమును చేస్తున్నాని నాకు నేను జ్ఞాపకము చేసుకుంటున్నాను.

మనము సరియైన పనిని చేస్తున్నామని మనకు అనిపించకపోవచ్చు గానీ, మనము దేవునిని సంతోషపరచుటకు లేక మనల్ని మనము సంతోషపరచుటకు మనము జీవించగలము. మనము దేవునిని సంతోషపరచుట కోరుకున్నట్లయితే అప్పుడు మనకు ఏవైతే సరియైనవని అనుకుంటామో వాటికి వ్యతిరేకమైనవాటిని అనేకం చేస్తూవుంటాము. మనందరికి భావనలు ఉంటాయి కానీ, మనము మన భావనలకంటే ఉన్నతమైనవారము. మనందరికీ స్వచిత్తము ఉంటుంది మరియు మనకు ఏదైతే ఉత్తమమమైనదని తెలియునో దానిని ఎంపిక చేసుకోగలము.

## కోపము బలమైనది మరియు నాశనకరమైనది

కోపము అనునది పగతీర్చుకొనుట మరియు ఉగ్రతవంటిది. అది ఒక భావనవలె ప్రారంభమై దానిని పరీక్షించుకొననియెడల అది మాటలరూపము మరియు క్రియారూపాన్ని దాలుస్తుంది. ఇది చాలా శక్తివంతమైన గుణము మరియు నాశనకరమైనది. దేవుని వాక్యము మనకు బోధిస్తున్నదేమనగా కోపము దేవుడు ఆశించిన నీతిని నెరవేర్చదు గనుక దానిని నిగ్రహించుకొనుమని చెప్పాడు. (యాకోబు 1:20)

మనము కోపగించుటలో నిదానించవలెనని దేవుని ద్వారా హెచ్చరించబడ్డాము. మనము కోపముతో ఉడికిపోతున్నట్టు భావించిన సమయంలో దానిమీద మూత పెట్టవలెను. మనము వాటితో ఉడికిపోతున్నప్పుడు ఆ కోపమును గురించి ఇంకనూ ఆలోచిస్తూ మాట్లాడినట్లైతే దానిని భయంకరమైన పరిస్థితిలోనికి వెళ్తూ వాటిని ఇంకనూ ఎక్కువ చేసుకుంటాము... కాబట్టి కోపము అధికమవుతున్న సమయంలో దానికి మనము ముగింపునివ్వాలి. కోపమనే భావనకు పూర్తిగా వ్యతిరేకతను చూపిస్తూ ఇలా పలకండి. “నేను కోపములో ఉండుటకు వ్యతిరేకిస్తున్నాను. నేను పగతీర్చుకొనుటను వ్యతిరేకిస్తున్నాను. దేవుడు నాకు ఆశానిగ్రహము నిచ్చాడు గనుక నేను దానిని ఉపయోగిస్తున్నాను.”

ఒక సంఘకాపరి తన సంఘమునకు ఒక అతిథి వర్తమానికుని ఆహ్వానించిన విషయమును గురించి నాకు చెప్పబడింది. ఆసంఘ కాపరి మొదటి వరుసలో కూర్చుని ఆ అతిథి ప్రసంగీకుని వర్తమానమును వింటూవున్నాడు మరియు ఆ ప్రసంగీకుడు జ్ఞానమును ఉపయోగించకుండా ఆ సంఘకాపరి సంఘములో చేసిన కొన్ని పనులను గురించి చెప్తూవున్నాడు. ఆయన ఒక సాధారణ వాక్యమునే ఉపయోగించాడు మరియు ఎవరినీ ఉద్దేశించి కాదు, కానీ అతని మాటలు మాత్రం చాలా పదునుగా మరియు కఠినంగా ఉన్నాయి. ఆ ప్రసంగీకుడు ప్రసంగిస్తుండగా, ఈ సంఘకాపరి మెల్లని స్వరముతో, “నేను బాధపడటంలేదు, నేను బాధపడటంలేదు'' అని పలికాడు. ఇతడు చాలా అనుభవంగలవాడు మరియు ప్రసంగీకునికంటే జ్ఞానముకలవాడు. అతడు అతిథియొక్క ఆసక్తిని గ్రహించాడు మరియు

అతని జ్ఞానలేమిని కూడా గుర్తించాడు. ఆ సంఘకాపరి అతిథియొక్క మాటలకు బాధపడకుండా నిగ్రహించుకున్నాడు.

నేను టెలివిజన్‌లో సువార్తను ప్రకటించేదానను గనుక అందులోని లోటుపాటులను నేను గ్రహించగలను మరియు టెలివిజన్ పరిచర్యలో లేని ప్రజలు దానిని గురించి వ్యతిరేకించి మాట్లాడటం గురించి నాకు తెలియును మరియు టెలివిజన్ పరిచర్యకు పిలువబడిన నా వంటి వారిని వారు చాలా ప్రేమలేకుండా మాట్లాడుతారు.

మనము ఇతరులు చేయు పరిచర్యలో లేకుండా వారికి న్యాయంతీర్చడం చాలా సులువైన పని మరియు ప్రజలు ఈ పరిచర్యను గురించి నిర్దయగా మాటలు మాట్లాడేవారిని గురించి నేను విన్నప్పుడు వారికి తెలియని దానిని గురించి వారు మాట్లాడుతున్నారని నేను జ్ఞాపకం చేసుకొనుటకు ప్రయత్నిస్తున్నాను. ప్రజలు ఇలా మాట్లాడుతారు, "టెలివిజన్ పరిచర్య చేసేవారు కేవలం ప్రజల ధనమును సంపాదించుటకు ప్రయత్నిస్తున్నారు." "ఆ సువార్తికులు సంఘమును కట్టుటకు ఏమాత్రం పనిచేయరు, వారు కేవలం వారికోసమే పనిచేస్తారు కానీ దేవుని రాజ్యము కొరకుపనిచేయరని" వ్యాఖ్యానిస్తారు. అవును, ప్రతి వృత్తిలో కొందరు అపరిశుద్ధ భావనలను కలిగియుంటారు కానీ ప్రతి ఒక్కరినీ ఆ కేటగిరీలో వేయడం మంచిది కాదు మరియు అది లేఖనానుసారమైనది కాదు. నేను ఇటువంటి వ్యాఖ్యానములను గురించి వినినా లేక ఎవరైనా దీనిని గురించి నాకు చెప్పినా, నేను బాధపడుటకు నన్ను నేను వ్యతిరేకిస్తున్నాను, ఎందుకంటే అది పరిస్థితులను మార్చదు లేక అది నాకు ఏమేలు చేయదు.

నేను టెలివిజన్‌లో ప్రజలను యేసునందు విశ్వాసముంచుటకు ఆహ్వానించినప్పుడు మా పరిచర్యకు అంతులేని స్పందన లభిస్తుంది. మేము వారికి ఒక పుస్తకమును పంపించియున్నాము మరియు అందులో వారు తమ స్థానిక సంఘమునకు వెళ్ళవలెనని మరియు అందులో వారు సహవాసమును కలిగియుండవలెనని తెలియజేయబడింది కానీ మమల్ని విమర్శించే వారికి అది తెలియకపోవచ్చు. నన్ను దేవుడు ఏ పరిచర్య నిమిత్తము పిలిచియున్నాడో దానిని నేను నెరవేర్చుచున్నాను కానీ నన్ను విమర్శించేవారికి నేను జవాబుదారిని కాను గానీ చివరకు నేను దేవునికే జవాబుదారిని.

కథంతా మనకు తెలుసు అని ఆలోచించిన తరువాత కూడా ఇతరులను విమర్శించుటకు చాలా సులభమే. కానీ మనలో కొంతమంది మాత్రమే అది దేవుని పని అని గుర్తిస్తారు. మీరు మీ స్వంత ఉదాహరణలను కలిగియున్నారని నాకు తెలుసు కానీ మనము చేయవలసిన ఉత్తమమైన పని ఏదనగా మీకు బాధకలిగించిన వ్యక్తిని గురించి ప్రార్థన చేయుట మరియు వారిలో ఉత్తమమైన దానిని గురించి నమ్ముటకు ఎన్నుకోండి. మనందరము ఎవరినీ గాయపరచకుండ ఉండవలెనని మరియు ఎవరినీ మాటలతో గాయపరచకుండ ఉండవలెనని ప్రార్థించుదాము.

అధ్యాయము

2

# కోపము యొక్క ఉద్రేకము

తమ జీవితములలో దేవుడు లేకుండా జీవించే ప్రజలు కోపపు ఉద్రేకమనే భావముతో ఉండుటలో ఏమాత్రము వారు కలవరపడరు ఎందుకంటే ఆ మార్గములోనే సమస్యను సాధించగలమని లేక కోరినదానిని పొందగలమని అనుకుంటారు. క్రైస్తవులు కోపము ద్వారా చెదిరిపోతారు మరియు అయోమయంలో పడతారు. దైవికమైన వ్యక్తులుగా మనము అప్పుడప్పుడూ మనము క్రైస్తవులుగా కోపమును కలిగియుండరాదనుకుంటాము. అప్పుడు కొన్నిసార్లు మనము కోపమును ప్రదర్శించినపుడు మనము అపరాధభావనను కలిగియుంటాము. మనము ఎందుకు కోపమును ప్రదర్శించవలసి వస్తుందంటే మనము చేయగలిగిన చివరి పని అదియే.

నేను దేవుని వాక్యములో 35 సంవత్సరములనుండి విద్యార్థిని మరియు నేను మీకు నిశ్చయపరచునదేమనగా నేను కోపగించుకునే ఎటువంటి కోరికను కలిగియుండలేదని నేను మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కోపమును ఎలా జయించాలి మరియు ఎలా నిగ్రహించుకోవాలనే విషయములో నేను పరిశుద్ధాత్మతో సంవత్సరాలుగా పనిచేస్తూ ఉన్నాను. నేను సమాధానమును ప్రేమించుదానను మరియు నా ప్రతి సంబంధములో ఐక్యతను కోరుకునేదానను. నేను జగడములను అలక్ష్యము చేస్తాను! అయినప్పటికీ నేను ఇటీవల నాకు గుర్తున్నంతవరకు హఠాత్తుగా నేనెన్నడూలేనంత కోపంతో నిండిపోయాను.

ఉద్రేకము త్వరితంగా రగులవచ్చు. వాటిని మనము కలిగియుండకూడదని మనము అనుకోకూడదు గానీ, అవి మనలను ఏలకూడదని మనము అనుకోవాలి. కోప్పడుట పాపమని దేవుని వాక్యము మనకు తెలుపుటలేదు, కానీ మనము దానిని సరిగా ఉపయోగించనప్పుడు లేక కోపములో మనము నిలిచియుండునప్పుడు అది మనలో పాపపు ప్రవర్తనగా

మారకూడదు. అపోస్తలుడైన పౌలు మనకు సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదని హెచ్చరించాడు. (ఎఫెసీయులకు 4:26-27). అది మనకు తెలియజేస్తున్నదేమనగా ప్రజలు కోపమనే ఉద్రేకమును కలిగియుంటారు గానీ వెంటనే దానిని వారు వెళ్ళిపోవునట్లు చేయాలని తెలియజేశాడు. నా మట్టుకైతే దీనిని వెళ్ళగొట్టుటకు ప్రార్థన మరియు దానిని వెళ్ళగొట్టవలెననెడి నిర్ణయము తీసుకొనవలెనని నేను భావిస్తున్నాను.

కొద్దికాలము క్రితము నేను మా ఆంటీతో ఫోన్‌లో మాట్లాడుతున్నాను. నేను మరియు డేవ్ ఆమెకు చాలా సంవత్సరములనుండి ఆర్థికంగా సహాయం చేస్తూ వస్తున్నాము ఎందుకనగా, ఆమె విధవరాలు మరియు ఆమెకు వచ్చే జీతము ఆమె కుటుంబమును పోషించుకొనుటకు సరిపోదు. కాబట్టి నేను ఆమెతో వారికి ఎటువంటి వైద్యపరమైన సహాయం అవసరమైనా ఆమె నివసించు ప్రాంతము దగ్గరలో ఉన్న వైద్యశాల నుండి ఆమె ఆరోగ్యపరమైన యే అత్యవసరత పరిస్థితిలోనైనా నాకు ఫోన్ చేస్తారు. ఆమెకు సహాయం చేయు నిర్ణయాలు తీసుకునే జాబితాలో నా కుమార్తెను కూడా నేను చేర్చాను. ఎందుకంటే నేను ఏదైనా ఊరికి వెళ్ళినప్పుడు మా ఆంటీకీ వైద్యసహాయం చేయుటలో సహకరించమని నా కుమార్తెతో చెప్పాను. ఒక కాగితము మీద సంతకం కోసం నాకుమార్తెను వాళ్ళ ఇంటికి పంపించాను కానీ ఆమె దానిమీద సంతకం పెట్టడానికి నిరాకరించింది. నాకుమార్తె ఈ విషయమును నాతో చెప్పినప్పుడు, నేను వెంటనే ఏ ఆలోచన లేకుండా చాలా కోపం తెచ్చుకొని నేను ఆమెను గట్టిగా తిట్టిపోయాలనుకున్నాను. నా ఆంటీ నన్ను బాగుగా నమ్మాలని మరియు నేను చెప్పిన దానిని ఆమె చేయాలని అడుగుదామని తలంచి ఆమెను నా ఇంటికి పిలిచి నేను ఆలోచించిన దానిని ఆమెతో పంచుకున్నాను మరియు ఆమెను నేనెలాంటి సహాయం చేశాననే విషయమును గుర్తుచేస్తూ ఆమె స్వార్థపరమైన ప్రవర్తన పట్ల అసంతృప్తిని వ్యక్తపరచాను. మేమిద్దరము కోపముతో ఉన్నాము మరియు మేము అనకూడని మాటలన్నింటిని అనుకున్నాము.

నిజాయితీగా చెప్పాలంటే, నా కోపంలో నేను చేసింది న్యాయమేనని తలంచాను —మరియు అది కేవలం ఒక తప్పు. నన్ను నేను న్యాయం చేశానని అనుకోవడం మూడు రోజులు నన్ను నేను కోపంలో ఉండునట్లు అనుమతించింది మరియు ఆమె నాకు ఫోన్ చేసి క్షమాపణ కోరుతుందని కూడా ఎదురుచూశాను మరియు ఆమె దానిని ఏమాత్రం చేయలేదు. ఆ మూడు రోజుల్లో ఈ సంఘటనను గురించి మా కుటుంబంలో చాలామందికి మరియు ఒక స్నేహితురాలికి కూడా ఈ విషయమును గురించి చర్చిస్తూ ఆమె ఎంత స్వార్థపరురాలనే విషయమును వివరిస్తూ వచ్చాను. అవును, ఇతరుల మర్యాదకు హానికలుగునట్లు ఇతరులతో మాట్లాడుటయనునది లేక ముచ్చట్లు చెప్పుట లేక కథలు చెప్పుట మంచిది కాదని దేవుని వాక్యము సెలవిస్తుంది. ఈ విషయమును గురించి నేను మాట్లాడే ప్రతిసారి నాలోని కోపంలో క్రొత్తగా నిప్పులు పోసి ఆమంటలు అధికం

చేయసాగింది. నా జీవితములో ఎన్నో సంవత్సరములు అటువంటి కోపమును కలిగియుండుట జ్ఞాపకంలేదు.

ఏమైంది? మొదటిగా, ఈ పరిస్థితి ఎదురైనప్పుడు నేను చాలా అలసిపోయాను. ఇప్పుడు నేను గుర్తించినదేమనగా నేను నా విన్నపమును పంపించుటలో నేను విభిన్నంగా ప్రవర్తించాను. నేను అలసిపోయినందువలన ఈ సంతకమును గురించి మా ఆంటీకి సరిగా వివరించలేదు, అందుచేత నేను కలవరమునకు ద్వారమును తెరిచాను. నేను కేవలం అలసిపోవడం మాత్రమే కాక దానికి కొన్ని వారముల ముందు నా ఆంటీ మరియు నాతల్లికి సంబంధించి వెంటనే జరుగవలసిన పనుల విషయంలో నేను చాలా ఒత్తిడికి గురవుతూ సులభంగా జరిగే మార్గములను గురించి వెతుకుతున్నాను.

ఈ సంఘటన జరిగిన నాలుగవరోజు ఉదయమున నేను కలిగియున్న కోపము నాతో దేవుని సన్నిహిత సంబంధమును ప్రభావితం చేసిందని నేను గ్రహించాను మరియు దేవుని వాక్యమును అధ్యాయం చేయకుండా నన్ను ఆపుతుందని నేను గ్రహించాను. నేను ఆ సంఘటన గురించి ఆలోచిస్తూ ఉన్నాను మరియు అది నా మనస్సులోనుండి వెళ్ళడంలేదు మరియు సాధారణంగా నేను వాళ్ళదగ్గరకు వెళ్ళి సమాధానపడేంత వరకు నేను కుదుటపడను. ఆమెకు ఫోన్‌చేసి క్షమాపణ అడుగమని దేవుడు నాతో మాట్లాడుతున్నాడు మరియు దానిని నిజంగా చేయుట నాకెంతమాత్రము ఇష్టములేదు.

నేను దేవునితో నా హృదయమును తెరుస్తుండగా, నేను నా ఆంటీ యొక్క అంతర్గత పరిస్థితిని నేను స్పష్టంగా చూశాను. ఆమె 84 సంవత్సరముల వయస్సుగల వృద్ధురాలు మరియు ఆమె త్వరగా తన స్వాతంత్ర్యమును కోల్పోతుంది మరియు అది ఆమెకు చాలా కష్టమైనది. ఆమె వైపునుండి చూసినట్లయితే ఆమె జరుగుతున్న సంఘటనల విషయంలో ఆశ్చర్యపడుతూ ఉండవచ్చు. హఠాత్తుగా నేను కుమార్తెను పంపి నేను ఈ ఊరులో లేనప్పుడు నా కుమార్తె ఆమె ఆరోగ్యవిషయాలను పట్టించుకొనునట్లు కాగితములపై సంతకం చేయమని మరియు ఎటువంటి వివరణలు లేకుండా నేను ఆమెకు పంపియున్నాను. నేను ఆమెకు ఫోన్ చేయుటకు కొన్ని గంటలు ఆలోచించిన తరువాత నేను చివరకు ఫోన్ చేసి నేను కోపపడినందుకు క్షమాపణలు చెప్పాను. నేను ఆశ్చర్యపడేరీతిలో ఆమె కూడా నన్ను క్షమాపణ కోరింది మరియు ఆమె కలవరపడినందుకు నాతో విభిన్నంగా ప్రవర్తించానని ఒప్పుకుంది. రెండు నిమిషాల్లో పరిస్థితి అంతయు చక్కగా మారి నా శాంతి సమాధానం తిరిగి నాకు లభించింది.

ఆ సంఘటన జరిగిన తరువాత నేను ఆ పరిస్థితిని ఆమె భావనల విషయంలో అధికమైన జ్ఞానముతో మరియు బాధ్యతతో వ్యవహరించవలసియున్నదని గుర్తించాను. నేను ఈ మూడు రోజులు కోపముతో నిలిచియుండుట మరియు ఆపరిస్థితి గురించి ఇతరులతో చర్చించుటయనే తప్పులను గురించి దేవునియెదుట యథార్థంగా పశ్చాత్తాపపడ్డాను.

నేను మీతో ఈ సన్నివేశమును గురించి ఎందుకు పంచుకుంటున్నానంటే కోపము రావడం చాలా త్వరితగా మరియు సహజం మరియు మనము ఎంత క్రైస్తవులమైనప్పటికీ మనము కోపమనే శోధనకు గురికాము అని అనుకొనుటకు ఏమాత్రం అవకాశంలేదు. దానిని నేను మూడురోజులుగా నాలో పనిచేయుటకు అనుమతినిచ్చినందుకు నేను చాలా బాధపడుతున్నాను, కానీ నేను దానిని నా జీవితములో ఒక చేదుయనే వేరుగా ఉండి నా ఆత్మను, జీవితమును అధికముగా విషముతో నింపబడకుండా దానిని ఆపివేసినందుకు నేను సంతోషించుచున్నాను.

దేవుడు కోపగించుటకు నిదానించువాడు మరియు మనము కూడా అదే విధంగా ఉండాలి. ఆయన తన ఉగ్రతను రేపుకొనువాడు కూడా అనగా తనను తాను నిగ్రహించుకుంటాడు. దేవుడు తన ఉగ్రతను ఏ మాత్రమును రేపుకొనక పలుమారు కోపమును అణుచుకొనువాడు (కీర్తనలు 78:38). "దానిని అణుచుకొనును" అంటే దానిని నిగ్రహించుకున్నాడు అని అర్థము. జ్ఞాపకముంచుకోండి, ఆశానిగ్రహము అనునది ఆత్మఫలములలో ఒకటి. ఇది దేవుని గుణలక్షణములలో ఒకటి మరియు ఆయన మనతో దానిని పంచుకున్నాడు. బైబిల్‌లో మనము అనేక సందర్భాలలో మానవుడు దేవునికి కోపము రేపినప్పుడు ఆయన తనను తాను నిగ్రహించుకొనుటను చూస్తున్నాము. మా ఆంటీ విషయములో నన్ను నేను నిగ్రహించుకొనుటకు నాలుగురోజులు పట్టింది, మరియు నేను దానిని గురించి గర్వపడుటలేదు.

మన ప్రవర్తన దినదినము దైవికంగా మార్చబడుటకు ఆసక్తిని కలిగియుండాలి. మనము అనుసరించవలసిన ఒక ఉదాహరణ ఇక్కడ ఇవ్వబడింది:

> ఐగుప్తులో మా పితరులు నీ అద్భుతములను గ్రహింపక యుండిరి. నీ కృపాబాహుళ్యమును జ్ఞాపకమునకు తెచ్చుకొనకయుండిరి. సముద్రమునొద్ద ఎఱ్ఱసముద్రమునొద్ద వారు తిరుగుబాటు చేసిరి.
>
> అయినను తన మహా పరాక్రమమును ప్రసిద్ధి చేయుటకై ఆయన తన నామమును బట్టి వారిని రక్షించెను.
>
> *కీర్తనలు 106:7-8*

ఇశ్రాయేలు ప్రజలు తిరుగుబాటు చేయుచు శిక్షకు పాత్రులైనప్పటికీ, దేవుడు వారిని క్షమించి వారిని తన స్వంతజనముగా వారియెడల ప్రేమ, దయాళుత్వమును చూపాడు. మరోమాటలో చెప్పాలంటే దేవుడు ప్రేమయైయున్నాడు మరియు ఆయన దానిని ఒకసారి చేయటం మరొకసారి చేయకపోవడం అనేది ఉండదు. ఆయన ఎల్లప్పుడు ఒకే విధంగా

ఉంటాడు మరియు ఇతరుల ప్రవర్తన ఆయనను మార్చునట్లు ఆయన అనుమతించడు. నన్ను హఠాత్తుగా మార్చునట్లు మా ఆంటీ ప్రవర్తనను నేను అనుమతించాను కానీ, నేను దానికి స్పందించటానికి కొంత సమయమును తీసుకున్నట్లయితే పరిస్థితియంతా విభిన్నంగా ఉండియుండేది. దేవుని వాక్యము మరియు ఆయనను అనుసరించి నడుచుకొనకుండ నేను నా ఉద్రేకములతో స్పందించాను. నా జీవితములోని అనేకమైన పరిస్థితులలో నేను ఈ విధంగా చేసియున్నాను. దేవుడు నన్ను మార్చుటకు ఆయనను అనుమతించేంతవరకు నా జీవితములో కోపము అనేది అనుదినప్రక్రియగా ఉండేది.

తరువాత అధ్యాయంలో డేవ్ నా చెడు ప్రవర్తనను ఎదుర్కొంటూ నాతో తప్పుగా ప్రవర్తించకుండా ఎలా ఉండేవాడో నేను మీతో పంచుకుంటాను. నా చెడు ప్రవర్తన మారుటకు ఆయన నాయెడల కలిగియున్న స్థిరత్వమును మరియు కొనసాగుతున్న అంగీకారయోగ్యమైన ప్రేమయే ప్రధాన కారణములు. మా సంబంధములు పోగొట్టుకొనునట్లుగా డేవ్ నాతో కోపముగా, అరుస్తూ తిడుతూ మరియు నన్ను భయపెడుతూ ఉన్నట్లయితే నేనెప్పుడూ మారేదానిని కాదు. నేను నా జీవితములోని ఒక పరిస్థితిలో క్రియాశీలకమైన ప్రేమ అవసరమైనప్పుడు డేవ్ నాకు దానిని అందించాడు.

కొన్నిసార్లు మాటలు చాలవు. ప్రేమతో కూడిన మాటలు పలుకుట మన సమాజంలో చాలా సహజం. నన్ను లైంగికంగా వేధించిన నా తండ్రి నన్ను ప్రేమిస్తున్నాని చెప్పేవాడు. నన్ను విడిచిపెట్టిన నాతల్లి కూడా నన్ను ప్రేమిస్తున్నానని చెప్పేది. నాతో అబద్ధాలు చెప్పిన నా స్నేహితులుకూడా నన్ను ప్రేమిస్తున్నామని చెప్పారు, అయితే ఆమాటలకు నా జీవితంలో ఏ అర్థం లేదు. డేవ్ చెప్పడం మాత్రమే కాదు గానీ ఆయన నన్ను ప్రేమించాడు కూడా, మన ద్వారా దేవుడు ఇతరులకు చూపాలని తలంచే ప్రేమే డేవ్ నాయెడల చూపాడు. ఆయన స్వంత ప్రేమ!

## నిగ్రహించుకోలేని కోపము

నిగ్రహించుకోలేని కోపము అనునది త్వరగా చిరాకుని కలిగిస్తుంది. చిరాకు అనునది చాలా అపాయకరమైనది. ఈ పరిస్థితిలో ప్రజలు తమ జీవితములను తలక్రిందులు చేసే పనులు చేస్తారు మరియు దాని గురించి మాట్లాడుతారు. “నేను చాలా కోపంలో ఉండి అసలు తిన్నగా చూడలేకపోయాను” అనే మాటలు మీరెప్పుడైనా విన్నారా? నా ఆంటీ మీద కోపముతో నేను కూడా అదే స్థితిలో ఉండియున్నాను. ఆ రోజు నేను కలిగియున్న కోపము పరిస్థితికంటే అధ్వాన్నంగా ఉంది. నాలో నేను ఎంతో ఆగ్రహమును కలిగియున్నాను మరియు దానిని తొలగించవలసియున్నది అంతేకాక ఆమెతో జరిగిన సంఘటన ఒంటె నడుమును విరుగకొట్టిన గొట్టము లాగా ఉండియున్నది కాబట్టి నేను మాట్లాడవలసివచ్చింది.

ఇతరుల కోపము మనమీదకు వచ్చుటను మనము అనుభవించినప్పుడు చాలాసార్లు ప్రస్తుత పరిస్థితికంటే కోపము ఎక్కువగా ఉంటుంది. మనము ట్రాఫిక్‌లో చిక్కుకున్నప్పుడు మనము సరియైన సిగ్నల్ చూపకపోవడం వలన ఇతరులు అపాయంలో చిక్కుకుంటారు. వారి కోపము కేవలం మనం చేసినదానిని బట్టియే. మనము ఒక చిన్న పొరపాటు చేస్తే మనల్ని గాయపరచడానికి కోపముతో రగిలిపోతారు కానీ కోపము మనవైపు ఉన్నప్పటికీ అది నిజముగా మన మీద కానే కాదు. అది వారి జీవితాల్లో పరిష్కరించబడని విషయాలతో సంవత్సరాలుగా కట్టబడిన భావనలు మాత్రమే. ఈ రోజు మనము ఒక గన్‌మాన్ పదే పదే భవనాల్లో ప్రవేసిస్తూ మరియు అనేకమంది ప్రజలను పేల్చడం, చంపటం మరియు ఆయనకి తెలియని ప్రజలు అనేకమందిని గాయపరచడం గురించి మనము వింటాము. ఎందుకు? అతని విపరీతమైన కోరిక వలన అతడిలో నిగ్రహించలేని హింసాత్మకత స్థాయిని పెంచింది.

ఆగ్రహముతో ఇతరులను చంపుట ద్వారా ఈ రోజు ఎంతమంది జైళ్ళలో ఉన్నారు? చాలా మంది ఆగ్రహముతో భయంకరమైన మరియు గాయపరచే మాటలు పలుకుట ద్వారా ఎంతమంది నాశనమయ్యారు మరియు సంబంధాలను పాడుచేసుకున్నారు? కోపమనే ఉద్రేకమును సరిగ్గా వాడుటను నేర్చుకొనియున్నట్లయితే ఇప్పుడు ఎంత మంది ప్రజలు ఉత్తమముగా జీవించేవారో ఆలోచించండి.

యూదులను రక్షించుటకు వచ్చిన యేసును మరియు వారియెడల ఎటువంటి నేరము చేయని యేసును సిలువవేయమని యూదులు అప్పగించుటయనునది ఎంతో ఆగ్రహముతో కూడిన కార్యము. అన్యాయంగా చేయబడిన ఈ కార్యము చరిత్రలోనే భయంకరమైన విషయం, అయినను దేవుడు దానిని క్షమించాడు మన సంపూర్ణ విమోచన మరియు తిరిగిపొందుటను గురించి ఒక ప్రణాళికను కలిగియున్నాడు. అద్భుతమైన ప్రేమ!

మీరు ఆవేశాన్ని తగ్గించుకోవాలంటే మీకు కోపం వచ్చినప్పుడు 100 వరకు లెక్కపెట్టండి లేదా 1000 వరకు లేదా మీ ఆవేశం నీరు కారేంతవరకు అవసరమైనంత ఎక్కువగా లెక్కపెట్టండి. మీరు ఆవేశంతో ఏదైనా ఒక పని చేయకముందు లేక ఒక మాట మాట్లాడకముందు దీనిని చేయండి. “ఆవేశం తగ్గిన తరువాత అప్పుడు మనం నిర్ణయించుదాం” అని నేను ఎప్పుడు చెప్తుంటాను.

## కోపము మీద మీ ఉద్రేకపరమైన శక్తిని పాడుచేయకండి

కోపము తెచ్చుకొనుట వలన చాలా శక్తి ఖర్చవుతుంది. మీరు కోపగించుకొనిన తరువాత మీరెంత అలసిపోయారో ఎప్పుడైనా గుర్తించారా? అవును నేను గుర్తించాను మరియు నా

జీవితములో నేను వ్యర్థం చేయుటకు సమయము లేదు. కోపము తెచ్చుకొనుట చాలా వ్యర్థము మరియు కోపము నీతిసంబంధమైనది కానియెడల ఎవరికీ ఏ విధంగా మంచిని చేయదు మరియు ఇది మరియొక అధ్యాయమునకు సరిపడే మరియొక అంశము. నాకు నిజముగా కోపము వచ్చినప్పుడు ఆందులోనుండి నిమ్మళపడుటకు చాలా సమయం పట్టిందని నేను గ్రహించాను తరువాత నేను నిజంగా గ్రహించినదేమనగా నిగ్రహపరచే శక్తిని కోపముపై ఉపయోగించడం అవసరమని నేను గ్రహించాను. ఇక్కడ ఒక మంచి సలహా ఒకటి ఉన్నది. మీరు ఇతరులతో సమ్మతించనియెడల ఆ వ్యక్తిని దేవుని చేతులకు అప్పగించండి. ఎవరు తప్పో లేక ఎవరు ఒప్పు అనే విషయాన్ని బయలుపరచమని దేవునిని అడగండి మరియు ఒకవేళ నీదే తప్పని దేవుడు చెప్పినయెడల సత్యమును ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉండుము.

నేను అనేక సంవత్సరాలు సరిగ్గా ఉండాలనే విషయం తప్ప ఎటువంటి తేడాను కలుగజేయని అనేక విషయముల మీద డేవ్‌తో వాదిస్తూ కేవలం నా శక్తిని వ్యర్థం చేసుకున్నాను. కానీ ప్రేమ అనునది యథార్థంగా ఉండుటయను హక్కును వదిలేస్తుంది. (1 కొరింథీయులకు 13:5). యథార్థముగా ఉండుటయనునది అంత తేలికయైన పనికాదు! మనము యథార్థముగా ఉన్నామని నిరూపించడానికి మన శక్తి దాదాపు అన్ని సమయాలలో వ్యర్థమవుతుంది. "నీవు చెప్పినదే నిజము" అని అనిపించుకొనుటకు నేను డేవ్‌తో చాలినంతగా వాదించినప్పటికీ నేను విజయం పొందేదానను కాదు. ఎందుకనగా నేను నా ప్రవర్తనతో నా చుట్టు ఉన్నవారికి నేను చెడు ప్రవర్తనతో దేవుని అసంతృప్తిపరచేదానను.

శాంతి మనకు శక్తినిస్తుంది, కానీ కోపము మనలను బలహీనపరుస్తుంది. దేవునితో, మనతో మరియు మనుష్యులతో కూడా సమాధానమును వెదకి వెంటాడుటకు ఎన్నుకుందాము.

> జీవమును ప్రేమించి మంచి దినములు చూడగోరువాడు చెడ్డదాని పలుకకుండ తన నాలుకను, కపటపు మాటలు చెప్పకుండ తన పెదవులను కాచుకొనవలెను. అతడు కీడునుండి తొలగి మేలుచేయవలెను, సమాధానమును వెదకి దాని వెంటాడవలెను.
>
> *1 పేతురు 3:10-11*

పైన ఇవ్వబడిన లేఖనభాగమును మీరు చదువుటకు సమయమును కేటాయించారని ఆశిస్తున్నాను. నేను కేవలం సమాధానము కోసమే ప్రార్థించుటకు చూచుటలేదు కానీ దానిని వెదకవలెనని, పొందాలని మరియు దానికొరకు హృదయపూర్తిగా వెంటాడాలని నాకు తెలియజేసింది. ఇతరులు సమాధానమును పొందునట్లుగా నన్ను ఇతరులతో

సరిచేసుకొనవలెను. నేను నిజంగా సమాధానమును కోరినట్లయితే నేను నా ఆంటీని పిలిచి క్షమాపణ అడిగినప్పుడు నేను కూడా నన్ను తగ్గించుకొనునట్లు సమ్మతించబడ్డాను.

సమాధానము ఇప్పుడు మీకెంత విలువైనది? ఇప్పుడు నీవు దీనిని అత్యంత విలువైనదిగా చూడని యెడల దానిని కలిగియుండునట్లు దేనిని చేయవలెనో దానిని ఎన్నడూ చేయలేవు. మీకోపమును నిగ్రహించుకొనుట మరియు తద్వారా ఉదారముగా క్షమించుటయనునవి సమాధానమును కలిగియుండుటలోని భాగములు కానీ, ఎల్లప్పుడూ మన స్వంత కోరికలను విశేషముగా యథార్థముగా ఉండుటయనే కోరికను త్యాగము చేయుట అనునది యేసుక్రీస్తులో దేవుడుమనకు అనుగ్రహించిన సమాధానములో ఆనందించుట కూడా అనుదిన భాగమైయున్నది. నన్ను నేను సమర్థించుకొనుటకు ప్రయత్నించుటకంటే దేవుడే నన్ను ఉత్తమముగా సమర్థించువాడని నేను కనుగొన్నాను. మీ జీవితములో దేవునిని దేవునిగా ఉండునట్లు అనుమతించండి అప్పుడు నీవు అధిక సమాధానమును ఆనందించగలవు.

కోపమనే ఉద్రేకము నిన్ను ఏలుటకు అధికారము లేదు. అది ఎల్లప్పుడు మన చుట్టూ తిరుగుతూ అవకాశము కొరకు ఎదురుచూస్తుంది గానీ, పరిశుద్ధాత్మ నాయకత్వము, ప్రార్థన మరియు ఆశానిగ్రహము ద్వారా మనము దానికి అవకాశమును ఇవ్వవలసిన అవసరత లేదు. మన శత్రువుల మధ్యలో మనము ఏలునట్లు ఆయన మనకు శక్తినిస్తాడని దేవుని వాక్యము సెలవిస్తుంది మరియు నాకు తెలిసినంతవరకు కోపము నా జీవితములో ఒక శత్రువు మరియు దానికి నేను లోబడను. నీ కొరకు ఒక ఉపకారము చేయుము...కోపమును వెళ్ళగొట్టండి. త్వరగా వెళ్ళగొట్టండి మరియు దేవుని సమాధానములో ఆనందించండి.

అధ్యాయము

# 3

# *కోపము యొక్క వేరులు*

మనము కోపము తెచ్చుకొనవలసిన కొన్ని విషయములు కలవు, కానీ కొంతమంది ప్రజలు కారణం లేకుండా కేవలం కోపము తెచ్చుకొనుటయే వారికి విధిగా కోపము తెచ్చుకుంటారు. కొన్నిసార్లు మన కోపము ఎక్కడనుండి వస్తుందో మనకే తెలియదు. నాతో ఒకరు కంటే ఎక్కువమంది ఇలా చెప్పారు. "నేను చాలా కోపముతో ఉంటాను మరియు నేనెందుకు కోపంగా ఉంటానో నాకే తెలియదు...నాతో ఏం తప్పు జరిగిందో నాకే తెలియదు?" వారి కోపమునకు ఎక్కడో వేరులు పడివుంటాయి మరియు ప్రార్థన, కొంచెముగా తవ్వుట మరియు ఎక్కువగా సత్యమును ఎదుర్కొనుట ద్వారా సాధారణముగా అది బయలుపడుతుంది. నేను దేవునిని అడిగినట్లయితే నా వాస్తవ సమస్య ఏమిటో ఆయన నాకు బయలుపరుస్తాడని నేను కనుగొన్నాను. ప్రతిసారి నేను దేనినైతే ఎదురుచూస్తున్నానో దానిని గురించి చూపేవాడు గాదు, ప్రత్యేకంగా నేనే సమస్యయని చూపవచ్చు గానీ, మన అంతరంగము సత్యమును ఎదుర్కొనాలని ఆయన కోరుతాడు మరియు మనము స్వతంత్రులమగుటకు అనుమతిస్తాడు.

నేను మధ్యవయస్కురాలిగా ఉన్నంతకాలము నాకు కోపమనే సమస్య ఉండేది. ఎప్పుడైనా నాకిష్టములేనిది జరిగినట్లయితే నా కోపము ఆకాశాన్నంటేది ఎందుకంటే నా తండ్రి కూడా అదేవిధంగా ప్రవర్తించుట నేను చూసియున్నాను. కోపము కలిగిన కుటుంబాలనుండి కోపపడే ప్రజలు వస్తారు. ఇది నేర్చుకొనిన ప్రవర్తన మరియు దానిని సరిచేయనంతవరకు కోపము ఆ విధంగానే నిలిచిపోతుంది. ఉదాహరణకు, అనేకమంది పురుషులు తమ తల్లిదండ్రుల ప్రవర్తనను చూసి దానిని వారి భార్యలయెడల ప్రవర్తిస్తారు. వారి తల్లిని వేధించుట చూసినప్పటికీ వారు తమ భార్య విషయములో కూడా అదే విధంగా ప్రవర్తిస్తారు.

నా తండ్రి ప్రత్యేకముగా తాను మద్యము సేవించినప్పుడు తరచుగా మా తల్లితో గొడవపడుతూ ఉండేవాడు. ఆయన కోపిష్టి కానీ ఆయన కోపముకు వేరులు ఎక్కడనుండి వచ్చాయనే విషయం మాకు తెలియదుగానీ ఆయన తండ్రి కూడా కోపిష్టియని, ఆయనను సంతోషపెట్టడం చాలా కష్టమని మరియు కోపమును తన ఇంట్లోవారిని అదుపు చేసే సాధనంగా వాడేవాడు. పాపము మరియు ప్రవర్తన అనునవి తర తరములనుండి వెన్నంటే వస్తాయని బైబిల్ చెప్తుంది మరియు ఎవరైనా దేవునిని ప్రేమించుట నేర్చుకొని వారి జీవితాలలో ఆయన సూత్రాలను అన్వయించుటను ప్రారంభిస్తే తప్ప వారి ప్రవర్తనలో మార్పురాదు. (ద్వితీయోపదేశకాండము 5:8-10).

నాజీవితకాలములో హింస మరియు కోపమనే వలయంలో నా కుటుంబము బ్రద్దలైంది మరియు దేవుడు కోపమనే సమస్యతో నిండియున్న ఏ వ్యక్తిజీవితములోనైనా దీనిని చేయాలనుకుంటున్నాడు. కొంచెం సమయం తీసుకొని మీరు పెరిగిన గృహపరిస్థితులను జ్ఞాపకము తెచ్చుకోండి. వాతావరణం ఎలా ఉండేది? విభేధాలు వచ్చినప్పుడు ఒకరితో ఒకరు పెద్దలు ఎలా ప్రవర్తించేవారు. మీ గృహము వేషధారణతో కూడియుండేదా లేక వారు సత్యముతో కలిసి పంచుకునేవారా? మీరు దేవుని భయభక్తులతో పెంచబడిన ఆశీర్వాదముల గృహములలో ఒకరిగా పెరిగారా? అయితే మీ జీవితాల్లో మంచి ప్రారంభం కలిగియున్నారని దేవునికి కృతజ్ఞతలు తెలపండి. ఏది ఏమైనా, నా వంటి మంచి ఉదాహరణలేని జీవితాలతో ప్రారంభించినవారు దేవుని ప్రేమ మరియు ఆయన వాక్యపు సత్యము ద్వారా తెప్పరిల్లుదురు.

## దైవిక దిద్దుబాటును ఎలా అనుమతించాలి

కేవలం మా తండ్రిపెట్టే హింసమాత్రమే కాదు, మా తల్లి ఎప్పుడు ఆయనను సరిదిద్దలేదు. ఆమె చాలా పిరికి వ్యక్తి కాబట్టి అతని దూషణతో కూడిన అధికారమునకు భయపడేది. ఆమె తనను తాను రక్షించుకోలేకపోవడమే కాక నన్ను కూడా రక్షించలేకపోయింది. ఆమెలో ఒక బలహీనత ఉందని నేను అలక్ష్యం చేయుట నేర్చుకున్నాను మరియు నేను నా జీవితములో ఎన్నడూ బలహీనముగా ఉండరాదని లేక ఎవరూ నన్ను అవమానం చేయునట్లు అనుమతించరాదని నేను నిర్ణయించుకున్నాను. నన్ను నేను కాపాడుకునే ప్రయత్నంలో నేను నేనే సమస్తమును నా ఆధీనములోనికి తెచ్చుకున్నాను. నేను అందరినీ మరియు అన్నింటిని నా స్వాధీనములోనికి తెచ్చుకున్నట్లయితే పరిస్థితులు నన్ను గాయపరచవని నేను తలంచాను కానీ, ఎప్పటిలాగే నా ప్రవర్తన నాకేమాత్రం ఉపయోగపడలేదు ఎందుకంటే అది దైవికమైనది కాదు. మా సంబంధాలలో నా భర్త తరచుగా దైవిక దిద్దుబాటును అనుమతించేవాడు మరియు దానికి సమయం పట్టినప్పటికీ నేను మార్పుచెందుటకు నాకు సహాయపడింది.

మనలను అవమానపరిచేవారిని ఎదుర్కొనుటకు భయపడుతూ విభేధాలను సరిచూసుకొనుట అనునది మార్గము కాదు గానీ మనము శాంతికొరకు పిలువబడ్డాము మరియు దానిని వెదకి దానిని సంపాదించుకోవాలి. మేము తరచుగా మా ఇంటిలో నిష్కాపట్యము మరియు సత్యము అనునవి అన్ని సమయాల్లో ఉత్తమ పద్ధతులని నేర్చుకున్నాము. నేను మరియు దేవ్ ఎదిగిన నలుగురు పిల్లలను కలిగియున్నాము. మేము కోపము కలిగియున్న సమయాల్లో విభేధాలను కలిగించిన సన్నివేశాలు కూడా ఉండేవి, కానీ ఎవరూ ఎక్కువకాలం కోపములో నిలిచియుండరని చెప్పుటకు నేను సంతోషిస్తున్నాను. మేము విషయాలను చర్చిస్తాము మరియు అనంగీకరించదగిన విషయాల్లో కూడా అంగీకారం చూపుతాము. కలహములలోని అపాయములను గురించి ఎరిగియున్నాము మరియు వాటిని మాకుటుంబాల మధ్యలో మరియు బయటకూడా లేకుండా చూచుకొనుటకు మేము తీర్మానించుకున్నాము. నేను కలహాల కుటుంబంలో పెరిగి ఆ కలహాలను నా గృహములోనికి కూడా ఆహ్వానించినప్పటికీ ఆ పాపపూరిత పద్ధతులు దేవుని కనికరము మరియు కృప మరియు ఆయన వాక్యమునకు విధేయత చూపుట ద్వారా అవన్నియు విరుగగొట్టబడ్డాయని చెప్పుటకు నేను వీటిని మీతో పంచుకుంటున్నాను.

దేవుడు దిద్దుబాటు చేయుటకు నడిపించినప్పుడు మరియు ఆయన ఆవిధంగా నడిపించుటకు వేచియున్నంతవరకు దైవిక దిద్దుబాటు ప్రారంభమవుతుంది. అతి త్వరగా అధికదిద్దుబాటు చేసుకున్నట్లయితే కోపిష్టియొక్క కోపం మరింత అధికమవుతుంది. సమస్యను నిశ్చలముగా మరియు ప్రేమపూర్వకమార్గములో చెప్పండి మరియు సాధారణ సంభాషణలో సామాన్యముగా సాధించుటకు ప్రయత్నించండి. కోపాన్ని కోపముతో సరిదిద్దుటకు ప్రయత్నిస్తే అది పనిచేయదు కాబట్టి దిద్దుబాటు సమయంలో నిశ్శబ్ధంగా ఉండటం చాలా ప్రాముఖ్యమైనది.

> మృదువైన మాట క్రోధమును చల్లార్చును. నొప్పించు మాట కోపమును రేపును.
>
> *సామెతలు 15:1*

> సాత్వికమైన నాలుక జీవవృక్షము. దానిలో కుటిలత యుండినయెడల ఆత్మకు భంగము కలుగును.
>
> *సామెతలు 15:4*

> ధీర్ఘశాంతముచేత న్యాయాధిపతిని ఒప్పించవచ్చును. సాత్వికమైన నాలుక యెముకలను నలుగగొట్టును.
>
> *సామెతలు 25:15*

మీరు సరిదిద్దే వ్యక్తితో వారి ప్రవర్తనవల్ల మీరెలాంటి భావనలను అనుభవించారో తెలియజేయండి మరియు అది అనంగీకారమైనదని వారికి మీరు తెలియజేయండి. మీ

స్వరము మృదువుగా ఉండునట్లు చూసుకోండి కానీ స్థిరంగా ఉండునట్లు కూడా చూడండి. ఆ వ్యక్తిని మీరు ప్రేమిస్తున్నట్లు తెలియజేయండి మరియు మీ సంబంధము వారితో ఆరోగ్యకరముగా ఉండునట్లు కూడా చూడండి, కానీ మీరు అగౌరవమైన మరియు గాయపరిచే ప్రవర్తనను అంగీకరించరని కూడా తెలియజేయండి. మీరు చెప్పేదానిని ఆ వ్యక్తి అంగీకరించనియెడల ఆశ్చర్యపడవద్దు. పరిస్థితులు మన ఆలోచనలతోపాటు సరితూగుటకు మనకు సాధారణంగా సమయం అవసరము. ఆ వ్యక్తికి మీపై కోపమువచ్చి మీరు సమస్యగా మారారని దూషించటం మొదలుపెట్టినా ఆశ్చర్యపడవద్దు. మీ నిర్ణయముపై మీరు స్థిరముగా నిలబడండి, ఎక్కువగా ప్రార్థించండి మరియు దేవుడు పనిచేయునట్లు దేవునికి సమయమివ్వండి. చాలా త్వరగానే ఆ వ్యక్తి మీ వద్దకు వస్తాడు మరియు మీరు చెప్పినది సరియైనదని గుర్తించి క్షమాపణ అడుగుతాడు.

డేవ్ నన్ను సరిదిద్దే సమయంలో ఆయన నన్ను ప్రేమిస్తున్నాడని చెప్పాడు మరియు నా దైవవ్యతిరేక ప్రవర్తనను మార్చుకోకుండా దేవుడే నన్ను మార్చాలి అని అన్నట్లయితే నన్ను గౌరవించలేనని కూడా చెప్పియున్నాడు. నా ప్రవర్తన మరియు నా మాటల ద్వారా ఆయన ఎలా బాధపడ్డాడనే విషయాలను నాతో చెప్పాడు మరియు నా గురించి ఆయన భావాలకు జరిగిన నష్టం జరిగిందనే విషయాన్ని నాతో చెప్పి అది స్వస్థపరచబడుటకు సమయం అవసరమని చెప్పాడు. ఆయన నాతో ఎప్పుడూ తప్పుగా ప్రవర్తించలేదు లేక తన నిశ్శబ్ధంతో నన్నెప్పుడూ తన జీవితములోనుండి బయటికి పంపలేదు, కానీ ఆయన స్థిరంగా మరియు దృఢంగా నిలిచియున్నాడు. మొదట్లో నేను ఎదురుతిరిగాను, నన్ను నేను కాపాడుకోవాలని చూశాను మరియు ఆయన చేసిన తప్పులన్నింటినీ ఆయనకు తెలియజేయుటకు ప్రయత్నించాను. కానీ క్రమేణా నా బాధ్యతను నేను అంగీకరించాను మరియు మార్పుకొరకు పరిశుద్ధాత్మవైపు తిరిగి పనిచేయుట ప్రారంభించాను. దిద్దుబాటు ప్రక్రియలో డేవ్ చూపిన నిశ్చలమైన మరియు బలమైన స్థిరత్వము ప్రక్రియయంతటిలో చాలా ప్రాముఖ్యమైనది మరియు దిద్దుబాటు అవసరమైన ప్రతి వ్యక్తికి ఈ పరిస్థితిలో ఇది చాలా ప్రాముఖ్యమైనదని నేను నమ్ముతున్నాను.

## ఉపయోగించబడినవి మరియు దుర్వినియోగం చేయబడినవి

వేధించుట అనగా దుర్వినియోగం చేయుట లేక సరియైన విధముగా వాడకపోవుట అని అర్థము. ఒక తండ్రి తన బిడ్డను లైంగికంగా వేధించినప్పుడు అతడు ఆ బిడ్డను చెడ్డగా వాడాడని అర్థము. ఒక తల్లి తన బిడ్డయెడల ప్రేమపూర్వక భాషమాట్లాడనియెడల ఆమె మాట్లాడవలసిన రీతిలో మాట్లాడలేదు కాబట్టి ఆమె కూడా దుర్వినియోగదారురాలని అర్థము. ఒక భర్త తన భార్యను కొట్టినా లేక త్రోసివేసినా అతడు కూడా దుర్వినియోగదారుడే. ఒక

వ్యక్తి మరోవ్యక్తిని తన స్వాధీనములోనికి తీసుకొనుటకు ప్రయత్నించినయెడల అది కూడా వేధించుటయే. మనము ప్రేమ, అంగీకరించబడుట మరియు స్వేచ్ఛను కలిగియుండుటకు దేవుడు మనలను సృష్టించాడు, ఈ అవసరతలన్నియు మన డిఎన్ఏ లోని భాగములే మరియు అవి లేకుండా మనము ఎన్నడూ సరిగ్గా పనిచేయలేము.

ఈరోజు మన సమాజములో జరుగుతున్న వేధింపులను గురించి మనము ఆలోచించుటకు ప్రయత్నించిననూ నాకు చాలా ఆశ్చర్యంకలుగుతుంది. మనము కోపముతో నిండిన సమాజములో నివసిస్తున్నామని మరియు ప్రజలు ప్రేలుటకు సిద్ధంగా ఉన్న టైమ్‌బాంబులులాగా ఉన్నట్లు కనపడతారు. ప్రజలు చాలా స్వార్ధపరులుగా మరియు స్వకేంద్రితమైన వారిగా ఉంటున్నారు. మరియు దానితో పాటుగా వారి కోపముకూడా పెరిగిపోతుంది. నాకు తెలిసినంతవరకు మనము ఈరోజు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు దేవుడు మాత్రమే జవాబు. లోకము చేయుచున్నదానిని మనము స్వాధీనపరచుకోలేము కానీ వాటి మార్గములను అనుసరించరాదని మనము నిర్ణయించగలము మరియు దానిని మనము చేసినప్పుడు మన జీవితములు ఇతరులను వెలిగించే ఉదాహరణలుగా మారగలవు. మనము ఇలా ప్రకటించుదాం "నేడు మీరు కోరుకొనుడి... మీరెవరిని సేవింపకోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము" (యెహోషువ 24:15).

ఎటువంటి వేధింపైనను ప్రజలను కోపముతో నింపుతుంది. మిమ్ములను వేధించిన వారియెడల మీరు కోపముగా ఉన్నారా? బహుశా మీరు వారిని క్షమించుటయే మీ స్వస్థతకు మరియు రూపాంతరతకు నాంది. యోహాను 20:23లో యేసు తన శిష్యులతో మీరు ఎవరెవరి పాపములు క్షమించలేదో మీకును క్షమించబడవు మరియు ఎవరి పాపములు మీరు క్షమించితిరో మీకును క్షమించబడునని చెప్పెను. మనలను గాయపరచిన వారిని క్షమించుటకు తిరస్కరించినప్పుడు బహుశా మనము ఆ పాపమును మనలోనే ఉంచుకొని దానినే తిరిగి చేస్తూ ఉంటాము. వేధించబడిన వారే వేధించేవారుగా అనేకులు మారుదురు. చివరకు వారు వారిని గాయపరచిన వారిని సంపూర్ణంగా క్షమించేంతవరకు వారు కోపముతో నిండియుంటారు మరియు ఏమాత్రం వారిలో మార్పుకలుగదు. సాతానుడు మనలో ప్రతి ఒక్కరిని ఎవరో ఒకరి ద్వారా గాయపరచబడునట్లు చేసి మనము కోపములో జీవించునట్లు చేయుటకు ప్రయత్నిస్తాడు, కానీ ప్రసంగి 7:9వ వచనమును జ్ఞాపకముంచుకోండి. "ఆత్రపడి కోపపడవద్దు. బుద్ధిహీనుల అంతరింద్రియములందు కోపము సుఖనివాసము చేయును." ఎవరైనా మనల్ని గాయపరచినప్పుడు వారిమీద కోపమును ఉంచుకొనినట్లయితే మనము బుద్ధిహీనులమే. మీకు మీరే ఒక ఉపకారము చేయండి మరియు క్షమించండి.

1985వ సంవత్సరములో బిల్ పీల్కే యొక్క అమ్మమ్మ రూతు నలుగురు యవనస్థురాళ్ళతో చంపబడింది. ఆమె తన గృహములో బైబిల్ అధ్యయన తరగతులను నిర్వహించే ఒక

అద్భుతమైన క్రైస్తవ స్త్రీ. ఒక రోజు సాయంత్రం ఆమె తన ఇంటికి వచ్చే గుంపుకు బైబిల్‌ను బోధించాలనే తలంపులో వారి కొరకు తలుపుతీసింది. కానీ ఆ ఆడపిల్లలు లోపలికి ప్రవేశించి ఆమెను క్రూరంగా హత్య చేశారు.

1986వ సంవత్సరము ఒకరోజు రాత్రి బిల్ తన అమ్మమ్మ కొరకు ఆలోచించసాగాడు.

* * *

నవంబరు 2వ తేది, 1986వ సంవత్సరము నేను (పీల్కే) అమ్మమ్మ యొక్క జీవితమును మరియు మరణమును గురించి ఆలోచించసాగారు. ఆమె విశ్వాసమును గురించి నేను ఆలోచించుట ప్రారంభించాను. అమ్మమ్మ చాలా భక్తిగల క్రైస్తవురాలు మరియు నేను క్రైస్తవ కుటుంబంలోనే పెరిగాను. మన పరలోకపు తండ్రి మనలను క్షమించాలంటే మనయెడల తప్పిదములు చేసిన వారిని మనము క్షమించాలనే యేసు మాటలను నేనెప్పుడు జ్ఞాపకమునకు తెచ్చుకుంటాను. క్షమించుటయనునది ఒక అలవాటు, ఒక జీవిత మార్గముగా మారాలని యేసు చెప్పినట్లుగా నాకు తెలియును. క్షమించండి, క్షమించండి, క్షమించండి మరియు క్షమిస్తూనే ఉండండి...ఆ 15 సంవత్సరముల వయస్సుగల అమ్మాయి (ఆ గుంపు నాయకురాలైన పౌలా కూపర్) అమ్మమ్మకు చెసిన దానిని బట్టి నేను ఖచ్చితంగా క్షమించుటకు ప్రయత్నించాలని నేను అనుకున్నాను. అది సరియైన పనికాబట్టి నేను దానిని ఒకరోజు ఖచ్చితముగా చేస్తానని నమ్ముతున్నాను.

అమ్మమ్మ గురించి నేను ఆలోచిస్తున్న కొలదీ, పౌలాకు చేసిన మరణవాంగ్మూలమును బట్టి ఆమె చాలా దిగులుపడినట్లు నాకు ఎక్కువగా అర్థమవుతుంది. నా కుటుంబంలో ఎవరైనా ఆమె మీద అదే ప్రేమ మరియు కనికరమును చూపవలెనని ఆమె ఆశించినట్లు నేను భావించాను. ఆ భారము నా మీద పడినట్లు నేను గ్రహించాను. క్షమాపణ అనునది సరియైనదైనప్పటికీ, ప్రేమ మరియు కనికరములకు తావేలేదని చెప్పగలను ఎందుకంటే అమ్మమ్మ చాలా దారుణంగా హత్యచేయబడింది కానీ అమ్మమ్మ దానిని కోరుకొనియుండవచ్చు గానీ దానిని సంపాదించుటకు మరియే ఇతర మార్గము కనబడలేదు. అమ్మమ్మ తరపున నేను పౌలా కూపర్ మరియు ఆమె కుటుంబముయెడల ప్రేమ మరియు కనికరమును నాకు దయచేయమని నేను దేవునికి మొఱ్ఱపెట్టియున్నాను.

ఇది కేవలం చిన్న ప్రార్థనయే, కానీ వెంటనే నేను ఈ విషయమై పౌలాకు ఎలా వ్రాయాలని మరియు అమ్మమ్మ ఎటువంటి వ్యక్తి అనే విషయము మరియు అమ్మమ్మ ఆమెను ముందుగా ఎందువలన తన ఇంట్లోకి ఆహ్వానించిందనే విషయం వ్రాయాలని ఆలోచించడం మొదలుపెట్టాను. ఆమెతో నేను అమ్మమ్మ విశ్వాసమును గురించి పంచుకోవాలనుకున్నాను.

ప్రేమ మరియు కనికరములను గురించిన ప్రార్థన నాకు జవాబిస్తాయని నేను గుర్తించాను ఎందుకంటే నేను పౌలాను నిలదీసేకంటే ఆమెకు సహాయపడాలనుకున్నాను. ఆరాత్రి నా జీవితములో చాలా శక్తివంతమైన పాఠమును నేను నేర్చుకున్నాను. అది క్షమాపణలోని స్వస్థతా శక్తి. నా హృదయము కనికరముతో తాకబడినప్పుడు క్షమాపణ చోటుచేసుకుంది. క్షమాపణ చోటుచేసుకున్నప్పుడు, అది గొప్ప స్వస్థతను తెచ్చింది. అమ్మమ్మ మరణించి సంవత్సరమున్నర అయినప్పటికీ నేనెప్పుడూ అమ్మమ్మ గురించి ఆలోచించినా నేను ఎల్లప్పుడు ఆమె ఎలా మరణించిందనే సన్నివేశాన్ని ఊహించుకునేవాడిని. ఆమె మరణసమయంలో పడిన శ్రమను గురించి ఆలోచించుటే భయంకరమైనది. కానీ నా హృదయమును కనికరముతో కదిలించబడినప్పుడు మరియు తద్వారా క్షమాపణ వెలువడినప్పుడు ఆ క్షణము నుండి నేను మరలా అమ్మమ్మ గురించి ఆలోచించినప్పుడు ఆమె ఎలా మరణించిందనే విషయమును నేను చిత్రించుకొనుట లేదు కానీ ఆమె ఎలా జీవించింది, దేనికొరకు నిలబడింది, దేనిమీద విశ్వాసముంచింది మరియు ఆమె ఎంత గొప్ప అద్భుతమైన వ్యక్తి అనే విషయములను నా మనస్సులో చిత్రీకరించుకున్నాను.

క్షమాపణ అనగా కూపర్ చేసిన దానిని మరచిపోవడం కాదు లేక ఆమె చేసిన దానిని ఎటువంటి పర్యవసానము ఉండదని కూడా అర్థంకాదు. దీని అర్థము కేవలం మరచిపోవడం ఖచ్చితంగా కాదు. అమ్మమ్మకు జరిగిన దానిని నేనెప్పుడూ మరచిపోను, కానీ పౌలా విషయములో నేనేదైనా చేయాలనే తలంపును నేను కలిగియుండవచ్చు, ఆమెకు మంచి విషయాలు జరగాలని కూడా నేను ఆశిస్తున్నాను.

* * *

పైన చెప్పబడిన నిజమైన జీవిత కథలవంటివి చాలా ఉత్తేజపరచేవిగా ఉంటాయి మరియు మనము ఎటువంటి విషయంలోనైనా మనకు జరిగిన వాటినన్నింటిని మించి ఇందులో ఉన్న ప్రతిఒక్కరికీ సుధీర్ఘకాల పరిమితిలో జరుగబోయే ఉత్తమమైనదానిని పొందునిమిత్తము ఎవరినైనా మనము క్షమించవలెనని చూపిస్తున్నాయి. నన్ను గాయపరచినవారు నాకు చేసినదానివైపు కేవలం చూచుట మాత్రమే కాక దానిని ఇంకనూ జాగ్రత్తగా పరిశీలించి వారిని క్షమించి వారికొరకు ప్రార్థించమని దేవుడు నాకు నేర్పించాడు.

## పరిపక్వతలో కోపము వేరుపారుట

మనము మనకు లేక ఇతరులకు అవాస్తవమైనవి జరగాలని ఆశించినట్లయితే అది మన జీవితములలో కోపమునకు కారణమవుతుంది. అన్నియు క్రమముగా జరుగకపోతే

పరిపూర్ణమైన వ్యక్తి దేనిని ఆమోదించడు. మంచి ఎప్పుడు చాలినంత మంచిగా ఉండదు, శ్రేష్టమైనది కూడా శ్రేష్టమైనదిగా కనపడదు. అన్నియు క్రమముగా ఉండవలెను. తాను పరిపూర్ణుడనని యోచించుకునే వ్యక్తి అతడు లేక ఆమె జీవితములో దేవుడు సమతుల్యతను జరిగించునట్లు అనుమతించని యెడల పరిపూర్ణతవైపుకు వెళ్లుట సాధారణముగా ఒత్తిడి మరియు అసంతోషమునకు కారణభూతమవుతుంది.

జీవితము పరిపూర్ణమైనది కాదు మరియు అందులోని ప్రజలు కూడా పరిపూర్ణులు కారు, అయినప్పటికీ మంచి ఉద్ధేశ్యముతో చేయదగిన ఏ పనినైనను పరిపూర్ణం చేయుటకు దేవుడు మనకు సామర్థ్యమును అనుగ్రహించును.

* * *

లిసా యొక్క తల్లి ఆమె విషయములో చాలా కఠినంగా ఉండేది ఎలప్పుడు ఆమె చేయు ప్రతి పనిలో పరిపక్వత కావాలని ఆజ్ఞాపించేది. లిసా సంగీతంలో ప్రజ్ఞావంతురాలు కానప్పటికీ ఆమె ఖచ్చితంగా పియానో వాయించాలని ప్రతి గంట గంటకు నేర్చుకోమని ఆమె తల్లి బలవంతం చేసేది. ఆమె లిసాను ఎప్పుడూ అభినందించలేదు మరియు పొరపాటున ఎప్పుడైనా అభినందిస్తే వెంటనే ఆమె లక్ష్యమును గురించి జ్ఞాపకం చేస్తూ ఉంటుంది. ఫలితంగా, లిసా హృదయలోతులో ఆమె మీద ఆమెకు కోపము వేరులతో పాతుకుపోయి వుండటంతో ఆమె చేసే ప్రతి పనిలోనూ పతనమునే చూస్తుంది. ఆమె చాలా నిబంధనలలో జీవిస్తుంది కాబట్టి ఆమె తన భర్త మరియు పిల్లలు తమ సంబంధాల ద్వారా ఆమెను సంతోషపరచడం చాలా కష్టం. 30 సంవత్సరాల వయస్సులో లీసా అల్సరు వ్యాధిని మరియు ఇరిటబుల్ బొవేల్ సిండ్రోమ్ అనే వ్యాధులకు గురైంది మరియు ఆ రెండు వ్యాధులు ఒత్తిడి ద్వారా సంభవిస్తాయి కాబట్టి ఆమె వాటి ప్రభావంలో జీవించసాగింది.

లీసా ప్రస్తుతం ఒక క్రైస్తవ కౌన్సలర్‌తో పనిచేస్తుంది కాబట్టి కొంచము కుదుటపడింది కానీ, అది అనుదిన యుద్ధమే. జీవితము ప్రతిరోజు సంభవిస్తూనే ఉంటుంది మరియు ప్రతిరోజు ముగింపులో ఖచ్చితంగా ఏదైనా అంసంపూర్ణమైనది జరుగుతుంది కానీ దానిని గురించి ఆమె చింతించకుండావుండునట్లు లీసా సిద్ధపడవలెను. ఆమె పరిపక్వతయనే బంధకంలోనుండి విడిపించబడాలి కానీ ఈ విషయుములో ఆమె మనస్సు నూతనీకరించబడడానికి కొంతసమయం పడుతుంది. లీసా దేవుని వాక్యము ఏమి చెప్తుందో దానిని నమ్ముట ద్వారా మరియు ఆమె తల్లి దేనినైతే కోరుతుందో దాని జ్ఞాపకములపై ఆధారపడే పరిస్థితుల ప్రకారముకాక దేవుని వాక్య ప్రకారము పనిచేయుట నేర్చుకోవలసియున్నది.

యేసు మాత్రమే ధర్మశాస్త్రముపరిపూర్ణతను నెరవేర్చుటకు సమర్థుడు మరియు ఆయన మన పక్షముగా దీనిని నెరవేర్చాడు గనుక మనము స్వేచ్ఛను పొందియున్నాము. మనకు పరిపూర్ణ హృదయ ప్రవర్తన ఉన్నప్పటికీ మనము ఇహలోక శరీరములో మరియు రక్తమాంసములో నివసించున్నంతకాలము మరియు మన ప్రాణములు మన చుట్టూ ఉన్న వాటితో ప్రభావితం చేయబడుచున్నంతకాలము మనము కొంతైనా అసంపూర్ణతను కలిగియుంటాము. దేవుని వాక్యము ధ్యానించుట మరియు ఆయనతో సమయము గడుపుట ద్వారా మనము పరిపూర్ణతవైపు వెళ్ళాము కానీ, మనము వెళ్ళే ప్రదేశములో ఏ మార్గములోనైతే ఉన్నామో అక్కడ మనము ఆనందముగా ఉండుటకు నేర్చుకోవాలి.

జీవితము ఒక ప్రయాణము గురించి మాత్రమే కానీ గమ్యము గురించి కాదు.

మన బలహీనతలలో దేవుని శక్తి పరిపూర్ణమగుచున్నది. మనము బలవంతులము కాగలము కానీ కేవలము ఆయనలో మాత్రమే. మన మీద మనము కోపమును కలిగియుండుటవలన ఏ మాత్రము ఉపయోగములేదు ఎందుకంటే మనము అన్నివేళలా పరిపూర్ణులము కాలేము. నేను చేయగలిగినంత ఉత్తమమైనది చేయుటకు నేర్చుకున్నాను మరియు మిగిలినది దేవుడు చేస్తాడు.

## తీర్చబడని అవసరతలు

మనందరికీ చట్టబద్ధమైన అవసరతలుంటాయి మరియు వాటిలో కొన్ని అవసరతలను తీర్చుకొనునట్లు మనకు సంబంధించిన వారినుండి ఎదురుచూచుట తప్పేమి కాదు. ఏదిఏమైనా వాటికొరకు మనము మొదటిగా దేవునివైపు చూచుట మరియు ఇతరుల ద్వారా ఆ పని జరిగించునట్లు ఆయనయందు నమ్మికయుంచుట అనునది ఖచ్చితమైనది. అనేకమంది ప్రజలు తమకు వ్యతిరేకభావనలు గలవారివైపు తమ మొగ్గుచూపుతారు. దేవుడు మనందరిని విభిన్నముగా సృష్టించాడు కాబట్టి మనము ఒకరికొకరము అవసరము. ఏ ఒక్కరు కూడా అన్నింటిని కలిగియుండరు కానీ, మనలో ప్రతిఒక్కరూ ఆరోగ్యకరమైన సమతుల్య జీవితాన్ని జీవించునట్లు అవసరమైన భాగములను కలిగియున్నాము. నేను చాలా తొందరపడతాను మరియు నా భర్త కొంచము నెమ్మది. అనేక సంవత్సరాలు ఇదే మా వాదనలకు కారణమైయున్నది, కానీ ఇప్పుడు నేను కొన్నిసార్లు ఆయన వేగమును పెంచుటకు ప్రయత్నిస్తాను. మరియు ఆయన నన్ను నెమ్మదిపరుస్తాడు కాబట్టి నేను ఎక్కువగా ఆవేశపడను. మేమిద్దరము కలసి సరితూగగలుగుతున్నాము. మీరు కూడా ఇటువంటి పరిస్థితిలోనే ఉండవచ్చు, కానీ నీవు దీనిని సరిగ్గా చూడనియెడల ఇతరులు మీకేదో ఇవ్వాలని ఆశిస్తూ ఉంటావు గానీ నీవు దాని అవసరత కలిగియున్నావనే విషయం కూడా వారికి తెలియదు ఎందుకంటే వారు మీకంటే విభిన్నమైనవారు.

దేవుడు మీ న్యాయబద్ధమైన అవసరతలన్నియు తీరుస్తాడని నేను నమ్ముతున్నాను, కానీ, ఆయన ఎన్నుకున్నవారి ద్వారా ఆయన దానిని జరిగిస్తాడు. డేవ్ నన్ను అర్థంచేసుకోడని లేక మా సమస్యలను తీర్చుకొనునట్లు నాతో మాట్లాడుటకు సమయమును వెచ్చించడని నేను చాలా సమయం ఆయనపై కోపముతో గడిపాను. ఆయన ప్రణాళిక చాలా సులభమైనది, ఆయన సమస్యను గుర్తించి, మనమేమి చేయగలమో దానిని చేసి తరువాత మన భారమును దేవునిపై మోపుమని అంటాడు (1 పేతురు 5:7). మరోవైపు నేనేమి చేయగలననే విషయమును గురించి ఆలోచించేదానను. డేవ్ ఖచ్చితంగా సరిగ్గానే ఆలోచిస్తాడు, కానీ నేను ఆయనకంటే విభిన్నమైన వ్యక్తిత్వమును కలిగియుండుట మాత్రమే కాక దేవునియందు నమ్మికయుంచుటలో నేను తక్కువ పరిపక్వతను కలిగియున్నాను.

సంవత్సరాలు గడుచుచుండగా తీర్చబడని అవసరతలను నా మనస్సులోనుండి తీసివేయుట ప్రారంభించాను ఎందుకనగా వాటి వలన క్రమేణా నా జీవితములో కోపము వేరులతో నింపబడియుంటుంది కాబట్టి నేను కలిగిన అవసరతలన్నింటిలో నేను దేవునిపై ఆధారపడుట నేర్చుకున్నాను. డేవ్ నన్ను ప్రేమిస్తున్నాడనియు మరియు ఆయన నా అవసరతలన్నియు తీర్చుటకు సిద్ధముగా ఉన్నాడనియు నేనెరుగుదును కానీ సత్యమేదనగా ఆయన వాటివైపు ఎల్లప్పుడు చూడడు ఎందుకనగా దేవుడు ఆయనను నాతో ఉండునట్లు చేయుటలో అది భాగము కాదు. డేవ్ చేసిన అద్భుతకార్యములవైపు చూచుటను నేను నేర్చుకున్నాను మరియు ఆయన చేయని కొన్నింటివైపు చూడటం మానివేశాను.

నేను కృతజ్ఞత చూపునట్లు కలిగియున్న గొప్ప హృదయమేదనగా దానిలో కోపమును మరియు అసహనమును ఉంచుకొనకపోవుటలో ఆయన విజయం సాధించాడు. కృతజ్ఞత కలిగియుండండి మరియు ధృఢంగా కోపమును ఎదిరించండి ఎందుకనగా మీరు దీనిని చేయనియెడల ఇతరులు గాయపరిచినంత ఎక్కువగా అది మిమ్ములను గాయపరుస్తుంది.

## సరిదిద్దుకునే అవసరత

మా వివాహప్రారంభ సంవత్సరాలలో నాకు ముందుగా ఇష్టం లేకపోయినప్పటికీ డేవ్ నన్ను సరిదిద్ధవలసిన అవసరత ఉండియున్నది. ఆయన దానిని చేశాడు ఎందుకనగా ఆయన మా సంబంధము ఆరోగ్యముగా ఉండవలెనని ఆశించియున్నాడు. బైబిల్ మనకు బోధించునదేమనగా నిజమైన స్నేహితుడు మనకు అవసరమైన చోట గాయములు చేయును మరియు సరిదిద్దును. తప్పుడు ప్రవర్తనను నిర్లక్ష్యము చేయుట కొన్నిసార్లు సులభమే ఎందుకనగా మనకు దిద్దుబాటు అవసరమైనప్పుడు నటించుటకు ఇష్టపడము కానీ ఇతరుల యెడల యథార్థమైన బాధ్యత ఉంటే అది చేయుటకు మనలను అనుమతించదు.

చిన్నారులు కేవలం ప్రేమ మరియు ఆప్యాయతలను కోరుట మాత్రమే కాక వారికి దిద్దుబాటు కూడా అవసరము. చిన్నారులను సరిదిద్దనట్లయితే వారు తిరుగుబాటుదారులై గౌరవించదగని వ్యక్తులుగా మారుతారు. జైలులో ఉన్న అనేకమంది స్త్రీలు మరియు పురుషులు చెప్పునదేమనగా వారి తల్లిదండ్రులు సరియైన విధంగా వారిని సరిదిద్దలేదని చెప్పారు. మా కుమార్తె సాండ్రా మరియు ఆమె భర్త స్టీవ్‌కు ఇద్దరు కవల ఆడపిల్లలు కలిగియున్నారు మరియు వారికి ఇప్పుడు 8 సంవత్సరాల వయస్సు. సాండ్రా మరియు స్టీవ్ చాలా మంచి తల్లిదండ్రులు మరియు పిల్లలయెడల ఎంతో ప్రేమను చూపిస్తారు కానీ వారు తమ దిద్దుబాటులోకూడా చాలా స్థిరంగా ఉంటారు, మా మనవరాలు ఏంజల్ తాను ఒక అబద్ధము చెప్పినందుకు ఒక రోజంతా గదిలో ఉంచబడిన సన్నివేశమును గురించి ఆమె తల్లికి వ్రాసిన ఒక నోట్ మీకు తెలియజేస్తాను.

*"ప్రియమైన అమ్మా, నేను నిన్ను ఎంతగానో ప్రేమిస్తున్నాను, నీయెడల నేను శ్రద్ధ కలిగియున్నాను మరియు నేను నిన్ను ఎంతో ఎంతో ఎంతో ప్రేమిస్తున్నానని నీవు తెలుసుకోవాలనుకుంటున్నాను."*

ఏంజల్ తాను సరిచేయబడుట చాలా అవసరమని తనకు తెలియును మరియు అది తన తల్లిదండ్రులు ప్రేమ పూర్వకమైన కార్యమేనని ఆమెకు తెలియును. ఆ పాప తన తండ్రికి కూడా అటువంటి నోట్ ఒకటి వ్రాసింది.

దేవుని వాక్యము మనకు తెలియజేయునదేమనగా దేవుడు తాను ప్రేమించువారిని గద్దించును (సరిచేయును) (హెబ్రీయులకు 12:6). ఆయన మనకు ఒక ఉదాహరణను ఉంచియున్నాడు మరియు మనము మన పిల్లలయెడల దానిని చూపవలెనని ఆశించు చున్నాడు. మీ పిల్లలకు అత్యంత ప్రేమను మరియు క్షమాపణను చూపండి మరియు అవసరమైనయెడల దిద్దుబాటు మరియు సరిచేయుటను కూడా అందించండి.

కోపమును గురించి అనేక వేరులు మన జీవితమును స్వాధీనం చేసుకుంటాయి మరియు బహుశా ఇక్కడ మీ కోపము యొక్క వేరులు సంబోధించబడలేదు. మీరెందుకు కోపంగా ఉన్నారనే విషయమును మీకు చూపమని దేవుని అడగండి. మీరు కోపము కలిగియున్నప్పుడు కేవలము దానికి కారణము మాత్రమే వెదకవద్దు గానీ మీ జీవితములో అటువంటి సంఘటనలే ముందు జరిగాయేమో ఆలోచించండి. ఏదైనా పద్ధతి ఉన్నదా?

సమస్యయొక్క వేరును అర్థము చేసుకొనునప్పుడు దానంతట అదే సమస్యను పరిష్కరించదు, అది జ్ఞానమును మరియు అవగాహనను తీసుకువచ్చును, అదియే స్వస్థతవైపునకు మొదటి గొప్ప అడుగు.

మన జీవితాల్లో మనకు అనేక అవసరతలున్నాయి మరియు ఆ అవసరతలు తీర్చబడనియెడల అవి మనకు కోపమును కలిగించుటకు కారణమవ్వచ్చు, కానీ సత్యము మనలను స్వతంత్రులనుగా చేయును. మన కోపము ఎక్కడ మొలకెత్తినదో తెలుసుకొనుట ద్వారా స్వస్థతా ప్రక్రియను ప్రారంభించుటకు చాలినంత సత్యమును అందిస్తుంది.

అధ్యాయము

# 4

# అసూయ యొక్క వేరులు

క్రోధము క్రూరమైనది కోపము వరదవలె పొర్లునది. రోషము ఎదుట ఎవడు నిలువగలడు?

*సామెతలు 27:4*

అసూయ చాలా భయంకరమైనది. అది అనుమానించదగిన వికృతమైనదిగా పరిగణించబడినది మరియు దీనికి కారణము ఎవరైతే దీనిని తమ హృదయములలోనికి అనుమతినిస్తారో వారి జీవితాలను అది కబళించివేస్తుంది. సామెతలు 27:4 ప్రకారము అది ఉగ్రత మరియు కోపముకంటే భయంకరమైనది. అసూయయనునది ఎంత గొప్ప సమస్యయనగా దానిని గురించి వ్రాయుటకు ఒక అధ్యాయం సరిపోదు.

* * *

జెన్నిఫర్ తన జీవితమును తన సోదరియైన జాక్‌తో పోల్చుకోవడంతో గడిపింది: వారిద్దరు కవలలు కానీ ఒకే పోలికలో పుట్టలేదు. జాక్ ముందుగా జన్మించింది మరియు ఆమె అందరితో కలివిడిగా ఉండి ఆకర్షించే మనస్తత్వమును కలిగియుండగా, జెన్నిఫర్ మాత్రము సిగ్గు బిడియం కలిగి నెమ్మదిగా ఉండే వ్యక్తి. జెన్నిఫర్ తన సామర్థ్యములను అభివృద్ధి పరచుకోవలసియుండగా తన సోదరి చేయగలిగిన దానిని చూసి ఓర్చుకోలేని అసూయ అను సోమరితనమును అలవరచుకున్నది. మనము కావాలని కోరుకున్నదానిని ఇతరులు కలిగియుంటే దానిని చూసి ఓర్వలేక తమమీద తాము జాలి పడుతూ ఏ పనిచేయకుండా

ఉండే సోమరితనమునే అసూయయని నేనంటాను. అవును, జాక్ అనేకవిధాలుగా నిపుణత కలిగిన వ్యక్తి కానీ వాస్తవముగా జెన్నిఫర్ కూడా కలిగియున్నది; అయినను తన సోదరియెడల ఆమె కలిగియున్న చేదుభావములు ఆమెలోని తలాంతులవైపు కూడా చూడనియ్యకుండా అడ్డుపడుతుంది. సంవత్సరములు జరుగుతున్న కొలదీ ఎంతగా సన్నిహితంగా మరియు ప్రేమతో సోదరీమణుల మధ్య ఉండే మరియు ఉండాల్సిన సంబంధం జెన్నిఫర్ వలన పోటీగా మారిపోయింది. జెన్నిఫర్ హృదయంలో ఎల్లప్పుడూ నిలిచియున్న అసూయ ఆమె యౌవనకాల సంవత్సరములన్నియు చీకటినీడగా మిగిలిపోయాయి. జాక్ చాలా ఆనందముగా మరియు జీవముతో నిండియుండి తన సోదరి ప్రవర్తనలోని చేదును ఎక్కువ పట్టించుకునేది కాదు అది జెన్నిఫర్‌ను మరింతగా మండిపడేటట్టు చేసింది. ఆమె ఎంత అసంతోషంగా ఉన్నదనే విషయం తన సోదరి గమనించాలని ఆశించేది మరియు తన సోదరికూడా ఆమెలాగానే అసంతోషంగా ఉండాలని ఆశించేది.

వారు పెద్దవాళ్లై వారికి పిల్లలు కలిగేటప్పటికీ జాక్ ఒక సమస్య ఉందని గుర్తించింది కానీ ఆమె జెన్నిఫర్‌తో సంబంధమును కలిగియుండుటకు ఎంత ప్రయత్నించినప్పటికీ అది ఎంత మాత్రము పనిచేయలేదు. వారు సాంఘికంగా ఒకరంటే ఒకరు మర్యాదగానే ప్రవర్తించారు కానీ వారిమధ్య దూరం మాత్రం మిగిలేవున్నది. ఈ కోపమనే అంతర్‌ప్రవాహం అందరు అనుభవించగలిగారు మరియు ఒక అమ్మాయిలోని అసౌకర్యము మరియు అసూయవలన కుటుంబమంతా బాధపడవలసివచ్చింది.

ప్రజల జీవితాల్లో ఇటువంటి చక్రము ఎందుకిలా ప్రారంభమవుతుంది? సాతానుడు ఎల్లప్పుడూ తిరుగులాడుతూ ప్రజలమధ్యలో ముఖ్యంగా కుటుంబాల్లో ఏవిధంగా జగడములను కల్పించాలా అని ప్రయత్నిస్తుంటాడు. అదేరోజున జెన్నిఫర్ తల్లిదండ్రులు జాక్ చేసిన మంచి పనిని అభినందించారు మరియు జెన్నిఫర్ చేసిన చెడ్డపనిని సరిచేశారు మరియు దీనిని అవకాశంగా తీసుకుని సాతానుడు స్వయంసందేహమనే విత్తనమును చేదును విత్తడానికి వాడుకున్నాడు. ఇటువంటి 1000 సంఘటనలు ఉండవచ్చు, కానీ ఫలితం మాత్రం అదేవిధంగా ఉంటుంది. అసూయతో వేరుకట్టబడిన ఘర్షణలో మనం జీవిస్తూ ఉంటే మనము శాంతిని, ఆనందము మరియు దేవుడు మనలను అనుభవించాలని ఆశించిన సమృద్ధిజీవమును కోల్పోతాము.

ప్రజలను నడిపించుటలో దేవుడు మోషేకు ఇచ్చిన పదవ ఆజ్ఞ ఏదనగా “నీ పొరుగువాని ఇల్లు ఆశింపకూడదు. నీ పొరుగువాని భార్యనైనను అతని దాసినైనను అతని ఎద్దునైనను అతని గాడిదనైనను నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు” (నిర్గమకాండము 20:17) అని చెప్పబడింది. ఈ ఆజ్ఞయొక్క అర్థమేదనగా ఇతరులు కలిగియున్నదాని యెడల మనము అసూయ లేక శతృత్వమును కలిగియుండరాదు. అసూయయనునది

హృదయముయొక్క పాపము. అది జగడము మరియు కోపమును కలిగించే ప్రవర్తనను పెంచును మరియు అది విభజనను తెస్తుంది. ఇతరుల ఆశీర్వాదము నిమిత్తము సంతోషంగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు మరియు మనము దానిని చేసేంతవరకు మనము సాధారణముగా మనము కోరిన దానిని పొందలేము లేక మనము కోరినదానిని మనము పొందిన యెడల మనము సంతోషముగా మరియు తృప్తిగా ఉండలేము ఎందుకనగా మనము ఎల్లప్పుడు మనకంటే ఎక్కువగా ఉన్నవారిని చూసి తిరిగి మనలో మనము అసంతోషంగా ఉండిపోతాము.

అపొస్తలుడైన పౌలు ఎవరి వెండిని మరియు బంగారమును లేక విలువగల వస్త్రములను ఆశించలేదని చెప్పాడు. (అపోస్తలుల కార్యములు 20:33). దేవుడు అతనిని ఏమి చేయమని పిలిచాడో మరియు ఏవిధంగా ఉండుటకు సృష్టించాడో అందులోనే ఆయన సంతృప్తిగా ఉన్నాడు. నివసించుటకు ఆశీర్వాదకరమైన స్థలమే సంతృప్తి, కానీ దానిని కేవలం కొందరు మాత్రమే పొందుకుంటారు మరియు అందులో ధీర్ఘకాలము నివసిస్తారు. పౌలుకు ఒక రహస్యం తెలుసు. ఆయన దేవుని చిత్తంలో ఉన్నాడని ఆయనకు తెలుసు మరియు సరియైన కాలములో ఆయనకు సరియైన దానిని దేవుడు అనుగ్రహిస్తాడని కూడా తెలియును. ఆయన కోరికలు లేని నిర్జీవమైన వ్యక్తి కాడు, కానీ దేవుని మంచితనములో మరియు జ్ఞానములో సంపూర్ణ నమ్మకము కలిగిన విశ్వాసియైన వ్యక్తి.

బాప్తిస్మమిచ్చు యోహాను మరియొక దైవజనుడు మరియు ఆయనకు ఎటువంటి అసూయలేదు. యోహాను 3:25-27లో బైబిల్ శుద్ధీకరణాచారమును గురించి యేసు శిష్యులకు మరియు యోహాను శిష్యుల మధ్య వాగ్వివాదం జరిగినట్లు చెప్పబడింది. యోహాను ప్రజలకు బాప్తిస్మమిస్తూ ఉన్నాడు మరియు యేసు శిష్యులు కూడా అతనితో వచ్చిరి మరియు యేసు కూడా బాప్తిస్మమిచ్చుచుండగా ప్రజలు యేసువైపు తిరుగుతున్నారు. అసూయయొక్క వేరులు కోపమునకు కారణమయ్యాయి. ఆ సంగతి యోహానుకు తెలియవచ్చినప్పుడు ఆయన వారితో "ఒకనికి పరలోకమునుండి అనుగ్రహింపబడితేనేకానీ (అతడు దేనిని అడుగలేడు మరియు అతడు తనకొరకు దేనిని తీసుకోలేడు) యెవడును ఏమియు పొందనేరడు (పరలోకమునుండి వచ్చిన బహుమానమును ఒక వ్యక్తి పొందుకొనుటకు అతడు యోగ్యుడై ఉంటేనే కాని పొందనేరడు మరియు అతనికి మరి ఏ ఆధారములేదు) అని చెప్పాడు."

నేను నా స్వంత జీవితములో అసూయతో నిండియున్నప్పుడు మరియు కోపమును కలిగియున్నప్పుడు నేను ఇతరులు కలిగియున్న దానిని నేను కలిగియుండలేదు, ఈ లేఖనములు నాకు నిజముగా సహాయపడ్డాయి. నేను దేవునిని నమ్మినట్లయితే ఆయన నాకు అనుగ్రహించినది సరియైనదని మరియు ఆయన (దేవుడు) ఇతరులకు ఇచ్చినదానియెడల నేను అసూయపడరాదని గ్రహించుట ప్రారంభించాను.

మన గురించి మనము తెలుసుకొనుటకంటే దేవునికే మనగురించి ఎక్కువగా తెలియును, మరియు మనము ఆయన మంచితనమును నమ్మినట్లయితే సరియైన సమయములో ఆయన మనకు చెందవలసిన ఏ మంచిదానినైనా బిగపట్టడు కాబట్టి మన సంతృప్తిలో ఆనందించగలము.

అపొస్తలుడైన యాకోబు మనకు తెలియజేయునదేమనగా జగడము (విరోధము మరియు కలతలు) మరియు విభేదాలు (పోట్లాటలు మరియు వ్యాజ్యములు) మన దేహంలో ఎల్లప్పుడు యుద్ధంచేసే ఆశలనుండి ఉద్భవిస్తాయి. ఇతరులు కలిగియున్న దానిని బట్టి అసూయపడుతూ వాటిని ఆశిస్తాము మరియు మన వాంఛలు తీర్చబడవు. అప్పుడు మనము ద్వేషించుట ప్రారంభిస్తాము మరియు హృదయమునకు సంబంధించినంతవరకు అది హత్యవంటిది. ప్రజలు శతృత్వము మరియు కోపముతో మండిపోతారు మరియు వారు వెదికే ఆనందములో వారికి సంతృప్తి లేదని యాకోబు తెలియజేశాడు. యాకోబు చెప్పిన ఒక మాట నాజీవితంలో చాలా ప్రముఖ స్థానామును సంపాదించుకున్నది:

...దేవుని అడుగనందున మీకేమియు దొరకదు

*యాకోబు 4:2*

ఈవచనముల ద్వారా ఇతరులు కలిగియున్న దానిని చూసి అసూయపడుటనుండి మరియు నేను దేనినైతే కావాలని కోరుకుంటానో దానిని పొందనప్పుడు కలిగే ఆశాభంగమునుండి నేను విడిపించబడ్డాను. నేను దేనినైతే కావాలని కోరుకుంటానో నేను దానికొరకు అడిగేదానిని మరియు ఒకవేళ నేను చేసేది సరియైనదైనయెడల ఆయన తన అనుకూల సమయంలో నాకు అనుగ్రహిస్తాడు. దేవునితో పొందుకునేది అనేకం కలదు. ఇతరులు దేనినైతే కలిగియున్నారో దానిని దేవుడు మనకు అనుగ్రహించపోవచ్చు కానీ, మనము ఆయనయందు మరియు ఆయన సమయమందు నమ్మకముంచిన యెడల ఆయన మనకు ఎల్లప్పుడు సమృద్ధిని అనుగ్రహించును.

నేను తరువాత నేర్చుకున్నదేమనగా నేను అడిగినదానిని దేవుడు నాకు అనుగ్రహించని యెడల ఆయన నాకివ్వకుండా తీసివేస్తున్నాడని అర్థంకాదు గానీ ఆయన నాకు ఇచ్చుటకు ఆయన ఉత్తమమైనదానిని కలిగియున్నాడని మరియు దాని కొరకు నేను సంతృప్తిగా ఎదురుచూడాలి. దీనికంటే ముందు అర్థము చేసుకొనవలసినదేమనగా "దేవునిని అడుగనందున మీకేమియు దొరకదు", నేను శరీరరీతిగా పనిచేయుచున్నాను మరియు నా స్వంత తలంపులను మరియు ప్రణాళికలను చేయాలని ప్రయత్నిస్తున్నాను కాబట్టి నాహృదయమంతా పూర్తి జగడముతో నిండియున్నది. నేను ఏది కావాలనుకున్నానో నిర్ణయించుకున్నాను మరియు దానిని దేవుడు నాకివ్వవలసియున్నది నిర్ణయించాను. నేను స్వార్థపరమైన మరియు ఎదగని ప్రవర్తనను కలిగియున్నాను. అసూయ చాలా క్రూరమైనది.

## హింసాత్మకముగా మారిన ద్వేషము

సౌలు చాలా కోపముతో నిండినవాడై దావీదును చంపుటకు అనేకసార్లు ప్రయత్నించాడు మరియు దానికి కారణము తన స్థానమును దావీదు పొందినందుకు ఏర్పడిన భయమనే వేరులు కలిగిన అతని కోపము అసూయ యొక్క ఫలితమే (1 సమూయేలు 18:6-12). సౌలు ఎంత పగపట్టాడంటే తన కుమారుడైన యోనాతాను మరియు దావీదులు స్నేహంగా ఉన్నారు కాబట్టి కోపంతో దావీదుపై తన ఈటెను కూడా విసిరాడు (1 సమూయేలు 20:30-34). మనము అతని కోపము మరియు అసూయలు అతనిలో ఆగ్రహముగా మారి అతనిని హింసాత్మకంగా మార్చినట్లు చూస్తున్నాము.

బైబిల్‌లో అనేక ఉదాహరణలున్నాయి కానీ మనము ఇతరుల జీవితములోని ఘట్టములను చదువుటకు ఇష్టపడము మరియు మన స్వంత సమస్యలను నిర్లక్ష్యము చేస్తాము. మీరు ఎవరియెడలనైనా అసూయను కలిగియున్నారా? మీకంటే ఎవరైనా ఆటపాటల్లో, వ్యాపారములో లేక మీ జీవితములో మరే ఇతర పరిస్థితిలోనైనా ఉత్తమముగా ఉంటే మీరు కోపగించుకున్నారా? అనేకసార్లు ఆటలపోటీల్లో కొందరు కోపముతో ఇతరులను గేలిచేయుటను గమనించియుంటాము. మనమందరము గెలవాలనుకుంటాము, కానీ మనము ఖచ్చితముగా గెలవాలనుకున్నప్పుడు మనకంటే బాగుగా ఆడే వారిమీద చాలా ఆగ్రహమును కలిగియుంటాము కాబట్టి మనము తప్పుచేస్తున్నాము. చర్చిలో జరిగే వాలీబాల్ లీగ్ పోటీలను చూస్తున్నప్పుడు క్రైస్తవులు ఆ పోటీల్లో అన్యులవలె ప్రవర్తించుట నేను చూశాను. ఈ అసూయతో నిండిన కళ్ళు ప్రతిఒక్కరిమీద ఉంటాయి కాబట్టి మనము జాగ్రత్తగా ఉండాలి.

మీరు ఎవరిమీదైనా ఎటువంటి అసూయను కలిగియున్నట్లు మీరు భావించినయెడల మీకు మీరు ఒక ఉపకారము చేసుకుని దానినుండి బయటికి రండి, ఎందుకంటే అసూయను కలిగియున్నందువలన దు:ఖము తప్ప మీరేమియు సాధించలేరు. దేవుడు మనలో ప్రతిఒక్కరియెడల ఒక ప్రత్యేక ప్రణాళికను కలిగియున్నాడు. మనందరము విభిన్నమైనవారమే కానీ, సమాన విలువ కలిగినవారము మరియు దానిని తెలుసుకొనుట వలన మనము ఎవరమైయున్నాము మరియు దేనిని కలిగియున్నామనే దానితో సంతృప్తి చెందుతాము.

## విభిన్నమైనవారమే కానీ తక్కువారము కాదు

మన సమాజములో పోల్చుకొనుట మరియు పోటీపడుటయునునవన్నియు చాలా బాధాకరమైనవి మరియు అధిక కోపము, విభజనకు ఇవి మూలకారణములు. మనము కేవలం ఇతరుల కంటే విభిన్నమైనవారమంటే, మనము ఇతరులకంటే ఎక్కువ లేక తక్కువ

అని అర్థము కాదు. వాటి వాటి విధానంలో అన్నియు విలువైనవే. నా చేతులు నా కాళ్ళకంటే విభిన్నమైనవే, అయినను అవి ఒకదానిమీద మరొకదానికి అసూయలేదు. అవి అందమైనవిగా కలసి దేవుడు వాటికి నియమించిన ప్రక్రియ చొప్పున పనిచేస్తాయి. దేవుడు మనలను కూడా దీనిని చేయమంటున్నాడు. ఆయన మన వ్యక్తిగతమైన అందమును మరియు విలువను చూడాలనుకుంటున్నాడు మరియు మనము మరియొకరికంటే విభిన్నముగా ఉన్నాము కాబట్టి తక్కువగా భావించడు. ఒక పరిచారకుడు ఈ విధంగా అన్నారు “మన స్వంతజనుల మధ్య మనము సౌకర్యముగా ఉండుట నేర్చుకొనవలెను.”

కోపము అనునది న్యూనతాభావమును ప్రతిబింబింపచేస్తుంది. మనము ఇతరులతో సమానులమని భావించాలేతప్ప వారికంటే తక్కువగా భావించనవసరములేదు లేక ఎక్కువగా కూడా భావించనవసరములేదు. యేసే గొప్ప సమపరచువాడు! ఆయన ద్వారా మనందరము సమానమే. ఇందులో యూదుడని గ్రీసుదేశస్తుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీయని లేదు, కానీ మనమనందరము యేసుక్రీస్తునందు ఏకముగా ఉన్నాము. (గలతీయులకు 3:28). మనము దేనిని చేయగలమో దానిని బట్టి మనకు విలువలేదు కానీ మనము ఎవరిలో ఉన్నామో లేక ఎవరికి చెందియున్నామో దానిని బట్టియే మనకు విలువ ఉన్నది. మనము దేవునికి చెందినవారము మరియు మన పోలికలు, తలాంతులు మరియు ఇతర సామర్థ్యతలు ఆయననుండియే వచ్చును. ఒక పొట్టివాడు చింతించుట ద్వారా లేక తనకంటే పొడవుగా ఉన్నవ్యక్తి మీద అసూయపడుట ద్వారా తన ఎత్తును ఒక మూర కూడా ఎక్కువ చేసుకోలేడు. అతడు చేయగలిగినదేమనగా తన జీవితములో ఉత్తమమైనది చేయుటకు కష్టపడవలెను మరియు తనను తాను ఎవరితోను పోల్చుకొనకూడదు.

జక్కయ్య ఎత్తును బట్టి చూస్తే చాలా పొట్టివాడు. యేసు అటుగా వెళ్తున్నాడని అతడు వినినప్పుడు అతడు నిజంగా ఆయనను చూడాలని ఆశించాడు, కానీ అతడు పొట్టివాడు కాబట్టి గొప్ప జనసమూహము మధ్యలో ఆయనను చూడలేడని అతనికి తెలియును. జక్కయ్య తన ఎత్తును బట్టి కృంగియుండవచ్చు. అతడు తనను తాను అంగవైకల్యముగలవానిగా ఎంచుకొని తనమీద తాను జాలిపడుతూ నిశ్చలముగా ఉండియుండవచ్చు. కానీ జక్కయ్య దేనిని చేయలేదు. అతడు జనసమూహముదాటి వెళ్ళి అతడు యేసును స్పష్టంగా చూచునట్లు ఒక చెట్టు ఎక్కాడు. యేసు అటువెళ్ళుచుండగా, చెట్టుమీద ఉన్న జక్కయ్యను చూసి, జక్కయ్యా త్వరగా దిగిరా నేడు నేను నీ ఇంటిలో భోజనము చేయవలసియున్నదని చెప్పెను. (లూకా 19:1-6). యేసును సంతోషపరిచే వైఖరిని కలిగియున్న జక్కయ్య యొక్క కథను నాకు అన్నింటిలో చాలా ప్రియమైనది. ఆయన ఆ వైఖరిని ఇష్టపడ్డాడు కాబట్టి అతనితో ప్రత్యేకసమయము గడిపాడు. జక్కయ్య ఎత్తులో తాను చాలా పొట్టివాడనని కోపమును కలిగియున్నట్లయితే ఇంత మంచి అవకాశమును కోల్పోయేవాడు.

ఇప్పుడే నీవు కోపమును కలిగియుండకూడని విషయాలలో లేక నీకు ఇష్టములేని విషయాలలో కోపమును కలిగియున్నట్లయితే మీరు జక్కయ్య జీవితమునుండి ఒక పాఠమును నేర్చుకొనవలెనని నేను బలముగా మిమ్మును ప్రోత్సహిస్తున్నాను. మీరు చేయుపనిలో మీరు ఉత్తమముగా పనిచేయండి అప్పుడు దేవుడు మీ జీవితములో మార్పు కలుగునట్లు మిమ్మును హెచ్చించును. దేవుడు మిమ్మును తన స్వహస్తములతో మీ తల్లి గర్భమున మిమ్మును జాగ్రత్తగా నిర్మించియున్నాడని గుర్తించండి మరియు ఆయన ఎన్నడూ పొరపాటు చేయడు. దేవుడు చేసిన సమస్తమును మంచిదిగా ఉండెను మరియు అందులో నీవు కూడా.

మీ భౌతిక రూపమును మరియు సామర్థ్యములలో మీకు నచ్చనివాటి జాబితాను మీరు సమయం తీసుకొని ఒక కాగితము మీద వ్రాయమని మీకు సలహా ఇస్తున్నాను. మీరు దానిని చేసిన తరువాత దేవుడు మీకొరకు ఏర్పరచిన వాటిని నచ్చనందుకు దేవుని వద్ద క్షమాపణ అడిగి ఆ పేపరు చింపివేయండి మరియు దేవుడు మీకు సంపూర్ణంగా మరియు నిండుగా మీరు మీరుగా ఉండడానికి సహాయపడమని అడగండి.

నేను ఉత్తమమైనదానిని నేర్చుకొనునంతవరకు నా స్వరము మృదువుగా ఉండాలని, నా కాళ్ళు సన్నగా ఉండాలని మరియు నా జుట్టు వత్తుగా ఉండాలని ఆశించేదానిని. నేను కోరుకొనిన దానిని కలిగియున్న స్త్రీలను చూసినప్పుడు నాలో నేను నా జీవితములో నుండి వారిని త్రోసివేయాలని భావించేదానిని. మనము ఎవరిమీదనైనా అసూయను కలిగియున్నప్పుడు వారితో మనము ఆనందించవలసిన సన్నివేశాలనుండి మనలను దూరంచేస్తుంది. నేను ఏదైతే నాలో ఉండాలని ఆశించానో అది ఇతరులలో ఉన్నప్పుడు వారియెదుట నేను న్యూనతాభావమును కలిగియుండేదానను. సత్యమేదనగా వారు కలిగియున్న దానిని వారు నచ్చకపోవచ్చు కూడా మరియు నేను కలిగియున్నదానిని వారు కలిగియుండలేదని నామీద వారు అసూయను కూడా కలిగియుండవచ్చు.

ప్రజల మధ్య విభజనను కలిగించుటకు సాతాను వాడే సాధనములలో అసూయ అనే ఉపకరణము మరియు మన పక్షమున అది కేవలం మన సమయాన్నంతా వ్యర్థం చేస్తుంది ఎందుకనగా అది ఏమాత్రము మంచిని చేయదు మరియు ఖచ్చితముగా మనము కోరుకున్నదానిని పొందుటకు ఇది ఏమాత్రము పనిచేయదు.

నేను ఈ పుస్తకమును వ్రాయుటకుగల కారణములలో ఒకటి ఏదనగా ఎటువంటి ఫలమును ఫలించని పనులను చేయుటలో మీ సమయమును వ్యర్థము చేయకుండా ఉండుటకు నిర్ణయముతీసుకొనుటలో మీకు సహాయం చేయుటయే. మనయెడల ప్రేమను కలిగియున్న దేవునిపై నమ్మికయుంచి ఇతరులయెడల అసూయను కలిగియుండుటను తిరస్కరించుట ద్వారా మనకుమనమే నిజమైన ఉపకారము చేసుకొనుచున్నాము.

* * *

బైబిల్లో యోసేపు జీవితం ఒక అద్భుత విజయం. యోసేపు తన కుటుంబంలో చిన్నవాడు మరియు తండ్రి యొక్క అభిమానము చూరగొన్నాడు. అతని తండ్రి అతని సహోదరులకంటే అతనిని ఎక్కువగా ప్రేమించాడని నేను అనుకోవడంలేదు కానీ అతడు విభిన్నంగా ప్రేమించబడ్డాడు. యోసేపు బాలుడు మరియు ప్రతి కుటుంబములో చిన్నవారిమీద ఎక్కువ ధ్యాస ఉంటుంది. అతనియెడల అతని అన్నలు అసూయను కలిగియున్నారు మరియు వారి అసూయయే వారు తమ సోదరుడైన యోసేపును వర్తకులకు అమ్మునట్లు మరియు వారి తండ్రితో యోసేపును క్రూరమృగములు చంపాయని చెప్పునట్లు చాలినంత కోపమును కలిగించింది. యోసేపు అనేక సంవత్సరములు అననుకూల పరిస్థితిలో జీవించాడు అనగా అతడు చేయని నేరమునకు 13 సంవత్సరములు చెరసాలలో వేయబడ్డాడు. కానీ అతడు మంచి వైఖరిని కలిగియున్నాడు గనుక అతనికి అప్పగించబడిన ప్రతిపనిలో హెచ్చించబడ్డాడు. మనము ఎల్లప్పుడు దేవునియందే నమ్మిక కలిగియుండి భయము, ఆత్మన్యూనత, కోపము మరియు అసూయను ఉద్రేకములు మనలను ఏలనియ్యకుండా ఆపినట్లయితే దేవుడు మనలను ఎల్లప్పుడు హెచ్చిస్తాడు. యోసేపు తన సోదరుల కోపమును తన కోపముతో స్పందించియుండవచ్చు. అతని కోపము అతని జీవితమును చేదుగా మార్చి అతని జీవితమును నాశనం చేసియుండవచ్చు, కానీ అతని సహోదరుల చెడు నిర్ణయములు అతనిని ఏలునట్లు అతడు అనుమతించలేదు.

ఇతరుల నిర్ణయములు మీకు కోపం కలిగించునట్లు వాటిని మీరు అనుమతిస్తున్నారా? ఒక వేళ అనుమతించినట్లయితే, మీకు వేరే అవకాశము లేదు గనుక మీరు నిజముగా వెర్రివారే. వారు చేసినదానిని పట్టించుకోకుండా ముందుకు వెళ్ళుట ద్వారా మీకు మీరే ఒక ఉపకారమును చేసుకోండి. ఇతరులు చేయుదానిని మీరు ఎల్లప్పుడు మార్చలేరు, కానీ ఇతరుల నిర్ణయాలు మీ వైఖరిని మార్చకుండునట్లు చేయగలరు. దేవుడు మనలో ప్రతి ఒక్కరికీ స్వచిత్తమును అనుగ్రహించాడు. ప్రతి పరిస్థితిలో మనము జీవము లేక మరణములను ఎన్నుకొనగలము. స్వచిత్తముయొక్క మరియొక అర్ధమేదనగా మనము బాధ్యతను కలిగియున్నాము కాబట్టి నేను అసంతోషముగా ఉన్నానంటే అది నా తప్పే ఎందుకనగా అలా ఉండకుండునట్లు నేను నిర్ణయము తీసుకొనగలను.

మనము బైబిల్లో యోసేపు యొక్క కథయంతా చదివినట్లయితే యోసేపు కుటుంబమంతా తాము చేసిన తప్పును బట్టి క్రమేణా అతనివద్దకు పశ్చాత్తాపముతో వచ్చినట్లు చూస్తున్నాము మరియు అతడు కరువుకాలములో వారికి ఎంతో దయతో సహాయపడినట్లు కూడా చూసియున్నాము. కేవలం యోసేపు కోపము మరియు చేదును నిరాకరించుట మాత్రమే కాక అతనిపై సహోదరులు చేసిన ద్రోహమును నిజముగా క్షమించుటకు త్వరపడ్డాడు.

క్షమించే వ్యక్తి అసూయ మరియు కోపమును కలిగియున్న వ్యక్తి కంటే నిజముగా గొప్పవాడు. కేవలం తుచ్ఛమైన మనస్సుగలవారే అసూయ మరియు కోపమును తమ గమ్యమును నిర్ధారించేదిగా చేసుకుంటారు.

## యేసే మనలను స్వస్థపరచువాడు

యేసు స్వస్థపరచుటకు వచ్చియున్నాడని మనము లేఖనములనుండి నేర్చుకొనియున్నాము, కానీ ఆయన స్వస్థత ఎల్లప్పుడూ అద్భుతంగా జరుగకపోవచ్చు. స్వస్థత అనునది కొన్నిసార్లు స్వస్థపరచువానియొక్క మాటలనుండి ఆరోగ్యకరమైన జీవితమును జీవించునట్లు రావచ్చు. యేసు మనకు దేనినైతే చేయమని నేర్పించాడో దానిని చేసినయెడల మనము కేవలం ఎక్కువ ఆనందమును అనుభవించుట మాత్రమేకాదుగానీ, మనము ఆరోగ్యంగా కూడా ఉంటాము.

> సాత్వికమైన మనస్సు శరీరమునకు జీవము. మత్సరము ఎముకలకు కుళ్ళు.
>
> *సామెతలు 14:30*

నేను దీనిని అద్భుతమైన (వావ్) లేఖనమని పిలుస్తాను. సమాధానము స్వస్థతనిచ్చును కానీ ఆయాసము, శతృత్వము, అసూయ మరియు ఉగ్రతయనునవి రోగములను కలుగచేస్తాయి. దాదాపు 80శాతము శారీరక రుగ్మతలన్నియు ఒత్తిడి ద్వారానే సంభవిస్తాయని మరియు ఒత్తిడిని తగ్గించని యెడల లేక తీసివేయని యెడల ఆరోగ్యముగా ఉండుట అసంభవమని వైద్యులు చెప్తారు. కోపము మనలను ఒత్తిడితో నింపుతుంది మరియు అది మీ జీవితములలో కూడా జరిగియుంటుందని ఖచ్చితంగా చెప్పగలను.

ఇతరులు కలిగియున్న దానిని మనము కలిగియుండకపోవుటచే వచ్చే కోపమే అసూయ మరియు ఎటువంటి కోపమైనా అది దేనివలన వేరుపారినా ఒత్తిడిని కలుగజేస్తుంది మరియు ఒత్తిడి అనారోగ్యము తెస్తుంది. నేను ఇంతకుముందు మా పిన్నితో జరిగిన సన్నివేశమును మీతో పంచుకొనినరీతిగా నేను కోపముతో అనేకదినములు మండిపోతున్నట్లు గ్రహించాను. నాకు అనేక ప్రదేశాల్లో నొప్పులుండేవి, తలనొప్పి, చాలా అలసిపోవడం జరిగేది. కోపమును కలిగియుండుట దేవుని చిత్తము కాదు మరియు దానితో మన శరీరాలు సరిగ్గా పనిచేయవు.

నేను ఒక స్త్రీతో కలిసి చర్చికి వెళ్తున్నప్పుడు ఆమె అనేక సంవత్సరములనుండి కలిగియున్న ఎముకల వ్యాధి మా కుటుంబములో ఒకరు ఆమెకు చేసిన అన్యాయమును క్షమించిన తరువాత ఆమె స్వస్థపరచబడినట్లు నాతో చెప్పింది. ఆమె ఒక్కసారి క్షమించగానే ఆమెలోని నొప్పి నెమ్మదిగా తగ్గిపోసాగి కొద్ది రోజుల తరువాత పూర్తిగా నయమైపోయి మరలా

తిరిగిరాలేదు. మీకు ఎముకలనొప్పి ఉన్నట్లయితే మీరు క్షమించాలని నేను మీకు సలహా ఇవ్వడంలేదు. మీరు తలనొప్పులను కలిగియున్నట్లయితే అది అసూయవలన అని నేను చెప్పడంలేదు, కానీ నేను మీకు ఇచ్చే సలహా ఏదనగా మీలో ఏదైనా ఇటువంటి ప్రతికూల భావనలున్నట్లయితే మీ హృదయములను పరిశోధించి దేవునివద్దకు వెళ్ళి స్వస్థత కొరకు అడగండి. నేను మీతో బలముగా నమ్మునదేమనగా ప్రతికూల భావనలు మీలో అస్వస్థతకు మూలకారణములు మరియు వాటిని విడుదల చేయుట ద్వారా మన జీవితములలో ఆరోగ్యమును మరియు శక్తిని అందిస్తాయి.

"నేనే మార్గమును" అని యేసు చెప్పెను. మనము ఆయన మార్గములను అనుసరించి నప్పుడు మనము ఉత్తమమైన జీవితమును అనుభవించగలము. మనము ఆయన సూత్రములకు అవిధేయత చూపినప్పుడు మన జీవితములోని ప్రతి పరిస్థితిలో సమస్యను ఎదుర్కొంటాము.

## సంతృప్తి

నేను ప్రతిరోజు ఉదయం నా రోజువారీ కార్యక్రమములను వ్రాయుటకు ఒక పుస్తకమును పెట్టుకున్నాను మరియు నేను గత రెండు మూడు సంవత్సరములలో వ్రాసినవాటిని తిరగవేసినప్పుడు నేను అనేక సార్లు "సంతృప్తిగా ఉన్నాను" అను మాటను వ్రాసియుండుట గమనించియున్నాను. నేను అసంతృప్తితో అనేక సంవత్సరములు వృథా చేసియున్నాను. కాబట్టి సంతృప్తిగా ఉండవలసిన అవసరత నాకెంతో ఉంది కాబట్టి నేను దానిని వ్రాయగలిగియున్నాను... నేను పూర్తి సంతృప్తిగా ఉండాలంటే నేను ఏదో ఒకదానిని కలిగియుండాలని ఆశించేదానిని. అపోస్తలుడైన పౌలు ఎటువంటి పరిస్థితిలోనైనా తాను సంతృప్తిగా (నేను కలతపడకుండునంత తృప్తిగా) ఉండుట నేర్చుకున్నానని చెప్పాడు (ఫిలిప్పీయులకు 4:11). నేను కూడా సంతృప్తిగా ఉండుటను నేర్చుకోవాలని నేను నమ్ముతున్నాను ఎందుకంటే ప్రతి మానవుడు అసంతృప్తితోనే జన్మిస్తాడు. అది మన శరీరములో ఉన్నది మరియు దానిని పోషించుట మానకపోతే అది నెమ్మదిగావుండదు.

నీవు సంతృప్తిగా ఉన్నావా? లేనియెడల, మీరు సంతృప్తిగా ఉండుటను అలవరచుకోండి ఎందుకంటే అది ఎంతో అద్భుతమైనది. సంతృప్తిగా ఉండుటయనగా మనమేదియు కోరుకొనకూడదనే ఉద్దేశ్యము కాదు, కానీ దేవుడు మన సంతృప్తిని చూసి మరియొక దానితో నిన్ను ఆశీర్వదించేంతవరకు నీవు కలిగియున్నదానితో తృప్తిపడవలెను. తల్లిదండ్రులు తమ పిల్లలు దేనిని కలిగియున్నను అసంతృప్తితో ఉన్నయెడల వారు చాలా బాధపడతారు. వారికేమిచేయాలా అని ఆలోచిస్తాము, కానీ వారైతే ఇతరులు దేనిని కలిగియున్నారు మరియు

వారు దేనిని కలిగియుండలేదని చూస్తారు. వారికి అత్యాధునికమైన అందమైన ఫోన్, క్రొత్త కంప్యూటర్ మంచి బ్రాండెడ్ టెన్నిస్ షూస్ మొదలగునవి కావాలని కోరుకుంటారు. వారు కలిగియున్న వాటిని బట్టి వారు కృతజ్ఞత కలిగియుండవలెనని మనము కోరుకుంటాము. మనల్ని వారు ఎన్నివస్తువులు అడిగినా ఫరవాలేదు కానీ, వారిలో ఎన్నడూ సంతృప్తిలేని చెడు వైఖరిని మాత్రం ఇష్టపడము. మన పిల్లల యెడల మనము అదేవిధంగా ఆలోచించి నట్లయితే, మన అసంతృప్తి యెడల దేవుని దృష్టి ఎలా ఉంటుందో తెలుసా? మనము కోరినది మనకు ఇచ్చునట్లు మన వైఖరి ఆయనను పురికొల్పుతుందని నేను అనుకోవడంలేదు, కానీ మన జీవితములో నిజముగా ప్రాముఖ్యమైనదానిని నేర్చుకునేంతవరకు మనల్ని వేచియుంచుటకు పురికొల్పవచ్చును.

మన ఆలోచనలే మన భావనలను పోషిస్తాయి, కాబట్టి మీరు అసంతృప్తిగా ఉన్నట్లయితే దాని నుండి బయటపడుటకు మార్గము మీ ఆలోచనలను మార్చుకొనుటయే. మీరు దేనిని కలిగియుండలేదని ఆలోచించుటకంటే దేనిని కలిగియున్నారనే విషయమును గురించి ఆలోచించండి. దేవుని జ్ఞానము మరియు మంచితనమును గురించి ఆలోచించండి మరియు ఆయన మీ ప్రార్థనలను వినియున్నాడని మరియు ఆయన నిర్ణయించిన సమయంలో మీ జీవితములో ఉత్తమమైన దానిని మీకు అనుగ్రహిస్తాడని మీకు మీరే జ్ఞాపకము చేసుకోండి. ఎవరైనా ఆశీర్వదించబడుటను మీరు చూస్తున్న ప్రతిసారి ప్రత్యేకముగా వారు కలిగియున్నదానిని మీరు కావాలని కోరుకుంటూ దానిని ఇంకనూ నీవు పొందనియెడల, దేవుడు వారిని ఆశీర్వదించినందుకు దేవునికి వందనాలు చెప్పండి. దేవునికి విధేయతచూపుటలో దీనిని చేయండి మరియు మీ హృదయములలో ఆనందము విడుదలగును.

## నా అసూయ స్నేహితురాలు

దేవుడు నాకు ఇచ్చిన వాటిని గురించి అసూయపడే ఒక స్నేహితురాలు నాకుండేది మరియు అది నాకు చాలా అసౌకర్యముగా ఉండేది. ఉదాహరణకు ఒకరు నాకు అందమైన చేతి ఉంగరమును బహుమానముగా ఇచ్చినట్లయితే నా స్నేహితురాలు “నాకెవరైనా ఉంగరము ఇస్తే బాగుండును” అని అనేది. ఒక మంచి స్నేహితురాలిగా ఉండుటలో భాగంగా యథార్థంగా ఒకరి ఆనందమును మరొకరితో పంచుకుంటారు. ఆమె వైఖరివలన తరువాత నేను ఆశీర్వదించబడినప్పుడు ఆమెకు చెప్పకుండా ఉండటము ఉత్తమము అనుకున్నాను. నా వ్యాఖ్యానములను కాచుకొనుటకు ప్రయత్నించుటలో ఆమెలో అసూయ మరియు అభద్రతకు స్థానం కల్పించకుండునట్లు ఆమెతో ఏమియు చెప్పలేదు. ఆమెతో ఉండుటయనునది నాకు చాలా పనిభారముగా మారుతున్నందున విచారకరముగా క్రమేణా ఆమెను నిర్లక్ష్యం చేయడం ప్రారంభించాను.

హృదయము నిండియున్నదానిని బట్టి నోరు మాటలాడును. ఇతరుల నోటిలోనుండి మాటవలన వారిలోని అసూయను మనము వినగలము మరియు మనము నిజముగా వినినట్లయితే అది మనలోనుండి రావడం కూడా వింటాము. ఎవరియెడల నేను అసూయను కలిగియుండకుండా నాకొరకు నేను ఒక ఉపకారము చేయుటకు నిర్ణయించుకున్నాను మరియు ఈ పరిశుద్ధ వెంబడింపులో మీరు నాతో కూడా కలుస్తారని ఆశిస్తున్నాను. దురాశ, శతృత్వం మరియు అసూయయనునవి కోపమునకు కారకములు మరియు దేవుడు ఆశించిన నీతిని కోపము మనకు అందించలేదు.

అధ్యాయము

5

# కోపము దాచుట

కోపమనునది సాధారణంగా అందరిచేత అంగీకరించబడు వైఖరి కాదు కాబట్టి, మనము ఎల్లప్పుడు ఇతరులనుండి మరియు మనలనుండి కూడా దాచాలని ప్రయత్నిస్తాము. మనము ఇతరుల వైఖరులతో కోపమును దాచాలని ప్రయత్నిస్తుంటాము. అనంగీకారమైన వస్తువులను మరుగుచేయుటకు లేక ముసుగువెనుక ఉన్నదానిని కనిపించనీయకుండా చేయుటకు దానిని వాడుతారు. ముసుగులను విభిన్న వేషములు వేయు సందర్భాల్లో ధరిస్తారు మరియు మనం ఎవరమనే విషయం ఇతరులకు తెలియకుండునట్లు లేక మనము వేరే వ్యక్తులమని లేక వేరే వేషములో ఉన్నామని తెలియునట్లు ఆ వేషములను వేస్తాము. వేషములను తీసివేసి కోపమును ఎదుర్కొనుటకు మరియు దానిని దేవుని చిత్తప్రకారము పరిష్కరించు కొనుటకు ఇదే సమయం.

మనము కోపముతో ఉన్నప్పుడు మనము ధరించే మరికొన్ని ముసుగులను గురించి ఒకసారి చూద్దాం.

కోపమునకు ధరించే సాధారణ ముసుగు ఏదనగా **చల్లగా ఉన్నట్లు నటించుట.** మనము వ్యక్తులతో వ్యవహరించేటప్పుడు మనసులో కోపము ఉన్నప్పటికీ కోపములేనట్లు నటిస్తూ ఏ ఉద్రేకము లేనట్లు కనిపించుటకు ప్రయత్నిస్తాము. చాలాసార్లు నా జీవితములో నేను ప్రార్థించేటప్పుడు నేను “వ్యవహారికంగా నిన్ను క్షమిస్తున్నాను అను ప్రార్థనను” చేసేదానిని, కానీ తరువాత దూరంగా ఉంటూ ఏ చింతలేకుండా నేను దేవునికి చెప్పాను కాబట్టి నేను వారిని క్షమిస్తున్నానని అనుకునేదానిని. ఒక క్రైస్తవురాలిగా కోపముతో నిలిచియుండరాదని మరియు కొన్నికారణముల వలన ఇలా చేయడం అపాయమని నేను మీతో ఈ పుస్తకముతో

తరువాత అధ్యాయములలో వివరిస్తాను. నేను సరియైన పనులను చేయాలని ఆశించు చున్నాను. నేనిలా ప్రార్థించాను, తండ్రీ, నన్ను బాధపరచినందుకు ____________ నేను క్షమిస్తున్నాను మరియు నేను పడుతున్న బాధనుండి బయటపడునట్లు నాకు సహాయం చేయుము." నేనేమి చెప్పానో దాని అర్థం నాకు తెలుసుగానీ ఆ సమయములో నేను విధేయత ప్రార్థనకు విధేయత కలపాలనే విషయమును నేను గుర్తించలేదు. కానీ ఏమిజరుగనట్లు ఆ వ్యక్తితో సమాధానముగా ఉండమని దేవుడు నానుండి ఆశించాడు కానీ నేను దానిని చేయుటకు అంగీకారంగా లేను.

1 పేతురు 4:8లో మన ప్రేమ మిక్కుటముగా ఉండవలెనని బైబిల్ మనకు బోధిస్తుంది. చల్లని ప్రేమ ఎన్నడూ దేవునికి అంగీకారమైనది కాదు ఎందుకనగా ఆయన కోరుతున్న నిజమైన ప్రేమకు అది నిదర్శనం కాదు. నిజమైన ప్రేమ యధార్థమైనది, బలముగాను, వెచ్చగాను ఉంటుంది కానీ చల్లగా మరియు దూరంగా ఉండదు. లేఖనముల ప్రకారము అక్రమము విస్తరించుటచేత క్రైస్తవుల ప్రేమ చల్లారును (మత్తాయి 24:12). అంతము వచ్చుచుండగా మనము క్రీస్తుయేసు రెండవరాకడ కొరకు ఎదురుచూస్తున్నాము గనుక ఇతరుల యెడల మన ప్రేమ చల్లగా మరియు జీవంలేకుండా ఉండునట్లు మనము దానిని గట్టిగా వ్యతిరేకించాలి.

నేను బాధ్యతగలవ్యక్తిని గనుక నేను కోపము ఉన్న వ్యక్తియెడల కూడా నా కర్తవ్యాన్ని నెరవేరుస్తాను. అయినను నేను బాధ్యత నిర్వహించేటప్పుడు యాధార్థమైన ప్రేమ లేక దయచూపక కొన్నిసార్లు నెమ్మదిగా చేస్తాను. ఉదాహరణకు కొన్ని కారణముల వలన నేను నా కుటుంబమంతటితో కోపముగా ఉన్నప్పటికీ వారందరికీ నేను వంటచేసి వడ్డించేదానిని. నేను నా బాధ్యతను నిర్వహించాను గానీ అది కేవలం యాంత్రికముగా మరియు అయిష్టముగా నిర్వహించాను. ఏమయింది అని ఎవరైన అడిగితే ఏమిలేదు నేను బాగానే ఉన్నాను అనే దానిని. మీరు కూడా ఇటువంటి ప్రవర్తనను అనుభవించే ఉంటారు. అంతాబాగానే ఉన్నట్లు నటించడంలో ఇది ఒక పద్ధతి, కానీ మనము బాగుగానే ప్రవర్తిస్తున్నట్లు నటిస్తూ ముసుగు వెనుక మన వైఖరిని దాచిపెట్టుచున్నాము.

కొంతమంది ఇష్టంలేకుండా ఇది నా పని అని నాకోసం పనిచేసేవారిని చూసినప్పుడు ఆ వైఖరి నాకస్సలు నచ్చదు. నేను డంబముగా ప్రవర్తిస్తున్నందున వారు చేయునది నా కిష్టంగా ఉండుటలేదు. నేను అలా ప్రవర్తించినప్పుడు ఇతరులు కూడా అలాగే భావిస్తారు కాబట్టి నేను నటనతో కాక యధార్థంగా ప్రవర్తించాలని తీర్మానం చేసుకున్నాను. మనసులో కోపమును పెట్టుకొని ఏమి లేనట్టు నటించుట కంటే నేను కోపంగా ఉన్నాను అని ఇతరులతో చెప్పి దానినుండిబయటపడుటకు సమయం పడుతుందని చెప్పడం ఉత్తమం.

## మన జీవితముతో ప్రజలకు ద్వారముమూయుట

**తప్పించుకునే ముసుగు–**మన జీవితములో ప్రజలకు ముఖం చాటు చేసే అనేక మార్గములు కలవు. నిశ్శబ్ధమనేది అందులో ఒక మార్గము. మనము కోపంగా ఉన్నప్పుడు కొన్నిసార్లు విసుక్కుంటాము మరియు కొన్నిసార్లు మౌనము వహిస్తాము. మనము మనతో మరియు ఇతరులతో కోపముగా లేమని చెప్తాము అయినప్పటికీ మనము ఎవరితోనైతే కోపముగా లేమని చెప్తామో వారితో మాట్లాడుటకు తిరస్కరిస్తాము. మాట్లాడుట అత్యవసరమైనయెడల చాలా కొద్దిగానే మాట్లాడుతాము. మనము సాధారణంగా మాట్లాడుటకంటే గొణుగుట, గుర్రుమనడం, తలాడించడం మరియు ఇంకేదైనా చేస్తాము. నేను కోపముగా ఉన్నప్పుడు నోటికి సిమెంటు పూసినంతగా మూసుకొనియున్న రోజులు గలవు. నేను ఆ వ్యక్తితో మాట్లాడవలసిన అవసరత ఉందని నేను ఎరిగియున్నాను గనుక నేను చిన్నపిల్లలా నటించడం మానేసి నా శక్తినంతటినీ కూడదీసుకొని పెదవులతో మాట్లాడుట మొదలుపెట్టాను.

ప్రజలను తాకకుండా ఉండుట ద్వారా వారికి మనము దూరంగా ఉండగలము. నేను డేవ్‌తో కోపముగా ఉన్నప్పుడు బెడ్‌మీద అంచుకు పడుకొని ఆయనను తాకకుండునట్లు జాగ్రత్తపడేదానిని. నేను ఆయనను ఎటువంటి కారణములు చెప్పమని అడుగలేదు. నా మూర్ఖప్రవర్తన ద్వారా రాత్రంతా ఆయాసంతో పడుకొనియున్నాను కానీ డేవ్ మాత్రం సుఖమైన నిద్రపోయాడు. నేను నా మనస్సులో ఎంత ఒత్తిడి కలిగియుండిన సమయములను నేను జ్ఞాపకము చేసుకొనుచున్నాను మరియు నేను దేవుని సహాయము ద్వారా ఆ పరిస్థితినుండి బయటపడగలిగానని ఎంతగానో ఆనందించుచున్నాను.

మీరెప్పుడైన మీరు కోపముగా ఉన్న వ్యక్తితో ఒకే గదిలో నివసించకుండా ఉండుటకు నిరికరించారా? మీరున్నగదిలోనికి వారు వచ్చినప్పుడు మీరు అక్కడనుండి వెళ్లిపోవుటకు కారణములను వెదకుతారు. వారు టీ.వి. చూడాలనుకుంటే మీరు పడుకోడానికి వెళ్లాలని చూస్తారు, కానీ వారు పడుకోవాలనుకుంటే మీరు అక్కడే ఉండి టీ.వి. చూడాలనుకుంటారు. వారు భోజనము తినాలనుకుంటే మీకు ఆకలివేయదు. వారు వాకింగ్ చేయాలని లేదా బండిమీద వెళ్లాలనుకుంటే మీకు తలనొప్పివస్తుంది. ఇవన్నీ అంతాబాగానే ఉన్నట్లుగా మనము వేసుకునే ముసుగులు కానీ వాస్తవముగా చూస్తే మన ప్రవర్తన సత్యమును తెలియజేస్తుంది.

ఉదయకాలమున డేవ్‌కు కాఫీ ఇచ్చుటకు, ఆయనకు ఇష్టమైన ఆహారమును తయారు చేయుటకు మరియు నేను సాధారణముగా ఆయనతో విషయాలు పంచుకుంటాను గనుక దానికి కూడా ఆయనను పిలుచుటకు నిరాకరిస్తూ అన్నిసమయాల్లో ఆయన నాకు చేసిన నేరానికి ఆయనను నేను క్షమించానని అనుకుంటూ ఉండేదానిని. ఇటువంటి ప్రవర్తన

మనలను బంధకములలో ఉంచుతుంది కానీ దేవుని వాక్యమునకు చూపే విధేయత మనలను విడుదల చేస్తుంది.

కొంతమంది బోధకులు మరియు సంఘుకాపరులు వారు ఎవరిమీద కోపముగా ఉంటే (తమ సంఘుసభ్యులు లేక ప్రత్యేక వ్యక్తులు మీద) ఆకోపమును వారు ప్రసంగ వేదిక మీదనుండి వారివర్తమానములతో బోధించడానికి పుల్‌పిట్‌ను వాడుతారు. వారు దానిని ఉద్ధేశ్యపూర్వకంగా దేవునివద్దనుండి వచ్చిన వర్తమానమనే చెప్తూ వారి కోపమునకు ముసుగువేస్తారు. నేను ఎరిగిన ఒక స్త్రీ మరియు పురుషులు సంఘుకాపరులుగా ఉంటూ భర్తయొక్క అపనమ్మకత్వము వలన వారు విడాకులు తీసుకున్నారు. ఆ స్త్రీ దాదాపు 2 సంవత్సరాలు బోధించుచూ ఉండేది మరియు ఆమె బోధనలన్నియు మోసపరిచే వ్యక్తులను గురించియే మాట్లాడేది. ప్రజలు మిమ్ములను మోసపరచునట్లు వారిని అనుమతించవద్దని భద్రమైన సంబంధాలు ఎలా పెంపొందించుకోవాలి మరియు ఇతర విషయాలన్ని ఈ మాటలను ఉపయోగించి చెప్పేది. ఆమె సంఘములో పంచుకునే ప్రతి వర్తమానము ఆమె అనుభవాలకు అనుగుణంగా మాట్లాడేది. ఆమె పరిశుద్ధాత్మ నడిపింపు ద్వారా కాక ఆమె బాధలోనుండి మాట్లాడేది. ఆమె నాతో అనేక సార్లు తన భర్తను క్షమించి ముందుకు సాగుతున్నానని చెప్పేది, కానీ నేను ఆమెతో చాలా తక్కువగా చెప్పిన విషయమేదనగా ఆమెకు జరిగిన దానిని బట్టి ఆమె పెంచబడలేదని చెప్పేదానిని. మనము మన గాయములను బట్టి ఎంతకాలమైతే మాట్లాడుతూవుంటామో మనము వాటిని జయించలేము. మనము వాటిని జయించామనుకుంటాము కానీ వాస్తవముగా జయించలేదు.

బైబిల్ చెప్పునదేమనగా హృదయము మోసకరమైనది మరియు అది ఘోరమైన వ్యాధి కలది. దానిని గ్రహింపగలవాడెవడు? (యిర్మీయా 17:9). మనలను మనము మోసపరచు కొనుటయే సత్యమునుండి దాగుకొనుట. నేను నా అంతరంగములో కోపముగా లేను మరియు నేను క్షమించబడ్డాను అని చెప్పుకొనవచ్చును, కానీ నేను ఒక వ్యక్తిని వ్యతిరేకిస్తూ, మాట్లాడుటకు నిరాకరిస్తూ, నిర్లక్ష్యం చేస్తూ మరియు నన్ను వారు గాయపరచిన విధానమును గూర్చి మాట్లాడుతూ ఉన్నట్లయితే నేను క్షమించలేదు మరియు మరేయితర వ్యక్తికంటే నన్ను నేనే ఎక్కువగా మోసపరచుకొనుచున్నాను.

## లేఖనములను వ్యర్థముగా వాడుట

**లేఖనమనే ముసుగు-** ప్రజల మీద కోపము చూపుటకు లేఖనములను కూడా ఉపయోగించుకొనగలమని నేను నమ్ముతాను. మంచి ఉదాహరణ ఏదనగా ఎఫెసీయులకు 4:15 “ప్రేమ కలిగి సత్యము చెప్పుచూ” అని చెప్పబడింది. మనము వ్యక్తులతో వారు

చేసిన దానిని సత్యముగా చెప్పుచు మన కోపమును కప్పిపుచ్చుకొనుటయు మనము తరచుగా వాడే లేఖనము ఇది. మనము వారికి సత్యమును చెప్పుట వారి ప్రయోజనము నిమిత్తమా కాక మన ప్రయోజనము నిమిత్తమా? వారియెడల మనకు యథార్థమైన భారము కలిగియున్నందున వారితో సత్యమును చెప్పుచున్నామా లేక ఆప్రజలను మన జీవితములోనుండి త్రోసివేయుటకు దేవునిచే అంగీకరించబడిన పద్ధతియని చెప్పుచున్నామా?

కొంతమంది "ప్రేమకలిగి సత్యము చెప్పు" వారితో నేను బలియవుతూవున్నాను. ఏది ఏమైనా, వారు నాతో చెప్పినదాని వలన నేను బాధపడ్డాను మరియు దానిని సరిచేయుట నాకు చాలా సమస్యను తెచ్చిపెట్టింది. ఒక స్త్రీ నాతో అనిన మాటలు నా జ్ఞాపకములో ఉన్నాయి "జాయిస్, నేను ఒక విషయమును గూర్చిన సత్యమును నీకు చెప్పాలనుకుంటున్నాను." మరియు ఆమె దేనిని చెప్పబోతుందో అది నాకు నచ్చదని ఆమె స్వరముతో చెప్పగలను. నా ప్రసంగములో నేను చెప్పిన దానికి ఆమె ఎలా బాధపడిందో నాకు తెలియజేసి అయినను నన్ను క్షమించానని అభయమిచ్చింది. ఇది నిజముగా ఘోరమైనదే మరియు ఆమె తనను తాను మోసపరచుకుంది. అయినప్పటికీ ఆమె నన్ను నిజముగా క్షమించియుంటే దానిని ఇంకనూ ప్రస్తావించడం అనవసరము. ఆమె తన కోపమును కప్పిపుచ్చుకొనుటకు లేఖనములను ఉపయోగించింది.

నేను మీకు ముందుగా చెప్పినట్లుగా ఇతరుల ప్రవర్తనను గురించి మనము వారితో మాట్లాడవలసియున్నది గానీ, మనము దానిని మన ప్రయోజనము కొరకు అదే విధంగా అవతలి వ్యక్తి ప్రయోజనము కొరకే చేయవలెను. మనము ప్రత్యేకముగా మనము చేయు ప్రయత్నము మన స్వంత నిర్ణయము చొప్పున కాక, దేవునిచే అభిషేకించబడి చేయవలెను. కొంతమంది ఇటువంటి ముఖాముఖి మాటలను ఇష్టపడరు, కానీ ఇది నాకు కొన్నిసార్లు సమస్యగా ఉండేది. వాస్తవముగా చెప్పాలంటే దేవుడు నన్ను నడిపించితే తప్ప నేను ముఖాముఖిగా ఎదుర్కొనుటకు ఇష్టపడను. కొన్ని సమయాల్లో దేవుడు మన జీవితంలో కొన్ని పరిస్థితులను తానే తనతో వ్యవహరించాలనుకుంటాడు మరియు వాటిని ఎవరితో చెప్పకుండా మనలోనే ఉంచుకోవాలని కోరుకుంటాడు. ఎవరో నా భావములను గాయపరచారు కాబట్టి నేను వారికి చెప్పాలనేది దీనికి కారణం కాదు. వారి పాపము లేక నేరమును దాచియుంచి ముందుకు వెళ్లుటయనునది గొప్ప దైవిక నిర్ణయము.

మన కోపము ఒక నాటకంగా మారవచ్చు మనము దానిని అనేక విధాలుగా నటిస్తాము మరియు కొన్నిసార్లు మనము ఇతరులతో కోపంగాలేమని మనలను మనమే వెర్రివారినిగా చేసుకుంటామని చెప్పుటకు నేను చాలా విచారిస్తున్నాను. మీరు మీ కోపములకు ముసుగులు వేసుకున్నట్లయితే దానిని తెలియజేయుమని దేవుని అడగండి మరియు ఒకవేళ మీరు అలా చేస్తున్నట్లయితే ఆ ముసుగులను తీసివేసి దేవుడు మీ జీవితములోనికి స్వస్థతను

తీసుకువచ్చులాగున ప్రార్థించండి. ఒక్కసారి “సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయునని” మీకు జ్ఞాపకం చేయనివ్వండి.

## కోపము వలన నా జీవితము గందరగోళముగా ఉన్నది

*ఒక మేకుల సంచి*

పూర్వము ఒక ఊరిలో ఒక కోపిష్టియైన చిన్నపిల్లవాడు ఉండేవాడు. అతని తండ్రి అతనికి ఒక మేకుల సంచిని ఇచ్చి ఎప్పుడు నీకు కోపము వచ్చినా ఇందులోనుండి ఒక మేకును తీసి సుత్తితో కంచెకు కొట్టమన్నాడు. మొదటిరోజు ఆ బాలుడు 37 మేకులు కంచెకు కొట్టాడు. కానీ క్రమంగా రోజురోజుకీ ఆ మేకుల సంఖ్య తగ్గుతూవస్తుంది. అతడు ఆ మేకులను కంచెకు కొట్టేకంటే కోపమును దాచుకొనుట సులభమని కనుగొన్నాడు. చివరిగా, అతడు కోపపడని మొట్టమొదటిరోజు అతని జీవితములో వచ్చింది. అతడు తన తండ్రితో చాలా గర్వముగా దానిని గురించి చెప్పాడు మరియు ఇప్పుడు ఆ తండ్రి తన కుమారునికి అతనికి కోపము రాకుండునట్లు ప్రతిరోజు ఆ మేకులను తీసి సంచిలో వేయమన్నాడు. రోజులు గడుస్తున్నాయి, ఒక రోజు ఆ బాలుడు తన తండ్రివద్దకు వచ్చి అన్ని మేకులు తీసివేశానని తన తండ్రితో చెప్పాడు. ఆ తండ్రి తన కుమారునిమీద చేయివేసి అతనిని ఆ కంచెవద్దకు నడిపించి “నా కుమారుడా, నీవు బాగుగా చేసియున్నావు, కానీ కంచెలోని రంధ్రములవైపు చూడు, అ కంచె ఎల్లప్పుడు ఒకే విధంగా ఉండదు. నీవు కోపములో పనిచేసినప్పుడు కేవలం ఇందులో ఒక రంధ్రములాగా ఒక మచ్చను మిగుల్చుతాయి. నీవు ఒక మనిషిలోనికి కత్తిదూసి దానిని బయటకి తీసినప్పుడు నీవు ఎన్నిసార్లు “క్షమించండి” అని చెప్పినా ఆ గాయపుమచ్చ అక్కడేవుంటుంది.

ధీర్ఘకాల కోపముయొక్క ఫలితములేమిటి? మీ జీవితములో ప్రతి పరిస్థితి పాడైపోతుంది. శరీర, ప్రాణాత్మలు అన్నియు వ్యతిరేకంగా పనిచేస్తాయి. మన ఆరోగ్యము మరియు సంబంధాలు పాడైపోతాయి. కోపము ద్వారా విజయవంతముగా ఉండాల్సిన భవిష్యత్తుయొక్క సంభావ్యతకు ఆటంకం కలుగుతుంది ఎందుకనగా కోపము మన వ్యక్తిత్వమును మారుస్తుంది మరియు కోపిష్టులు పనిని జాగ్రత్తపరచుకోలేరు. మనము కోపములో ఉన్నట్లయితే ఏవిధంగా ఉండాలని మనలను దేవుడు ఆశిస్తున్నాడో మనము ఆవిధంగా ఉండలేము. మన సమాజమంతా కోపముద్వారా ప్రభావితమవుతుందని నేను నమ్ముతున్నాను, కానీ అందరికంటే మనమే ఎక్కువగా నష్టపోతాము కాబట్టి నేను మీతో “మీకొరకు ఒక ఉపకారము చేయండి మరియు క్షమించండి” అని పదే పదే మీతో చెప్తున్నాను. జ్ఞాపకముంచుకోండి, మీ కోపము న్యాయమైన అపరాధామునకు ఫలితమైనయెడల మీరు ఇంకనూ మీకొరకు ఉపకారము

చేసుకొనుటలేదు మరియు కోపములో నిలిచియుండుట ద్వారా మీ పరిస్థితిని పరిష్కరించుకొనుటలేదు.

ఒకరి సమాధిరాయి మీద ఇలా వ్రాయబడియున్నది:

*ఇక్కడ మురికి డాన్ ఉన్నాడు.*
*అతడు కోపిష్టి అయిన వ్యక్తి.*
*ఎల్లప్పుడు పీడిస్తాడు, ఎల్లప్పుడు పిచ్చివాడు.*
*అతడు యవ్వనంలో మరణించాడు, మరియు మేము సంతోషించాము.*

కోపిష్టులు దగ్గరలో లేకపోతే అందరూ సంతోషంగా ఉంటారు, ఎందుకంటే వారు అందరిమీద ఒత్తిడిని కలిగిస్తారు. నా తండ్రి తన జీవితకాలమంతయు కోపిష్టిగానే జీవించాడు మరియు అతని కోపము మాఇంటిలో మేము జీవించుటకు ఒత్తిడిని కలిగిన జీవితమును సృష్టించింది. ఆయన మరణించినప్పటినుండి నాతల్లి అనేకమారులు తాను అపార్ట్‌మెంట్‌లో కూర్చొని చాలా ఆనందంగా సమాధానముగా జీవిస్తున్నాని నాతో చెప్పింది. నా తల్లి తన వివాహమునకు తన్ను తాను సమర్పించుకున్నది కాబట్టి నాతండ్రితో కలిసి జీవించింది, కానీ ఆమె అనుభవించిన ఒత్తిడి ఆమె ఆరోగ్యమును పాడుచేసింది మరియు నా తండ్రి కలిగియున్న కోపము ఆయన ఆరోగ్యమును పాడుచేసింది.

ఒత్తిడి, ముఖ్యంగా సుధీర్ఘకాల ఒత్తిడి శరీరములో ప్రతి అవయవమును పాడుచేస్తుంది. రక్తపీడనం, అనారోగ్యము మరియు ఉదరము దానిప్రభావమునకు లోనవుతాయి. సమాధానము కలిగిన ప్రజలకంటే కోపిష్టి ప్రజలు ఆయుషు తక్కువగా ఉంటుంది. భయంకరమైన తలనొప్పి, కడుపుసమస్యలు, ఒత్తిడి మరియు ఇటువంటి అనారోగ్య సమస్యలను గురించి చెప్పుకుంటూపోతే వాటికి ముగింపు ఉండదు. నిజానికి క్షమాపణను త్వరగా అగుపరిచేవారికంటే కోపములో జీవించే ప్రజలు త్వరగా మరణిస్తారు.

కోపమును గురించిన సత్యమును తెలుసుకొని దానిని పరిష్కారించుకొనుటకు ఇది సమయమని నేను నమ్ముతున్నాను. నీవు కోపిష్టివైనట్లయితే, మీరు వాని వేరువరకు వెళ్ళి పరిశుద్ధాత్మ సహాయముతో కోపంనుండి విడుదలపొందవలెనని నిర్ణయము తీసుకోండి. దానికి ముసుగు తొడగవద్దు లేక అలక్ష్యము చేయవద్దు. దానిని ముఖాముఖిగా ఎదుర్కొని ఉన్నదిఉన్నట్లుగా పలకండి. "నేను కోపముగా ఉన్నాను" అని అంటే అది ఏమాత్రము ఆకర్షణీయముగా ఉండదు, కానీ దానిని ఒప్పుకొనుటకు, దానిని జయించునట్లు ఒప్పుకొనుటయే మొదట అడుగు. ఇది నీకునీవే చేయవలసిన పని. ఇకనెన్నటికినీ కోపముగా ఉండకూడదనే అనుకూల ప్రవర్తన నుండి ఇతరులు ప్రయోజనము పొందుతారు, కానీ నీవు పొందినంతగా ప్రయోజనమును ఇతరులు పొందరు.

నా గత జీవితమును గురించిన సత్యమును వెలికితెచ్చేసరికి నాకు 32 సంవత్సరముల వయస్సు. నేను నా తండ్రిద్వారా లైంగికంగా వేధించబడ్డాను. నాకు గుర్తు తెలిసినప్పటినుండి నేను పెద్దదాన్ని అయ్యినంతవరకు నాతో ఎప్పుడు లైంగిక సంబంధాన్ని కలిగియుండేవాడు మరియు నేను మాయింటిలో నివసించిన చివరి ఐదు సంవత్సరాలలో దాదాపు 200సార్లు నన్ను బలత్కరించాడు. అది చాలా ఆశ్చర్యపరిచేదని నాకు తెలుసు కాని ఇది నిజం. దానిలోనుండి బయటపడుటకు ఉన్నదిఉన్నట్లుగా సత్యమును ఎదుర్కొనుటయేయని తెలుసుకున్నాను. (నా పరిచర్యనుండి నా విశదీకరించబడిన సాక్ష్యము డి.వి.డి. రూపంలో అందుబాటులో ఉన్నది.)

నేను పద్దెనిమిది సంవత్సరాల వయస్సులో నాయింటిలోనుండి బయటకు వచ్చినప్పుడు నా సమస్య నన్ను వెంబడిస్తుందని నేను ఊహించుకున్నాను. నేను చేదుతో నిండియున్నాను కాబట్టి నేను నా తండ్రిని ఎంతో ప్రచండముగా ద్వేషించాను, కానీ అది నన్ను ఎంతగా గాయపరుస్తుందనే విషయములో నాకెటువంటి ఆలోచనలేదు. నేను సత్యమును ఎదుర్కొనుచూ క్షమించుటయనే ప్రయాణమును ప్రారంభించినప్పుడు, నాకు ముమ్ముందు పరుగులో అది ఎంతగా సహాయంచేస్తుందనే విషయంలో నాకెటువంటి ఆలోచనలేదు. ప్రారంభములో నేను కేవలం దేవునికి విధేయత చూపుటకు క్షమించాలని తలంచాను. కోపిష్టులైన ప్రజలు సరిగ్గా ప్రేమించలేరు, ఎందుకనగా ఏదోవిధంగా మనలో ఏదైతే నిగూఢమైయున్నదో అదే బహిర్గతమవుతుంది. నాకోపము మరియు అసంతృప్తి వలన నా సంబంధాలన్నియు బాధించబడ్డాయి కానీ, నేను దానిని తెలుసుకోలేకపోయాను. నాకోపము నా ప్రాణములో లోతుగా పాతుకుపోయివున్నది. అది నా ఆలోచన, నా ఉద్రేకము, నా మాటలు మరియు నా క్రియలన్నింటిలోనూ ఉన్నది, ఎందుకనగా అది నాలో భాగమైయున్నది. అది ఏమైయున్నదనే విషయం నేను గుర్తించలేదు కావున కోపము నాలో సుదీర్ఘకాలము నివసించింది.

నేను దేవుని వాక్యమును ధ్యానిస్తుండగా, నేను కలిగియున్న సమస్యలను పరిశుద్ధాత్మ దేవుడు నాకు చూపించడం మొదలుపెట్టాడు. దానికంటే ముందు, నేను ఆలోచించేదంతయు ఇతరులు నాకేం చేశారనే విషయమే, మరియు వారి ప్రవర్తనలో నా ప్రతిస్పందన ఎలా ఉందనే విషయంలో నేనెప్పుడూ నావైపు చూసుకోలేదు. నన్ను గాయపరచిన నా తండ్రినే కాక నాకు సహాయం చేసిన మరియు చేయని వాళ్ళను కూడా ద్వేషించుట మరియు అసహ్యించుకొనుట న్యాయమని తలంచేదానను. మాటలతో చెప్పలేనివిధముగా వేధించిన వారిని క్షమించమని దేవుడు నాకు మరియు ఇతరులకు ఎలా చెప్తాడు? నోటితో చెప్పలేనంత భయంకరమైన వేధింపులకు గురిచేసిన వ్యక్తులను ప్రేమించమని నాకు లేక ఇతరులకు దేవుడు ఎలా చెప్తాడు? అది మనకు ఉత్తమమైన కార్యమని ఆయనకు తెలుసుగనుక మనలను క్షమించమంటున్నాడు. దేవుడు మనకు సంపూర్ణ సమకూర్పు కావాలని ప్రణాళిక

కలిగియున్నాడు మరియు దేవుడు మనలను ఏదైనా చేయమని చెప్పాడంటే అది కేవలం ఆయన మనలను ప్రేమించుచున్నాడు మరియు మనయెడల ఆయన ఉత్తమ ఆసక్తిని కలిగియున్నాడు. ఇతరులను క్షమించుట మనకు సాధ్యం కానిదైనప్పటికీ మనము మనస్పూర్తిగా ఆయనకు మనము విధేయత చూపినయెడల క్షమించునట్లు దేవుడు మనకు కృపను అనుగ్రహించును.

కోపమును అధిగమించి క్షమించుట మన జీవనశైలిగా చేసుకొనుటను గురించి నేను మీతో మాట్లాడుచున్నప్పుడు నేను దానిని నా అనుభవమునుండియే మాట్లాడుచున్నాను. దీనిని చేయుట ఎంత కష్టమైనదనే విషయమును తెలుసుకొనుట మాత్రమే కాదు కానీ ఒక్కసారి మనము దానిని చేసినయెడల అది ఎంత విలువైనదనే విషయమును నేను తెలుసుకొనియున్నాను. కాబట్టి మీరు ఈ పుస్తకమును చదువవలెనని బలముగా ప్రోత్సహిస్తున్నాను మరియు నేను చదివిన పుస్తకాల చిట్టాలో చేర్చబడిన మరియొక పుస్తకము అని చెప్పుటలో మీరు విజయం సాధిస్తారని మీతో చెప్పడంలేదు కానీ, దీనిని మీరు తెరువబడిన హృదయముతో చదువుట మరియు దానిని మీ జీవితములో అన్వయించు కోవాలని కోరుతున్నాను.

దేవుడు ప్రతిఒక్కరికొరకు ముందుగానే సిద్ధపరచిన అద్భుతమైన జీవితమును సిద్ధంచేసివుంచారు మరియు దేవుడు మనలను ఏదైతే చేయాలని మనలను కోరుతున్నాడో దాని విషయములో మనం ఆయనకు సహకరించినట్లయితే మనము ఆ జీవితమును ఆనందించగలము. మనము చేయనియెడల దానిని కోల్పోతాము. దేవుడు మనలను ఇంకనూ ప్రేమిస్తాడు, కానీ మనము ఆయన అద్భుత ప్రణాళికలోని ఆనందమును కోల్పోతాము. మీకై మీరు ఒక ఉపకారము చేసుకోండి మరియు దేవుడు మీకొరకు సిద్ధపరచియుంచిన ఆ ఒక్క మంచి ప్రణాళికలను కోల్పోకండి.

అధ్యాయము

# 6

# మీరు దేని మీద కోపమును కలిగియున్నారు?

మనము చర్చించిన రీతిగా మనలను గాయపరచిన లేక బాధపెట్టిన వారియెడల మనం తరచుగా కోపమును కలిగియుంటాము. మనలను చాలాకాలం క్రితం గాయపరచిన వారిని మరియు అనుదినము గాయపరచే వారి మీద కూడా మనం కోపమును కలిగియుంటాము మనము అన్యాయము విషయములో కోపమును కలిగియుంటాము మరియు అది న్యాయం కాదని మన ప్రాణము కేకలేస్తుంది! కానీ ఎల్లప్పుడు మన కోపమునకు కారణము ఇతరులు మాత్రమే కాదు, బైబిలు మనకు తెలియజేయునదేమనగా దేవునితో, మనతో మరియు సహవాసులతో సమాధానముగా ఉండమని చెప్తుంది. అతడు కీడునుండి తొలగి మేలు చేయవలెను, సమాధానమును వెదకి దాని వెంటాడవలెను (1 పేతురు 3:11).

## నామీద నేను కోపముగా ఉన్నాను

నీమీద నీవు కోపమును కలిగియున్నావా? అనేక మంది అలాగే ఉన్నారు. వాస్తవముగా అనేకులు పూర్తిగా తమలో తాము సమాధానమును కలిగియుండుటకు బదులుగా వారు కలవరమును కలిగియుంటారని చెప్పుటయే సరియైనది. ఎందుకు? మనము ముందుగా చర్చించినట్లుగా మేము అవాస్తవమైన వాటికొరకు ఎదురుచూశాము మరియు మమ్ములను మేము ఇతరులతో పోల్చుకుంటూ మేము వాటిని కొలవలేమని భావించాము. మాకు జరిగిన లేక మేము చేసిన కొన్ని అవమానకరమైన పనులను బట్టి మాలో లోతైన వేరులతో

పాతుకుపోయిన సిగ్గుకరమైనవి మేము కలిగియుండవచ్చు. మేము చాలా అపరాధభావనను కలిగియుండి మామీద మేము కోపమును కలిగియుంటిమి. చాలా తరచుగా ప్రజలు వారిమీద వారే కోపమును కలిగియుంటారు ఎందుకనగా వారికిష్టంలేని పనులను వారు చేస్తారు. మరియు ఇటువంటి అనంగీకారమైన ప్రవర్తనను జయించుటకు శక్తిని మరియు దేవుని క్షమాపణను ఎలా పొందుకోవాలో వారికి తెలియదు.

మీరు నమ్మండి నమ్మకపోండి, మీలో మీరు సమాధానమును పొందుటకు మొదటిమెట్టు ఏదనగా మీ పాపము వైపు మీరు చూస్తూ దానిని మీరు పలకండి. చెడు ప్రవర్తన నుండి విడుదల పొందుటకు నిర్లక్ష్యము చేయుట లేదా సాకులు చెప్పుకొనుటకు మార్గము కాదు. మనము పాపపు పనులు చేస్తున్న కొలదీ మనలో మనము యధార్థమైన సమాధానమును కలిగియుండలేము. మనము మన పాపమును గుర్తించుట లేక బాధ్యతను తీసుకొనుటలో తప్పిపోయినను అది మనలను బాధిస్తుంది.

## దేవుని క్షమాపణ పొందుకొనుట

ఒక్కసారి మనము పాపులమని ఒప్పుకొనినయెడల మన పాపములనుండి పశ్చాత్తాపము పొందవలెను. దీని అర్థమేదనగా మనము మన పాపముల నిమిత్తము హృదయములో పశ్చాత్తాపపడటమే కాదుగానీ, మనము వాటినుండి మనస్ఫూర్తిగా వెనుదిరుగుట. పాపములో జీవించుట జీవితములో తక్కువ స్థాయిలో జీవించుటకు గుర్తుకాదు, కానీ మనము మన పాపములనుండి పశ్చాత్తాపము పొందినప్పుడు దేవుడు మనము ఉండాలని ఆశించిన ఉన్నతస్థాయిలో మనము ఉంటాము. పెంట్‌హౌస్ అనేది ఒక అపార్టుమెంటు భవనములో ఉన్నత శిఖరముపై ఉంటుంది. అది అంతస్థులన్నింటికన్నా పైన ఉంటుంది. మనము పశ్చాత్తాపపడినప్పుడు–దేవుడు మనకొరకు దాచియుంచిన ఉన్నతమైన స్థలము– అనగా ఆయన నీతిలో ఉండే సమాధానము మరియు ఆనందమనే స్థాయిలోకి తిరిగి చేరుకుంటాము.

మనము సంపూర్తిగా ఒప్పుకొని మన పాపముల విషయమై బాధ్యత తీసుకొనుటయనునది ప్రారంభములో కొంచెం కష్టమే కానీ మనము సాధారణముగా జీవితకాలము నింద మరియు సాకులు చెప్పుటతోనే గడచిపోతుంది కాబట్టి మనము ఈ విధంగా “నేను అపరాధ భావనను కలిగియున్నాను, నేను పాపము చేసియున్నాను” అనుటకు చాలా కష్టమైనదిగా ఉంటుంది. కానీ అందరూ పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు, కాబట్టి మనము పాపము చేశామని మనము చెప్పినయెడల అది ఈ భూమండలములో ఏ ఇతర మనుష్యుడు ఉండని భయంకరమైన స్థానములో మనలను ఉంచుతుంది.

> మనము పాపములేనివారమని చెప్పుకొనినయెడల మనలను మనమే మోసపుచ్చుకొందుము మరియు మనలో (సువార్తను అందించే) సత్యముండదు (మన హృదయములలో నివసించదు) మన పాపములను మనము (స్వేచ్ఛగా) ఒప్పుకొనినయెడల ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును (ఆయన తన స్వంత స్వభావము మరియు వాగ్ధానముల విషయములో నమ్మదగినవాడు) గనుక ఆయన మన పాపములను (మన నీతిలేనితనమును) క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను (నిరంతరము) పవిత్రులనుగా చేయును.
>
> *1 యోహాను 1:8-9*

నేను ప్రేమించే మరియు ఆదరణను కలిగించే ఈ లేఖనముల విషయములో ఒక గొప్ప వ్యవహారమున్నది గానీ, ఆయన సమస్త పాపములను ఎడతెగక పవిత్రులనుగా చేయుటయనే మాటను నేను ప్రత్యేకముగా ఇష్టపడతాను. మనము దేవునితో నడిచినంతకాలము, మన పాపములను మనము వెంటనే ఒప్పుకొనుచు మరియు నిరంతరము పశ్చాత్తాపపడుచున్నయెడల ఆయన ఎల్లప్పుడు మనలను పవిత్రులనుగా చేయునని ఈ వాక్యము మనకు తెలియజేయుచున్నది. యేసు దేవుని కుడిపార్శ్వమున కూర్చునియుండి నిరంతరము విజ్ఞాపనము చేయుచున్నాడు మరియు మనకు అది నిరంతరము అవసరమని నేను అనుకుంటున్నాను. అది కూడా నాకు ఆదరణ కలిగిస్తుంది.

ఆయన మనలను సమస్త దుర్నీతినుండి పవిత్రులనుగా చేయును మరియు మనము దానిని విశ్వసించి మరియు విశ్వాసము ద్వారా క్షమాపణను పొందుకొనినయెడల మనపై మనము కోపగించుటనుండి విడుదల పొందుతాము. నీలో మరియు నాలో ఏ పాపము లేదని చెప్పగలిగేది కేవలం దేవునికి మాత్రమే సాధ్యము. ఆయన సమస్తము అని చెప్తే సమస్తము అనియే అర్ధము!

అందరూ పాపముచేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నట్లు, నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులమని తీర్పుతీర్చబడుచున్నారు (రోమా 3:23-24). అందరిలో నీవు మరియు నేను కూడా ఉన్నాము!

దేవుని క్షమాపణయనునది ఉచిత బహుమానమైయున్నది మరియు ఉచిత బహుమానముతో మనము చేయగలిగినదంతా కేవలం దానిని పొందుకొనుట మరియు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట మాత్రమే. మనము అనేకసార్లు క్షమాపణ కొరకు అడుగుతాము కానీ ఇంకనూ దానిని పొందుకొనుటలో విఫలమవుతున్నాము. నీవు చేసిన ఒక తప్పును బట్టి దేవునిని క్షమించమని అడిగిన తరువాత ఆయనతో నీవు ఆ బహుమానమును

పొందుకున్నాని చెప్పి కొద్ది నిమిషములు ఆయన సన్నిధిలో వేచియుండినప్పుడు ఆ బహుమానము నీకు ఎంత ప్రశస్తమైనదనే విషయమును నీవు అంతరంగమందు గ్రహిస్తావు.

## పాపముల విషయములో భయపడకుము

మనము ఏ సమయములోనైనా ఏదైనా విషయములో భయపడుతున్నయెడల దానికి మనమీద అధికారమునిచ్చుచున్నాము. కాబట్టి ఆ కారణముచేత నేను మిమ్మును పాపమునకు భయపడవద్దని ప్రోత్సహించుచున్నాను. క్రీస్తు మరణించినప్పుడు మనము మరణించామని మరియు ఆయన పునరుత్థానుడైనప్పుడు మనము ఆయన నిమిత్తము నూతన జీవితమును జీవించునట్లు మనము కూడా తిరిగి లేచామని మనము నమ్మినయెడల మన మీద పాపమునకు ఎటువంటి అధికారము లేదని అపోస్తలుడైన పౌలు వ్రాసియున్నాడు. (రోమా 6:5-8). యేసు పాపపు సమస్యను పూర్తిగా తానే భరించాడు. ఆయన కేవలం పూర్తిగా క్షమించాడు మరియు నిరంతరం క్షమిస్తూ ఉండుట మాత్రమే కాక మన పాపముల విషయమై మనము మన అనుదిన జీవితములో ఒప్పుకొనునట్లు చేయుటకు మరియు దానిమీద బలము పొందుటలో సహాయపడునట్లు పరిశుద్ధాత్మను పంపాడు.

మనము మొదటిగా పాపులమని ఒప్పుకుంటూ మరియు మనము రక్షణావసరతలో ఉన్నామని మరియు మన అవసరతలు తీర్చేది కేవలం యేసుక్రీస్తు మాత్రమేనని మనము గుర్తించినయెడల, మనము మన నూతన జీవితమును జీవించే మరియు నూతన జీవితశైలిలో నడిచే మార్గములో ఉన్నాము. మనము ఒక్కసారి పాపము చేసి, దానిని గురించి పట్టించుకోకుండా ఉంటే, ఇప్పుడు మన హృదయాల్లో పరిశుద్ధాత్మను పొందుకుంటే మనము మన పాపమును గుర్తిస్తాము మరియు మన జీవితంలో దానిని ఎదిరిస్తూ వ్యతిరేకిస్తాము. దేవునికి సేవ చేసినట్లుగా మనము దానిని ఆనందముతో చేస్తాము మరియు మనకు సహాయపడమని పరిశుద్ధాత్మపై పూర్తిగా ఆధారపడతాము. మనందరికీ శోధనలు వస్తాయి మరియు మనల్ని స్వాధీనపరచుకునే శోధనలను కాక సాధారణంగా మనుష్యులకు సంభవించు శోధనలనే ఆయన మనకు అనుమతిస్తారు. (1 కొరింథీయులకు 10:13). మరోమాటలో చెప్పాలంటే మనకు సంభవించే శోధనలు ఇతరులకు సంభవించే శోధనలకంటే భయంకరమైనవి కావు మరియు వాటిని ఎదిరించుటకు మన సామర్థ్యమునకు మించినవి కావని మనము నమ్మాలి. మనము సహించలేనంతటి కంటే గొప్ప శోధనలను మన జీవితాల్లో దేవుడు ఎన్నడు అనుమతించడు. అనుమతించబడు ప్రతిశోధనతోపాటు దానినుండి బయటికి వచ్చే మార్గమును కూడా చూపిస్తాడు. అది నిజముగా శుభవార్త! మనము శోధనలకు భయపడవలసిన అవసరతలేదు, ఎందుకనగా మనము కేవలం ఆయనయందే విశ్వాసముంచి సహాయమునకై ఆయనను వేడుకొనినయెడల మనలో నివసించేవాడు గొప్పవాడు గనుక ఎదిరించునట్లు దైవికశక్తిని మనకు అనుగ్రహించును.

ప్రజలు శోధనలను తమంతట తామే ఎదిరించాలని ప్రయత్నించినయెడల వారే శోధనలో పడతారు లేక వారు శోధనను జయించలేమని నమ్మినయెడల ప్రజలు ఘోరమైన మాటలు పలుకుట నేను విన్నాను. “నేను గనుక ఒక చాకోలేట్ చిప్ కుకీని తింటే, ఆ ప్యాకెట్ అంత తినకుండా నన్ను నేను ఆపలేను” “చక్కెర నాకు ప్రమాదమని నాకు తెలుసు గానీ, ప్రతిరోజు చాకోలేట్ తినకుండా నేను ఉండలేను” ఈ మాటలు చాలా ఘోరమైనవని నేనంటాను ఎందుకంటే మనం నమ్మే అబద్ధాల మీద అవి కట్టుబడుతున్నాయి. మనము బలహీనులము కాబట్టి మనము ఒక చిన్న శోధనను కూడా జయించలేమని సాతానుడు మనతో చెప్తాడు, కానీ దేవుడు మనతో మనము ఆయనలో బలవంతులమని మరియు ఎదిరించునట్లు మనము సామర్థ్యములను కలిగియున్నామని చెప్తాడు. మనము విశ్వసించుటకు మనము దేనిని ఎన్నుకున్నామనగా మనము పాపము చేయుటకు లేక ఓడిపోవుటకు మనల్ని నడిపించే నిర్ణయకారకమే. కొంత సమయం తీసుకొని మీరు విశ్వసించే సంగతులను దేవుని వాక్యముతో సరితూగుతన్నాయా లేదా అనే విషయములను గురించి మిమ్మును మీరే ప్రశ్నించుకోండి. పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మరియు ఆశానిగ్రహము అనే ఫలములను అభ్యాసం చేయుట ద్వారా మీరు శోధనను జయించగలరని నమ్ముతున్నారా? లేక మీరు కేవలం ఎదిరించలేరని శోధనలను కలిగియున్నారని నమ్ముతున్నారా? మనము దేనినైతే నమ్ముతామో దానినే వాస్తవరూపములో చూస్తాము కాబట్టి మనము విశ్వసించునది సత్యమే కానీ సాతాను నుండి వచ్చే మోసము కాదని మనలో ప్రతి ఒక్కరూ నమ్మవలసియున్నది.

సంఘమునకు యేసుక్రీస్తు ద్వారా అందుబాటులో ఉన్న శక్తిలో విశ్వాసముంచునట్లు మరియు తెలుసుకొనునట్లు అపోస్తలుడైన పౌలు ప్రార్థించుచున్నాడు. నీవు యేసుక్రీస్తులో విశ్వాసియైనయెడల, నీవు శక్తిని కలిగియున్నావు మరియు మీరు శోధనను జయించగలరు!

మనమందరము సంపూర్తిగా రక్తమాంసములతో మరియు ప్రాణముతో ఉన్నంతకాలము పాపము చేయుదుము గనుక, మాకు క్షమాపణ అవసరము కానీ, మనము పాపమునకు భయపడనవసరములేదు. ఈ లేఖనములను జాగ్రత్తగా పరిశీలించండి.

> నా చిన్నపిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయు చున్నాను. ఎవడైనను పాపము చేసినయెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రియొద్ద మనకున్నాడు. ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు. మన పాపములకు మాత్రమేకాదు, సర్వలోకమునకును శాంతికరమై యున్నాడు.
>
> *1 యోహాను 2:1-2*

మనమాశ్చర్యపడే విధముగా ఈ లేఖనములు చాలా అద్భుతమైనవి, నేను మొట్టమొదటిగా వాటిని గురించి తెలుసుకొనినప్పుడు ప్రతిరోజు యధార్థమైన పనిని చేయుటకు ప్రయత్నిస్తూ

చాలా కష్టపడేదానిని మరియు దేవుడు నా మీద కోపపడడని తలంచేదానిని. సహజంగా నా ఆలోచన చాలా తప్పు కానీ ఆ సమయంలో అది నా వాస్తవికత. నేను కేవలం ఉదయకాలముననే లేవడం మరియు నేను చేయగలిన ఉత్తమమైన దానిని చేయటం మరియు నేను చేసిన తప్పులను దేవుడు చూసుకుంటాడని ఆయన మీద విశ్వాసముంచడాన్ని నేను చూసినప్పుడు నా భుజములమీద నుండి గొప్ప భారమును తొలగించబడినదనే భావన నేను కలిగియున్నాను.

ఈ లేఖనములు మనకు తెలియజేయునదేమనగా యేసు మన పాపములకు పరిహారార్థబలిగావించబడ్డాడు. దాని అర్థమేమిటి? ఆయన మన పాపము నిమిత్తము దేవుని కోపమునకు శాంతిని కలిగించాడు.

దేవుడు పాపమును ద్వేషిస్తాడు కాని, పాపము చేసిన వారిని కాదు. ఒక స్త్రీ తన భర్త ఆమె పక్షమున చాలా అమర్యాదగా ప్రవర్తించాడని ఆమె చాలా కోపముగా ఉన్నప్పుడు అతడు క్షమాపణతో 12 గులాబీపువ్వులను ఆమెకు పంపినయెడల ఆ గులాబీ పువ్వులు ఆమె కోపమునకు ఉపశమనముగా ఉండెను. ఆమె అతనిని క్షమించినప్పుడు సమస్తము చక్కగా ఉంటుంది. యేసుకూడా మన పాపముల నిమిత్తము గులాబీలవలె దేవునికి బహుమానముగా ఇవ్వబడెను మరియు క్రీస్తుద్వారా దేవుడు మనలను క్షమించెను. పాపపరిహారార్థబలిగా అర్పించునట్లు మన దగ్గర ఏమియు లేదు మరియు మన పాపము నిమిత్తము బలియాగముగా మనమేమియు చేయలేదు, కానీ యేసు పరిపూర్ణయాగమును మరియు మన స్థానములో ప్రతిగా ఆయనే ఉండియున్నాడు. మనలను దేవునియెదుట నిలువబెట్టించే మన న్యాయవాది ఆయనే మరియు ఆయనతో మన విశ్వాసముద్వారా మనము క్షమించబడ్డాము.

ఈ సత్యములయందు విశ్వాసముంచుటయే పాపము నుండి మరియు పాపము కారణంగా మనయెడల కలిగియున్న కోపము నుండి విడుదల ఇది మొదటి అడుగు. నేను పాపము చేసినప్పుడు నాలో నేనే చాలా సార్లు నిరుత్సాహపడతాను మరియు నేను ఇంకనూ బాగుగా ప్రవర్తిస్తానని ప్రార్థించుచున్నాను, కానీ నామీద నాకు ఎప్పుడూ కోపము రాదు ఎందుకనగా అది దేవుని చిత్తము కాదని నాకు తెలియును మరియు అది ఎటువంటి ఉద్దేశ్యమును నెరవేర్చదని నాకు తెలియును.

## పాపముతో కఠినంగా వ్యవహరించుట

మనము పాపము చేసినప్పుడు త్వరగా మరియు సంపూర్తిగా ఎలా దేవుని క్షమాపణను పొందుకుంటామనే విషయమును తెలుసుకొనుటకు తోడుగా, మనము పాపముతో

క్రూరముగా ప్రవర్తించి దానితో చాలా మొండిగా వ్యవహరించాలి. సత్యమేదనగా దేవుడు తన చిత్తానుసారముగా క్షమించుటయనగా మనము స్వేచ్ఛగా పాపము చేయుట మరియు అది ఎంతమాత్రము సమస్యకాదని తలంచుట దీనియర్థము కాదు. దేవునికి మన హృదయము తెలుసు మరియు వారు పాపమును ద్వేషించకుండా వారు తమకు ఇష్టమొచ్చిన ప్రతిదానిని వ్యతిరేకించకుండా చేస్తూవుంటే ఏ వ్యక్తి హృదయము సరియైనదిగా ఉండదు.

కృపవిస్తరించునట్లు పాపమునందు నిలిచియుందుమా అని రోమీయులు పౌలును అడిగిరి. పౌలు వారితో "పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము" (రోమా 6:1-2) అని వారికి జవాబిచ్చాడు. పౌలు వారితో, వారు క్రీస్తును పొందుకున్నప్పుడు వారు ఏ మాత్రమును పాపములో జీవించమని నిర్ణయము తీసుకున్నట్లు వారికి గుర్తుచేశాడు. పాపము ఎన్నడూ చావదు. అది ఎల్లప్పుడూ జీవించును మరియు భూగోళము మీద నివసించును గానీ, మనము పాపము విషయమై మరణిస్తాము. దేవుడు మనకు నూతన హృదయమును మరియు నూతనాత్మను అనుగ్రహించును మరియు మనము నూతనమైనదానిని చేయాలని ఆశిస్తాము. మనము మన జీవితాలలో పాపమును ఎదిరిస్తూ జీవిస్తాము ఎందుకనగా మనం కేవలం మరెన్నడూ పాపము చేయాలని కోరుకొనుటలేదు. మనము అటువంటి వైఖరితో జీవిస్తూ మనము తప్పులను చేసినప్పుడు మనలను క్షమించుటకు దేవుడు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాడు.

నీవు యథార్థమైన క్రైస్తవుడవైనయెడల, నీవు పాపపము చేయుటకు మార్గములను వెదకుచూ ఉదయాన్నే పడకమీదనుండి నిద్రలేవవు మరియు దాని నుండి దూరంగా ఉంటావు. దేవునికి ప్రీతికరమైన జీవితమును జీవించుటకు నీవు చేయగలిగినంతటినీ చేయగలవు.

నీవు పాపముయెడల దురుసుగా, మొండి వైఖరి కలిగియుండకపోయినట్లయితే మన హృదయము మనపై నేరారోపణ చేస్తుంది మరియు మనతో మనమే కోపము కలిగి ముగిస్తాము. పాపముతో మనము కఠినంగా, ఇంకనూ క్రూరంగా ప్రవర్తించమని బైబిలు బోధిస్తుంది. మత్తయి 18:8-9లో మన కన్ను మనలను అభ్యంతరపరచినయెడల దానిని పెరికివేయమని మరియు మన చేయి మనలను అభ్యంతరపరచినయెడల దానిని పెరికివేయమని మనకు బోధించబడింది.

మనము దీనిని అక్షరాలా పాటించవలసిన అవసరములేదని నేను నమ్ముతాను కానీ మనము పాపముయెడల మొండి వైఖరిని కలిగియుండవలెనని మరియు మన జీవితములలో దానినెక్కడ కనుగొనినను కత్తిరించివేయవలెనని దేవుడు మనకు బోధిస్తున్నాడని మనము తెలుసుకొనవలెను. సరియైన వస్త్రధారణలేని స్త్రీలఫోటోలు కలిగియున్న వారపత్రిక మీ ఇంటికి వచ్చినప్పుడు వాటిని చూస్తూ ఆనందించక దానిని గమనించిన వెంటనే చింపేసి

చెత్తబుట్టలో పారవేయండి. పాపమును త్వరగా ఎదిరించండి దానితో ఎన్నడూ మిళితం కావద్దు. నాకు అక్షరాలా డజన్లకొద్దీ ఉదాహరణలు తెలుసుకానీ అందులో మీకు నేను కేవలం రెండింటిని మాత్రమే తెలియజేస్తాను. నీవు ఒక వివాహమైన స్త్రీ మరియు నీతో పాటు పనిచేసే ఒక పురుషుడు నీతో చాలా స్నేహంగా ఉంటున్నాడు. కేవలం వ్యాపారమును గురించి మాట్లాడుటకు అతడు నిన్ను కాఫీకి పిలిచాడనుకుందాము. కానీ నీ మనస్సు నీవు ఈ విధంగా అతనిని కలవడం జ్ఞానయుక్తమైనది కాదని నీవు తలంచినప్పుడు, అది పెద్ద సమస్యగా మారకమునుపే నీవు దానిని వెంటనే కత్తిరించి వేయవలెను. మీ కుటుంబములో ఒకరితో నీవు వాదనను కలిగియున్నావనుకుందాము మరియు దేవుడు నిన్ను సమాధానము కలిగించే వ్యక్తిగా ఉండమని బ్రతిమాలుచున్నాడు. నీవు దానిని బయటకు పలుకకమునుపే దీనిని త్వరగా చేయుము మరియు అది నిన్ను కోపముతో నిలిచియుండే పాపముగా చేయకుండా ఆపుతుంది. రోమా 13:14 వచనము ద్వారా లేఖనములు మనకు తెలియజేసిన రీతిగా శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరవిషయమైన ఆలోచన చేసుకొనకూడదని చెప్పబడినది. వివాహితయైన స్త్రీ తన సహోద్యోగితో కాఫీకి వెళ్ళే విషయంలో తప్పు అని దేవుని దగ్గరనుండి సూచన పొందుకున్న తరువాత కూడా వెళ్ళాలని పాపమునకు అవకాశమిచ్చుట నిర్ణయుఇంచుకుంటే అది తప్పు.

ఒకసారి కొండప్రక్కగా నడిచివెళ్తున్న ఒక చిన్నారి పాపను గురించిన కథను మీకు చెప్తున్నాను మరియు ఆపాప నడిచేమార్గములో ఆరుబయట చాలా చల్లగా ఉన్నది. ఒక పాము ఆమె ప్రక్కగా వచ్చి ఆమె కోటుజేబులో విశ్రాంతి తీసుకుంటానని ఎత్తుకోమని ప్రాధేయపడింది. కొంతసమయం ఆమె ఎదిరించింది గానీ తరువాత దాని ప్రాధేయతకు తలవంచింది. కొంత సమయం తరువాత ఆ సర్పము హఠాత్తుగా ఆ పాపను కరిచింది. ఆ పాప ఏడుస్తూ "నేను నీతో ఎంతో బాగుగా ఉన్నాను కదా! నన్నెందుకు కరిచావు?" అని అడిగింది. పాము ఆమెతో నీవు నన్ను ఎత్తుకున్నప్పుడు నీకు నావిషయం తెలుసు అని జవాబిచ్చింది. మనమందరము ఇదే కోవకు చెందినవారమే. ఖచ్చితముగా అందరికీ మన జీవితములో మన హృదయలోతుల్లో ఒక పనిని చేయకూడదని తెలియును కానీ శోధించబడుతున్న కొలదీ పట్టుదల కలిగి కేవలం చెడు పరిస్థితులను మన జీవితములో కలిగియుండుటకు అనుమతిస్తూ పట్టుదలవదలి ఆ పని చేస్తాము. మనమందరము ఆ పొరపాట్లు చేస్తాము కానీ వాటిని చేయుటలో మనము కొనసాగకూడదు. మన పొరపాటులనుండి నేర్చుకొనుటయనునది జ్ఞానయుక్తమైన పని.

ప్రతి భారమును సులువుగా చిక్కులు పెట్టు ప్రతి పాపమును విడిచిపెట్టమని దేవుడు మనలను హెచ్చరించాడు (హెబ్రీయులకు 12:1). ఇది మనకు తెలియజేయునదేమనగా మనము పాపముతో త్వరగా మరియు కఠినముగా ప్రవర్తించవలెననే భావనను కలిగిస్తుంది మరియు మనము దానిని చేసినయెడల యథార్థముగా జీవించే జీవితమునుండి పంటను

మనము కోస్తాము. మనము సరియైన పనిని చేశాము కాబట్టి మన హృదయములలో మనము సమాధానమును కలిగియుంటాము.

నేను పాపములనుండి పశ్చాత్తాపమును పొందియున్నాను గనుక నేను చాలా కృతజ్ఞతను కలిగియున్నాను కానీ, నేను తప్పుచేసిన ప్రతిసారీ అది నాకు అవసరములేదు. నన్ను నేను క్రమశిక్షణలో ఉంచుకోవాలని సరియైన నిర్ణయాలు తీసుకోవాలని నా ఆశయమైయున్నది కాబట్టి నేను దేవునికి ఇష్టురాలిగా ఉన్నాననే ఆనందమును నేను కలిగియుండగలను.

## గుప్తమైన పాపము

మనము మన పాపములను దాచిపెట్టి మరియు వాటిని కలిగియుండుటకు సాకులు చెప్పినట్లయితే మనము పాపముతో కఠినంగా మరియు ఫలవంతముగా ప్రవర్తించలేము. మన జీవితాల్లో మన పాపపు ప్రవర్తనను బట్టి మన హృదయములన్నింటిని పరీక్షించుకొని మరియు నిజాయితీగా ఉండుటకు చాలినంత ధైర్యమును కలిగియుండాలి. నేను దేవుని ఎడలను మనుష్యులయెడలను ఎల్లప్పుడు నా మన:సాక్షి నిర్దోషమైనదిగా ఉండునట్లు అభ్యాసము చేసుకొనుచున్నాని అపొస్తలుడైన పౌలు చెప్పియున్నాడు. (అపోస్తలుల కార్యములు 24:16) ఆహా! ఆయన తన జీవితములో పాపమును కనుగొని దానిని అతని జీవితములో నుండి బయటకు పంపుటకు పనిచేసియున్నాడు. దేవునియెదుట నిష్కల్మమైన మన:సాక్షి యొక్క శక్తిని పౌలు గ్రహించాడు. మనము పాపము చేయకుండునట్లు ప్రతి ప్రయత్నము చేయాలి, కాని మనము దానిని చేసినప్పుడు దానికి ఎప్పుడూ సాకులు చెప్పకూడదు లేక గుప్తముగా దాచకూడదు. మన రహస్యాలు మనలను దౌర్భాగ్యులుగా చేస్తాయి కానీ, సత్యము మనలను స్వతంత్రులనుగా చేస్తుంది.

విశ్వాసమూలము కానిదేదో అది పాపము (రోమా 14:23). మనము చేయుదానిని విశ్వాసముతో చేయనియెడల దానిని మనము చేయకూడదు. ఒకటి పాపము అయినట్లయితే దానిని పాపము అని పిలవండి, కానీ దానిని సమస్యయని, నీ బలహీనతయని లేక నీ ఉద్రేకమని పిలువవద్దు. పాపము అంధవికారమైనది గనుక మనము దానిని మంచిపేరులతో పిలుస్తున్నట్లయితే దానిని కలిగియుండుటకు ఇష్టపడుతున్నామని అర్థము.

దేవుని వాక్యమనే వెలుగులో మనలను మనము పరీక్షించుకోవాలి మరియు దానితో ఏదైనా అనుమతించకపోయినయెడల అది ఏమైయున్నదని మనము గుర్తించాలి మరియు దేవుడిచ్చిన సామర్థ్యముతో దానిని మనము ఎదిరించాలి. మనము ఆయనను అడిగినయెడల దేవుడు మనకు ఎల్లప్పుడు సహాయం చేస్తాడు. మనము దేవునితో సహభాగస్తులము మరియు ఆయన సహాయం లేకుండా ఏదియు చేయుటకు మనలనుండి కోరడు. మరియొకసారి

నన్ను చెప్పనివ్వండి: పాపమును దాచకుడి, దానిని బహిర్గతం చేయండి, అదేమైయున్నదో అలాగే దానిని పిలవండి మరియు దానిని గురించి ఎటువంటి సాకులు చెప్పకండి మరియు నీ చెడు ప్రవర్తనను ఎవరిమీద రుద్దవద్దు. చేసిన తప్పులను బట్టి దేవుని పరిపూర్ణ క్షమాపణను పొందండి మరియు భవిష్యత్తులో ప్రతిశోధనలన్నింటిని జయించునట్లు పరిశుద్ధాత్మ సహాయంతో పనిచేయండి.

ఇప్పుడు మీకు మీరే ఒక ఉపకారము చేయండి మరియు నిన్ను నీవే సంపూర్తిగా క్షమించుకొనుము. మీ పక్షమున మీరు ఎదుర్కొంటున్న ఎటువంటి విఫలతలనుబట్టి మీరు కలిగియున్న కోపమునంతటినీ వదిలిపెట్టండి మరియు దేవుడు మీ కొరకై దాచి యుంచిన మరియు సిద్ధంచేసిన ఉత్తమ జీవితమును జీవించుటకు ప్రారంభించండి (ఎఫెసీయులకు 2:10).

## మీరు దేవుని మీద కోపముగా ఉన్నారా?

మీరు దేవునిని గురించి ఒకవేళ ఏదైనను వినియుంటే అది కేవలం ఆయన మంచివాడు మరియు ఆయన ప్రేమించేవాడు అని వినియుంటారు. కాబట్టి సాధారణంగా లోకములో ఎంతోబాధ మరియు దు:ఖము నిండియున్నదని మీరు ఆశ్చర్యపడవద్దు. దేవుడు సమస్తశక్తిని కలిగియుండి ఆయన చేయదలచినదంతా చేస్తున్నయెడల మరి ఆయన శ్రమలను ఎందుకు ఆపలేదు? ఈ ప్రశ్నలు మరియు అటువంటి ఇతర ప్రశ్నలుకూడా సమయమున్నంతవరకూ మానవులతో ఉంటూనే ఉంటాయి.

చిన్నారులు వేధించబడుతున్నారు, మనము నిరంతరము యుద్ధములను గురించి మరియు ధ్వంసములను గురించి వింటున్నాము మరియు ప్రపంచ ఆకలి మిలియన్లమంది జీవితాల్ని బలితీసుకుంటుంది. మంచివారు కొన్నిసార్లు యవ్వనంలోనే మరణిస్తున్నారు. ఇలా ఉండగా చెడు ప్రజలు మరియు పనికిమాలిన ప్రజలు చిరకాలం జీవిస్తున్నారు. భూమిమీద వ్యాధులు ప్రబలుతున్నాయి మరియు అవి మంచివారినే కాక చెడ్డవారిని కూడా మ్రింగివేస్తున్నాయి. “ఇదేమైన న్యాయముగా లేదు!” న్యాయమెక్కడ? దేవుడెక్కడని మన ప్రాణాలు గగ్గోలు పెడుతున్నాయి.

దేవుని మీద నమ్మికయుంచకుండునట్లు కారణము వెతికే ప్రజలు ఈ జవాబులేని ప్రశ్నలకంటే ఇంకా ముందుకు వెళ్ళాలేరు. వారు సామాన్యంగా ఇలా చెప్తారు. “ఒకవేళ నిజంగా దేవుడనే వాడుంటే, ఆయన శ్రమలను ఆపేవాడు, కాబట్టి ఆయన ఉనికిని నేను నమ్మను.” ఇటువంటి చిక్కుతోకూడిన ప్రశ్నలకు జవాబులేదని తెలిసినా ఎంతోమంది అందమైన మిలియన్లమంది ప్రజలు దేవునిని నమ్ముతున్నారు.

ఈ విషయములకు సంబంధించిన మంచి జవాబులు నేనిస్తానని మీరు ఆశించినట్లయితే ప్రస్తుతం నా యొద్ద ఒక్కటికూడా లేదని ఇప్పుడు మీతో నేను చెప్పాలనుకుంటున్నాను. నేను వాటిని గురించి చాలినంత వివరణ ఇవ్వలేను, లేక ఎవరైనా దానిని చెప్పగలుగుతారంటే నేను నిజముగా నమ్మను. నేను దేవునిపై కేవలం నమ్మికయుంచాలని ఆశిస్తున్నాను ఎందుకనగా నిజాయితీగా చెప్పాలంటే ఆయన లేకుండా నేను జీవించగలుగుతానని అనుకోవడం లేదు. ఆయనే నా జీవము, మరియు ఆయనలేకుండా ఏదో చేయాలని ప్రయత్నించుటకంటే ఆయనను గురించి సమస్తము అర్థంచేసుకోలేకపోయినా నేను ఆయనతో ఎల్లప్పుడూ సంబంధమును కలిగియుంటాను.

శ్రమలు లేని జీవితమును కలిగియుంటామని దేవుడు మనకెప్పుడూ వాగ్ధానం చేయలేదు కానీ మనలను ఆదరిస్తానని మరియు జీవించుటకు శక్తినిస్తానని వాగ్ధానం చేశాడు. దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి మేలుకలుగుటకై సమస్తము సమకూడి జరుగుతాయని వాగ్ధానం చేశాడు (రోమా 8:28). నాకు శ్రమలు కలిగించే సమస్యలను నేను కలిగియున్నప్పుడు నేను ఆనందముగా ఉండను కానీ వాటి ద్వారా నాకు సహాయం చేసే దేవుడు నాకున్నాడని నేను సంతోషించుచున్నాను. నిరీక్షణ లేకుండా బాధపడేవారిని చూసి నేను చాలా జాలిపడతాను మరియు వారు తమ బాధను మించి చూడలేరు కాబట్టి వారి హృదయములు మరియు మనస్సులు చేదుతో నిండియుంటాయి.

దేవుడు మంచివాడని మరియు లోకములో అపవాదికూడా ఉన్నాడని మనకు తెలుసు. దేవుడు మనయెదుట మంచిని మరియు చెడును, ఆశీర్వాదమును మరియు శాపమును ఉంచియున్నాడు మరియు ఏదో ఒకదానిని ఎంచుకునే బాధ్యతను దేవుడు మనకిచ్చి యున్నాడు. (ద్వితీయోపదేశకాండము 30:19). అనేక మంది పాపము మరియు దుష్టత్వమును ఎంపికచేసుకుంటారు, మనకు ఈ లోకములో పాపము యొక్క ప్రభావము కలదు. మనము అపవాదియొక్క ఒత్తిడి యొక్క అనుభూతి కలిగియున్నాము మరియు మనలను విడిచిపోవు సమయం కొరకు ఎదురుచూస్తాము. సృష్టి నాశనమునకు లోనయిన దాస్యములోనుండి మూలుగుచూ మానవులవలెనే విడుదల కొరకు ఎదురుచూస్తుందని బైబిలు చెప్తుంది (రోమా 8:18-23).

మనము అదృశ్యుడైన దేవునిని సేవించుచున్నాము మరియు ఆయన ఒక గూఢమైయున్నాడు. మనము ఆయనను కొన్ని విధాలుగా తెలుసుకొనగలము కానీ, ఆయనలో కొంతభాగము ఎప్పుడూ మన అవగాహనకు అతీతమైనది.

> ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు.
>
> *రోమా 11:33*

మనము ఆయన గుణ లక్షణములు తెలుసుకొనగలము మరియు ఆయన నమ్మకత్వము ఎల్లప్పుడు మనతో ఉండును కానీ, దేవుడు చేయువాటిని మరియు చేయనివాటన్నింటిని కూడా మనము అర్థం చేసుకోలేము. మనము చూడని వాటిని మరియు మనకు అర్థంకాని వాటిని నమ్ముటయే విశ్వాసము. ఈ గూఢమైనవి మనకు బయలుపరచబడకమునుపు మనకు విశ్వాసం ఉంటుంది మరియు మనము నిజాయితీగా ఉన్నట్లయితే మనము ఈ భూమిమీద ఉన్నంతకాలము ఈ జవాబులలో కొన్నింటిని మనము పొందుకోలేమని గుర్తిస్తాము. దేవుడు ఆయనను నమ్మవలెనని మనలను కోరుతున్నాడు మరియు మనకు జవాబులేని ప్రశ్నలు లేనట్లయితే మనకు నమ్మియుంచవలసిన అవసరతలేదు. మనము జీవితములో సంతృప్తిగా లేనట్లయితే తెలియకుండా ఉండటమే మంచిది.

## శ్రమల ద్వారా సన్నిహితత్వం లోతుగా వెళ్తుంది.

బైబిల్‌లో అతి గూఢమైన మరియు సవాలు విసిరే వాక్యభాగములో ఒకటి హెబ్రీయులకు 5:8-9 ఆయన కుమారుడైయుండి తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను. మరియు ఆయన సంపూర్ణ సిద్ధిని పొందినవాడై, మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధాన యాజకుడని దేవుని చేత పిలువబడి, తనకు విధేయులైన వారికందరికీ నిత్యరక్షణకు కారకుడాయెను.

విశ్వాసము పరీక్షించబడనియెడల పరిపక్వత చెందదు. దేవుడు మనకు విశ్వాసమును బహుమానముగా ఇచ్చాడు. కానీ ఆ విశ్వాసమే ఎదుగుతుంది మరియు దానిని ఉపయోగించిన కొలదీ పెరుగుతుంది.

ఆ మొదటి పన్నెండు మంది శిష్యులు...యేసుతో వారు నడచిన తరుణంలో చాలా విషయములను యేసు వారికి తెలియజేశాడు కాని వారికి అర్థం కాలేదు మరియు యేసు వారితో "నేను చేయుచున్నది ఇప్పుడు మీకు తెలియదుగానీ, ఇకమీదట తెలుసుకొందురని వారితో చెప్పెను" (యోహాను 13:7), మనము నిగూఢమైన మరియు వివరణలు లేని సంఘటనలు జరిగిన ప్రపంచములో జీవించుచున్నాము మరియు దేవుడు మనతో నమ్మికయుంచమని చెప్తున్నాడు.

*దేవుని సాన్నిహిత్యంలో ఆనందించు* అను పుస్తకంలో జె. ఆస్వాల్డ్ సాండర్స్ ఇలా చెప్పాడు మనము ఈ ప్రశాంతతలేని ప్రపంచములో ప్రశాంతతను అనుభవించాలంటే మనము దేవుని సార్వభౌమత్వములో దృఢమైన పట్టును తీసుకొనవలెను మరియు మనము ఆయన ఉద్దేశ్యమును వివేచించకపోయినప్పుడు కూడా ఆయన ప్రేమయందు నమ్మిక యుంచవలెను.

మనము కష్టముతోనైనా నేర్చుకునే విషయములు కొన్నివున్నాయి మరియు వాటిని మనము ఎక్కడా నేర్చుకోలేము. యెషయా 45:3లో ప్రభువిలా చెప్పాడు "అంధకార స్థలములలో ఉంచబడిన నిధులను రహస్యస్థలములలోని మరుగైన ధనమును నీ కిచ్చెదను." కేవలం అంధకార స్థలములలోనే దొరికే ధనమున్నది మరియు వాటిలో ఒకటి దేవునితో సాన్నిహిత్యం.

## తర్కించుట

మానవుడు తన సామాన్య జ్ఞానముతోనే సమస్తమును అర్థము చేసుకోవాలనుకుంటున్నాడు. మనము సమస్తాన్ని స్వాధీనపరచుకోవాలనుకుంటాము మరియు ఆశ్చర్యపరిచేవాటిని చూడాలనుకోము. మనము ఆశించిన సమయంలో మనం కోరుకున్నదంతా జరిగితే మనము దానిని ఇష్టపడతాము, కానీ అలా జరుగవు. మనము దేవునిలో విశ్వాసముంచినయెడల, మనము కోరుకున్నదానిని ఆయనను అడుగవచ్చు, కానీ ఆయన ఎల్లప్పుడూ దానిని చేయడు. కాబట్టి, మనము జవాబులేని ప్రశ్నలతోనే ముగిస్తాము మరియు మన స్వభావము దానికి వ్యతిరేకముగా పోరాడును.

మనము ఏదో ఒకదానిని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ దానికి జవాబు దొరకనియెడల అది మనకు చాలా ఆశాభంగముగానూ మరియు చిరాకుగాను ఉంటుంది. మంచివారికి ఎందుకు చెడుజరుగుతుందనే విషయాలను మరియు నా తండ్రిద్వారా దాదాపు 10 సంవత్సరాలు ఎందుకు లైంగికంగా వేధించబడ్డాననే విషయాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ మానసికంగా మరియు ఉద్రేకపరంగా బాధపడిన అనేక సంవత్సరాల తరువాత నేను దేవునితో నడుచుచూ ఒక రహదారి కూడలి వద్దకు చేరాను. నాకు జవాబులు లేనప్పటికీ నేను కేవలం దేవునిని విడువక ఆయనయందే నమ్మికయుంచాలనే నిర్ణయానికి వచ్చాను లేనియెడల నాకు సమాధానము ఉండదు. నేను వ్యక్తిగతముగా విశ్వసించేదేదనగా ఇది ప్రతిఒక్కరూ తీసుకొనవలసిన వ్యక్తిగత నిర్ణయం. ఒకవేళ మీరు ఎవరైనా దేవునిని గురించి మీతో వివరించాలని వేచియున్నట్లయితే నీవు ఎల్లప్పుడూ అలాగే వేచియుంటావు. దేవుడు మన అవగాహనకు అతీతుడు కానీ, ఆయన సుందరుడు మరియు ఆశ్చర్యకరుడు మరియు ముగింపులో ఆయన మనందరికీ న్యాయమును అందిస్తాడు. మనము వివరించలేనంతగా దేవుడు మనల్ని నమ్ముతాడు!

మంచివారికి కూడా చెడు జరుగుతుంది, మరియు కేవలం దేవునియందు విశ్వాసముంచుటయే వారి అధికృత.

మీలో యెహోవాకు భయపడి ఆయన సేవకునిమాట వినువాడెవడు? వెలుగులేకయే చీకటిలో నడుచువాడు. యెహోవా నామమును ఆశ్రయించి తన దేవుని నమ్ముకొనవలెను.

*యెషయా 50:10*

మన జీవితములో మనం ఎదుర్కొనే పరీక్షలకు మనము పరిపక్వతతో వ్యవహరించి నట్లయితే వాటి కాలవ్యవధి తక్కువ కావచ్చు మరియు మనము ఎన్నడూ లేనంతగా ఇప్పుడు లోతైన మార్గములో దేవునిని తెలుసుకొనగలము. మనకు సమస్యలులేనప్పటికంటే సమస్యలలోగుండా వెళ్తున్నప్పుడు మనలో ఎక్కువమంది ఆత్మీయఎదుగుదల పెరిగినట్లు చెప్పగలము.

నేను కీర్తనలు 37వ అధ్యాయమును చాలా చిరాకులో ఉన్నప్పుడు చదవడం ద్వారా ఆదరణ పొందుతాను. మొదటి 11 వచనములలో చెడ్డవారిని చూసి వ్యసనపడవద్దని చెప్పబడింది ఎందుకనగా వారు త్వరగా కోయబడుతారు. మనము దేవునియందు నమ్మికయుంచి మేలు చేయవలెను, అప్పుడు మనల్ని ఆయన పోషించును. అనగా మనకు జీవితములో అవసరమైనవాటినన్నింటిని మనకు అనుగ్రహిస్తాడు. మనకు అవసరమైన వాటినన్నింటిని కాదు కానీ, మనకు ఖచ్చితముగా అవసరమైనవాటిని ఆయన అనుగ్రహిస్తాడు.

కీర్తనలు 37:8వ వచనములో మనకు చెప్పబడినదేమనగా మనము కోపము మాని ఆగ్రహము విడిచిపెట్టవలెను మరియు వ్యసనపడకూడదు ఎందుకంటే అది కీడుకే కారణము. మనము ఇతర ప్రజల చెడు ద్వారా మనలో కోపమును అనుమతించినట్లయితే మనకు మనమే చెడు చేసుకొనుటలో ముగిస్తాము. మనము కూడా ఒక అద్భుతమైన వాగ్ధానమును కలిగియున్నాము. అదేదనగా దీనులు భూమిని స్వతంత్రించుకొందురు. బహుక్షేమము కలిగి సుఖించెదరు. దీనులు అనగా తమను తాము తగ్గించుకొని జీవితములో ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ దేవుని మీద నమ్మికయుంచెదరు (కీర్తనలు 37:11).

అపోస్తలుడైన పౌలు యేసుక్రీస్తును అనగా సిలువవేయబడిన క్రీస్తును తప్ప మరిదేనిని మీ మధ్య ఎరుగకుందునని చెప్పాడు (1 కొరింథీయులకు 2:2). దీనిని చూసినప్పుడు ఆయనకూడా కేవలం క్రీస్తును ఎరుగుదునని చెప్పుట మాత్రమే కాక మరి దేనికిని వివరణలిచ్చుటకు పౌలు సిద్ధముగా లేనట్లు కనబడుతుంది.

మన పూర్ణహృదయముతో దేవునియందు నమ్మికయుంచవలెను మరియు మన ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనవలెను (సామెతలు 3:5). ఈ సామెతలలో ఇంకాముందుభాగములో చూసినట్లయితే నీ దృష్టికి నీవే జ్ఞానివని అనుకొనవద్దని చెప్పబడింది. (సామెతలు 3:7). ఈ మాటను బట్టి నాకర్థమైనదేదనగా మన స్వంత జీవితం జీవించుటకు

నేను తగినంత జ్ఞానమును కలిగియున్నానని లేక దేవుడు అది ఎందుకు చేశాడు మరియు ఏది చేశాడు అని కారణాలు వెదకటానికి ఒక్క నిమిషం నేను తీసుకోను. నేను ఎల్లప్పుడు దేవునిని అర్థం చేసుకున్నట్లయితే అప్పుడు ఆయన నాకు దేవుడు కానే కాడు. మనము కలిగియున్న ప్రతి మార్గముకంటే దేవుడు ఉన్నతుడుగా ఉండాలి లేక ఆయన దేవుడుకానేకాదు. దేవుడు ఆదియు అంతము లేనివాడుగా చెప్పబడ్డాడు. మనము దేవుని గురించి చేయబడిన మొదటి వాక్యమునే మనం అర్థం చేసుకొనలేకపోయాము కాబట్టి మనము సమస్తమును ఎందుకు అర్థం చేసుకొనవలెను?

దేవుడు కొన్ని ఖచ్చితమైన విషయములను మనకు తెలియజేస్తాడు మరియు ఆయన అనేక విషయములకు జవాబులు కూడా ఇస్తాడు కానీ, అన్ని విషయాలకు ఆయన జవాబులు ఇవ్వడు. ఆయన వాక్యప్రకారము మనకు కొద్దిభాగము మాత్రమే తెలియును గానీ మనము తెలుసుకొనిన విషయాలను గురించి ఇంకనూ తెలుసుకునే సమయం వస్తుంది.

> ఇప్పుడు అద్దములో చూచినట్టు సూచనగా చూచుచున్నాము; అప్పుడు ముఖాముఖిగా చూతుము. ఇప్పుడు కొంతమట్టుకే యెరిగియున్నాను; అప్పుడు నేను పూర్తిగా ఎరుగబడిన ప్రకారము పూర్తిగా ఎరుగుదును.
>
> *1 కొరింథీయులకు 13:12*

## దేవుడెందుకు జోక్యం కలుగజేసుకొనడు?

దేవుడు మన బాధలతో చాలా తేలికగా వ్యవహరించగలడని నాకు పూర్తిగా తెలిసినప్పటికీ ఆయన ఎందుకు జోక్యం కలుగజేసుకొనుటలేదనే విషయం అర్థం చేసుకోవడం చాలా కష్టం. యాకోబు చెరసాలలో ఉన్నప్పుడు, అతని తల నరికివేయబడింది, కానీ పేతురు చెరసాలలో ఉన్నప్పుడు అతడు దూతద్వారా విడిపించబడి ఒక ప్రార్థనా స్థలం వద్దకు నడిపించబడ్డాడు ఎందుకు? ఒకే జవాబు ఏదనగా "ఇప్పుడు నేనేమి చేస్తున్నానో మీకు తెలియదు, గానీ తరువాత మీకు అర్థమవుతుంది."

మనము ఏదైనా జరగాలని కోరుకున్నదాని జ్ఞానమును గురించిన సామర్థ్యమును కలిగియున్నవారము కాకపోవచ్చు. దేవుడు తన కనికరము చొప్పున మనకు కొంత సమాచారమును తెలియజేయకపోవచ్చు. నా మంచి కొరకు నా జీవితములో ఏదో ఒకటి యాదృచ్ఛికముగా జరుగుతుందే తప్ప దేవుడు నా జీవితంలో దేనిని చేయడు లేక దానిని చేయమని నాతో చెప్పడని నేను నమ్మవలెనని నిశ్చయించుకున్నాను. ఈ నిర్ణయము నాలో గొప్ప సమాధానమును తెచ్చింది.

ఈ పుస్తకములో మొదట నేను మనకు శాంతి అవసరమనీ దానిని పొందుకోవాలని మరియు దానికొరకు హృదయపూర్తిగా వెంబడించాలని నేను చెప్పినట్లు మీకు గుర్తు ఉండే ఉంటుంది. నా వ్యక్తిగత సమాధానమును వెంబడించుటలో శాంతి మరియు ఆనందమును విశ్వసించుట ద్వారా మాత్రమే వస్తాయని కనుగొన్నాను (రోమా 15:13), మరియు నేను దానిని చేయుటకే నిర్ణయించుకున్నాను. నేను దానిని పరిపూర్ణముగా చేయలేనుగానీ, “నేను కలవరపడుతున్నాను ప్రభువా, ఏమి జరుగుతుందో తెలుసుకొనుటకు ఇష్టపడుతున్నాను” అని చెప్పుటకు బదులుగా “ప్రభువా, నేను నిన్ను నమ్ముతున్నాను” అను మాటలతో మాకు అర్ధంకాని మాటలను అర్ధం చేసుకొనునట్లు దేవుడు నాకు సహాయపడుతున్నాడు. మనము సందేహముతో కాక విశ్వాసముతో స్పందించునట్లు మనమందరము ఇదే నిర్ణయమును చేయగలము మరియు వాస్తవముగా నీవు ఇప్పటికే దానిని కలిగియుండకపోయినయెడల పరిశుద్ధాత్మ దేవుడు నిన్ను ఇప్పుడే చేయమంటున్నాడు.

సాధారణంగా విశ్వసించుటను గురించి నేను మాట్లాడుట లేదుగానీ మీ జీవితములలో ప్రతి పరిస్థితి వెనుక దేవునియందు నమ్మికయుంచుటలో నీవు విశ్వాసముంచవలెను. మన విషయముల కొరకు దేవునియందు విశ్వాసముంచుట సులభమే కానీ మన విషయాలలో మరియు మన విషయాల ద్వారా విశ్వసించమని కోరుతున్నాడు.

## యోబు

ఒకవేళ నేను వివరింపశక్యముకాని ఒక శ్రమను గురించి మరియొక అధ్యాయమును ఇందులో కలపాలని అనుకుంటే నేను యోబును గురించే మాట్లాడుతాను. అతడు యధార్ధవంతుడు మరియు నేనెప్పుడు విననంతగా శక్తినిమించిన శ్రమలను అనుభవించినవాడు. యోబు ఆ విశ్వాసంలో చాలా గట్టిగా ధీర్ఘకాలము నిలబడ్డాడు, కానీ కాలక్రమేణా, దేవుని దగ్గరనుండి జవాబులను అడుగుటప్రారంభించాడు. దేవుడు యోబు ప్రశ్నలకు జవాబిచ్చుటకు నాలుగు అధ్యాయములు వాడుకున్నాడు మరియు ఆయన చివరలో క్లుప్తంగా “యోబూ, నీవు జ్ఞానముగలవాడవైతే కొంతసమయం దేవుడుగా ఉండవచ్చుకదా, నీవు ప్రపంచమును నడిపించి నీవు ఎలా చేయగలవో చూపించు” అన్నాడు. అయినప్పటికీ ముగింపులో యోబు తనను తాను తగ్గించుకున్నాడు మరియు అతడు మూర్ఖంగా మాట్లాడుతున్నాడని గ్రహించాడు. తరువాత యోబు ఒక గొప్ప మాటను పలికాడు మరియు మనలో అనేక మంది గొప్ప శ్రమలలోనుండి బయటికి వచ్చిన తరువాత ఈ మాటలను మనము కూడా పలుకుతాము:

వినికిడి చేత నిన్ను గూర్చిన వార్తను నేను వింటిని. అయితే ఇప్పుడు నేను కన్నులారా నిన్ను చూచుచున్నాను

*యోబు 42:5*

యోబు యొక్క శ్రమలలో, అతడు దేవునిని గురించి ఇంతకు ముందెన్నడూ ఎరుగని విధంగా తెలుసుకున్నాడు. అతని శ్రమలకు ముందు అతనికి దేవుని గురించి తెలుసు మరియు విన్నాడు గానీ ఇప్పుడు ఆయనను ఎరిగియున్నాడు. క్యాన్సర్‌తో మరణించిన ఒక యవ్వనస్థుడుని గురించి నేను ఎరిగియున్నాను మరియు అతడు పొందిన బాధ చాలా ఘోరమైనదైనప్పటికీ నేను ఈ అనుభవమును దేనితో పోల్చుటలేదుగానీ ఇందులో దేవునిని సన్నిహిత మార్గములో తెలుసుకొనియున్నాను అని చెప్పాడు. మనము కేవలం ఆయనను తెలుసుకొనుటకు మాత్రమే ఇటువంటి పరిస్థితులు మన జీవితాల్లో అనుమతిస్తాడని అర్థమా? అలా అని నేను అనుకోవడం లేదు కానీ ఆయన దానిని మన ఆత్మీయ ప్రయోజనము నిమిత్తమే దీనిని ఉపయోగిస్తాడు.

## యేసు

మనము కేవలం శ్రమలను గురించి మాత్రమే చర్చించుకోవాలనుకుంటే మనము యేసును గురించే మాట్లాడాలి. మానవులను విమోచించడానికి దేవుడు కేవలం తన స్వంత కుమారుని సిలువకు ఎందుకు బలిచేయాలి మరియు అతని పాపరహిత జీవితమును మానవుల పాపములకొరకు ఎందుకు బలిగా అర్పించాలి? బహుశా ఏ మంచి తండ్రివలెనైనా ఆయన "నేను ఎదుర్కొనని ఏ సమస్యనైనా మిమ్ములను ఎదుర్కొనమని నేను అడుగుటలేదు. నేను మీతో ముందుగా చెప్పినట్లుగా ఈ ప్రశ్నలన్నింటికి నా దగ్గర జవాబులు లేవు, కానీ మనము దేవునియందు నమ్మికయుంచునట్లు వీటన్నింటిని మనము కలిగియుండవలెనా? కాదని నేననుకుంటున్నాను! విశ్వాసము మన అవగాహనను మించి ముందుకు వెళ్తుంది, మరియు వాస్తవంగా ఇది కొన్నిసార్లు స్థానభ్రంశం చెందుతుంది.

నేను ఈ అధ్యాయమును ప్రారంభించినప్పుడు ప్రజలు వారి జీవితాల్లో కలిగిన శ్రమలు మరియు నిరుత్సాహముల వలన దేవునితో కోపముగా ఉన్నవారితో దేవుడు నన్ను ఎటువంటి సమాధానాలివ్వమంటున్నాడనే విషయం గురించి నేను నా హృదయంలో శోధిస్తున్నాను. కొద్ది నిమిషాల్లోనే దేవుడు నాతో ఏ ఒక్క ప్రశ్నకు జవాబివ్వనవసరం లేదని నాకు చెప్పాడు. ఎందుకనగా ఎవరూ వాటిని అర్థం చేసుకొనలేరు. దేవునిని గురించి వివరించటానికి అనేక పుస్తకాలు కలవు మరియు కొంతమంది చాలా బాగా వివరించారు కానీ, ఇప్పుడు దానిని చేయబోవడం లేదు. నేను కేవలం మీతో చెప్పునదేమనగా మీరు కోపముగా ఉండునట్లు

ఎంచుకొనవద్దు మరియు ఒకవేళ మీరు ఆ నిర్ణయమును తీసుకున్నట్లయితే మీరు మీకొరకై ఒక ఉపకారమును చేసుకుంటున్నారు ఎందుకనగా దేవునితో కోపముగా ఉండుటయనునది అతి మూర్ఖమైనపని. మనకు సహాయం చేయునది కేవలం ఆయన మాత్రమే, కాబట్టి మన ఒకే ఒక సహాయద్వారాన్ని ఎందుకు మూసివేయాలి?

మీరు చాలా విపరీతంగా గాయపడినట్లయితే, మీలో ఒక భాగము ఇప్పుడే, జాయిస్, కేవలం ఇది మాత్రమే చాలదు అని గట్టిగా అరవవచ్చు మరియు మీరు వీలైనంత త్వరగా మీరు కూడా యోబువలె "ఇదిగో, ఆయన నన్ను చంపినను, నేను ఆయనకొరకు కనిపెట్టుచున్నాను" అని చెప్పగలవు (*యోబు 13:15*).

## దేవుని మీద కోపమా?

నాకు తెలిసిన జెనైన్ అనుపేరు గల ఒక స్త్రీ చాలా కాలంక్రితం దేవునితో తాను కోపముగా ఉన్న సంఘటనను నాతో పంచుకుంది. ఆమె చిన్నప్పటినుండి క్రైస్తవురాలు, జెనైన్ ఎల్లప్పుడూ ఒక మంచి క్రైస్తవ పురుషునికొరకు ఎదురుచూసి, ప్రేమలో పడి, వివాహమాడి, కుటుంబాన్ని ఏర్పరచుకోవాలని ఆశించింది. కాలేజి చదువుల తరువాత ఆమె బోధనావృత్తిని పొందుటకు గాను ఆమె న్యూయార్క్ పట్టణమునకు వెళ్ళింది. జెనైన్ ఒక మంచి సంఘమును కనుగొని చాలా త్వరగా ఆ సంఘములో ఉత్సాహభరితమైన సభ్యురాలిగా మారింది మరియు సంఘ జీవితంలో నిమగ్నమవుట ప్రారంభించింది. అక్కడ ఆమె మంచి స్నేహితులను పొందియున్నది మరియు అనేకమంది అవివాహితుల గుంపులో భాగమైంది. ఆమె స్నేహితులలో అనేక మంది వివాహాలు చేసుకొని వారి స్వంత కుటుంబ జీవితాలు ప్రారంభించారు.

"జెనైన్ 20వ పడిలో నుండి 30వ పడిలో చేరింది మరియు అమె చేసేదంతా దేవుడు ఆమెను ఒక మంచి భర్తతో ఆశీర్వదించాలని మరియు ఆమె మంచి వైవాహిక జీవితాన్ని కలిగియుండాలనేది. దేవుడు ఆమె వృత్తిని ఆశీర్వదించాడు వెంటనే ఆమె చదువుకున్న హైస్కూల్‌లోనే అసిస్టెంట్ ప్రిన్సిపల్‌గా చేరింది. దేవుడు ఆమె జీవితములో అన్ని విషయాలలో ఆశీర్వదించాడు గానీ దేనిగురించైతే ఆమె ఆరాటపడుతుందో దానిని ఇంకనూ ఆమె పొందుకోలేదు. ఆమె స్నేహితులు పిల్లలను పొందటం ప్రారంభించారు మరియు కొందరు వారి పిల్లలను పెంచునట్లు న్యూయార్క్‌నుండి వేరే ప్రదేశాలకు కుటుంబ స్నేహితుల నిమిత్తం వలసవెళ్ళడం ప్రారంభించారు.

జెనైన్ కష్టపడి పనిచేయడంలో ఇంకనూ కొనసాగుతూ సంఘపరిచర్యలో ముందుకు సాగుతుంది. కానీ జెనైన్ కోరిన ఒకే ఒక కోరిక అదేదనగా తనకు ఒక భర్త మరియు తన

స్వంతకుటుంబము దేవుడెందుకు అనుగ్రహించలేదనే విషయం ఆమెకు అంతుపట్టలేదు. ఆమె దేవునితో కోపగించుట మొదలుపెట్టింది. ఆయన ఎందుకంతగా నిశ్శబ్ధంగా ఉన్నాడు? జెనైన్ కేవలం ఒకే ఒక్క కోరిక అదియును కేవలం సర్వసాధారణమైనది. దేవుడు ఆదికాండములో చెప్పినరీతిగా మానవుడు ఒంటరిగా ఉండుట మంచిదికాదు గదా? అమె సమాధానము కొరకు ప్రార్థించుట ప్రారంభించింది మరియు కారణమేదనగా ఒకవేళ దేవుడు తన కోరికను తీర్చుటలో కాదని చెప్పిననూ దేవుడు అనుగ్రహించిన మంచి ఈవులను బట్టి దేవుని స్తుతించుట మొదలుపెట్టింది.

సంవత్సరములు గతించుచుండగా జెనైన్ ఒంటరిగానే ఉండుటలో కొనసాగుతుంది. ఆమె తన జీవితములో అనేక విషయాలలో ఆనందించినపప్పటికీ ఒంటరితనమనేది ఆమె జీవితములో రాను రాను పక్కలో ఒక ముల్లుగా మారింది. ఈ లోకంలో దేవుడు ఆమె అడిగే ఒక సర్వసాధారణ కోరికను మరియు ఆమెను ప్రేమించే ఒక వ్యక్తిని ఇచ్చునట్లు ఎందుకు దేవుడు ఆమె ప్రార్ధనకు జవాబిచ్చుటలేదు? ఇంత సాధారణ కోరికను తీర్చకపోవడానికి కారణమేమిటో ఆమె అర్ధంచేసుకోలేకపోయింది. ఆమె చేసిన ప్రార్థనకు సమాధానము కలుగుటలేదు. దేవుడెందుకు ఇంత మౌనంగా ఉంటున్నాడు?

ఒకరోజు జెనైన్‌కు ఒక దర్శనం కలిగింది. ఆమె ఒకరోజు ప్రార్థించుచు, దేవునిని తన భావనలలోని పరిష్కారము నిమిత్తము ప్రాధేయపడుచుండగా, యేసు గెత్సెమనే తోటలో ప్రార్థించుచు నీ చిత్తమైతే ఈ గిన్నెను నానుండి తొలగించుమని ప్రాధేయపడే యేసు ముఖమును చూసింది. ఆయన ప్రార్థనలోని ముగింపు "నా ఇష్టము కాదు నీ చిత్తమే" జరిగించుమని ప్రార్థించాడు. ఆ దినమున తండ్రియైన దేవుడు యేసు ప్రార్థనను కాదని చెప్పాడు కానీ, మానవుల రక్షణ నిమిత్తము ఆ దినమందు యేసు ఆ శ్రమను అనుభవించవలసియున్నది. ఆ సమయంలో జెనైన్ గుర్తించినదేమనగా దేవుడు తన కుమారుడైన యేసుకు కాదని చెప్పినయెడల యేసు కూడా కాదు అను జవాబును అంగీకరించేవాడు. అలాగే ఈరోజు జెనైన్ కూడా కాదు అను జవాబును తీసుకొనివుండేది. ఏదియు మారలేదు గానీ జెనైన్ జీవితములో సమస్తము మారిపోయింది. ఈ దశాబ్ధంలో మొదటిసారి జెనైన్ తాను ప్రతి సమాధానమును తెలుసుకోవాల్సిన అవసరత లేదని గ్రహించి మరియు దేవుడు దేవుడే- మరియు ఆమె తన మిగిలిన జీవితమంతా ఒంటరిగా ఉండవలసివచ్చినను-దానికొరకు ఆమె సిద్ధపడింది.

కొన్ని సంవత్సరముల తరువాత జెనైన్ 43వ సంవత్సరములో ఉన్నప్పుడు ఆమె అద్భుతమైన ఒక క్రైస్తవుడిని కలిసింది మరియు రెండు సంవత్సరముల తరువాత వారిద్దరూ వివాహం చేసుకున్నారు. జెనైన్ నాతో చెప్పినదేమనగా ఆమెదీనినిమరలా చేయాల్సివస్తే దేవుడు నిర్మలముగా ఉన్నాడు కాబట్టి తాను దేవునికి వ్యతిరేకముగా సమయమును మరియు

ఉద్రేకములను వ్యర్థంచేయను అని చెప్పింది. ఆమె తాను పొందిన ఆశీర్వాదములతో ఆనందిస్తూ దేవుని నిర్ణయములను అంగీకరించుటకు తన శాయశక్తులా ప్రయత్నిస్తానని చెప్పింది.

కొన్నిసార్లు మనకు మంచిగా మరియు అంగీకారముగా ఉన్న విషయాలకు దేవుడు కాదని చెప్పవచ్చు. కొన్నిసార్లు ఇప్పుడుకాదని చెప్పవచ్చు. ఇలా ఎందుకు జరుగుతుందనే విషయమును మనకు అర్థంకానప్పుడు మనకు దేవుడనుగ్రహించిన సమయమును దానిని గురించి ఆలోచిస్తూ బాధపడుటకే వినియోగిస్తాము. సమయమును ఏవిధంగా గడుపుట మీరు ఉత్తమమైనదనుకుంటారు? నాకైతే–నాకు సమాధానములు లేనప్పటికీ ప్రతి నిమిషమును ఉపయోగకరంగా వాడుటకే నేను ప్రాముఖ్యతనిస్తాను.

## ఒక చిన్నారి ప్రార్థిస్తాడు మరియు బాధపడుటలోనే కొనసాగుతాడు

నేను చిన్నబిడ్డగా ఉండి నా తండ్రి ద్వారా లైంగికంగా, శారీరకంగా మరియు మానసికంగా వేధించబడుతూ అప్పుడప్పుడు దేవునితో నేనున్న పరిస్థితిలోనుండి నన్ను బయటికి విడిపించమని ప్రార్థించేదానిని కానీ ఆయన ఆలాగు చేయలేదు. నాతల్లి నాతండ్రిని విడిచి నన్ను కాపాడుతుందని అనుకున్నాను కాపాడాలని ప్రార్థించాను కానీ, ఆమె అలా చేయలేదు. నా పసితనపు అజ్ఞానముతో నా తండ్రి మరణించాలని ప్రార్థించాను కానీ ఆయన జీవిస్తూనే ఉన్నాడు మరియు నన్ను వేధిస్తూనే ఉన్నాడు.

ఎందుకు? అనే ప్రశ్న నాలో అనేక సంవత్సరాలు నిలిచియుండినది. దేవునియెదుట రోదిస్తూ ప్రార్థించిన ఒక చిన్నారిని ఎందుకు కాపాడలేదు? నేను ఎదిగిన స్త్రీగా పరిచర్యలోవున్న నాకు ఇంకనూ "ఎందుకు?" అనే ప్రశ్న ఇంకా ఉండేది, మరియు ఎవరికి అలాగ ఉండవు? భక్తిహీనుల మార్గములో అనేకసార్లు నీతిమంతులు బాధించబడుతున్నప్పుడు కూడా దేవుడు నాకు చూపించాడు. నా తండ్రిగా నా మీద ఆయన అధికారమును కలిగియున్నాడు గానీ ఆ అధికారమును ఆయన చెడుతనమును చేయుటకు వినియోగించాడు మరియు ఆ నిర్ణయాలు నామీద ప్రభావం చూపినవి. దానితో దేవుడు ఈ పరిస్థితికి ముగింపునివ్వగలడని నాకు తెలుసు కానీ దేవుడు దానికంటే మేలైనది చేయుటకు నిశ్చయించుకున్నాడు. దానిగుండా వెళ్ళునట్లు మరియు జయించునట్లు ఆయన నాకు ధైర్యమును మరియు బలమును అనుగ్రహించియున్నాడు. దానిద్వారా వెళ్ళుటకు అనేకులను నేను బలపరచుటకు నన్ను వాడుకున్నాడు మరియు ఆవిధంగా చేయుట వలన నాకే మేలు జరిగింది మరియు నా మేలు ద్వారా అనేకమంది మేలులు పొందుకున్నారు. అనేక సంవత్సరాలు నాలో నేనే ఒకవేళ నేను ఈ విధంగా వేధించబడకపోయినట్లయితే నా జీవితం ఇంకా ఉత్తమముగా ఉండేది అని అనుకునేదానిని. ఇప్పుడు నాకు తెలుసు వీటన్నింటి

ద్వారానే నా జీవితం ఇంకా శక్తివంతంగా మరియు ఫలవంతంగా మారిందని నేను నమ్ముతున్నాను. దేవుడు తన గంభీరమైన శక్తిని చూపుటకు సాధారణ ప్రజలు భయంకరమైన పరిస్థితుల నుండి బయటకు వచ్చునట్లు సహాయపడుట మరియు తరువాత మంచి వైఖరితో ఇతరులకు సహాయపడే అనుభవములో కలిగియుండేటట్లు చేయుటయే ఒక మార్గము. నేను వారిలో ఒకరిగా ఉండునట్లు సహాయపడుచున్న దేవునికి నేనెంతో కృతజ్ఞురాలిని. "దేవా నేను కోరుకున్న జవాబు కాకుండా నా ప్రార్థనకు ఉత్తమ జవాబిచ్చినందుకు నీకు వందనాలు ప్రభువా" అని నేను చెప్పగలను.

నేను చేయు ప్రార్థన ఏదనగా దేవునియెడల కోపమును కలిగియుండి నేను చెప్పిన విషయాలు నా పుస్తకమును చదువుతున్నవారికి ప్రయోజనకరముగా ఉంటుంది. నేను సమాధానము చెప్పలేని ప్రశ్నలకు జవాబులనిచ్చుటకు ప్రయత్నించలేదుగానీ నేను ఈ విషయముమీద నా హృదయమును నిజాయితీగా పంచుకొనుటకు ప్రయత్నించాను. మీకు లేక మీకు తెలిసిన వారికి ఏమి సంభవించిననూ కేవలం దేవునియందు నమ్మికయుంచుము. ఈ లోకములో ఏది సంభవించిననూ దేవుడు మంచివాడు మరియు ఆయన నిన్ను ప్రేమించుచున్నాడు."ఎందుకు దేవా ఎందుకు"! అని నిన్ను బాధపరచుకున్నట్లయితే మీ భారములన్నింటిని ఆయనమీద వేసి ఏది ఏమైనను "నేను నీయందు విశ్వాసముంచు చున్నాను!" అని పలుకమని మిమ్మును బ్రతిమాలుచున్నాను.

అధ్యాయము

# 7

# నాకు సహాయం చేయుము: నేను కోపముగా ఉన్నాను

ఈ పుస్తకం చదువుతున్న నీవు కోపిష్టివైనయెడల మొట్టమొదటిగా నీకు ఎక్కడైతే సహాయం అవసరమో అక్కడ నీవు అధ్యయనం చేయుటకు నీవు అంగీకరించవలెనని నేను సిఫారసు చేస్తున్నాను. మీరు పాపభరితమైన కోపము మరియు సమతుల్యము లేకపోవుటయనే పరిస్థితులనుండి మీరు జయిస్తారు మరియు జయించగలరని నేను స్థిరముగా నమ్ముతున్నాను. కొన్ని కోపములు పాపముతో కూడినవి మరియు కొన్ని కోపములు పాపములు కాదు. మీరు స్పష్టమైన అవగాహన కలిగియుండునట్లు నేను మీతో ఆ రెండింటిని గురించి చర్చించుచున్నాను.

## పాపము కాని కోపము

మనకు లేక ఇతరులకు అన్యాయము జరిగినప్పుడు మనము లేక ఇతరులు దానిని ఎరుగునట్లు కోపమనే ఉద్రేకమును దేవుడు మనకిచ్చాడు. ఇటువంటి కోపము నీతిగల కోపముగా వ్యవహరించబడింది మరియు దీని ఉద్దేశ్యమేదనగా తప్పును సరిదిద్దుటకు దైవపరమైన క్రియను చేయుట.

మా కుమార్తెలలో ఒకామె 7వ సంవత్సరములో ఉన్నప్పుడు ఆమె వెళ్ళే క్రొత్త స్కూలులో స్నేహితులు ఏర్పరచుకొనుటలో ఇబ్బందిని ఎదురుకున్నది. మేము ఆ స్కూల్‌కు దగ్గరలో ఉండేవారము, ఒక రోజు నేను ఒక కార్యక్రమమును నడిపించుటకు వెళ్తూ మధ్యలో స్కూల్

దగ్గరకు వెళ్ళాను. అక్కడ పిల్లలందరూ ఆడుకుంటుండగా నాకుమార్తె ఒంటరిగా కూర్చుని ఉండుట నేను గమనించాను. ఆమె అక్కడ వేధింపులకు గురైంది, నాకు కోపం వచ్చింది మరియు నా కోపము పాపము కాదు. నేను ఆమెకొరకు ప్రార్థించుట ద్వారా స్పందించాను మరియు ఆమెకు స్నేహితులను ఇవ్వమని దేవున్ని అడిగాను. నేను కోపమును స్కూల్ సంబంధిత సిబ్బంది మీద, పిల్లలమీద చూపించినట్లయితే నా కోపము చాలా తప్పుగా ఉండేది.

మనము కోపపడిన ప్రతిసారి మనము పాపము చేయడంలేదని అర్థం చేసుకొనుట ప్రాముఖ్యము అని నేననుకుంటున్నాను. అనేక సంఘటనల ద్వారా మనము కోపమనే ఉద్రేకమునకు గురవుతాము, కానీ మనము వాటితో ఎలా వ్యవహరిస్తామనేది ప్రాముఖ్యమైనది.

నీతిగల కోపమని ఉన్నది ఎందుకనగా కీర్తనలు 78లో దేవుడు విగ్రహారాధన చేసే వారి విషయంలో న్యాయమైన కోపమును కలిగియున్నాడు. సమస్తసృష్టిని చేసిన జీవముగల దేవుడు ఉండగా ఒకరాతిని ఆరాధించడం ఎంత ఘోరమైనది? దేవుడు తన నీతిద్వారా ఈ దుర్నీతిని శిక్షించాడు ఎందుకనగా తద్వారా ప్రజలు పశ్చాత్తాపపడి తిరిగివస్తారని ఆశించాడు. ఈ శిక్ష కేవలం ప్రజలకు సహాయం చేయుటకు మాత్రమే కానీ వారికి హానిచేయుటకు కాదు. నీతియుక్తమైన కోపము ఎల్లప్పుడు సహాయపడుటకే పనిచేస్తుంది.

ఇటువంటి కోపమే మనము మన పిల్లలయెడల చూపుతాము ఎందుకనగా వారు చేయుపనులు వారికి హానిచేస్తాయని మనకు తెలుసుగనుక వారిమీద ఇటువంటి కోపమునే చూపుతాము. వారికి సహాయపడే నిమిత్తము మనము మన కోపమును చూపుతాము.

నేను కంబోడియా ప్రాంతమును దర్శించినప్పుడు పట్టణంలోని చెత్తను వేసేప్రాంతానికి వెళ్ళాను మరియు అక్కడ నివసించే చిన్నారులు చెత్తను ఏరుకుంటూ అందులో ఆహారం కోసం వెదకుతారు మరియు అందులో ప్లాస్టిక్ గ్లాసులు మరియు ప్లేట్లను అమ్ముటకు ఏరుకుంటారు. ఆ పరిస్థితిని చూసినప్పుడు నాహృదయం ద్రవించిపోయింది మరియు అటువంటి అన్యాయమైన పరిస్థితిని చూసినప్పుడు నేను న్యాయమైన కోపోద్రేకమును కలిగియుంటిని. నేను కేవలం కోపములో నిలిచియుండలేదు గానీ ఆ అన్యాయమునకు విరుద్ధంగా ఏదైనా చేయాలనుకుంటిని. మా పరిచర్య తరపున మేము ఒక బస్సును కొని అందులో క్లాసురూములు మరియు హోటల్‌తో వాటిని నెలకొల్పాము మరియు మేము ప్రతి చిన్నారికి ప్రతిరోజు భోజనం పెట్టి బోధించేవారము. బస్సులో షవర్స్ (స్నానంచేసుకొను నీళ్ళపైపులు) కలిగియున్నాము మరియు చిన్నారులు అవసరమైనప్పుడు తమ దేహమును పరిశుభ్రం చేసుకునేవారు మరియు వారికి మేము దుస్తులను కూడా ఇచ్చేవారము. మేము భావించిన కోపమును మేము ఈవిధంగా స్పందించాము. దేవుడు మనకు చెప్పుచున్నదేమనగా మనము కీడును మంచితోనే జయించాలి (రోమా 12:21).

ఇటువంటి కోపము పాపము కాదు. ఇది మనలను క్రియారూపములోనికి నడిపిస్తుంది గనుక ఇది మంచిది.

ఈరోజు అనేకమంది ప్రజలు అన్యాయమును బట్టి కోపమును కలిగియుంటారు. కానీ వారు కేవలం కోపమును కలిగియుండి కోపములో నిలిచియుంటారు మరియు వారు కోపోద్రేకులుగా మారతారు. వారు తమ వ్యతిరేక మాటలు మరియు వైఖరులతో ఇతరులకు కోపమును కలిగిస్తారు మరియు దానిని సరిదిద్దుకొనుటకు ఎటువంటి అనుకూల క్రియను చేయరు. వారు కొన్నిసార్లు నిరాశాపూరితంగా మారతారు. వారు దేనిద్వారా మంచిజరుగదని భావించి దానిని కనీసం ప్రయత్నం కూడా చేయరు. ఇటువంటి కోపము సులభంగా పాపముగా మారుతుంది.

ఒకతల్లియొక్క 13 సంవత్సరాల వయస్సుగల కుమార్తె త్రాగుబోతు డ్రైవరుద్వారా చంపబడింది మరియు అతనికి న్యాయవాది ద్వారా చాలా చిన్న శిక్ష విధించబడింది. ఆ అమ్మాయి యొక్క తల్లి చాలా కోపోద్రిక్తురాలైంది మరియు ఆమెతన కోపమును ఒక అనుకూలమైన కార్యమును చేయుటకు మార్చుకుంది, కాబట్టి ఆమె ఎం. ఏ. డి. డి.(మథర్స్ అగైంస్ట్ డ్రంక్ డ్రైవింగ్) అనే సంస్థను స్థాపించింది. ఈ సంస్థయొక్క ఉద్దేశ్యమేదనగా త్రాగుబోతులైన డ్రైవర్లకు కఠినమైన సూత్రములను అందించునట్లు ఒక చట్టమును స్థాపించుట. ఆమె కోపముతో మరియు చేదు అనుభవాలను జ్ఞాపకం చేసుకుంటూ జీవించక ఆమె *మేలుతో కీడును జయించింది.*

నాతండ్రి నాకిచ్చిన వేధింపులతో కూడిన పరిస్థితిని కల్పించిన నా తండ్రియెడల నేను చాలా కోపముగా ఉండేదానిని. నేను అనేక సంవత్సరాలు ఆయనను ద్వేషించాను మరియు నేను చివరకు గుర్తించినదేమనగా నేను బయటకు రావాలంటే నేను ఒక్కటే చేయాలనుకున్నాను నాకు జరిగిన కీడునకు ప్రతిగా అవసరతలో ఉన్నవారికి మేలు చేయాలని గుర్తించాను. దీనికి ప్రతిస్పందన గత 35 సంవత్సరాలుగా నేను చేసిన పనులలో దేవుని వాక్యమును బోధించుట మరియు గాయపడిన హృదయాలకు చేయూతనిచ్చుటతో గడిపాను.

విలియం విల్బర్‌ఫోర్స్ అనే వ్యక్తి ఇంగ్లండులోని బానిసత్వమును గురించి చాలా కోపమును కలిగియున్నాడు మరియు అతడు దానికి వ్యతిరేకముగా పోరాడుటలో మరియు ప్రభుత్వం దానిని అక్రమమైనదనే ఒక చట్టము పోరాడుటలో దాదాపు అతని జీవితమంతా గడిపాడు. చరిత్రయంతా ప్రజలు అన్యాయమునకు వ్యతిరేకముగా పోరాడుటతో నింపబడియున్నది. విచారకరముగా, అంతేకాక చరిత్రలో మరికొంతమంది కోపముతో నిండినవారైయున్నారు మరియు వారు విచారము మరియు చేదుతో నిండియుండి చివరకు ద్వేషముతో నిండిపోతున్నవారున్నారు. వారు కొన్నిసార్లు దానికి స్పందిస్తూ లక్షలాదిమంది జీవితాలకు హానిని కలుగచేయుచున్నారు.

ప్రతియుగము ఒక రకమైన అన్యాయమునకు సాక్ష్యముగా ఉన్నది మరియు మనది ఏమాత్రము విభిన్నముగాలేదు, కానీ కాలక్రమేణా కోపమనునది ద్వేషముగా మారుట దీనికి జవాబుకాదు. ద్వేషము అనునది బలమైన ఉద్రేకము. మనము ఎవరినీ కొద్దిగా ద్వేషించము. అది ఒక అధికారముతో కూడిన ఉద్రేకము. ద్వేషించబడిన వ్యక్తిని వ్యతిరేకించమని ఆజ్ఞాపిస్తుంది. ద్వేషము కోపముతో ప్రారంభమవుతుంది. మీరు జీవించే సమస్త శక్తిని అది వాడుకుంటుంది. అది మిమ్ములను అభివృద్ధి చెందే వ్యాధివలె మిమ్ములను పీక్కుతింటూ మీ ఆలోచనలలో మరియు మాటలలో మిమ్ములను నింపుతుంది. అది మిమ్ములను చేదుతో, ద్వేషముతో నింపుతుంది మరియు ఆలోచనలలో పరిపక్వత లేకుండా చేస్తుంది. అది మిమ్ములను దేవునిచేత వాడబడనీయకుండా చేస్తుంది.

మీరు మీ జీవితంలో ఇప్పటికే అన్యాయమును అనుభవిస్తున్నట్లయితే మరియు గాయపరచబడినట్లయితే ద్వేషించుటయనే శకమును కొనసాగించకండి.

కోపమునకు ఇచ్చే జవాబు కేవలం క్షమించుట మాత్రమే. క్షమించుటయనునది కొన్నిసార్లు ప్రక్రియగా పనిచేస్తుంది. ఇది కేవలం దేవునికి విధేయత చూపుటతో ప్రారంభించబడుట మాత్రమే కాక మనము మనకు మనము క్షమించుట ద్వారా ఒక ఉపకారము చేసుకోవాలి, ఏదిఏమైనప్పటికీ మన జ్ఞాపకాలలో మరియు ఉద్రేకాలలో స్వస్థతకు సమయం పడుతుంది. ఈ పుస్తకము యొక్క రెండవ భాగములో క్షమాపణయొక్క ప్రాముఖ్యత మరియు దాని ద్వారా ఎలా పనిచేయాలనే విషయాలతో నింపబడియున్నది.

## మీకోపము సరియైనదా లేక వక్రమైనదా?

మన కోపమును మనము సరిగ్గా సరిచేయుటకు ముందు మన కోపము సరియైనదా లేక వక్రమైనదా అనువిషయాలలో మనము నిజాయితీని కలిగియుండవలెను. ప్రజలు చేయు పని ద్వారా కోపము కలిగించుటకు కారణము వారు చేసిన పనిలో తప్పుకాదు గానీ మనలోనే తప్పుండవచ్చు. కేవలం మనము కోపము తెచ్చుకుంటున్నామంటే మన కోపము సరియైనదని అర్థం. వాస్తవంగా, చాలామంది జీవితాల్లో త్వరగా కోపము తెచ్చుకొనుటకు కారణము వారు స్వస్థపరచబడని గాయము ద్వారా వారు కోపమును కలిగియుండవచ్చు. కోపిష్ఠులు మనము దినదినము చేయు పనులలో చాలా సార్లు కోపమును ప్రదర్శిస్తూ ఉంటారు.

ఒకప్పుడు డేవ్ చేసిన పనుల ద్వారా నాకు చాలా కోపము వచ్చేది, కానీ ఇప్పుడు నాకు అటువంటి విషయాలలో వ్యవహరించడం నాకు ఏమాత్రం కష్టంకాదు. ఆయన ఇప్పుడు కూడా అలాగే చేస్తాడు గానీ నేనే మారాను. నా స్వంత అభద్రతాభావమే నాకు కోపము కలిగించింది.

ఒక వ్యక్తి అభద్రతా భావము కలిగియున్నట్లయితే వారు ఆలోచించే భావించే మరియు మాట్లాడే ప్రతిదానిలో వారు సమ్మతించకపోయినయెడల ఇతరులపై వారు కోపముతో స్పందిస్తారు. వారు అసమ్మతినంతటినీ వ్యతిరేకించబడినట్లుగా భావిస్తారు మరియు నిజముగా సమస్యవారిదే కానీ వారు ఎవరిమీద కోపముగా ఉన్నారో వారిది కాదు. అభద్రతాభావము గల ప్రజలు తమను గురించి తాము బాగుగా ఆలోచించటానికి వారిని గురించి చాలా అనుకూలముగా మాట్లాడవలెను మరియు ఒకవేళ దానిని వారు పొందనట్లయితే వారు అప్పుడప్పుడు కోపపడతారు.

కొన్నిసార్లు మనము కారణంలేకుండా కోపమును తెచ్చుకుంటాము ఎందుకనగా మనకేది అవసరమో దానిని మనము పొందుకోలేదని మరియు మనము దానిని పొందుకొనవలసిన రీతిలో పొందుకోలేదని కోపము వస్తుంది. నేను మీతో పంచుకొనబోయే కథ నన్ను లోతుగా కదిలిస్తుంది. అసహనము మరియు కోపము మనుష్యుని ఏ స్థితిలోనికి నడిపిస్తాయనే కథ-దానంతటికీ కోపమే కారణం.

## తండ్రియొక్క బహుమానము —తెలియని రచయిత

ఒక యవ్వనుడు కళాశాల నుండి డిగ్రీని పొందుకోబోతున్నాడు. అనేక నెలలుగా అతడు స్పోర్ట్స్ కారును ఒక డీలర్ షోరూమ్‌లో చూసి దానిని చాలా ఇష్టపడ్డాడు మరియు అతని తండ్రి దానిని కొనగలసమర్థుడని కూడా అతనికి తెలియును మరియు అతడు తన డిగ్రీని తీసుకునేటప్పుడు దానిని కావాలని కోరాడు. ఆ గొప్పరోజు వచ్చింది, ఆ యవ్వనుడు తన తండ్రి తనకొరకు దానిని కొనివుంటాడని ఎదురు చూస్తున్నాడు.

చివరకు, అతని డిగ్రీ తీసుకునే రోజున ఉదయం అతని తండ్రి అతనిని తన గదిలోకి పిలిచాడు. అతడు తన కుమారునితో అతనిని మంచి యవ్వనస్తుడవని మరియు అతడు అతనిని ఎంతగా ప్రేమిస్తున్నాడనే విషయాన్ని తెలిపాడు. అతడు తన కుమారునికి ఒక అందమైన బహుమతిపెట్టెను ఇచ్చాడు. అతడు కొంచెం నిరాశపడ్డాడు మరియు ఆసక్తితో దానిని తెరిచాడు మరియు అందులో ఆ యవ్వనస్తుడు పేరు బంగారు అక్షరాలతో వ్రాయబడిన ఒక అందమైన, లెదర్‌కవర్ కలిగిన బైబిలు కనుగొన్నాడు. కోపంతో అతడు తన తండ్రిపై గట్టిగా అరుస్తూ, నీ ధనమంతటితో నాకు ఈ బైబిలును ఇచ్చావా? అని వేగంగా ఆ బైబిల్‌ను అక్కడ విడిచిపెట్టి బయటకు వెళ్ళిపోయాడు.

అనేక సంవత్సరాలు గడిచింది మరియు ఆ యవ్వనుడు అతని వ్యాపారంలో చాలా విజయాలు సాధించాడు. అతడు అందమైన ఇంటిని మరియు అందమైన

కుటుంబాన్ని కలిగియున్నాడు, కానీ అతని తండ్రి చాలా వృద్ధుడయ్యాడని గుర్తెరిగి వెళ్ళి ఆయనను చూడాలనుకున్నాడు. తాను డిగ్రీ తీసుకున్నరోజునుండి అతనిని మరలా ఇంతవరకు చూడలేదు.

అక్కడకు వెళ్ళుటకు అతడు సిద్ధపడుతుండగా అతనికి ఒక టెలిగ్రామ్ వచ్చింది మరియు అందులో అతని తండ్రి మరణించాడని మరియు అతని ఆస్తినంతా కుమారుని పేరుమీద వ్రాయించాడని ఉంది. అతడు వెంటనే ఆ ఇంటికి వెళ్ళి అన్ని పనులను చక్కపెట్టవలసియున్నది. అతడు అతని తండ్రి ఇంటికి వెళ్ళినప్పుడు హఠాత్తుగా అతనిలో విచారము మరియు హృదయంలో వేదన ప్రారంభమైంది. అతడు అతని తండ్రికి సంబంధించిన ప్రాముఖ్యమైన కాగితాలను వెదకుచుండగా, అతడు వదిలిపెట్టి వెళ్ళిన మరియు అతనికి బహూకరించబడిన బైబిలును చూశాడు. కన్నీటితో అతడు బైబిల్‌ను తెరచి కాగితాలను త్రిప్పటం ప్రారంభించాడు. అతని తండ్రి జాగ్రత్తగా మత్తయి 7:11 వచనము క్రింద ఒక గీతను గీశాడు.

"మీరు చెడ్డవారై యుండియు మీ పిల్లలకు మంచి యీవులనియ్యనెరిగి యుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి అంతకంటె ఎంతో నిశ్చయముగా మంచి యీవుల నిచ్చును."

అతడు ఆ వాక్యమును చదువుతుండగా ఆ బైబిల్ వెనుకనుండి ఒక కారు తాళపుచెవి జారి క్రిందపడింది. దానికి డీలర్ పేరు కలిగిన ఒక ట్యాగ్ కట్టబడియున్నది. ఏ డీలర్ దగ్గరైతే అతడు స్పోర్ట్స్ కారును చూశాడో ఆ డీలర్ పేరు దానికి కట్టబడియున్నది. ఆట్యాగ్ మీద అతని గ్రాడ్యుయేషన్ జరిగిన తేది మరియు 'పూర్తిగా డబ్బుకడ్డబడినది' అని వ్రాసియున్నది.

ఈ కథ నన్ను చాలా దు:ఖముతో ముంచివేసింది. మనలో అనేకమంది తమ జీవితాలలో జీవించేవిధానానికి ఇది ఒక మంచి ఉదాహరణ. దేవుని బహుమానములను కృతజ్ఞతా పూర్వకముగా అంగీకరించుటకు బదులుగా, మనము దేనికొరకు అడుగుతున్నామో దానిని గురించి సరిగ్గాతెలియకుండానే మనము కోపము తెచ్చుకొని ఆయనతో సంబంధాలను తెంచుకుంటాము. దయచేసి దానిని చేయకండి! మీరు ఉహించినంతకంటే ఎక్కువగా మీ తండ్రి మిమ్ములను ప్రేమిస్తున్నాడని జ్ఞాపకముంచుకోండి. మీరు ఆశించినంతకంటే ఆయన ఉద్దేశ్యములు విభిన్నంగా ఉన్నప్పటికీ ఆయన నీకు కేవలం మేలునే చేయాలని కోరుతున్నాడు.

మనము సమస్యల్లో ఉన్నట్లయితే అది అసామాన్యమైన కోపముగా మారుతుంది. మన సమస్యను మన స్వంతం చేసుకొనుట ప్రాముఖ్యమైనది. మనము దానిని మన సమస్యగా తీసుకొనవలెను మరియు ఏమాత్రము సమస్యకాని వారిమీద మనము వాటిని రుద్దటం

ఆపివేయాలి. ఈ రకమైన సమస్యలవలెనే అనేక సంబంధాలు విచ్ఛిన్నమవుతున్నాయి. చాలాకాలం వరకు నా తండ్రి చేసినదానికి డేవ్‌ను నేను నమ్మెడిదానను కాను మరియు ఆయన నన్ను ఎప్పుడూ గాయపరచనప్పటికీ నేను ఆయనను స్వాధీనపరచుకొనుటకు ప్రయత్నించేదానను. ఒక వ్యక్తి నన్ను గాయపరచినందుకు నేను మగవాళ్ళందరిమీద చెడు వైఖరిని కలిగియున్నాను. నేను ఏదో నాకు చెందవలసియుండగా దానిని నేను అందరి దగ్గరనుండి పొందుకొనుటకు ప్రయత్నించేదానను. నేను చివరగా చూసియున్నాను మరియు నా జీవితములో జరిగిన అన్యాయములన్నింటికి తిరిగి సమకూర్చుమని దేవునిని అడిగాను మరియు ఆయన నాకు అనుగ్రహించినందుకు దేవునికి వందనాలు.

ఒకవేళ మీరు కోపంగా ఉన్నట్లయితే నేను మిమ్ములను కొన్ని ప్రశ్నలడుగుతాను. మీ కోపము మీకు లేదా మరెవరికైనా మంచిని కలిగిస్తుందా? అది సమస్యను పరిష్కరిస్తుందా? మీరు కోపంగా ఉన్న వ్యక్తిని అది మారుస్తుందా? మీ కోపము మీ ఆనందమును మరియు శాంతిని పెంచుతుందా?

మీరు కారణోపేతమైన జ్ఞానవంతులని మీరు నమ్ముతున్నారా? అయినచో మరి మీ సమయం కేవలం వృధాఅయ్యే జీవితమును ఎందుకు జీవించుచున్నారు? మీరు మీకొరకు ఒక ఉపకారమును చేసుకొని దానిని ఎందుకు మీరు విడిచిపెట్టరు? మీ భారమును ఆయన మీద వేయండి మరియు ఆయన మీ భారమును మోయునట్లు ఆయనకు అవకాశమివ్వండి. మీ జీవితములోని అన్యాయమును దేవుడే తీర్చనియ్యండి. యెషయా 61వ అధ్యాయములో దేవుడు మీరు పొందిన అవమానమునకు ప్రతిగా రెట్టింపు ఘనతనిస్తానని వాగ్దానం చేసియున్నాడు. అటువంటి పునరుద్ధరణను నేను ఇష్టపడతాను మరి మీరు ఇష్టపడరా?

“జాయిస్, నేను కోపపడకుండా నన్ను నేను స్వాధీనపరచుకోలేను” అని నీవు అనుకోవచ్చు నేను సమ్మతిస్తాను కానీ, మీరు చేయగలిగినదంతా మీరు దేవునికి చూపిన విధేయతవలన ఎవరిమీద మీరు కోపముగా ఉన్నారో ఆప్రజలకొరకు ప్రార్థించడం ప్రారంభించు, అది నీకు సహాయం చేస్తుంది, తరువాత మీరు చేయవలసిన పని ఏదనగా కోపమనే విషయం మీద దేవుని వాక్యమునుండి బలమైన అధ్యయనం చేయుము. అందులో దేవుని నిజమైన శక్తి ఉంది కాబట్టి మీరు సరియైన పనిని చేయునట్లు మీకు సహాయం చేస్తుంది మరియు అది మీ ఆత్మకు స్వస్థతను చేకూరుస్తుంది. ఇది గాయపరచబడిన ఆత్మకు దేవుని మందు. దేవుని వాక్యమందు నమ్మికయుంచుడి. మీరు ఆశిస్తూ మరియు విశ్వాసంతో దానిని సమీపించండి. మీకు తలనొప్పి ఉన్నట్లయితే మీరు నొప్పిని తగ్గించే మందును సమీపిస్తారు మరియు మీరు దానిని ఎందుకు చేస్తారనగా అది మిమ్ములను నొప్పినుండి విడిపిస్తుందనే ఆశతో దానిని సమీపిస్తారు. అదేవిధంగా దేవుని వాక్యమును సమీపించండి మరియు అది మీ గాయపడిన మనస్సులకు మందుగా పనిచేస్తుంది.

మీరు నిర్ణయించుకోవలసిన ప్రాముఖ్యమైన విషయమేదనగా మీరు కోపముతో కూడిన జీవితమును జీవించలేరు. మీ నిర్ణయములో మీరు స్థిరంగా ఉన్నట్లయితే మీరు కలిగియున్న మీ సమస్యలు పారిపోతాయి. మీకు ఏదైతే సరియైన మార్గమో దానినే అనుసరించునట్లు దేవుడు మిమ్ములను నడిపించును. మనం ఎల్లప్పుడు మన సమస్యలన్నింటికి సరిపోయే సూత్రమును కావలెనని ఆశిస్తాము కానీ సత్యమేదనగా మనము దేవునియందు నమ్మికయుంచవలెను మరియు మనలను వ్యక్తిగతముగా నడిపించునట్లు ఆయనను అనుమతించవలెను. బైబిల్ జ్ఞానముతో నిండియున్నది గనుక అది మనలను కోపము నుండి బయటికి వచ్చునట్లు సహాయపడుతుంది. కోపమును త్వరగా కనుగొని దానిని ఎదిరించుట ఉత్తమమైన పద్ధతి. మీ మనస్సుల్లో కోపము వేరులతో అల్లుకుపోనియ్యకండి మరియు అది చాలా కఠినమైనది గనుక వ్యవహరించుట చాలా కష్టం.

మీరు కోపిష్టి వ్యక్తియైన యెడల మరియు దానిని ఒప్పుకొనినయెడల మరియు సహాయమునకై సిద్ధపడినయెడల, మీరు చాలా ఉత్తేజింపబడతారు ఎందుకనగా మీరు కోపములో ఎక్కువకాలం నిలువలేరు. మీరు సమృద్ధియైన సమాధానము మరియు నూతన ఆనందమనే స్థాయిని పొందుకునే మార్గములో ఉన్నారు. మీరు ప్రజలను దైవికమార్గములో ప్రేమించగలరు మరియు అది మీ జీవితమునకు శక్తిని చేకూరుస్తుంది.

మృదువైన మాట క్రోధమును చల్లార్చును. నొప్పించు మాట కోపమును రేపును.

*సామెతలు 15:1*

కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి.

*ఎఫెసీయులకు 4:26-27*

నా ప్రియ సహోదరులారా మీరీసంగతి ఎరుగుదురు గనుక ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను. ఎందుకనగా నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు.

*యాకోబు 1:19-20*

అధ్యాయము

# 8

# సహాయం చేయండి: ఒక కోపిష్ఠితో నేను సంబంధం కలిగియున్నాను

మన కోపమును మనము నియంత్రించుకోగలము గానీ ఇతరుల కోపమును మనము నియంత్రించలేము. మనలను మనము భద్రపరుచుకొనుటకు మరియు వారికి మనము సహాయపడునట్లు మన జీవితములోని కోపిష్టులతో ఎలా మెలగాలనే విషయమును మనము నేర్చుకొనవలెను.

మొదటిగా మనము హింసగామారే కోపమును గురించి మనము మాట్లాడుకుందాము. మనము కోపిష్టులద్వారా వేధించబడునట్లు దేవుడు మనలను పిలిచాడని నేను నమ్మను. మా తల్లిని వేధించునట్లు ఆమె తన జీవితములో మాతండ్రిని అనుమతించింది మరియు ఆమె ఆ విధంగా చేయుట వలన ఆమె నన్ను మరియు నా సహోదరుడిని కాపాడలేకపోయింది. మాతండ్రి ఆమెను మాటలతో వేధించేవాడు మరియు అతని భాష చాలా బెదిరింపులతో కూడినదిగా ఉండేది మరియు అతని రోతశాపములు మా ఇంటిలో దినదినము సర్వసాధారణమైంది. అతడు అప్పుడప్పుడు ఆమెను కొట్టునట్లు భయపెట్టేవాడు మరియు ఆమెను చెంపలమీద అనేకసార్లు కొట్టి హింసించేవాడు. అతడు ఎల్లప్పుడు ఆమెతో అపనమ్మకత్వము కలిగియుండేవాడు మరియు ఆమె వాటిని సహిస్తూ ఉండేది. ఆమె తన వివాహమునకు కట్టుబడివున్నట్లు ఉండేది కానీ అనేక మార్గములలో ఆమె తనను తాను అగౌరవపరచుకుంటూ తనను అతడు హింసించుటకు అనుమతిస్తుందని బాధపడేదానిని.

ఆమె భయపడుతుందని నేను గ్రహించాను మరియు ఆమె తన కొరకు అదేవిధంగా నా కొరకు మరియు నా సహోదరుని కొరకు ఆమె అతనిని విడిచిపెట్టలేదు మరియు అతనిని ఎదుర్కొని ఎదిరించలేదని నేను హృదయపూర్తిగా గ్రహించాను.

ఆమె జీవించిన ఆ యుగములోని స్త్రీలు చాలా అరుదుగా విడాకులు తీసుకునేవారు; వారికి ఎటువంటి పరిస్థితులగుండా వెళ్తున్నప్పటికీ దానిని సహిస్తూ భరిస్తారు. మన యుగములో అనేకమంది ప్రజలు విడాకులు తీసుకుంటారు మరియు వారి కష్టములగుండా పనిచేయునట్లు ఎటువంటి ప్రయత్నములను చేయరు. ఈ రెండు విపరీతధోరణులు తప్పుగానే ఉంటాయి.

ఈ విధంగా హింసించబడే స్త్రీల సంఖ్య అస్థిరముగా ఉన్నది. లెక్కప్రకారము అమెరికాలో దాదాపు 5.3 మిలియన్లమంది 18 మరియు అంతకంటే ఎక్కువ వయస్సుగల స్త్రీలు శారీరకముగా, మాటలద్వారా మరియు లైంగికముగా వేధించబడుతున్నారు. ప్రతిరోజు గృహహింసవల్ల రోజుకు నలుగురు స్త్రీలు ఈ దేశములో మరణిస్తున్నారు. నేను చెప్పినట్లుగా ఏ ఒక్క వ్యక్తి కూడా తనను వేధించునట్లు మరోవ్యక్తిని అనుమతించకూడదు. మనము భయముతో జీవించుట దేవుని చిత్తముకాదు. హింసాత్మక ప్రజలు సాధారణంగా భయపెట్టుదురు. వారు భయపెట్టే కిటుకులతో వారిని నియంత్రిస్తారు. వారు తమ జీవిత పయనములో పిరికివారుగా ఉంటారు మరియు వారి మేలు నిమిత్తమే వారిని ముఖాముఖిగా ఎదుర్కొనవలెను.

నేను చిన్నవయస్సులో మాఇంట్లో ఎదుగుతున్నప్పుడు అక్కడ వాతారణమంతా భయంతో నిండియుండేది. మాతండ్రి త్రాగి వచ్చినప్పుడు నేను మాఅమ్మ ఆయన ద్వారా దెబ్బలు తప్పించుకొనుటకై ఆయన వెళ్ళేంతవరకు బయట చలిలో నిలబడిన రోజులు నాకు గుర్తున్నాయి. నేను అరుపులు, కేకలు, పెడబొబ్బలు, నెట్టుకొనుట, తన్నుకొనుట, దెబ్బలు తినుట అను సన్నివేశములన్నియు నాకు గుర్తున్నాయి. అతడు విపరీతమైన కోరికతో ముందు నా ముఖముమీద తన భీకరత్వమును చూపేవాడు. నేను భయముతో కూడిన జీవితమును జీవించిన జీవితము నా మనస్సులో నాటుకుపోయింది మరియు నేను వాటినుండి విడిపించబడుటకు దేవుని యెదుట నేను అనేక సంవత్సరాలు పనిచేసియున్నాను.

మీరు ఈ పుస్తకమును చదువుతూ నీవు కూడా నీ వేధింపులు గుర్తుచేసుకున్నట్లయితే మీ కోసము మరియు ఒకవేళ మీకు పిల్లలున్నట్లయితే వారి కోసము మీరు సహాయమును అడగమని అర్థిస్తున్నాను. మీకేమి చేయాలో మీకు తెలియనట్లయితే ఆలోచనలను పొందండి, వేధించబడిన స్త్రీలనుండి సహాయమును కోరండి లేక ఏదైనా ఆశ్రయమును వెదకండి కానీ మరలా ఆకోపిష్టి తన కోపమును మీమీద చూపునట్లు అనుమతిస్తూ కేవలం అందులోనే నిలిచిపోకండి. ఇతరులను వేధించే ప్రజలకు కూడా సహాయం అవసరము. వారు తమ

కోపమును మరియు నిరాశను ఎలా చూపించాలో తెలియని రోగగ్రస్తులు. వారు సాధారణంగా తమను తాము గాయపరచుకుంటారు మరియు వారి గాయముల ద్వారా స్పందింసస్తూ ఉంటారు. వారికి ఖచ్చితముగా ప్రార్థన అవసరము కానీ, మనము ప్రార్థించినప్పుడు దేవుడు మనకొరకు ఎటువంటి ప్రతిక్రియ చేయాలనుకుంటున్నాడో దానిని స్వీకరించునట్లు మనల్ని మనము సిద్ధపరచుకోవాలనే విషయాన్ని మనము గ్రహించవలెను.

అనేక సంవత్సరములు నా తండ్రి నన్ను వేధించిన సమయములను గురించి నేను ఆయనను ముఖాముఖిగా ఎదుర్కొనే సమయం నా స్వంత జీవితంలో వచ్చింది. నేను అప్పుడు దాదాపు 45 సంవత్సరముల వయస్సులో ఉన్నాను మరియు నేను ఇంకనూ అతడు నా జీవితములో చేసిన దానిని గురించి బాధపడుతూ ఉండియున్నాను. నా జీవితములో నేను భయమనే చక్రములోనుండి బయటపడాలంటే కేవలం ముఖాముఖిగా మాతండ్రిని ఎదుర్కొనుట తప్ప మరోమార్గమే లేదని దేవుడు చూపాడు. నేను ఈ విధంగా చేయుటవలన మరలా ఆయన కోపమును ఎదుర్కోవాల్సి వస్తుందని నాకు తెలిసినప్పటికీ మరియు అది నాకు చాలా కష్టమైనప్పటికీ నేను దానిని చేసియున్నాను కానీ దేవుడు నన్ను నడిపించిన విదానములో నేను చేసియున్నాను గనుక నన్ను విడిపించుటకు సహాయపడింది. ఇతరులు ఏ విధంగా స్పందించినప్పటికీ దేవుడు మనల్ని నడిపించిన విధానమును మనము ఆచరించవలెను.

ఈ పుస్తకమును చదివే మీలో అనేకమంది నేను విశదీకరిస్తున్న కోపిష్టులవంటి వారిని మీరు ఎదుర్కొని యుండకపోవచ్చు, కానీ మీ జీవితములో మీరు కోపిష్టులను ఎదుర్కొనే ఉంటారు మరియు మీలో కొందరు కోపిష్టులతో జీవిస్తూ ఉండివుంటారు.

ఒక కోపిష్టి నా జీవితమును అనేక సంవత్సరాలు పరిపాలించినందున నేను కోపిష్టిగా జీవించాను మరియు నా మాటలలో మరియు వైఖరిలో కోపమును చూపించేదానిని. నా జీవితములో నేను కోరినట్లు జరుగని ఎడల నా కోపము తరచుగా ప్రత్యక్షరూపం దాల్చేది. నాలో తప్పు ఉన్నది కాబట్టి నేను ఈ పుస్తకములో ముందు చెప్పినట్లుగా దైవికమైన దిద్దుబాటు నాకు అవసరము. డేవ్ నాకొరకు చేసిన ఉత్తమమైన పని ఏదనగా ఆయనను అసంతోషపరిచే విధముగా నా కోపమును అనుమతించలేదు. కోపముకలిగిన వ్యక్తి విషయములో మీరు చేయదగిన ఉత్తమమైన కార్యమేదనగా జీవించుటకు మరియు ప్రవర్తించుటకు ఉత్తమమైన మార్గము గలదని ఉదాహరణ ద్వారా చూపుట.

## మాదిరిగా ఉండుము

నేను స్థిరత్వము కలిగిన వాతావరణములో నేనెన్నడూ జీవించలేదు కాబట్టి అది ఎలా ఉంటుందో నాకు తెలియదు. స్థిరత్వమునకు నా జీవితములో డేవ్ మంచి ఉదాహరణ

మరియు అది అత్యంత ప్రాముఖ్యమైనది. నా కోపమునకు తన కోపముతో ప్రతిస్పందిస్తూ నా కోపమును మానుకొనుమని నాతో చెప్పినయెడల నేను మారేదానిని కాదు. వారు చెప్పినట్లుగా "రెండు తప్పులు కలిస్తే ఒప్పుకాదు." దేవుని వాక్యప్రకారముగా కోపమును కోపముతో లేక కీడును కీడుతో లేక అవమానమును అవమానముతో సరిదిద్దలేము.

> ఆశీర్వాదమునకు వారసులవుటకు మీరు పిలువబడితిరి గనుక కీడుకు ప్రతికీడైనను దూషణకు ప్రతిదూషణయైనను చేయక దీవించుడి.
>
> *1 పేతురు 3:9*

దీనిని గురించి చదువుటకంటే దీనిని చేయుట చాలా కష్టమని నేను బాగుగా ఎరిగియున్నాను, కానీ దేవుడు మనలను చేయమని ఏపనియైన చెప్పినయెడల దానికి మనము విధేయత చూపినయెడల దానిని చేయుటకు ఆయన శక్తిని కూడా అనుగ్రహించును. నీవు కలిగియున్న ప్రతి సమస్యకు దేవునివద్ద పరిష్కారము కలదు మరియు మనము ఆయనతో సహకరించినయెడల దేవుడు ఎల్లప్పుడు పనిచేయును.

నేనెల్లప్పుడు విశ్వసించేదేమనగా డేవ్ నా జీవితములో మంచి ఉదాహరణగా ఉన్నాడు కాబట్టి అదే నన్ను మార్చగలిగింది. ఆయన నాతో స్థిరముగా ఉన్నాడు మరియు ఆయన ఆనందమును నేను దొంగిలించునట్లు నన్ను అనుమతించలేదు. నేను అసంతోషంగా ఉండాలనుకుంటే ఆయన నన్ను ఎప్పుడూ ఆపలేదు కానీ నేను సంతోషంగా ఉన్ననూ లేకపోయినను ఆయన ఎప్పుడూ సంతోషంగా ఉండేవాడు. ఆయన చాలాకాలం స్థిరంగా ఉండుటను నేను గమనించినప్పుడు చివరగా నేను నా జీవితములో ఎంతో కోల్పోయానని మరియు నాలో మార్పు అవసరమని నేను గ్రహించాను. ఎవరైనా మారాలని ఆశిస్తే తప్ప ఎవరూ మారలేరు కాబట్టి మీ జీవితములో ప్రజలను మీరు మార్చాలని ప్రయత్నిస్తే అది కేవలం మిమ్మల్ని భంగపరుస్తుంది. కేవలం దేవుడు మాత్రమే ప్రజలను వారి అంతరంగములోనుండి మారుస్తాడు మరియు ఆయన ఆవిధంగా చేయాలని ఆశిస్తే తప్పక చేస్తారు. కాబట్టి కోపిష్టుల కొరకు ప్రార్థించండి ఎందుకనగా దేవుడు వారి జీవితాల్లో పనిచేయుటకు వారు అనుమతించునట్లు ప్రార్థించండి మరియు వారి కొరకు ఒక మాదిరిగా ఉండండి.

## సంతోషంలేని వ్యక్తి నిన్ను సంతోషంగా లేకుండా చేయునట్లు నీవు అనుమతించుచున్నావా?

నేను నా సదస్సులో మన ఆనందస్థాయిని ఇతరుల వైఖరి నిర్ణయించరాదని నేను చెప్పినప్పుడు నేను అద్భుతమైన స్పందనను పొందుకున్నాను. వారు మరో ఎంపిక కూడా ఉండదనే

ఆలోచనకూడా లేకుండా వారి ముఖములలోని ప్రతి స్పందనను నేను చూడగలను. వాస్తవముగా మనము ఏదైనా నేర్చుకునేంతవరకు ఇతరుల అనుకూల ఉద్రేకాలతో సులభముగా నియంత్రించబడుతూ ఉంటాము.

* * *

మేరీకి ఒకసారి వెనీస్ నుండి పారిస్ వెళ్ళే ప్రసిద్ధిచెందిన ఓరియంట్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించే అద్భుత అవకాశము కలిగింది. ఆమె తన సహోదరి జీన్‌ను తన 50వ పుట్టినరోజు కానుకగా ఈ ట్రిప్‌లో ఆహ్వానించింది–ఖర్చులన్నీ చెల్లించబడ్డాయి. జీన్ అంగీకరించింది మరియు వారు ఇందులో ఒక జీవితకాలపు ట్రిప్‌గా వెళ్ళారు. వెనిస్‌లో కొన్నిరోజుల తరువాత జీన్ తన భర్తను మరియు పిల్లలను గుర్తుచేసుకొని సంతోషంలేకుండా మారింది. ఆమె మరియు మేరి తిరిగి పారిస్‌కు ప్రయాణమయ్యేసరికి జీన్ చాలా కోపంగా మారిపోయింది. ఆమె కేవలం తన ఇంటికి వెళ్ళాలనుకుంది.

ఆమె కూడా చాలా అనారోగ్యముగా మారింది మరియు ఆమె ఆ దేశంలో మాట్లాడుటకు భాషరాదు మరియు ఒక కప్పు కాఫీ తీసుకొనుటకు భాష అర్థం చేసుకొని తీసుకునేటప్పటికీ చాలా విసిగిపోయింది.

దానికి చాలాకాలం క్రితం జీన్ తన సహోదరిమీద చాలా కోపంగా ఉండింది. ఎందుకనగా తాను చాలా బీదదానినని తన స్తోమత చూపించుకొనుటకు నా సహోదరి నన్ను వెనిస్ నగరానికి తీసుకువెళ్ళుటకు డబ్బు ఖర్చుపెట్టిందని చాలా కోపంగా ఉంది. ప్రతిరోజు మేరీ మీద కోపం పెంచుకునేది మరియు ఆమె వైఖరి రానురాను ఘోరంగా మారటం మొదలుపెట్టింది.

జీన్ తన మీద దినదినము కోపము పెంచుకుంటుందని అర్థమైంది మేరీకి. బహుశా ఆమెకు మేరిపట్ల అసూయ ఉండవచ్చు, ఎందుకంటే ఆమె చాలా దూరప్రయాణాలు చేసేది మరియు క్రొత్త ప్రాంతాలు ఆమెకు తెలుసు. కారణమేదైనా మేరీ రెండు సాధ్యమైన ఫలితాలను గురించి నిర్ణయించుకుంది జీన్ కోపంగా ఉండవచ్చు లేక జీన్ మరియు మేరీలు కోపముగా ఉండవచ్చు. ఏది ఏమైనప్పటికీ మేరీ తన సహోదరియెడల దయచూపాలని నిర్ణయించుకుంది. ఈ ట్రిప్‌లో అనేకసార్లు తన నాలుక కొరుక్కుంది. ఎందుకనగా జీన్‌కి ఇష్టమున్నా లేకపోయినా తాను మాత్రము ఈ ట్రిప్‌ను జీవితకాలపు శెలవు దినాలవలె ఆనందించాలని నిర్ణయించుకుంది.

మేరీ తన కోపమునకు స్పందించకపోయేసరికి జీన్ చాలా భంగపడింది. మేరీ ఒకసారి తన ట్రిప్‌ను వెనక్కితిరిగి చూసుకొని తన సహోదరి కోపము ఉన్నప్పటికీ అందులో ప్రతి

భాగములో ఆనందించింది. అయినప్పటికీ జీన్ కూడా దీనిలో ఆనందించియుండవచ్చని కూడా కోరుకుంది. కనీసం ఒక్క వ్యక్తి ఇందులో ఆనందిస్తారని ఆమెకు తెలియును.

* * *

మన ఆనందపు స్థాయిని ఇతరులు నిర్ణయించునట్లుగా మనము అనుమతించినట్లయితే మనం చాలా బాధపడతాము. కొంతమంది ఇప్పటికే వారు ఆనందించలేరని నిర్ణయించు కున్నారు మరియు వారి మనస్సులను మార్చుటకు మనమేమియు చేయలేము. నేను ఇటీవల ఈ మాటలను విన్నాను "ఒక తల్లి తన సంతోషములేని బిడ్డకంటే ఎప్పుడూ ఆనందముగా ఉండలేదు. అది సాధారణముగా మరియు వాస్తవముగా ఉండుట జరుగదు. మనము ఇతరులతో అసంతోషంగా ఉంటూ వారికి సహాయం చేయలేమనే విషయమును మనము గుర్తించాలి మరియు మనము ఇతరులు ఎలా ఉన్నప్పటికి మనలో మనము ఆనందించుట ద్వారా మనకొరకు ఒక ఉపకారమును చేసుకోగలము. యెహోవాయందలి ఆనందమే మనకు బలము, కాబట్టి మనము దానిని కలిగియుండుట ద్వారా మన జీవితములో ఎదురయ్యే ప్రతి పరిస్థితిగుండా వెళ్ళుటకు మనకు సహాయపడుతుంది. విచారము మనలను కృంగదీస్తుంది కానీ ఆనందము మనల్ని బలపరుస్తుంది.

మన చుట్టూ ఉన్న ప్రజలు సంతోషముగా లేకుండా మరియు కోపముగా ఉన్నట్లయితే మనము నిజముగా ఆనందించగలమా? అవును, మన మనసును ఆ విధంగా ఏర్పాటు చేసుకున్నట్లయితే ఆనందించగలము. మరియొకసారి నేను నొక్కిపలుకునదేమనగా కోపిష్టియెదుట మనము చేయగలిగిన ఉత్తమమైన పని ఇదియే. వారి సన్నిధిలో నిమ్మళమైన ఆనందమును కలిగియుండండి. వారిని మీరు ప్రేమిస్తున్నారని మరియు వారు సంతోషించాలని ఆశిస్తున్నట్లు తెలియజేయండి, కానీ వారి ఉద్రేకములు మీ జీవిత విలువలపై అధికారం చేయునట్లు అనుమతించకండి. మరియొకరి వైఖరిమీద ఆధారపడేవారుగా మారవద్దు.

ఇదెలా పనిచేస్తుందో నాకు తెలియును ఎందుకంటే మా ఇంట్లో కేవలం మాతండ్రి కోపమే అందరిని నియంత్రించుట మాత్రమే కాదుకానీ, ఇలాంటి ఇతర సమస్యలను కూడా నా జీవితములో ఎదుర్కొన్నాను. నాకు ఒక బాస్ ఉండేవారు ఆయన అనేకసార్లు కోపపడేవాడు కాబట్టి ఆయనకు నచ్చినట్లు పనిచేయడం చాలా కష్టమయ్యేది. ఆయన సంతోషంగా ఉన్నప్పుడు నేను సంతోషంగా ఉండేదానిని మరియు ఆయన నిరాశగా ఉన్నప్పుడు నేనుకూడా నిరాశగా ఉండేదానిని. ఆ పద్ధతి నా చిన్నతనంలోనే స్థాపించబడింది మరియు నేను కోపగ్రస్తులయెదుట భయపడుతూ పిరికిగా మారిపోవడం నాకు అలవాటే. దేవుడు నన్ను

విడిపించాడు గనుక దేవునికి వందనాలు మరియు మీకు ఈ పరిస్థితులలో అవసరత ఉన్నట్లయితే ఆయన మీ జీవితాలలో కూడా దీనిని చేయగలడు.

నాకు ఒకసారి ఒక పొరుగువ్యక్తి మరియు స్నేహితురాలైన ఒక వ్యక్తి ఉన్నారు మరియు ఆమె చాలా త్వరగా కోపపడుతుంది ముఖ్యముగా ఆమె చేయమని చెప్పినదానిని నేను చేయనియెడల కోపపడుతుంది మరియు నేను నాతండ్రి మరియు నా బాస్‌తో ప్రతిస్పందించినట్లే ఆమెతో ప్రతిస్పందించేదానిని. కోపగ్రస్తులు మన జీవితాలను నియంత్రిచునట్లు అనుమతించినట్లయితే సాతానుడు ఎల్లప్పుడూ మన జీవితాల్లో కోపిష్టులను అనుగ్రహిస్తూ ఉంటాడు కాబట్టి మనము కోపిష్టులతో ఎలా స్పందించాలనే విషయాన్ని ముందుగానే గ్రహించుకొని స్పందించునట్లు సిద్ధపడాలి.

సామాన్యముగా నిరాశపడే వ్యక్తిని మనము ఎదుర్కొన్నప్పుడు వారికి సహాయపడుటకు ప్రయత్నించాలి. కానీ వారు సహాయం పొందుటకు నిరాకరించినట్లయితే మన మన సమయమును మరియు శక్తిని వ్యర్ధపరచుటకు ఎటువంటి సరియైన కారణము లేదు. సరిగ్గా ప్రవర్తించని వ్యక్తులను సరిచేయుటయనునది చిక్కుల్లోపడుటయే కాబట్టి అది జ్ఞానయుక్తమైన పనికాదు. మీరు చేయగలిగిన దానిని మీరు చేయండి కానీ, మారుటకు నిరాకరించే వ్యక్తిని సరిచేయుటకు మీ జీవితమును వృధాచేసుకొనకండి.

కొన్ని సమయాల్లో కోపగ్రస్థులతో మీరు సంబంధములను కలిగియుండకపోవడమే మంచిది. మీరు మీ కుటుంబ సభ్యులతో వ్యవహరిస్తున్నట్లయితే అది అన్నివేళలా సాధ్యముకాదు కానీ, మనము ఖచ్చితముగా కోపిష్టులను స్నేహితులుగా చేసుకోనవసరము లేదు.

వాస్తవముగా కోపిష్టులతో సహవాసము చేయవద్దని బైబిల్ చెప్తుంది:

> కోపచిత్తునితో సహవాసము చేయకుము, క్రోధముగలవానితో పరిచయము కలిగి యుండకుము.
>
> *సామెతలు 22:24*

## నిన్ను నీవే నిందించుకొనకుము

మీరేది చేసినను దానికి పర్యావసానముగా కోపగ్రస్థుడు వేసే నిందలను మరియు అపరాధభావనను నీవు వారినుండి పొందకుము. సోమరిపోతులు తమ చెడ్డ వైఖరితో ఇతరులను నిందించుట మరియు తప్పులను ఇతరులపై మోపుట చేస్తారు. ఇతరులను నిందించుట ద్వారా తాము మార్పు చెందవలసిన బాధ్యతనుండి విడిపించబడతారు.

నిందించబడకండి. మన వైఖరి విషయంలో మనమే బాధ్యతను వహించవలసిన వారమైయున్నాము మరియు ఒక వేళ మీరు తప్పులు చేసినట్లయితే అది ఇతరులు మీయెడల తప్పుగా ప్రవర్తించుటకు హక్కును ఇవ్వదు. మీరు ఏదైనా తప్పు చేసినయెడల క్షమాపణ అడగండి. కానీ, అపరాధభావనతో మగ్గిపోతూ మీ దినములను వ్యర్థం చేసుకోకండి.

మనము అపరాధ భావనను కలిగియుండునట్లు సాతానుడు ఏ విధమైన ఆయుధమునైనా ఉపయోగించవచ్చు. అది మనలను బలహీనపరచి అణచివేస్తుందని వాడికి తెలియును. యేసు మన పాపములను క్షమించుటకు మరియు మన అపరాధములను తొలగించుటకు ఈ లోకమునకు వచ్చియున్నాడు. ఆయన మనలను బలపరచుటకు మరియు పైకెత్తుటకు వచ్చియున్నాడు. మీ అపరాధభావన ద్వారా మీ సంతోషమును మరియు బలమును సాతానుడు దొంగిలించునట్లు అనుమతించుచున్నారా? ఒకవేళ మీరు అలా ఉన్నట్లయితే ఇతరుల సమస్యల నిమిత్తము మిమ్మును మీరు నిందించుటను ఇప్పుడే ఆపివేయండి. మీరు ఇతరులతో వ్యవహరించుటలో తప్పులు చెసినయెడల దేవునిని అనుమతించిన వారందరి జీవితములో దేవుడు ఇందులో నిమగ్నమైన వారందరి జీవితములో స్వస్థతను కలిగించును. స్వస్థతకు మరియు క్షమాపణకు మొట్టమొదట తీసుకోవలసిన మెట్టు ఏదనగా జరిగిన దానిని మరచిపోవుటయే.

## ప్రార్థించండి–ప్రార్థించండి–ప్రార్థించండి

ప్రార్థించండి మరియు వారు సత్యమును చూచునట్లు మరియు వెలుగులో నడచుట ప్రారంభించునట్లు వారి కొరకు విడువక ప్రార్థించండి. వారు ఖచ్చితముగా బంధకములను మరియు గాయములను కలిగియుండవచ్చు లేక గత జీవితములో కోపమును కలిగించే సంఘటనలైనా జరిగియుండవచ్చు. వారికి మీరు సహాయపడాలని కోరుకుంటున్నట్లు తెలియజేయండి కాని వారికి కొరడావలె ఉండాలనుకోవడం లేదని చెప్పండి.

ప్రార్థనలోని శక్తిని గురించి నేను చాలా ఆశ్చర్యపడతాను మరియు నేను జీవించినంతకాలము ప్రతి పరిస్థితిలో మొదటి వరుసలో ప్రార్థనకే ప్రాధాన్యతనిస్తాను. “నేను చేయగలిగినదంతా చేశాను, ఇంక మిగిలింది ప్రార్థన మాత్రమే” అనే వ్యర్థమైన మాటలు పలికిన సమయాలు నేను జ్ఞాపకం చేసుకుంటున్నాను. నేను చేసే మొదటి పని ప్రార్థనయైయుండవలెను.

సూసన్న మీకు జ్ఞాపకముందా? ఆమె తన జీవితములో భయంకరమైన పరిస్థితుల గుండా వెళ్ళింది మరియు ఆమె కుటుంబం మరియు స్నేహితులు ఆమెను ఒంటరిని చేశారు. అప్పుడు ఆమె ఒకరిపై ఆధారపడుట ప్రారంభించింది మరియు ఆయన మనలను

ఎన్నడు విడువడు మరియు ఎడబాయడు. ఆమె సమస్యలు ప్రారంభంకాకముందు ఆమె ఎలా ఉందో అంతకంటే ఇప్పుడు చాలా బాగున్నానని ఇప్పుడు మీతో చెప్పగలదు. తనను గాయపరచిన వారికొరకు ప్రార్థించుటకు ఆమె నేర్చుకుంది. మొదటిలో ఆమె ప్రార్థనలు అర్థహృదయముతో ఉండేవి. ఆమె తన మాజీ భర్తమీద, సహోదరిల మీద మరియు తన పిల్లలమీద చాలా కోపముగా ఉండేది. ఆమె తన స్వస్థత కొరకు తాను ప్రార్థించుట ప్రారంభించినప్పుడు వారి స్వస్థత కొరకు కూడా ప్రార్థించుట ప్రారంభించింది. ఇలా జరుగుతుండగా ఆమె తనను వారి స్థానములో ఉంచి చూసినప్పుడు తన జీవితములో తాను కూడా నాశనమునకు కారకురాలైనట్లు గ్రహించింది. తన ధనము మరియు శక్తితో ఇతరులను తన స్వాధీనములో ఉంచుకోవాలని చూసింది. ఇప్పుడు ఆమె ప్రార్థనా పూర్వకముగా ఇతరులను వారినిగానే చూచుట ప్రారంభించింది మరియు ఎల్లప్పుడు తన మార్గములోనికి తెచ్చుకొనుటకు ప్రయత్నించలేదు. ఆమె చాలా సాధారణ జీవితాన్ని జీవిస్తుంది మరియు ఆమెకు అనేక సవాళ్ళున్నప్పటికీ ఆమె దేవునిమీద నూతన మరియు లోతైన మార్గములో ఆధారపడుతున్నట్లు చెప్పింది. మీరు నమ్మండి నమ్మకపోండి గానీ సూసన్న ఇక తన పాత జీవితమునకు వెళ్ళవలసి వచ్చినా ఇక వెళ్ళనే వెళ్ళదు. దేవుడు ఆమెను అగ్నిలోనుండి వెళ్ళునట్లు అనుమతించాడు మరియు ఆమె ఎంతో బాధను అనుభవించినా ఆమె అంతకంటే కనికరము కలిగిన మనిషి. ఆమె ఇంకనూ శ్రమపడుతుందా? అవును, కానీ ఆమె మొదట ధనము మరియు మనుష్యులమీద కాక కేవలం దేవునిమీదే ఆధారపడుతుందని మొదటి ఆమె చెప్తుంది మరియు ఆమె కోపము కరిగిపోయింది.

ప్రార్థనా శక్తి ద్వారా ప్రజలలో అద్భుతమైన మార్పులను నేను చూసియున్నాను. మన ప్రార్థనల ద్వారా మనము ఇతరులను నడిపించలేము గానీ వారి జీవితాల్లో దేవుడు పనిచేయునట్లు ద్వారమును తెరచియుంచగలము మరియు అప్పుడు ఆయన తన స్వంత మార్గములో ప్రేమపూర్వక ఒత్తిడిని తీసుకురాగలడు. నాకు ఒక విషయం అర్థం కాదు అదేదనగా కొన్నిసార్లు మనము ప్రార్థించిన వెంటనే వాటికి సమాధానములను పొందుకుంటామని కానీ మరికొన్ని సమయాల్లో సంవత్సరాలు ప్రార్థిస్తూ ఇంకనూ ప్రార్థిస్తూనే ఉంటాము. కానీ నేను ప్రార్థనలో కొనసాగునట్లు సమర్పించుకొనియున్నాను మరియు నేను ఎవరికోసమైతే ప్రార్థిస్తున్నానో వారి జీవితాల్లో దేవుడు పనిచేయుటను నేను చూస్తున్నాను గనుక నేను ఫలితాలను చూడకపోయినప్పటికీ దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను. మనము ప్రార్థించినప్పుడు దేవుడు పనిచేయునని నేను నమ్ముతాను!

> అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును,
> అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరుకును, తట్టువానికి తీయబడును
>
> *మత్తయి 7:7*

నీతిమంతుని విజ్ఞాపన మన:పూర్వకమైనదై (హృదయపూర్వకమైన, నిరంతరముగా) బహు బలము గలదైయుండును.

*యాకోబు 5:16*

దేవునికి ఎవరూ అందుబాటులో లేకుండావుండలేరు మరియు ఏ వ్యక్తియైనా మార్పుచెందుటకు ఏమాత్రము ఆలస్యము కాలేదు. ఒక గాయపడిన వ్యక్తి దేవుని సహాయమునకు ఎలా వెళ్ళాలి అని తెలియకపోయినా లేక వెళ్ళుటకు ఇష్టములేకుండా అయినా ఉన్నట్లయితే అప్పుడు వారికొరకు ఒక విజ్ఞాపనకర్త అవసరము. ప్రార్థించునట్లు వారికి మరియు దేవునికి మధ్య ప్రార్థించుటకు ఒక మధ్యవర్తి అవసరము. యేసు మనకొరకు ఈ పరిచర్యను నింపును మరియు మనము నిలబడి ఇతరుల కొరకు ప్రార్థించవలెను. ప్రార్థించుటను ఎన్నడూ మానవద్దు!

అధ్యాయము

# 9

# ఎందుకు క్షమించాలి?

1979వ సంవత్సరం అక్టోబరు 15వ తేదీన 16 సంవత్సరాల వయస్సుగల బ్రూక్స్ డగ్లస్‌గారి కుటుంబంకు ఇది సాధారణ విషయముగా ఉండియుండకపోవచ్చు. అతని తల్లి కుటుంబం కొరకు రాత్రి భోజనం సిద్ధం చేసింది మరియు అతని తండ్రి ఒక బాప్టిస్టు పరిచారకుడు కాబట్టి తరువాత ఆదివారంనాడు ఓక్లహోమాలోని ఓకార్చులోని పుట్‌నమ్ సిటీ బాప్టిస్టు చర్చినందు ప్రసంగించుటకు వర్తమానమునకు సిద్ధపడుతున్నాడు. బ్రూక్స్ యొక్క చెల్లి లెస్లీ టేబుల్ సిద్ధం చేస్తుంది. ఆమె 12 సంవత్సరాల వయస్సుగల అందమైన అమ్మాయి మరియు మిస్ టీన్ ఓక్లహోమా వలె అక్కడ ఏలుతుంది. ఈ యవ్వనకుటుంబం జీవితం చాలా బాగుంది.

కుక్క మొరగడం ప్రారంభించగా లెస్లీ బయటకు నడిచి అక్కడ నిలబడివున్న ఒక అపరిచిత వ్యక్తిని చూసాడు మరియు అతడు తమ పొరుగువానికొరకు వాకబు చేస్తున్నాడు కానీ అటువంటి పేరు వారెప్పుడూ వినలేదు. అతడు ఫోన్ కొరకు అడిగినప్పుడు బ్రూక్స్ అతడిని లోపలికి ఆహ్వానించాడు.

కొన్ని నిమిషాల్లోనే రెండవ వ్యక్తి లోపలికి దూసుకునివచ్చి పెద్ద గన్‌ను బయటికి తీశాడు. ఆ ఇద్దరూ లెస్లీని తప్ప ఆ ఇంటి వారందరినీ త్రాళ్ళతో గట్టిగా కట్టిపడవేశారు. వారు ఆ చిన్నారిని వేరే గదిలోనికి తీసుకెళ్ళి మూడుగంటల కంటే ఎక్కువసేపు ఆమెను అత్యాచారం చేశారు. ఆ మిగిలిన కుటుంబ సభ్యులు ఆమె వేదనతో కూడిన ఆక్రందనలు మాత్రమే వినగలిగారు గానీ ఆమెకు ఎలాంటి సహాయం చేయలేకపోయారు.

ఆ మనుష్యులు దానిని ముగించిన తరువాత వంటగదిలోనికి వెళ్ళి ఇంకనూ స్టవ్ మీద ఉన్న ఆహారమును తిన్నారు. ఇంకా మరో రెండు గంటలు వారిని ఇంకనూ భయపెట్టి తరువాత వారేమి చేయగలరని సవాలు చేశారు. వారు ప్రతి ఒక్కరిని కాల్చారు. పాస్టరు శ్రీమతి డగ్లస్ కేవలం 43 మరియు 39 సంవత్సరముల వయస్సులో వారు మరణించారు. ఆ ఇద్దరు కిరాతకులు 43 డాలర్లతో మరియు ఆజంటయొక్క పెళ్ళి ఉంగరాలతో బయటకు నడిచివెళ్ళారు.

ఆపిల్లలిద్దరూ ప్రాణాంతకమైన గాయాలతో శ్రమపడుతూ హాస్పిటల్లో పోలీసు కస్టడీ క్రింద మూడు వారాలున్నారు. కానీ మానసిక స్వస్థత కలుగుటకు చాలా కాలము పడుతుంది. సంవత్సరాలు గడిచిపోతున్నప్పటికీ ఆ కాల్పులు బ్రూక్స్‌ను చుట్టలాగా పట్టుకొని వ్రేలాడుతున్నాయి. అతడు ఓక్లహోమా బాప్టిస్టు యూనివర్సిటీలో తన పేరును నమోదు చేయించుకున్నాడు గానీ దాదాపు వెంటనే దానిని మానివేశాడు. అతడు ఒక రాష్ట్రము నుండి మరో రాష్ట్రమునకు తిరుగుతూ అసహ్యకరమైన ఉద్యోగాలు చేశాడు మరియు అతడు త్రాగుడు మరియు నిరాశకు లోతుగా బానిసైపోయాడు.

తరువాత అతడు పరిచర్యను అధ్యయనం చేయుటకు బేలర్ యూనివర్సిటీలో చేరాడు. కానీ అతడు త్రాగుడుకు బానిసై చాలా త్వరగా అతితక్కువ గ్రేడులు మరియు మోసపు వైఖరి వలన కాలేజిలోనుండి బహిష్కరించబడ్డాడు. అతడు చివరకు తన చదువును పూర్తిచేసి రియల్ ఎస్టేట్‌కు వెళ్ళాడు. అతడు వివాహం చేసుకున్నాడు కానీ అతని వివాహం పతనమైంది.

కాలక్రమేణా సంవత్సరములు జరుగుతుండగా, డగ్లస్ నెమ్మదిగా తన జీవితమును కట్టుకుంటూ అతని తల్లిదండ్రులను హత్యచేసిన వారి విషయంలో న్యాయం జరగాలని ఆశించాడు. అతడు చివరగా లా డిగ్రీని పొందుకొని ఓక్లహోమా రాష్ట్ర సెనేట్‌లో సీట్ కొరకు పోటీచేసి దానిని గెలిచాడు.

1995వ సంవత్సరము ఫిబ్రవరి నెలలో ఓక్లహోమా రాష్ట్ర పెనిటెన్షియరీ టూర్‌లో డగ్లస్ గ్లేన్ ఆక్ అను వ్యక్తిని ముఖాముఖిగా కలిశాడు మరియు అతడు అతని తల్లిదండ్రులను చంపినవారిలో ఒకడు. అతడు వార్డెన్‌తో తాను ఒక ఖైదీతో మాట్లాడాలని విన్నవించుకున్నాడు మరియు ఆ ఖైదీ మరణపడకలో ఉన్నాడు. డగ్లస్‌కు ఒకే ఒక ప్రశ్న ఉన్నది. *నీవు దీనిని ఎందుకు చేశావు?* వారిద్దరూ ఒక గంటసేపుకంటే ఎక్కువ మాట్లాడుకున్నారు. ఆక్ మాట్లాడినంతసేపు తీవ్రమైన పశ్చాత్తాపముతో తమ చర్చ కొనసాగినంతసేపు ఏడుస్తూనే ఉన్నాడు. డగ్లస్ అక్కడనుండి వెళ్ళబోతూ నేను నిన్ను క్షమిస్తున్నాను అని చెప్పాడు. అతడు ఆ మాటలు పలుకుతున్నప్పుడు ఒక్కసారిగా తన కాళ్ళక్రిందనుండి విషము పొర్లిపోతున్న అనుభవాన్ని కలిగియున్నాడు. అది తాను ఎన్నడూ అనుభవించని ఒక అతి శారీరకమైన

భావనగా భావించానని చెప్పాడు మరియు ఎవరో నాగుండెలోని భారమును తీసివేసినట్లు భావించానని చెప్పాడు. గత 15 సంవత్సరాల తరువాత నేను తిరిగి ఊపిరిపీల్చిన భావనను కలిగియున్నానని చెప్పాడు.

డగ్లస్ ఈ విధంగా వ్రాస్తూ "పరలోక వర్షము" అనే చిత్రమును తీశాడు అందులో కోపము మరియు వినాశనం నుండి క్షమాపణ వరకు చేసిన ప్రయాణమును గురించిన కథను తెలియజేస్తుంది. తన తల్లిదండ్రులద్వారా జాగ్రత్తగా విశ్వాసములో పెంచబడుట వలన ఈ సమాధానమనే భావనలోనికి నన్ను నడిపించిందని చెప్పాడు.

బ్రూక్స్ డగ్లస్ తాను క్షమాపణయనే ప్రక్రియ చేయనియెడల అతని జీవితమంతా కోపము, బాధ, విరక్తితోనే ముగించబడియుండేది.

మీరు చేదు, విరక్తిచెందుట మరియు క్షమించలేనితనములోని అపాయమును అర్థం చేసుకున్నట్లయితే మనము వాటిని నిర్లక్ష్యము చేస్తాము మరియు త్వరగా క్షమించుటకు అది మనకు సహాయపడుతుందని ఆశించుదాం. ఈ వినాశనకరమైన ఉద్రేకాలను త్వరగా ఎదుర్కొని మనము వాటిని సరిదిద్దుకొనవలెను.

కోపము యొక్క భావనలు చాలా బలమైనవి మరియు మన క్రియలను అవి స్వాధీనపరచుకొనును; కాబట్టి మనం ఎందుకు క్షమించాలనే విషయాన్ని ఎంతగా అర్థం చేసుకుంటే మనం అంతగా వాటిని చేయగలము. అనేక కారణములను బట్టి నేను మనము ఎందుకు కోపములో నిలిచియుండరాదనే విషయమును మరియు క్షమించుటకు త్వరపడుమనే విషయాలను నేర్చుకున్నాను గనుక నేను వాటిని మీతో పంచుకుంటాను.

## దేవునికి విధేయత చూపుట

నేను క్షమించునట్లు నన్ను ఉత్తేజపరచిన మొదటి విషయమేదనగా దేవుడు మనలను చేయమని చెప్పుటయే. దేవుడు మనలను ఏదైనా చేయమని *ఎందుకు* చెప్తాడనే విషయమును మనము ఎల్లప్పుడు అర్థం చేసుకోవలసిన పనిలేదు, కానీ కేవలం ఆయన చెప్పిన దానిని చేయునట్లు కేవలం ఆయనను నమ్మాలి అంతే. మనము దేవుని చిత్తములో ఉన్నట్లయితే మన జీవితాలు మన చిత్తమును అనుసరించినప్పటికంటే ఉత్తమముగా ఉంటాయి. కేవలం చేయండి అనేమాటలు ముద్రించబడియున్న టీ షర్టులను మీరు చూసే ఉంటారు మరియు మనము దేవుని చిత్తమునకు అదే విధంగా స్పందించాలి.

మనము పొందవలసిన ఉత్తమమైన విషయమేదనగా దేవునికి విధేయత చూపుటయే. ఎందుకనగా అది మనకు ఎల్లప్పుడు సమాధానమును, ఆనందమును మరియు శక్తిని మన జీవితాల్లో ఉంచుతుంది. మనము దేవునికి విధేయత చూపనియెడల మనము అపరాధ

భావనలు కలిగియుంటాము మరియు అవి మనలను ఎల్లప్పుడు బలహీనపరుస్తాయి మరియు ఆనందము సంతోషములను అడ్డుకుంటాయి. మనము దేవునికి అవిధేయత చూపుతున్నామనే వాస్తవమును నిర్లక్ష్యంచేసి దానికి సాకులు వెతుకుతాము, కానీ దాని ఫలితములు మనలను ఇంకనూ వేధిస్తూనే ఉంటాయి. స్పష్టమైన మనస్సాక్షి కంటే మరేదియు ఉత్తమమైనది కాదు.

నీవు ఇప్పుడు ఎవరిమీదనైనా కోపమును కలిగియున్నావా? అలాగైతే నీవు కేవలం దేవునికి విధేయత చూపి ఎందుకు అతనిని క్షమించకూడదు మరియు ఆవిధంగా చేయుట ద్వారా మీరు సమాధానమును, ఆనందమును మరియు శక్తిని ఎందుకు పొందుకోకూడదు? సాతానుడు ప్రజలలో క్షమించలేనితనమును విరివిగా వాడుకుంటాడని చెప్పబడింది. బలహీనపరచి నశింపజేయుటకు మనలను వేరుపరచి విభజిస్తాడు మరియు దేవునితో సహవాసమును అడ్డుపడునట్లు దానిని వాడుకుంటాడు మరియు ఇవన్నియు క్షమించలేని తనముయొక్క నశింపజేయు పథకములలో కొన్ని మాత్రమే.

మీరు ఒక్కసారి క్షమించలేనితనము మీ జీవితములో ఎంత నాశనమును కలిగిస్తుందనే విషయమును చూసినట్లయితే దానినుండి ఎలా విడిపించగలరనే విషయమును గురించి ఆలోచిస్తారు. నేను చేదు మరియు కోపములతో నిండియుండి అనేక సంవత్సరములు వృధాచేసియున్నాను, ఇప్పుడు నా వైఖరి ఏదనగా: "నేను అక్కడ ఉండియున్నాను, మరియు దానిని నేను చేసియున్నాను మరియు దానిని మరలా చేయుటకు ఏమాత్రం ఆసక్తిలేదు" నేను ఎవరితోనైనా కోపముగా ఉండి నా జీవితమును వృధాచేసుకొనుటకు సమయంలేదని నేను నిన్న ఒకరితో చెప్పియున్నాను.

* * *

ఇండియానాలోని టెర్రిహాట్‌లో ఇవా కోర్ అను వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారి మరియు ఆమె ప్రాముఖ్యమైన మరియు ఆకర్షణీయమైన 76 సంవత్సరాల వయస్సుగల స్త్రీ. ఆమె అష్విజ్‌లో కాన్సంట్రేషన్ క్యాంప్ జరిగే సమయంలో డా॥ జోసెఫ్ మెంగెల్‌తో ఎంతగా బాధించబడినదో మీకు తెలియదు. 1995వ సంవత్సరములో ఆమె మిషన్ క్యాంప్‌కు తిరిగివచ్చినప్పుడు యూరోప్ దేశమంతటా పెద్ద వార్తాకథనంగా మారింది. ఆమె తన అమాయకత్వము దొంగిలించబడిన ఆ స్థలములోనే ఈ క్రింది వాక్యములను చదివింది. "50 సంవత్సరాల క్రితము జోసెఫ్ మెంగెల్ ప్రయోగాలలో బ్రతికించబడిన చిన్నారిగా పెరిగియున్నాను మరియు నా కుటుంబము మరియు ఇంకా అనేక మంది ప్రజలు చంపబడుటలో ప్రత్యక్షంగా లేక పరోక్షంగా పాల్గొనిన నాజీలకు మేము ఇక్కడ క్షమాభిక్ష పెట్టియున్నాము."

అప్పటినుండి శ్రీమతి కోర్ ప్రపంచమంతటా ప్రయాణిస్తూ అష్విజ్‌లో తన అనుభవాల గురించి మాట్లాడుతూ వచ్చింది. ఆమె వర్తమానము ఎల్లప్పుడు క్షమించుటలోని స్వస్థతా శక్తినిగురించి మాట్లాడుటయే. క్షమించుటయనునది కేవలం మనల్ని మనం స్వస్థపరచు కొనుటకంటే–స్వయంగా బలపరచుకొను ప్రక్రియకంటే తక్కువైనది కాదు. వెంటనే బాధయనే భారము నా భుజమ్మీదనుండి తొలగించబడిన భావన కలిగింది మరియు నేను ఇంకెన్నడూ అష్విజ్ బాధితురాలిని కాను మరియు నా వేదనకరమైన గతములో బంధించబడిన దానిని కాదు మరియు నేను చివరకు విడిపించబడ్డాను" అని చెప్తూవుండేది. క్షమాపణ యనునది ఆధునిక అద్భుతాలను అందించే మందు. మీరు హెచ్.యం.ఓ కు చెందవలసిన అవసరత లేదు. మీరు దేనిని చెల్లించనవసరములేదు గనుక ప్రతి ఒక్కరూ దీనిని భరించగలరు. దీనితో వచ్చే విభిన్న వ్యాధులులేవు. మీరు మీ గతములోని బాధ మీలో లేకుండా జీవించలేకపోతే వెళ్ళి మరలా మీ బాధను వెనక్కి తెచ్చుకోండి. ఈవా కోర్ తన సమయమును లేక ఆరోగ్యమును వృథా చేసుకొనుటలేదు. ఈ అద్భుతమైన మందు ఏదనగా దేవుడు వ్రాసిన ప్రిస్క్రిప్షనే కాక మరేముంది.

## ప్రధాన విషయమును ప్రధానమైనదిగా ఉండనీయండి

విధేయతయనునది దేవునివాక్యమునకు ప్రధాన మూలము మరియు అది మన జీవితాలలో దానినే ప్రధానముగా ఉండునట్లు అనుమతించాలి. మనము నిజాయితీగా అనుదినము ప్రార్థించాలి. "నీ చిత్తము పరలోకమందు నెరవేరునట్లు భూమి మీదను నెరవేరునుగాక." మన విధేయత మన ఆలోచనలలో ప్రారంభించబడాలి ఎందుకనగా ఆ ఆలోచనలు మన క్రియలుగా మారతాయి.

> "మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండనచేయ సిద్ధపడి యున్నాము"
>
> *2 కొరింథీయులకు 10:5*

అపొస్తలుడైన పౌలు మనతో మన ఆలోచనలను చెరపట్టమని చెప్పుచున్నాడు. క్షమించలేని తనము మనము ప్రజలను గురించి మరియు పరిస్థితులను గురించి ఎలా ఆలోచిస్తామో అక్కడనుండే ప్రారంభమవుతుంది. మనము ఒక పరిస్థితిలో ఒక వ్యక్తిలోని ఉత్తమత్వమునే నమ్ముటకు ఎన్నుకొనినయెడల నేను కొన్నిసార్లు కోపము మరియు చేదులోని బాధను నిర్లక్ష్యం చేయగలను లేక కొన్నిసార్లు బాధను గురించి ఆలోచించవద్దని అనుకుంటాను. మనము ఇతరులు మనకు చేసిన తప్పులను గురించి ఎంతగా ఆలోచిస్తామో

మనలో అంతకోపము మరియు చేదుగా మారిపోతామనునది ఖచ్చితమే, కాబట్టి మనము దేవునికి విధేయతను చూపుటలో మన ఆలోచనలలో నుండి ప్రారంభిద్దాము.

విశదీకరించబడిన బైబిల్‌లో క్షమించుటయనగా దానిని "వదలివేయండి" మరియు వెళ్ళిపోనీయండి అని వ్రాయబడింది. దీనిని చేయు మార్గమేదనగా దానిని గురించి ఆలోచించుట లేక దానిని గురించి మాట్లాడుటను వ్యతిరేకించాలి. మీ మనస్సులోనుండి ఆ వ్యతిరేక భావనలను తీసివేయండి మరియు మీ నోటిలోనుండి తీసివేయండి అప్పుడు మీ గాయపడిన కదిలించబడిన మీ ఉద్రేకములను నిమ్మళపరచండి.

## వారు దానిని వెళ్ళునట్లు అనుమతించారు

బైబిల్‌లో వారి జీవితకాలమంతయు దేవుని శక్తిని కనుపరచిన స్త్రీపురుషులు ఎల్లప్పుడు క్షమించుటకు త్వరపడేవారు. మనము లేఖనములలో చూసినట్లయితే ఉత్తమ ఉదాహరణ యోసేపు ఆ తరువాత మరొక వ్యక్తి అపొస్తలుడైన పౌలు. నేను మొదట్లో యోసేపును గురించి ప్రస్తావించియున్నాను మరియు ఆ చరిత్ర చాలా శక్తివంతమైనది కాబట్టి దానిని గురించి మరలా మరలా ప్రస్తావించుట యోగ్యమైనది మరియు అందులోనుండి అనేక ఉదాహరణలను తీసుకొనవచ్చు.

యోసేపు సహోదరులు ఆయనను ద్వేషించినప్పటికీ మరియు హింసించినప్పటికీ క్షమాపణ విషయమునకు వస్తే అతడు దేవునికి చాలా విధేయతచూపాడు. పగతీర్చుకొనుట దేవుని పనియేకానీ అతనిది కాదని గుర్తించాడు. కీడునుండి మేలును పొందునట్లు అతడు దేవునిని నమ్మాడు మరియు అది అక్షరాలా నెరవేరింది. యోసేపు అనేక దురదృష్టకరమైన మరియు అన్యాయమైన పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ అతడు దేవుని ఆశీర్వాదములను అనుభవించాడు. మనలో ఎవరైనా దేవునికి విధేయత చూపుట ప్రాముఖ్యతగా తీసుకొనినయెడల మనమీద దేవుని అనుగ్రహము నిలిచియున్నట్లుగా అతనిమీద కూడా నిలిచియున్నది. ఇతరులకు సేవకునిగా అనేక సంవత్సరాలు జీవించిన తరువాత మరియు తాను చేయని నేరమునకు 13 సంవత్సరములు చెరసాల జీవితమును అనుభవించిన తరువాత అతడు చేదుతో నిండిన వైఖరిని కలిగియుండుటకు వ్యతిరేకించాడు. కాలక్రమేణా దేవుడాయనను ఒక అధికారము కలిగిన స్థానములో ఉంచాడు మరియు ఆదేశములో అధికారమిచ్చాడు మరియు కరువుకాలంలో ఆకలితో అలమటిస్తున్న తన సహోదరులతో యోసేపు ఈ మాటలు పలికాడు.

> కాబట్టి భయపడకుడి, నేను మిమ్మును మీ పిల్లలను పోషించెదనని చెప్పి వారిని ఆదరించి వారితో ప్రీతిగా మాటలాడెను.
>
> *ఆదికాండము 50:21*

ఒక్క క్షణము మనము దీనిని గురించి ఆలోచించినట్లయితే యోసేపు వైఖరికి చాలా ఆశ్చర్యపోతాము మరియు మనతో ఎవరైనా తప్పుగా ప్రవర్తించినా లేక అన్యాయము చేసినవారెదురైనా మనము కూడా ఈవిధంగా ప్రవర్తించునట్లు ఎన్నుకోవలెను. ప్రజలు మనలను గాయపరచినప్పుడు కూడా మనమెందుకు వారిని క్షమించాలి మరియు వారితో ఎందుకు మంచిగా ప్రవర్తించాలి? ఎందుకనగా దానిని చేయమని దేవుడు మనకు చెప్పాడు! మనలో ఎవరికైనా అవసరమైన కారణం ఇదియే.

యోసేపు సహోదరులు వారి జీవితములో భయము మరియు చింతతో కూడిన జీవితములను జీవిస్తుండగా యోసేపు శాంతి, ఆనందము మరియు శక్తితో నిండియున్నాడు. కాబట్టి నేను మిమ్ములను అడుగుతున్నాను అదేదనగా, ఎవరు బాధితుడు మరియు ఎవరు విజయుడు? ప్రారంభంలో యోసేపు బాధితునిగా కనిపించినప్పటికీ, కేవలం అతని సహోదరులే అతనిని బానిసగా వర్తకులకు అమ్మివేశారు కానీ, వాస్తవంగా చూస్తే అతడు ఎదుర్కొన్న అటువంటి పరిస్థితులగుండా వెళ్ళినందువలన అతడు అతిగొప్ప విజయాన్ని సాధించి మునుపటికంటే ఉత్తమమైన స్థానములోనికి వెళ్ళగలిగాడు. అతని సహోదరులు వారి ద్వేషము మరియు అసూయవలన బాధితులుగా మారిపోయారు. వారిని క్షమించాలనే నిర్ణయమును యోసేపు తీసుకున్నందున అతని భవిష్యత్తుకు ప్రయోజనము చేకూరునట్లు అతడు తనకొరకై తాను ఒక మంచి ఉపకారము చేసుకొనియున్నాడు.

ప్రజలకు సువార్తను ప్రకటించుట ద్వారా సహాయపడేటప్పుడు అపోస్తలుడైన పౌలు అనేక హింసలను పొందాడు. అతడు తాను చేయని నేరములు అతనిపై మోపబడి చెరసాల పాలయ్యాడు మరియు హింసించబడ్డాడు. అతడు మొదటిగా హింసించబడినప్పుడు అతనిని అందరూ ఒంటరిగా వదిలిపెట్టారని బైబిలు మనకు తెలియజేస్తుంది. ఎవరూ అతనికి ఆసరాగా నిలబడలేదు మరియు అది అతనికి భయంకరమైన ఒంటరితనమును కలిగించియుండవచ్చు మరియు దానివలన ఆయనలో చేదు అనుభవము నిండియుండవచ్చు. ఆయన కేవలం తనను ఒంటరిని చేసిన వారికే సహాయం చేయు ప్రయత్నంలో శోధనకు గురయ్యాడు!

> నేను మొదట సమాధానము చెప్పినప్పుడు ఎవడును నా పక్షముగా నిలువలేదు, అందరు నన్ను విడిచిపోయిరి; ఇది వారికి నేరముగా ఎంచబడకుండును గాక, అయితే నా ద్వారా సువార్త పూర్ణముగా ప్రకటింపబడు నిమిత్తమును, అన్య జనులందరును దాని విను నిమిత్తమును, ప్రభువు నా ప్రక్క నిలిచి నన్ను బలపరచెను గనుక నేను సింహము నోటినుండి తప్పింపబడితిని.
>
> *2 తిమోతి 4:16-17*

ఈ రెండు వచనములను నేను అన్వేషించి నేను చూసిన విషయములను మీతో పంచుకుంటాను. దేవుడు పౌలు ప్రక్కన నిలిచి అతనిని బలపరచెను గానీ, పౌలు క్షమించకుండా మరియు చేదుతో నిండియున్నయెడల అది జరిగియుండేది కాదు, ఒక క్షమించలేని మనస్సు మనలను దేవునినుండి విడదీస్తుంది. ఆయన మనలను విడువడు ఎడబాయడని మనకు తెలియును కానీ వెలుగు చీకటితో సాంగత్యము చేయలేదు కాబట్టి మనము మన జీవితాల్లో దేవుని సన్నిధిలోని ఆనందమునకు అడ్డుపడుతున్నాము. ఏది ఏమైనప్పటికీ పౌలు దేవునికి విధేయునిగా ఉన్నాడు కాబట్టి దేవుని సన్నిధిని అనుభవించ గలిగాడు. పౌలు తనను దేవుడు సింహము నోటినుండి విడిపించినట్లు తెలిపాడు మరియు అది దుష్టునిద్వారా సాతానుడు పౌలును వేధించి హానికలిగించాలని పథకం వేశాడు.

ఎవరినైనా క్షమించునట్లు మనము త్వరగా విధేయత చూపినయెడల అది మనకు సాతానుపై శక్తి మరియు అధికారమునిచ్చును. పౌలు తన బోధనలలో క్షమించుట ద్వారా సాతాను మనలను మోసపరచకుండునట్లు చేయుగలమని ప్రజలకు చెప్పాడు. (2 కొరింథీయులకు 2:10-11). మీ క్షమించలేనితనముద్వారా సాతాను బహుశా మీమీద లేక మీరు ఎరిగియున్నవారిమీద పనిచేయవచ్చును... అలాగైనయెడల కేవలం దేవునికి మీరు విధేయత చూపుట ద్వారా దానిని వెంటనే సరిచేసుకొనవచ్చును మరియు మీరు ఎవరితో విరోధముగా ఉన్నారో వారిని వెంటనే పూర్తిగా క్షమించవచ్చును. "మీరు ద్వేషమును స్వాధీనపరచుకున్నారా లేక ద్వేషము మిమ్మును స్వాధీన పరచుకొనియున్నదా?" అని మిమ్మును మీరు ఇప్పుడే ప్రశ్నించుకునే సమయం ఇది.

12మంది శిష్యులు కలిసి ప్రయాణం చేసేవారు కాబట్టి మనస్పూర్తిగా లేక ఇష్టములేకపోయినా తరచుగా ఒకరినొకరు క్షమించుకునేవారు. మనము అదే మనుష్యులతో కలిసి ఎక్కువ సమయం జీవించేటప్పుడు వాళ్ళు మనలను ఉద్దేశ్యపూర్వకముగా విసిగిస్తున్నారని భావిస్తాము. వాస్తవముగా వారు కేవలం వారు వారిగా ప్రవర్తిస్తారు మరియు మనము కేవలం వారిని భరించాల్సిందే. ఆ పన్నెండు మంది శిష్యులు మూడు సంవత్సరములు దాదాపు కలిసి జీవించారు మరియు చాలా తక్కువసార్లు ఒకరికొకరు దూరంగా ఉండేవారు కాబట్టి వారు కలసి జీవించుట ఎంత కష్టమైనదో నేను ఊహించగలను. వారు ఒకరితో ఒకరు ఏకీభవించే వ్యక్తిత్వమును కలిగియుండకపోయినప్పటికీ మన జీవితములో ప్రజలతో కలిసి జీవించుచున్నట్లు వారు కూడా ఒకరితో ఒకరు కలిసి జీవించియుండవచ్చు.

ఒకే తప్పు చేసిన ఒకే వ్యక్తిని ఎన్నిసార్లు క్షమించాలని పేతురు యేసును అడిగాడు (మత్తయి 18:21). మనము ఆ సన్నివేశమును ఊహించినట్లయితే అది చాలా హాస్యముగా ఉంటుంది ఎలాగనగా ప్రేమించే తల్లిదండ్రులతో తన సహోదరులతో ఎలా కలిసివుండాలని

అడుగుతున్న ఒక కోపిష్టియైన చిన్నారి ఎలా మాట్లాడుతాడో అలాగే ఇక్కడ పేతురును చూస్తున్నాము. నేను దాదాపు పేతురును కందిపోయిన ముఖముతో చూస్తూ "నేను ఇప్పుడే కదా క్షమించాను ఇంకా ఎన్నిసార్లు క్షమించాలని" అడుగుతున్నట్లు ఊహించుకున్నాను.

యేసు శిష్యులు ఆ విధంగా ఆలోచించి ప్రవర్తించవచ్చునా? ఈ పన్నెండు మంది మనకంటే విభిన్నమైనవారు కారు. వారు దేవునికి విధేయత చూపాల్సిన సాధారణ ప్రజలు మరియు మనము దేవుని చిత్తమును చేయునప్పుడు ఎదుర్కొనే మానసిక మరియు ఉద్రేకపూర్వక ప్రతిక్రియలను కలిగియున్నారు. వారు తిరుగుబాటు మనస్సు, మొండితనము మరియు ఏ ఇతర వ్యక్తులతోనైనా వ్యతిరేకించుట మరియు వాటిని జయించుటకు యేసుతో కలిసి పనిచేయాలి. ఇతరులను క్షమించే విషయములో మీకు కష్టముగా ఉంటే నిరాశపడకండి. ఎవరూ దానిని సులభముగా జయించలేరు కానీ మనము కేవలం దేవుని సహాయం ద్వారా మాత్రమే చేయగలము.

## ప్రజలను ప్రేమించే సామర్ధ్యము

మనము కోపములో నిలిచి ఉంటే మరియు క్షమించుటకు వ్యతిరేకిస్తే ప్రజలను ప్రేమించే సామర్ధ్యమునకు అవి అడ్డువస్తాయి. ప్రజలను ప్రేమించుటలో ప్రాముఖ్యతను గురించి నేను రెండు పుస్తకములను వ్రాసియున్నాను కాబట్టి అది మనము ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చే అంశముగా నేను తీసుకుంటాను. ప్రేమ అనునది లోకములో అత్యంత గొప్ప విషయము; అది లేకుండా మన జీవితములో సారము ఉండదు.అది నీరసంగా, శక్తిలేకుండా మరియు రుచిలేకుండా ఉంటుంది. మనము స్వార్ధమనే బందీగా చెరశాలలో ఉండిపోతాం మరియు దానిని ఉంచినట్లయితే మనము దీనిని చేయకమునుపే దేవుడు దీనిని ఎరిగియున్నాడు మరియు భయంకరమైన జీవితములోనుండి దేవుడు దీనికి ఒక మార్గము ఏర్పరచాడు; ఆమార్గము యేసే.

> జీవించువారికమీదట తమకొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచినవానికొరకే జీవించుటకు ఆయన అందరికొరకు మృతిపొందెననియు నిశ్చయించు కొనుచున్నాము.
>
> *2 కొరింథీయులకు 5:15*

నాకు ఇది ఒక సుందరమైన లేఖనభాగము. మనము మన స్వంత చెరసాలలో నుండి విడుదలపొందునట్లు యేసు మనకొరకై మరణించాడు. మనము మన క్షమాపణలేనితనముతో నిండియున్నట్లయితే మనము స్వార్ధముతో నిండియుంటాము. మనకేమి జరిగిందనే

విషయమును గురించి మనము ఆలోచిస్తున్నాము మరియు మనకు ఎవరైతే దానిని చేయలేదో దానిని వారు మనకు చేసివున్నట్లయితే బాగుంటుందని ఆలోచిస్తాము. మనలను గాయపరచిన వ్యక్తి దేవునికి అవిధేయులుగా ఉండి మనలను గాయపరచుచున్నదానిని గురించి మనము ఎక్కువగా ఆలోచిస్తున్నట్లయితే ఏం జరుగుతుంది? ఇతరులను గురించి ఎక్కువగా ఆలోచించుట ద్వారా మనము మన స్వార్ధమునుండి విడిపించబడతాము. మనము కోపముతో జీవించకుండునట్లు, ఉత్తమ జీవితం జీవించునట్లు యేసు మరణించాడు గనుక అదే మనకు శుభవార్త.

దీనిని అంగీకరించుట కొంచెం కష్టమవ్వవచ్చు కానీ, క్షమించలేనితనమనే దాని వేరు స్వార్థము ఎందుకనగా ఇదంతయు నేనెలాభావిస్తున్నాను మరియు నాకేది జరిగినదనునదియే. మనము గాయపడవచ్చు మరియు అన్యాయముగా తీర్చబడవచ్చు కానీ మనవైపు మనము చూసుకుంటూ కేవలం మనలను గురించి మనము ఆలోచించుట ద్వారా మనలోని గాయములు మానుటకు సహాయపడవు. మన శతృవులను త్వరగా క్షమించమని మరియు వారికి కనికరము చూపించమని దేవుడు మనతో చెప్పినప్పుడు అది లోకమంతటిలోని మనకు బహు అన్యాయమైనదిగా తోస్తుంది. కానీ వాస్తవముగా మన గాయములను అది చాలా త్వరగా మాన్పుతుందని మరియు మనకొరకు దాచిపెట్టబడియున్న మంచి జీవితమును అనుగ్రహిస్తుందని ఆయనకు తెలియును.

ఒకేసారి స్వార్ధముతో మరియు సంతోషముతో ఉండలేమని నేను కనుగొన్నాను, మరియు నేను సంతోషముగా ఉండునట్లు ఎన్నుకున్నాను కాబట్టి నేను నాగురించి మరచిపోవాలి మరియు ఇతరులను గురించి ఆలోచించుట ప్రారంభించాలని నేను ఎన్నుకున్నాను.

ప్రేమను ధరించుకొనమని బైబిలు మనకు బోధించుచున్నది (కొలొస్సయులకు 3:14). వాస్తవముగా ఈ మాట మనకు తెలియజేయునదేమనగా, “అన్నింటికంటే పైగా పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి.” ఈ దశయొక్క అర్ధమేదనగా మనము దీనికొరకు సిద్ధపడవలెను మరియు ఉద్దేశ్యపూర్వకముగా చేయవలెను. మిమ్ములను గాయపరిచేవారిని మీరు అనుదినము క్షమించుటకు మీరు ప్రణాళిక వేసుకొనవలెనని మిమ్మును ప్రోత్సహిస్తున్నాను. అది జరిగేంతవరకు మీరు వేచియుండి దానితో పోరాడుటకు సిద్ధపడవద్దు కానీ మీ మనస్సును స్థిరపరచుకొని ప్రేమించే జీవితమును జీవించునట్లు సిద్ధపడండి.

* * *

మాగీ తాను 19 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు జేమ్స్‌ను వివాహం చేసుకుంది. ఆమె జీవిత లక్ష్యమేదనగా వివాహం చేసుకుని కుటుంబమును కలిగియుండుటయే. ఆమె గృహిని అవ్వడం కొరకు జన్మించింది మరియు అది ప్రారంభించబడేంతవరకు ఆమె

వేచియుండలేకపోయింది. మాగీ ఎదుగుతుండగా కుటుంబంలో అందరి ఆదరణలు పొందగలిగింది కానీ జేమ్స్‌కు అవి ఏవీ లభించలేదు, విచారకరము ఏదనగా దానిని ఎలా ఇవ్వాలో అతనికి తెలియలేదు. మాగీ నిజంగా బహిరంగమైన ప్రేమను కోల్పోయింది మరియు దాని అవసరతను కూడా కలిగియున్నది. జేమ్స్ మాగీని నిజముగా ప్రేమించినప్పటికీ అతడు కేవలం సెక్స్ అవసరమైనప్పుడు తప్ప ఆమెను హత్తుకోలేదు మరియు ముద్దుపెట్టలేదు. అతడు ఇంటిలో దేనికి సహాయపడలేదు మరియు పిల్లలను పెంచడంలో కూడా సహాయపడలేదు. ఎందుకంటే అతని తండ్రి ఆవిధంగా చేయుట అతడు ఎప్పుడూ చూడలేదు. జేమ్స్ తల్లి అతని తండ్రి కూర్చున దగ్గరకే అన్ని అందించింది. కాబట్టి జేమ్స్ కూడా అలాగే జరగాలని ఎదురుచూసేవాడు.

మాగీ మంచి భార్యగా ఉండాలని చాలా ఉత్తేజపడటంతో ఆమె జేమ్స్‌కు అన్నీ చేసేది మరియు ఆ ప్రక్రియలో ఆమె తన భర్త కోరినట్లుగా దృఢముగా అతనికి అందించేది. వారి 25 సంవత్సరాల వైవాహిక జీవితం మరియు నలుగురు పిల్లలు కలిగిన కుటుంబముకు అంకితం చేసుకున్నందువలన అలసిపోయింది మరియు ఆమె చేసిన దానికి చాలా తక్కువ ప్రతిఫలం పొందుకుంది. ఆమె జేమ్స్ దగ్గరనుండి చాలా అరుదుగా మన్ననలుగానీ లేక ప్రోత్సాహముగానీ పొందేది మరియు ఆమె దానిని గురించి అతనితో అనేకసారులు ప్రస్తావించినప్పటికీ అతడు మార్పుచెందుటకు అంగీకారముగాలేడు. ఆమె ఉద్రేకపడుతుందని అనుకున్నాడు, మరియు దానిని ఆమెకు తెలియజేశాడు.

సంవత్సరములు జరుగుతుండగా మాగీ కొంచెముగా కోపమును కలిగియుండుట ప్రారంభించింది. ఆమె చాలా విరక్తి చెందింది మరియు ఆమెకు మరియు జేమ్స్‌కు మధ్య విభజనయనే గోడ లేవడం ప్రారంభించింది. ఆమె పూర్తిగా చేదుభావములు, విరక్తి మరియు క్షమించలేనితనముతో నిండిపోయి కాలము గడిచేకొద్ది సంతోషం లేకుండా పోయింది. ఆమె చివరకు ఒక నిర్ణయానికి వచ్చింది అదేదనగా ఆమె పూర్తిగా జేమ్స్‌ను దేవునికి అప్పగించి అతనికొరకు ప్రార్థించుట లేక నిరాశగల వ్యక్తిగా మిగిలిపోవడం. ఆమె జేమ్స్‌ను తనమీద అధికారమునకు అప్పగించినట్లు కూడా ఆమె గ్రహించింది మరియు ఆమె తన పిల్లల విషయములో కూడా అదే చేసింది. ఆమె వారికి చాలా ఎక్కువగా చేసింది ఎందుకనగా ఆమె మంచి తల్లిగా ఉండాలనే ఉద్దేశ్యమును కలిగియున్నది. ఆమె వారికి చేసిన దానినిబట్టి వారు కేవలం బద్ధకస్తులుగా మరియు పొగడదగనివారిగా మారారు.

పరిస్థితులు మారవలసియున్నదని ఆమె ఎరిగియున్నది కాబట్టి ఆమె తనగురించి దిగులుపడకుండా తనను గురించి తాను జాగ్రత్తతీసుకోవాలని గ్రహించింది. ఆమె తన కుటుంబమును గురించి జాగ్రత్త తీసుకుంటూనే వారు తమకొరకు చేసుకోవలసిన వాటిని ఆమె చేయలేదు. ఆమె నెమ్మదిగా తన పిల్లలతో కలిసి కూర్చుని వారి బాధ్యతలను గురించి

వారికి వివరించుట ప్రారంభించింది మరియు ఆమె తన సమతుల్యతను కోల్పోతుంది కాబట్టి పరిస్థితులు మారవలసియున్నదని వారికి తెలియజేసింది. ఆమె దేనిని ఆశించిందో దానిని చేయవలసినదిగా వారిని హెచ్చరించింది మరియు వారి భాగమును వారు చేయని యెడల జరిగే పర్యవసానమును కూడా వివరించింది.

మాగీ తాను ఆనందించగలిగే కొన్ని విషయాలను చేయడం ప్రారంభించింది. జేమ్స్ మరియు అతని కుటుంబం సభ్యులు ఆమె తప్పులను చూపినప్పుడు ఆమె నెమ్మదిగా మరియు ప్రేమతో "నేను ఆనందించే జీవితాన్ని కలిగియుండే హక్కు నాకుంది" అని చెప్పింది మరియు కేవలం తనకు ఆనందాన్ని కలిగించే మరియు దేవుడు అనుమతించిన వాటిని చేయడం మొదలుపెట్టింది. ఈ క్రియలతో కూడిన మెట్టులు ఆమె తీసుకున్నందున ఆమె చేదు అనుభవాల్లో నుండి బయటపడగలిగింది. ఆమె ఇంకనూ జేమ్స్ వద్దనుండి ప్రేమను పొందుకోవాలని తపిస్తుంది గానీ దానిని కేవలం దేవుడు మాత్రమే చేయగలడని గ్రహించింది. జేమ్స్ మంచి సదుపాయకుడు మరియు అనేక మార్గాల్లో అతడు మంచి భర్త కాబట్టి మాగీ జేమ్స్‌లో లేని విషయాలపై కాక అతనిలో ఉన్న మంచి విషయాలపై ఆమె దృష్టినుంచడం ప్రారంభించింది.

ఆమె ఇంట్లో లేక పిల్లలకు జేమ్స్ నుండి ఏదైనా కావాలని ఆమె కోరుకున్నప్పుడు అతనిని అడగకపోతే చేయడని తెలుసుకాబట్టి కోపమును ప్రదర్శించకుండా కేవలం అవసరమైనదానిని చేయమని చెప్పేది. స్త్రీలు తమకు అవసరమైనదానిని పురుషులు తెలుసుకుని చేయాలని ఆశిస్తారు కానీ వారిలో అనేకమంది మనస్సును చదివేవారు కాదని ప్రకటిస్తూ, నేను ఏదైనా నీకు చేయాలి అని అనుకుంటే, నాకెందుకలా చెప్పలేదు? అని అంటారు.

ఈ మార్పులు మాగీలో చాలా గొప్పగా సహాయపడ్డాయి. కేవలం ఆమెను గురించి ఆమె ఆలోచించకుండా మరియు జేమ్స్ ఆమె కోసం చేయనివాటిని గురించి ఆలోచించడం మానేసి ఆయన గురించి ప్రార్థించింది మరియు ఆయన పెరిగిన విధానంలో మంచి ఉదాహరణలేదని జ్ఞాపకం చేసుకోవడం మొదలుపెట్టింది. ఆమె కథ ఇంకనూ అభివృద్ధిలో ఉన్నది కానీ, ఆమె ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది మరియు ఆమెకు అప్పుడప్పుడు ప్రోత్సాహాన్నిస్తున్నాడు. వారు అభివృద్ధి పొందుతున్నారని ఇక్కడ కనపడుతున్నది మరియు దేవుని మార్గములు పనిచేస్తాయనుటకు ఇది ఋజువైయున్నది.

## విశ్వాసము ఆటంకపరచబడింది

మాగీ జేమ్స్ కొరకు సరిగ్గా ప్రార్థన చేయుటకు ముందు తన హృదయములోని క్షమించలేనితనమును వెళ్లగొట్టవలెను. మన హృదయమును క్షమించలేనితనముతో నిండియున్నట్లయితే మన విశ్వాసము పనిచేయదు. మిలియన్లమంది ప్రజలు ఇతరులు

మార్చబడవలెనని ప్రార్థిస్తుండగా వారి ప్రార్థనలకు జవాబురావడంలేదని ఆశ్చర్యపడుతున్నాను కానీ వారు తమ హృదయములలో కోపమును పెట్టుకొని ప్రార్థించుచున్నారు అందుకే ఆ ప్రార్థనలు జవాబులేకుండా ఉన్నాయి.

> మీకు ఒకనిమీద విరోధ మేమైనను కలిగియున్న యెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి. అప్పుడు పరలోకమందున్న మీ తండ్రియు మీ పాపములు క్షమించును.
>
> *మార్కు 11:25-26*

విశ్వాసము ప్రేమ ద్వారా శక్తినిపొంది పనిచేయును (గలతీయులకు 5:6). విశ్వాసములో ప్రవహించే శక్తి ఏదియు లేదు. ప్రేమలేని చోట దానికి శక్తిలేదు. ఆహా, తమ కనికరము మరియు క్షమాపణలు చేదును మార్పిడి చేస్తాయని ప్రజలు మాత్రమే నమ్ముతారు. ప్రజలు తప్పుచేసినప్పుడు వారు మనలను గాయపరచుటకంటే తమను తామే ఎక్కువగా గాయపరుచుకుంటారు. సత్యము మన హృదయములో ప్రజలయెడల దయ మరియు ధీర్ఘశాంతముతో నింపబడునుగాక.

ఇక్కడ క్షమించలేనితనము వలన నాశనమయ్యే ఫలితాలను ఇక్కడ క్లుప్తంగా జ్ఞాపకం చేసుకుందాము:

మనము క్షమించుటకు నిరాకరించినయెడల మనము దేవుని వాక్యమునకు అవిధేయులముగా ఉంటాము.

మన జీవితములో సాతానుడు అన్ని రకముల సమస్యలను కలిగించునట్లు ద్వారమును తెరచుచున్నాము.

ఇతరులయెడల ప్రేమ ప్రవాహమునకు అడ్డంకును కలిగించుచున్నాము. మన విశ్వాసమునకు ఆటంకము కలిగించబడి మన ప్రార్థనలకు ఆటంకములు కలుగుచున్నవి.

మనము బాధతోనిండి ఆనందమును పోగొట్టుకుంటాము.

మన వైఖరులు విషముతో నిండి మనము కలిసే వారందరిమీద విషమును వెదజల్లుచున్నాము.

మన చేదు అనుభవాలకు మనము చెల్లించుచున్న వెల ఖచ్చితముగా యోగ్యమైనది కాదు. క్షమించలేనితనము నాశనకరమైన ఫలితాలను కలిగియుంటుంది కాబట్టి మీకు మీరే ఒక ఉపకారమును చేయండి..క్షమించండి!

అధ్యాయము

# 10

# *నేను క్షమించాలనుకుంటున్నాను, కానీ ఎలా క్షమించాలో నాకు తెలియదు*

గాయపడినవారితో క్షమించమని చెప్పుట సులభమేకానీ, ఎలా క్షమించాలో వారికి తెలియకపోతే ఏం చేయాలి? నా దగ్గరకు చాలా మంది మరలమరల వచ్చి వారు తమ శత్రువులను క్షమించునట్లు ప్రార్థన చేయమని అడుగుతారు. వారు నిజాయితీగానే అడుగుతారు కానీ అందులో విజయం పొందలేకపోతున్నారు. మనలను గాయపరచిన వారిని క్షమించుటలో మనము విజయమును అనుగ్రహించునట్లు ఒక ప్రక్రియద్వారా వెళ్ళాలి.

ప్రార్థన బలమైనది గానీ మనము క్షమించునట్లు *ప్రార్థనకంటే ఎక్కువగా పనిచేయవలసియున్నది.* మనము ప్రార్థించినప్పుడు దేవుడు ఎల్లప్పుడు తనవంతు చేస్తాడు కానీ, చాలా సార్లు మనమే మన వంతు చేయుటలో విఫలమై దేవుడెందుకు నా ప్రార్థన ఆలకించుటలేదని కలవరపడతాము. ఉదాహరణకు, ఒక వ్యక్తికి ఉద్యోగము అవసరమైనప్పుడు అతడు ఒక ఉద్యోగమును అనుగ్రహించుమని దేవునిని అడుగుతాడు కానీ అతడు ఉద్యోగాల్లో విజయం పొందునిమిత్తము బయటకు వెళ్ళి అనేక కంపెనీలకు దరఖాస్తు పెట్టుకొనవలెను. ఇదే సూత్రము క్షమాపణకు వర్తిస్తుంది.

# కోరిక

మన శత్రువులను క్షమించుటకు మనము తీసుకొనవలసిన మొదటి మెట్టు దానిని చేయాలనే బలమైన కోరికను కలిగియుండుటయే. మనము దేనినైతే చేరుకోవాలనుకుంటామో దానిని చేరుకొనుట మన కోరిక మనలను సిద్ధపరుస్తుంది. ఒక వ్యక్తి 50 పౌండ్లు తగ్గాలని బలమైన కోరిక కలిగియుండినియెడల అతని కోరిక బలమైనది కానియెడల అతడు విజయం సాధించలేడు. ఎందుకు? అతనికి ఆకలి వేసినప్పుడు జాగ్రత్తపడుట మరియు ఆకలి వేసినప్పుడు అధిక కాలరీలు గల ఆహారములను తినేవాళ్ళను చూస్తున్నప్పటికీ వాటికి వద్దని చెప్తూ ముందుకు సాగాలనే కోరికను కలిగియుండాలి. ఇటీవల 60 పౌండ్లు తగ్గిన నా స్నేహితురాలిని గురించి నాకు తెలియును. అది చేయుటకు ఆమె దాదాపు సంవత్సరం పాటు క్రమశిక్షణను పాటించవలసివచ్చింది మరియు ఇప్పుడు కూడా ఆమె తన చెడు అలవాట్లుకు తిరిగివెళ్ళకుండునట్లు ఆమె తనను తాను క్రమశిక్షణకు అలవరచుకోవలసి యున్నది. ఆమెను ఏది ప్రోత్సహించింది? ఆమె అనుదినము తినే ఆహారముకంటే ఎక్కువ ఆహారము తినాలని ఆమెకు ఉన్నది కానీ ఆమె కోరిక ఏదనగా సరియైన బరువును కలిగియుండాలనే ఆశ, తాను తినాలనే ఆశకంటే బలమైనదిగా ఉన్నది.

మనము దీనిని ఎదుర్కోవాలని ఇష్టపడము కానీ, వాస్తవముగా మనము దేనినైతే చేయాలని అనుకుంటామో ఆ కోరిక బలమైనదైనయెడల దానిని మనము చేస్తాము. “నేను చేయలేను” అనుటకు అర్థం “నాకు చేయాలని లేదు అని అర్థం.” మన జీవితాలలో సమస్యకలిగిన విషయాలపై బాధ్యతను తీసుకొనుటకు మనలో ఎవ్వరు ఇష్టపడరు. మనము ఎక్కువగా సాకులకు మరియు నిందలకు అవకాశమిస్తాము కానీ, వాటిలో ఏదియు మనలను స్వతంత్రులనుగా చేయదు.

ప్రజలు ఉద్యోగవిరమణ సమయమునకు వచ్చేటప్పటికి ఆర్థిక భద్రత కొరకు వారు సంవత్సరాల తరబడి చాలా ధనమును సమకూర్చుకుంటారు, వారు తమను క్రమశిక్షణలో ఉంచుకొనుటకు దీనిని చేయునట్లు బలమైన కోరికను కలిగియున్నారు. భవిష్యత్తు కొరకు దేనినైతే సమకూర్చుకోవాలనుకుంటున్నారో దానిని చేయునట్లు వారు కొన్నింటికి కాదని చెప్పవలెను.

బలమైన కోరికలు మన జీవితములో ప్రతి పరిస్థితిలో ఫలితాలను ఉత్పత్తిచేస్తాయి మరియు ఏమాత్రము మినహాయింపు లేకుండా చేదు, ఆగ్రహము మరియు క్షమించలేని తనము నుండి విడిపిస్తాయి. మీకు ఎటువంటి కోరిక లేనియెడల మీరు దానికొరకు దేవునిని అడుగుట ప్రారంభించండి ఎందుకంటే సమస్త విజయమునకు అదియే పునాది.

దేవుని వాక్యమును అధ్యయనము చేయనంతవరకు నన్ను వేధించిన నా తండ్రిని క్షమించుటకు నేను ఎటువంటి కోరికను కలిగియుండలేదు. నేను ఒక్కసారి దానిని అధ్యయనం చేసిన తరువాత నేను క్షమాపణయొక్క ప్రాముఖ్యతను చూసియున్నాను మరియు నేను దానిని చేయుట దేవుని చిత్తము. దేవుడు నన్నెంతగా క్షమించాడనే విషయమును నేను గ్రహించాను మరియు ఆయన నాకు చేసిన దానికంటే, ఆయన నేనేమి చేయాలని ఆశిస్తున్నాడనే విషయమునకు ఏమాత్రము తేడాలేదు. దేవుని వాక్యములోని శక్తి ఈ విషయములో నేను విధేయత చూపాలనే ఆశ నాలో ఉద్భవించింది మరియు ఇది మీకు కూడా జరుగుతుందని నేను నమ్ముతున్నాను. మీ శత్రువులను క్షమించాలనే ఆశ నీలో లేనప్పుడు దానిని గురించి దేవుని వాక్యము చెప్పే ప్రతి విషయమును అధ్యయనం చేయండి మరియు మీ హృదయము తప్పక మార్పు చెందునని నేను నమ్ముతున్నాను. మీరు క్షమించాలని మరియు ఒకసారి మీరు ఆశించినట్లయితే ప్రక్రియ ప్రారంభమవుతుంది.

## నిర్ణయించుకొనుము

మీరు క్షమించాలనే కోరికను కలిగియున్నప్పుడు మీరు దానిని చేయుటకు నిర్ణయించుకోవాలి. ఆ నిర్ణయము ఉద్రేకపూర్వకమైనదైయుండకూడదు గానీ అది సామాన్యంగా పిలువబడే విలువైన “ఖచ్చితమైన నిర్ణయముగా.” ఇటువంటి నిర్ణయిము భావనలు మారినప్పుడు అవి మారదు. క్షమించుటయనే శైలిని కలిగియుండే స్థిరమైన నిర్ణయమే ఇది. ఈ నిర్ణయము మీరు సరియైన మార్గమని తలంచిన రీతిలోనే వెంటనే మారుతుందని అర్ధము కాదు మరియు మీరు ప్రజలను క్షమించుటను పూర్తిచేయుట అంత సులభమైన పనికాదు. కొంతమందిని అనేకసార్లు ఒకే విషయము నిమిత్తము మరలా మరలా క్షమించవలసి యుంటుంది మరియు దానిని చేయుట ఖచ్చితముగా సులభమైన విషయం కాదు. మనము దానిని చేయుట ద్వారా ఎలా భావిస్తామో దానికంటే దానిని ఉద్దేశ్యపూర్వకముగా చేయవలెను.

నా తండ్రి తన ప్రవర్తనంతటిలో చాలా దురుసువ్యక్తి మరియు విచారకరముగా నేను ఆయనవలె ఎక్కువగా మారాను. నేను ప్రపంచమంతటిలో అందరికంటే చివరిగా ఆయనవలె ఉండాలనుకునే వ్యక్తిని కానీ నేను కొన్ని విధానాలలో అలా ఉండేదాన్ని. నా క్రియలు మరియు నా స్వరము తరుచూ దురుసుగా ఉండేవి మరియు మరలా మరలా దేవుడు నాలో పనిచేయుచూ నా కఠినమైన మరియు విరిగిన హృదయమును కట్టుచున్నప్పుడు డేవ్ నన్ను క్షమించవలసి వచ్చేది. నా స్వస్థతకు సమయం పట్టింది మరియు డేవ్ చాలా సహనం చూపించవలసివచ్చింది కానీ ఆయన తన స్వంతగా దానిని చేయవలసిన అవసరతరాలేదు. నా బలహీనతలు సహించునట్లు దేవుడు ఆయనకు కృపను అనుగ్రహించాడు మరియు ఆయన తన కృపను అనుగ్రహించును నీ జీవితములోని ప్రజలతో కూడా ఈ విధంగా పనిచేయుటకు.

కొన్నిసార్లు నేను చేసినట్లుగానే నాతో చేసిన వారిని నేను ఇప్పుడు ఎదుర్కొంటున్నాను మరియు డేవ్‌నాతో ఎలా ప్రవర్తించాడో దానిని నేను జ్ఞాపకం తెచ్చుకొని వారితో నేను ఆ విధంగానే ప్రవర్తించవలసియున్నది. అది అంత సులభంకాదు మరియు నేను దానిని చేయుట నాకు ఇష్టములేకపోయినప్పటికీ దేవునికి విధేయత చూపుటకు మరియు చేదుతో మరియు కోపముతో జీవించకుండుటకు నేను ఖచ్చితమైన నిర్ణయమును తీసుకున్నాను. దేవుడు మనకు అనుగ్రహించిన అందమైన బహుమానములలో ఒకటి క్షమాపణ మరియు మనము ఇతరులకు దానిని ఇచ్చుటకు మనము సిద్ధపడినప్పుడు అది మన జీవితమునకు సౌందర్యము, సమాధానము, ఆనందము మరియు శక్తిని చేకూరుస్తుంది.

దేవుడు మనకు తన వాక్యము ద్వారా యథార్ధముగా జీవించమని హెచ్చరిస్తున్నాడు కానీ ఆయన చెప్పేదానిని చేయమని ఎప్పుడూ బలవంతపెట్టడు. ఆయన మనలో ప్రతి ఒక్కరికీ ఎంపిక చేసుకొనుటను అనుగ్రహించాడు. నా జీవితములో అనేకసార్లు నేను నిజంగా ప్రజలు యథార్ధమైన పనులు చేయాలని ఆశిస్తాను గానీ, తరువాత నాకు జ్ఞాపకం వస్తుంది ఏదనగా దేవుడు ప్రతి ఒక్కరికి ఎంపికను చేసుకునే అధికారమును అనుగ్రహించాడని మరియు మనము ఆనందకరమైన జీవితమును కలిగియుండునట్లు యేసు మనకొరకు మరణించాడు కాబట్టి మనము యథార్ధముగా జీవించుటకు ఎంపిక చేసుకోవాలని ఆయన ఇష్టపడుతున్నాడు.

మనం ఏ సమయంలోనైనా దేవునికి విధేయత చూపించినప్పుడు మనము మన కొరకు ఒక ఉపకారమును చేసుకొనుచున్నాము ఎందుకనగా మనం దేనిని చేయాలని దేవుడు మనకు చెప్తున్నాడో అది మన ప్రయోజనము నిమిత్తమే. నేను అనేకసార్లు దేవుడు నాకేది చేయమని చెప్పినా అది కష్టతరమైనదని నేను భావిస్తాను. మనలో ప్రతి ఒక్కరూ మన స్వంత ఎంపికను చేసుకోవాలి; మనకోసం ఎవరూ ఎంపికచేయరు. మనము క్షమించునట్లు విలువైన నిర్ణయమును ప్రతిఒక్కరూ తీసుకొనవలెనని నేను అర్థిస్తున్నాను. ఒక్కసారి మీరు దానిని చేసినట్లయితే మీరు క్షమాపణలో తరువాత మెట్టును చేరుకొనుటకు సమీపిస్తారు.

## ఆధారపడుము

ఇతరులను క్షమించుటలోని తరువాత మెట్టును చేరుకునే ప్రక్రియలో మీరు తీసుకున్న ఖచ్చితమైన నిర్ణయమును ఆచరించుటకు పరిశుద్ధాత్మపై ఆధారపడుము. కేవలం నిర్ణయించుకొనుట మాత్రమే చాలదు. అది చాలా ప్రాముఖ్యమైనది కానీ కేవలం అదియే చాలదు. ఎందుకనగా స్వశక్తి మాత్రమే పనిచేయదు. మనలో నివసించే మరియు దేవుడు చిత్తమును చేయునట్లు మనకు ఎల్లప్పుడు సహాయపడే దేవుని ఆత్మనుండి దైవిక శక్తి మనకు అవసరము.

దేవుని రాజ్యములో స్వాతంత్ర్యము అనునది ఆకర్షించే విషయము కాదు మరియు పనిచేయునది కూడా అది ఒక్కటే కాదు. మనము మన చిన్నారులను స్వతంత్ర్యముగా నిలబడవలెనని మరియు ఎదగాలని కోరుకుంటాము కానీ, మనము దేవునితో ఎదుగుతున్నకొలదీ లేక ఎంతగా ఆత్మీయ పరిపక్వతను కలిగియుంటామో మనము అంతగా దేవునిపై ఆధారపడతాము. మనము దేవునితో నడిచే మన మార్గములో దీనిని కోల్పోయినట్లయితే మనము ఎల్లప్పుడూ విసిగిపోతాము. బైబిలు పిలిచే శరీర కార్యములు అను అంశములను దేవుడు ఆశీర్వదించడు, ఎందుకనగా మానవుడు దేవుని విడిచిపెట్టి పనిచేయుటకు ప్రయత్నిస్తున్నాడు. మనము దేవుని చిత్తమును చేయుటకు మనము కష్టపడి ప్రయత్నిస్తున్నయెడల, దానికి విజయం కలుగజేయునట్లు దేవునిపై ఆధారపడవలెను. మీ పనుల భారమును యెహోవా మీద మోపుమని దేవుని వాక్యము మనలను ప్రోత్సహిస్తున్నది. (సామెతలు 3:6). దీని అర్థమేదనగా మనము చేయతలపెట్టిన ప్రతికార్యములోనూ ఆయనను ఆహ్వానించి మనము ఆయన సహాయం లేకుండా విజయం సాధించుట అసాధ్యమని ఆయనతో చెప్పుటయే.

మనము మానవులము గనుక స్వతంత్రులుగా ఉండుటకు మరియు నిజముగా మన స్వంతగా అన్నింటిని చేయుటకు ముందడుగు వేస్తాము కానీ, ఈ స్వతంత్రవైఖరి అంత సులభముగా ఎప్పుడు రాదు.

జెకర్యా 4:6లో శక్తిచేతనైనను, బలముచేతనైనను మన యుద్ధములను గెలవలేము కానీ కేవలం దేవుని ఆత్మ ద్వారా మాత్రమే జరుగునని మనకు బైబిలు బోధించుచున్నది. దేవుడు మనకు కృపను అనుగ్రహించును అదేదనగా మనము చేయవలసిన పనిచేయుటకు ఆయన అనుగ్రహించు శక్తియే.

> ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు.
>
> *యోహాను 15:5*

యోహాను 15:5వ వచనము బైబిల్‌లోని చాలా ప్రాముఖ్యమైన వచనమని నేను నమ్ముతాను. ఈ ఒక్క వచనమును అర్థం చేసుకొనుటపై అనేక ఇతర విషయములు ఆధారపడియున్నాయి, ఈ వచనము యొక్క అర్థమేదనగా దేవుడు మనలను ఏదైనా చేయమని పిలిచినయెడల లేక ఏదైనా చేయమని ఆజ్ఞాపించినయెడల నేను ఆయనపై ఆధారపడనియెడల నేను దానిని చేయలేను. ఆయన మనలను మంచి ఫలములను ఫలించమని, మంచి కార్యములను చేయమని కోరుతున్నాడు కానీ, మనము సంపూర్తిగా ఆయనపై

ఆధారపడనియెడల దానిని చేయలేము. మనలను అవమానపరచిన వారిని వెంటనే క్షమించుటయనునది దేవునికిష్టమైన కార్యము మరియు అది ఆయనను సంతోషపెట్టును, ఆయన సహాయము మరియు ఆయన బలము నిమిత్తము మనము అడుగనియెడల దానిని మనము చేయలేము.

మీరు చేయుటకు ప్రయత్నించుచున్న పనులలో మీరు విజయం సాధించనిచో మీరు విసిగిపోతున్నారా మరియు మీరు చేయుచున్న పనులు దైవసంబంధమైనవని మీరు ఇంకనూ నమ్ముతున్నారా? మీ సమస్య స్వంత తలంపుల మరియు స్వఅధారిత వైఖరియైనా కావచ్చు. మరే సహాయం లేకుండా మనందరము ఎందుకు మన స్వంతంగా పనులు చేయాలనుకుంటున్నాము? మనము కేవలం మనకు పేరుతెచ్చుకోవాలనే తలంపుతో మరియు మనము సాధించినవాటిమీద మనము గర్వపడుటకు ఇలా చేయుటకు ప్రయత్నిస్తాము కానీ దేవుడు మనము సాధించు సమస్తములో దేవునికి ఘనతరావాలని మరియు ఆయన మనలను తాను చేయు పనులలో మనలను వాడబడే పాత్రలనుగా ఉండుటకు అనుమతించాడని మనము ఆయనకు కృతజ్ఞతలు చెల్లించాలని కోరుతున్నాను.

మనము యధార్థమైన పనులను చేయగలము మరియు మనము ఇంకనూ దానిని సమయానుకూలముగా చేయుటకు విఫలమవుతుంటాము. బైబిల్ మనకు తెలియజేయున దేమనగా మన ఆత్మసిద్ధమే కానీ శరీరము బలహీనము (మత్తయి 26:41). దీనిని నేర్చుకొనుట మనకు ప్రాముఖ్యమైనది. ప్రతి పని ప్రారంభంలో దేవుని వద్దకు వెళ్ళి ఆయన సహాయమును అడుగునట్లు ప్రార్థనలో ఆయన సన్నిధికి వెళ్ళుట మనకు ఎంతో సహాయకరముగా ఉంటుంది. మా ప్రయత్నములు వ్యర్థంగా పోకుండా మరియు మన పతనములలో విసిగిపోకుండా సహాయపడతాయి. మా ఆఫీసులో వేలకొలది టెలివిజన్ కార్యక్రమములు రికార్డు చేయబడ్డాయి అయినప్పటికీ మేము ఏ ఒక్క కార్యక్రమము కూడా ప్రార్థనలేకుండా ప్రారంభించలేదు. శారీరక సంబంధమైన ప్రయత్నములలో సఫలతలేదని గుర్తించుటకు నాకు అనేక సంవత్సరములు పట్టింది, సహాయపడే ఒకే ఒక కార్యక్రమము ఏదనగా అది కేవలం దేవునిపై ఆధారపడుటయే.

నేను ఒకసారి చర్చికి వెళ్ళినప్పుడు ఒక విషయముపై చాలా శక్తివంతమైన వర్తమానమును వినినప్పుడు నేను మారవలసియున్నదని నా ఆత్మలో నేను ఒప్పుకున్నాను. తరువాత నేను ఇంటికి వెళ్ళినప్పుడు మారుటకు ప్రయత్నం చేయుట పడిపోవుట ప్రతిసారి జరుగుతూ ఉండేది. తరువాత నేను నా ప్రణాళికలో దేవునిని ప్రక్కనపెట్టి పనిచేయుచున్నాని నేను గుర్తించేంతవరకు నేను చాలా కలవరముతో ఉండియున్నాను. నేను ఆయన చిత్తమును చేయుచున్నాననే ఆలోచనలోనే ఉన్నాను కాబట్టి నేను విజయం సాధిస్తానని అనుకునేదానిని. సమస్తము జరుగునట్లు నేను దేవునిపై ఆధారపడకపోయినట్లయితే మరియు ఆయన చేసిన

దానికి నేను ఆయనను మహిమపరచకపోయినట్లయితే నేనేది చేసినను విజయవంతం కాదని నేర్చుకున్నాను.

నిజముగా దేవునియందు విశ్వాసముంచే చాలామంది ప్రజలు ఎప్పుడూ మంచి క్రైస్తవులుగా ఉండుటకు ప్రయత్నిస్తూ విసిగిపోతుంటారు ఎందుకంటే వారు సత్యమును అర్థం చేసుకొనరు. నేను అనేక సంవత్సరములు మంచిగా ఉండునట్లు ప్రయత్నిస్తూ అనేక సంవత్సరములను వ్యర్థం చేశాను కానీ, దేవునిపై పూర్తిగా ఆధారపడుటలో విఫలమయ్యాను గనుక నేను ఇటువంటి భావనలో ఉన్నాను. దేవునిపై ఆధారపడుటను గురించి అనేక లేఖనములను మరియు కొంతమంది ఆధారపడక నష్టపోయినవారిని గురించి మరియు ఆధారపడి మేలుపొందిన వారిని గురించి బైబిల్‌లో అనేక లేఖనములను చూస్తాము.

యెషయా ప్రవక్త ప్రజలలో నాసికా రంధ్రములలో ఊపిరికలిగిన నరుని, మరణించే మానవునిమీద నమ్మికయుంచుట ఆపుమని ప్రజలతో చెప్పాడు (యెషయా 2:22). ప్రజలకు దేవుడు విజయమును అనుగ్రహించునట్లుగా ఆయనపై ఆధారపడమని కోరుతున్నాడు. యెషయా ప్రవక్త ద్వారా ఆయన పంపిన సందేశము కేవలం బలవంతుడైన దేవునిని వదిలిపెట్టి బలహీనుడైన మానవునిమీద ఎందుకు ఆధారపడలెను?

ప్రవక్తయయైన యిర్మీయా కూడా తాను పరిచర్య చేయు ప్రజలకు దాదాపు ఇదే సందేశాన్ని అందించాడు. నశించిపోయే మానవునిమీద మన నమ్మికయుంచి దేవునికి దూరంగా వెళ్ళుటవలననే మనము శపించబడుతున్నామని ఆయన చెప్పాడు. మనము దేవునిపై నమ్మికయుంచి, ఆధారపడి మరియు సంపూర్ణ నిరీక్షణ ఆయనలో ఉంచినప్పుడు మనము అత్యంత ఆశీర్వాదములను పొందుకుంటాము (యిర్మీయా 17:5,7).

అపోస్తలుడైన పౌలు గలతీయులకు వ్రాస్తూ పరిశుద్ధాత్మతో వారి ఆత్మీయ జీవితమును ప్రారంభించిన తరువాత వారి శరీరముతో పరిశుద్ధతలోనికి వెళ్ళగలరని ఆలోచించగలరా అని ప్రశ్నించాడు (గలతీయులకు 3:3)? దానికి కాదు వారు చేయలేరు అను ఖచ్చితమైన జవాబే వస్తుంది. వారు ఆత్మీయపరిపక్వతలోవుండికూడా పరిశుద్ధాత్మ మీద వారు ఆధారపడనియెడల వారు పడిపోతారని పౌలుకు తెలియును మరియు మనము కూడా సమస్తమును మన స్వంతంగా చేయుటకు ప్రయత్నించినయెడల మనము మన శతృవులను క్షమించుటకు దగ్గరనుండి దానిని చేయుటకు దేవుని శక్తిపై ఆధారపడనియెడల మనము విఫలమైపోతాము.

కాబట్టి క్షమించుటయనే ప్రక్రియ ద్వారా పనిచేయుటకు మూడుమెట్లు ఏవనగా ఆశను కలిగియుండుట, నిర్ణయించుకొనుట మరియు ఆధారపడుట. ఒక్కసారి మీరు ఈ మూడింటిని చేసినట్లయితే మీరు తరువాత మెట్టునకు ఎదగగలరు.

## మీ శత్రువుల కొరకు ప్రార్థించుట

మన శత్రువుల కొరకు ప్రార్థించుమని మాత్రమే దేవుడు మనకు చెప్పుట కాక వారిని ఆశీర్వదించుమని మరియు శపించవద్దని కూడా చెప్పియున్నాడు. ఆహా! ఇది మనకు అన్యాయముగా అనిపించలేదా? తమ శత్రువులను ఆశీర్వదించమని ఎవరు ప్రార్థించాలని కోరుకుంటారు? మనము దేవుని వాక్యమును కాకుండా మన స్వంత తలంపులనే అనుసరిస్తూవుంటే మనలో ఎవరూ అలా ప్రార్థించలేరు.

> నేను మీతో చెప్పునదేమనగా మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి. ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతిమంతులమీదను వర్షము కురిపించు చున్నాడు.
>
> *మత్తయి 5:44-45*

వీటిలో ఏదియు మనము ఇతరుల కాళ్ళ క్రింద పట్టవలె ఉండి వాళ్ళు మనపై నడుచుటకు చెప్పుటలేదు మరియు వారి చెడు ప్రవర్తనను బట్టి వారిని సరిదిద్దకూడదని కూడా చెప్పలేదు. ఇతరులను క్షమించుటయనునది వారియెడల మన హృదయవైఖరిమీదనే ఆధారపడి యుంటుంది. ఇతరులు యేసును అవమానించారని ఆయన ఎప్పుడూ ఎవరినీ ఆవమానించలేదు. మృదువైన ఆత్మతో ఆయన వారిని సరిదిద్దాడు మరియు వారికొరకు ప్రార్థించుట మరియు ప్రేమించుటలో కొనసాగుతూ వచ్చాడు.

మనము చెడుకు ప్రతిగా చెడును మరియు అవమానమునకు ప్రతిగా అవమానమును ఇచ్చుటకు మనము ఇక్కడలేము (1 పేతురు 3:9). దానికి ప్రతిగా మనము వారికొరకు వారి క్షేమము, సంతోషము మరియు భద్రతకొరకు ప్రార్థించవలెను మరియు నిజముగా వారియెడల జాలిని మరియు ప్రేమను కూడా కలిగియుండవలెను. మనము మరియొకసారి మన శత్రువులు చెడు చేయుట ద్వారా మనకు ఏం జరుగుతుందనే విషయమును మనము ఆలోచించక వారికి వారు ఏవిధంగా హానికలిగించుకుంటున్నారనే విషయమును గురించి భారమును కలిగియుండవలెనని మనకు ఇది గుర్తుచేయుచున్నది. మనము దేవునికి విధేయత చూపి ఆయనయందు నమ్మికయుంచినట్లయితే మనకు ఎవరూ నిజముగా మనకు హానిచేయలేరు. వారు మన భావనలను గాయపరచవచ్చు కానీ దేవుడు ఎల్లప్పుడూ మనలను స్వస్థపరచుటకు సిద్ధముగా ఉన్నాడు.

ప్రజలు తమ ప్రవర్తనను గురించి దేవునివద్దనుండి ప్రత్యక్షతను పొందుకొనునట్లు వారికొరకు ప్రార్థించండి ఎందుకంటే వారేమి చేయుచున్నారో వారికి తెలియదు గనుక

వారు మోసపరచబడవచ్చు. మీ శత్రువుల క్షేమము గురించి మాట్లాడుతూ వారిని ఆశీర్వదించండి. వారి పాపమును కప్పండి మరియు దానిని తిరిగి ప్రస్తావించకండి మరియు దానిని గురించి పుకారు రేపకండి.

మన శత్రువులను గురించి ప్రార్థించుటలో విఫలమగుటయనునది క్షమాపణా ప్రక్రియలో విఫలమగుటకు ప్రధాన కారణము. మనము క్షమించుటకు ప్రారంభించిన తరువాత దేవుడు మనలను చేయమని చెప్పిన ఈ ప్రధాన మెట్టును అధిగమించనియెడల మనము విజయం సాధించలేము. మీలో అనేకమందివలె నేను నాస్నేహితులని భావించిన ప్రజలు చేతులనుండి మానని గాయములను పొందియున్నాను మరియు వారిని గురించి ప్రార్థించుటయనునది ఆశీర్వాదము కాబట్టి పళ్ళను బిగబట్టి చేస్తాము కానీ దానిని చేయుట సరియైనదని నేను నమ్ముతాను. ఎవరైతే క్షమిస్తారో వారు దేవుని శక్తిని కలిగియుండి ఆయనకు ప్రాతినిధ్యం వహిస్తున్నాము.

ఈరోజు మీ శత్రువులకొరకు మీరు ప్రార్థించుట ప్రారంభిస్తారా? మీకు అన్యాయము చేసిన వారికి దీని ద్వారా మొదటి స్పందనను ఇచ్చేవారుగా మారునట్లు మీరు ఈ సూత్రమును ఆచరించుట ప్రారంభిస్తారా? మీరు దీనిని చేయుటకు అంగీకరించినయెడల, మీరు దేవుని ముఖము మీద మరియు అలాగే మీ ముఖము మీద చిరునవ్వును ఉండేట్లు సహాయ పడగలరు. ఎప్పుడైనా దేవునికి మనము విధేయత చూపుటద్వారా మనకు మనమే ఉపకారము చేసుకొనుచున్నారు.

క్షమించుటయనే ప్రక్రియలోని చివరిమెట్టు ఇతరులను క్షమించుటయనే సంపూర్ణ ఆలోచనకు మీ ఉద్రేకములు ఎలా స్పందిస్తున్నాయనే విషయమును అవగాహన చేసుకొనుటయే. దీనిని సులభతరముగా చెప్పాలంటే, అవి అదుపుతప్పేవంటివి. ఉద్రేకములు ఖచ్చితముగా వారి మనస్సును కలిగియుంటాయి మరియు వాటిని నిగ్రహించకపోయినయెడల అవి మనలను స్వాధీనపరచుకొనును. మీ *ఉద్రేకములనుదాటి జీవించుట* అను పేరుగల పుస్తకమును నేను వ్రాసియున్నాను మరియు మీరు మీ ఉద్రేకములను అవగాహన చేసుకొనునట్లు మీరు దానిని చదవవలెనని నేను సిఫారసు చేస్తున్నాను.

మన ఉద్రేకములు ఎన్నడూ మనలను విడిచి పూర్తిగా వెళ్ళిపోవు కానీ, మనము వాటిని వాడుటను నేర్చుకొనవలెను. మనము చేయునట్లు మనకు ఇష్టము లేకపోయినప్పటికీ సరియైన దానిని చేయునట్లు మనము నేర్చుకొనవలెను. నేను డేవ్‌తో కోపముతో ఉన్నప్పటికీ నేను దేవునితో కలిసి పనిచేయుచున్నాను కాబట్టి నేను డేవ్‌ను ప్రేమించే ప్రక్రియలో ఉన్నాను కాబట్టి అతనితో బాగుగా మాట్లాడుటను నా అనుభవము ద్వారా నేర్చుకున్నాను. దానిని కనుగొనుటకు నాకు చాలా గొప్ప విషయం ఎందుకంటే నా *భావనలు* గాయపడకుండా ఉండేందుకు నా కోపముతో నేను అనేక సంవత్సరములు డేవ్‌తో మాట్లాడకుండా దూరంగా

ఉండేదానిని. అది ఎంతకాలం కొనసాగేదో నాకు తెలిసేది కాదు. కొన్నిసార్లు అది వెంటనే మారిపోయేది ఎందుకంటే డేవ్ త్వరగా క్షమాపణ అడిగేవాడు కానీ, ఆయన కొన్నిసార్లు తాను చేశానని గుర్తించకపోవడం వల్ల లేక నాకు క్షమాపణ చెప్పేవాడు కాదు కాబట్టి దానికి రోజులు మరియు వారాలు పట్టేది. చివరకు నేను నా క్షమాపణను పొందుకుంటే నేను బాగుండేదానిని, నేను ఆయనను సరిగా చూసుకునేదానిని. అది నన్ను కాక నా ఉద్రేకములను నిగ్రహిస్తుంది మరియు అది మనకు దేవునిచిత్తము కాదు.

కోపపడుటకు మన భాగస్వామి చిన్న తప్పు చేస్తే చాలు మరియు అదే మనకు కోపమును తెప్పిస్తుంది కానీ మరి పెద్ద తప్పుల సంగతేంటి? క్షమించాలంటే అది క్రూరమైన నేరమైయుండవలెనా? నన్ను మీరు రెండు సంగతులు చెప్పనివ్వండి మరియు అప్పుడు మీరే నిర్ణయించండి. దీనిని గురించి ఆలోచించి వీటికి మీరెలా స్పందిస్తారో చెప్పండి.

అనేక సంవత్సరాల క్రితం జాయిస్ మేయర్ మినిస్ట్రీస్ ఛీఫ్ మీడియా ఆఫీసర్ జింజర్ స్టేష్ అనే ఆవిడ తన వివాహములో చాలా కష్టములగుండా వెళ్ళినది. గాయపడిన వారికి సహాయపడు నిమిత్తము ఆమె మరియు ఆమె భర్త వారి గాథను ఈ పుస్తకములో పొందుపరచుటకు అంగీకరించారు. వివాహములో గాయపడిన స్త్రీల విషయంలో జింజర్ హృదయం ఎంతగానో సున్నితంగా స్పందిస్తుంది, ఇక్కడ తన అనుభవమును తన స్వంత మాటలతో మనకు తెలియజేసింది:

* * *

మేమిద్దరము చాలా మంచి కాలేజి ప్రేమికులము, 15 సంవత్సరాలు వివాహ జీవితమును కొనసాగిస్తున్నాము మరియు మాకు ఇద్దరు అందమైన కుమార్తెలున్నారు. ఆయన నాకు ఉత్తమ స్నేహితుడు మరియు మా జీవితం చాలా ఆనందంగా గడిచిపోతుంది. కాబట్టి నా భర్త అసభ్యకరమైన చిత్రాలకు బాధితుడైయున్నాడని నేను కనుగొనినప్పుడు ఆయనను గురించి నా భావనలు మరియు మా ఇద్దరిమధ్య ఉన్న సంబంధము బ్రద్దలైపోయింది.

మేమిద్దరము సంతోషముగా లేము మరియు మేము చాలా ప్రేమగల జంట అని నేను అనుకునేదానిని. మేము మా సంఘములో చాలా హుషారుగా పాల్గొంటాము. నేను పరిచర్యలో ఉన్నాను కానీ అదంతా కేవలం కనపడుట మాత్రమే. నేను నాశనమై పోయాను వదిలిపెట్టబడ్డాను.

నేను అనుభవించే భావోద్రేకములు చాలా తీవ్రమై, చికాకునుండి చింతతో కుమిలిపోయే స్థితికి చేరింది. నేను నా జీవితములో ఉత్తముడని తలంచిన వ్యక్తి ఈ విధంగా ఎలా

చేస్తాడు? నేనెలా ఈ విధంగా మోసగింపబడ్డాను? ఇంకా అబద్ధమనేది మరింకా ఏది? భావోద్రేకముల పరంపరలో నాలోని కోపము లోతైన వేరుగా పాతుకుపోయింది.

అతడు ఈ విషయమును నా గృహంలోనికి, వివాహ జీవితములోనికి తెచ్చాడు కాబట్టి నాలోని ఆగ్రహము పెరిగిపోతుంది. అతడు అపనమ్మకముగలవాడని చెప్తే అందరూ నమ్మరుగానీ నాకేమాత్రం దాని విషయంలో సందేహం లేదు. అతని హృదయము మరియు అతని ఆశయంతా నేనేయని అనుకునేదానిని కానీ అది మరోచోటవుంది. ఇతర స్త్రీలు తన జీవితములో చోటుచేసుకున్నారు కాబట్టి అతని హృదయములో లేని కల్పితమైన భావనలను నాముందు కనపరచేవాడు. నేనెలా పోటీచేయాలి? నేనెలా క్షమించాలి? నేనెందుకు ప్రయత్నించాలి?

అతడు కూడా కదిలిపోయాడు. అతడు ఇంతకాలం దాచియుంచిన చీకటిక్రియలు ఇప్పుడు బహిర్గతమయ్యేసరికి సిగ్గుపడ్డాడు మరియు భయపడ్డాడు మరియు ఏలాగో అలా విడిపించబడ్డాడు. దీనికి సహాయపడునట్లు అతడు దేనినైనా చేస్తాను అని వాగ్దానం చేశాడు కానీ అతడు ఏం చెప్పినా నేను లెక్కచేయలేదు. నేను అతనిని మరలా ఎలా నమ్మగలను? నేను చాలా బలముగా ఉన్నాను మరియు మరియొక్కసారి అతడు నన్ను మోసపరచరాదని అనుకున్నాను. నా కోపములో నేను భద్రముగా నివసించునట్లు క్షమించుటకు వ్యతిరేకించునట్లు భద్రతగల స్థలమును నేను కనుగొన్నాను మరియు నేను తిరిగి గాయపరచబడునట్లు అదే నాకు ఆశ్రయముగా ఉన్నది.

నాకోపము సహేతుకమైనది. అసభ్యమైన కార్యములు జరుగుటకు రెండు ఆలోచనా స్థలములు కలవు. ఒక కోణంలో చూస్తే అందులో హానిలేదు, బాధితులుకారు మరియు దాని ద్వారా ఎవరు చింతపడరు. ఇతరులు దానిని తుచ్ఛమైనదానిగా చూస్తారు మరియు దాన్ని తప్పు పట్టేవాళ్ళకు అది సమస్యగా ఉంటుంది మరియు క్రైస్తవులు దానిని గురించి చర్చించుటకు కిరాతకమైనదిగా భావిస్తారు.

ఈ రోతస్థితి నా జీవితమును కుప్పకూల్చినప్పుడు రెండువైపుల ఆలోచనా సరళి తప్పని నాకు తెలుసు. నేను బాధితురాలిని కాబట్టి నేనుకూడా ఇదే స్థితిలో ఉన్నవారిని చూచుట మొదలుపెట్టాను. అటువంటి క్రూరమైన కార్యములలోనుండి వెళ్ళమని ఆలోచించే అనేకమంది క్రైస్తవులు వాటిని నిశ్శబ్ధంగా అనుభవిస్తున్నారు. నేను బయటకు చూడబోవడంలేదు మరియు ఖచ్చితముగా మాట్లాడకుండా ఉండబోవడం లేదు.

నేను కొన్ని నిర్ణయాలను తీసుకొనవలసియున్నది. దీనితో మా వివాహం నిలబడుతుందా? నేను దానిని కోరుతున్నానా? ఇది మా పిల్లలను ఎలా ప్రభావితం చేస్తుంది? వాళ్ళను గురించే నేను భారమును కలిగియున్నాను.

మీరు గుర్తించినా గుర్తించకపోయినా, ఒకవ్యక్తిపై మీరు కలిగియున్న కోపమును మీరు బయటికి వెళ్ళగొట్టకపోతే అది మీ మిగిలిన జీవితమంతటిని పాడుచేస్తుంది. నా పిల్లలకు నేను మంచి తల్లిగా ఉండే సామర్థ్యమును మరియు నా జీవితములో దేవుని చిత్తమును అడ్డుపడుటను ప్రభావితం చేయునట్లుగా నా బాధను నేను అనుమతించను.

క్రీస్తు ఎప్పుడూ నా ఆశ్రయదుర్గముగా ఉన్నాడు మరియు నేను ఆయనపై నా దృష్టిని నిలిపియున్నాను మరియు ఇప్పుడు నా జీవితములో ఆయననే నేను అనుమతించుచున్నాను. నా బాధలో ఆయనను నేను వెదకితిని మరియు ఆయన చూపిన దిశ చాలా స్పష్టమైనది. ఆయన నన్ను అడుగుచున్నది నా కోపము మరియు నా గర్వముకంటే ప్రాముఖ్యమైనది. అదే నాకు జవాబు. ఆయన నన్ను క్షమించమంటున్నాడు.

దానిని చేయుటకు నాలో సామర్థ్యములేదని నాకు తెలియును కానీ, నాలో స్వస్థత ప్రారంభమగుటకు క్షమించుటయనే విత్తనమును నేను వేయాలి. అది కేవలం నిర్ణయమే కానీ భావన కాదు మరియు దేవుడు నాతోకూడా అందులో నడుస్తానని చెప్పాడు. నా భర్తను నమ్మమని దేవుడు నాకు చెప్పుటలేదు గానీ దేవునియందు నమ్మికయుంచమని చెప్తున్నాడు. నన్నెంతగానో క్షమించిన ఆయనను నేనెలా తృణీకరిస్తాను?

అది అనుదిన ఎంపిక మరియు చాలా కష్టమైనది. మనము నమ్మదగినవారముకానప్పటికీ దేవుడు ఎల్లప్పుడూ నమ్మదగినవాడే. ఆయన క్రైస్తవ ఆలోచనకర్త, లెక్క అప్పగించు గుంపు వద్దకు నన్ను నడిపించాడు మరియు నేను విత్తిన క్షమాపణయనే విత్తనము స్వస్థత నా జీవితములో చిగురించి మొగ్గవేయునట్లుగా వికసించింది.

10 సంవత్సరముల తరువాత ఇప్పుడు మేము మంచి కాలేజి ప్రేమికులము, వివాహమై 25 సంవత్సరాలైంది మరియు మాకు దేవునిని ప్రేమించే ఇద్దరు అందమైన కుమార్తెలున్నారు. ఆయన నా ఉత్తమ స్నేహితుడు మరియు మా జీవితం బాగుంది. మా ప్రేమ పూర్ణతకు దూరంలో ఉన్నప్పటికీ మునుపటికంటే బలమైనదిగా ఉన్నది. మేము దేవునితో మాట్లాడుటకు మరియు నమ్మికయుంచుటకు ఎక్కువగా పనిచేస్తాము మరియు అనుదినము క్షమించుకుంటాము.

* * *

జోనాస్ బెయిలర్ అనువారు అమిష్ పిల్లలవలె దేవునియెడల ప్రేమను కలిగియుండి మంచి నైతిక విలువలతో పెరిగారు మరియు ఈరోజు అమిష్ సమాజములో కలిగియున్న గుర్తింపు ఏదనగా క్షమాపణలోని శక్తినిగురించి అమోఘమైన అవగాహన కలిగియుండుట.

జోనాస్ తన మెకానిక్స్ కంపెనీని నడపాలనే తన కలను నెరవేర్చుకొనుటకు అమిష్ సమాజమును వదిలిపెట్టాడు. జోనాస్ అప్పుడప్పుడు ఇలా అంటాడు, "నేను హార్సెస్ కంటే

హార్స్ పవర్‌ను ప్రేమించాను.” అతడు తన ప్రియమైన భార్య అనీని వివాహమాడాడు. ఇప్పుడు అనీ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సుతిమెత్తని జంతికల ఆంటీ అనీగా పిలువబడుతుందని తెలుసుకోవచ్చు.

జోనాస్ మరియు అనీ కలిసి అనీ కుటుంబ పొలములో సాధారణ జీవితమును జీవించారు మరియు వారు చాలా ఆనందముగా జీవించారు. జోనాస్ మెకానిక్ మరియు అనీ తన ఇద్దరు యవ్వనులైన కుమార్తెలు లవోనా మరియు యాంగీలను పెంచుటలో తీరికలేకుండా ఉన్నది. ఎదుగుచున్న సంఘ స్థాపకులుగా అనేకమంది జంటలు తమ తీరిక సమయాల్లో సంఘకాపరితో కలిసి పనిచేస్తారు మరియు ఆయన జోనాస్‌కు మంచి మిత్రుడు. యవ్వన సంఘకాపరులైన విశ్వాసులపై సంఘకాపరి చాలా ఆధారపడియున్నారు. కానీ ఆ రోజుల్లో వారు కలిగియున్న సంతృప్తి లోతైన చీకటిలోనికి కూరుకుపోతున్నది ఎందుకంటే జోనాస్ మరియు అనీల స్వంత పనిగా మారిపోయింది మరియు అదే వారికి జీవితాలను కూడా దాదాపు అక్కడే ముగించేట్టు చేసింది.

అనీ మరియు జోనాస్‌ల జీవితంలో చాలా ఘోరం జరిగిపోయింది మరియు జరిగిన ఘోరమైన రోడ్డు ప్రమాదంలో వారి పంతొమ్మిది నెలల కుమార్తె యాంగీ మరణంతో వారిలో ప్రతి ఒక్కరూ నిశ్శబ్ధంగా రోదిస్తున్నారు. అనీ సంపూర్ణ మానసిక కృంగుదలలోనికి వెళ్ళిపోయింది. యాంగీ మరణంతో కృంగిపోయిన అనీతో కలిసి వాళ్ళ పాస్టరు ప్రార్థించారు. ప్రార్థన తరువాత ఆయనను కాల్‌చేయమని ఆమెతో చెప్పారు. ఏం జరిగిందో అనీ జోనాస్‌కు వివరించింది మరియు జోనాస్ దీనికి అంగీకరించాడు మరియు ఆమె పాస్టరుతో ఆమె కలవడం మంచి తలంపని భావించాడు. జోనాస్ అనీకి సహాయం చేయలేకపోయాడు కానీ తన స్నేహితుడు చేస్తాడని గుర్తించాడు.

మొదటినుండి ఆమె తాను పాస్టరుతో కలవడం సరియైన పద్ధతి కాదని భావిస్తూవుండేది. ఆమె తాను వ్రాసిన విశ్వాస మలుపు అనే పుస్తకంలో తన దినచర్యను గురించి ఇలా వ్రాసింది: యాంగీ గురించి ఆయన మాట్లాడుట, ఆమె మరణించిన దినమును గురించి మరియు నేనెలా భావించానో అనే విషయాలను గురించి మాట్లాడుట నాకెంతో ఊరటనిచ్చింది...నేను వెళ్ళాల్సిన సమయం వచ్చినప్పుడు...పాస్టరు నన్ను మరొకసారి గట్టిగా కౌగలించుకున్నాడు మరియు తలెత్తేసరికి ముద్దుపెట్టాడు...చివరగా అతడు ఇలా అన్నాడు, నేను ఇలా చేయవలసివచ్చింది జోనాస్ నీకు అందించలేనిది నేను నీకు అందిస్తున్నాను. కానీ నేను వాటిని నీకివ్వగలను...నేను నా కారు వద్దకు పరుగెత్తుకొనివెళ్ళి నా హృదయంలో నేను నిశ్చయం చేసుకున్నాను అదేదనగా నేను దీనిని గురించి ఎన్నడూ జోనాస్‌తో చెప్పకూడదు...ఇక నన్నెప్పుడు నమ్మడు.

ఆ రహస్యమును దాచుటయనునది గంభీరమైన తప్పు. ఎవరో కాదుగానీ పాస్టరే అనీ జీవితంలో మాట్లాడుతున్నాడు అతని మాటలకు ఆమె పడిపోయింది. వారి ఆరు సంవత్సరాల

వివాహేతర సంబంధంలో జోనాస్ తన ప్రాణ స్నేహితుని అపనమ్మకత్వమును ఎప్పుడూ ప్రశ్నించలేదు లేక తన భార్యను అతని సొత్తుగా తీసుకున్నందుకు కూడా ప్రశ్నించలేదు.

అనీ తన సంబంధంలోనుండి పూర్తిగా విడుదలైన తరువాత జరిగిన దానిని జోనాస్‌కు చెప్పాలని గుర్తించింది. జోనాస్ ఇలా అన్నాడు "ఆమె అక్కడనుండి వెళ్ళిన తరువాత నేను గోడవైపు తేరిచూశాను. నామనస్సు ఏదో చీకటిలోనికి వెళ్ళిపోతున్నట్లు గుర్తించాను..." నా ప్రార్థన ఇదియే, ఓ దేవా, మరొక రోజు గడిచిపోవుటను నన్ను చూడనియ్యకుము.

తరువాత రోజు వారి చర్చిలో అప్పుడప్పుడు ప్రసంగించే ఒక కౌన్సిలర్‌కు ఫోన్ చేసి జరిగిన దానిని జోనాస్ ఆయనకు వివరించాను. ఆ ఒక్క ఫోన్‌కాల్ ఆయనను క్షమాపణ పథంలోనికి నడిపించింది మరియు అది కేవలం జోనాస్‌ను స్వస్థపరచుట మాత్రమే కాక అతని కుటుంబాన్నంతటికీ స్వస్థతనందించింది. ఆ కౌన్సిలర్ జోనాస్‌కు చెప్పిన మాటవలన అతని జీవితం పూర్తిగా మారిపోయింది. అతడు జోనాస్‌తో చెప్పిన మాట ఏదనగా "క్రీస్తు నిన్ను ప్రేమించిన రీతిగా నీ భార్యను ప్రేమించు" అని చెప్పాడు.

ఈ మాట కొందరిలో కలిగియున్న కోపపు తీవ్రతకు తగ్గించునట్లు పనిచేయక పోవచ్చుగానీ జోనాస్‌కు ఇది చాలినంత బలాన్నిచ్చింది. అతడు క్షమాపణ ప్రక్రియను ప్రారంభించుటలో అతని సామర్థ్యపు లక్షణాలివి:

"ఏలాగో నాలోవున్న లోతైన విశ్వాసము మరియు నేను పెరిగిన బలమైన విశ్వాసపు సంస్కృతివలనైనా గానీ నేను నా ఆత్మలో ఎన్నడూలేనంతగా మరియు నేనెన్నడూ ఊహించలేనంతగా దేవుని కృప నాపై కుమ్మరించబడింది... నేను కలిగియున్న ఒకే ఒక నిరీక్షణ ఇదియే: క్రీస్తు నన్నెంతగా ప్రేమించాడో నేను నా భార్యను అంతగా ప్రేమించాలని కనుగొనుటయే."

దేవుడు జోనాస్‌ను తన ప్రేమను అర్థం చేసుకునే స్థితిలోనికి నడిపించాడు. దీనికి ఫలితముగా జోనాస్ తన భార్యయైన అనీని అంతగా ప్రేమించగలిగాడు మరియు మనందరికి క్షమాపణను అనుగ్రహించుటకు క్రీస్తు మరణించి ఇచ్చిన క్షమాపణతో ఆమెను క్షమించునంతగా ఆమెను ప్రేమించాడు. ఏది ఏమైనప్పటికీ జోనాస్ మీకు చెప్పబోతున్నట్లుగా వారి వివాహ జీవితము ఒక్కరాత్రిలోగా సమకూర్చబడలేదు. అతడు ఇలా చెప్పాడు "ఎక్కడో ఉన్న బాధ, కలవరము మరియు నిరుత్సాహమంతటిలో నేను ఒక సమర్పణ చేశాను...నేనెలా భావించినప్పటికీ నేను నా సంబంధమును కొనసాగించుటకు ప్రయత్నిస్తాను...దానికి సంతోషకరమైన ముగింపు ఉంటుంది గనుక ఇది మంచి కథవలె ముగించబడుతుంది. కానీ అభద్రతాభావం అప్పుడప్పుడు తలెత్తుతూ ఉంటుంది. ఇటువంటి దానినుండి కోలుకోవడమనేది బాధలులేని వివాహముగా ఉంటుందని అర్థం కాదు కానీ, సమకూర్పు

అనునది సాధ్యమే. నేనెప్పుడైనా నా భార్యను గురించి ఇతరులకు పరిచయం చేయాలంటే...నా ఉత్తమ స్నేహితురాలని, నా భార్యయని, నా పిల్లలందరికి తల్లియని మరియు నా మనవసంతానమునకు అమ్మమ్మ అని పరిచయం చేస్తాను. నా నిరంతర స్వప్నమేదనగా మనము ఎప్పుడు చీకటి కాలములోనికి వెళ్ళినా నేను క్రీస్తు ప్రేమ ద్వారా నా స్వప్నము నిజరూపముదాల్చింది అని చెప్పగలుగుతాను.

* * *

పైన చెప్పబడిన రెండు వాస్తవాలలో చెప్పబడిన వ్యక్తులు నాశనకరమైన హృదయవిదారమైన పరిస్థితులను ఎదుర్కొన్నట్లుగా మనము చూస్తున్నాము. వారు తమ ఆశను కోల్పోయి వివాహ జీవితమునుండి వైదొలగవచ్చు కానీ కృతజ్ఞతాపూర్వకముగా దేవుని కృప మరియు కనికరముల ద్వారా వారు క్షమించగలుగుటకు సిద్ధంగా ఉండియున్నారు. అవును ఇది అత్యద్భుతం కానీ, ఇప్పుడు మనము అద్భుతకరుడైన దేవుని మనము సేవిస్తున్నాము. మనము ఇప్పుడే చదివిన సన్నివేశములలో మనము చదివిన బాధలను అర్థం చేసుకొని స్పందించదగిన పరికరములను దేవుడు మనకు అనుగ్రహించాడు గనుక దేవునికి స్తోత్రములు. నిజముగా దేవునికి సమస్తమును సాధ్యమే.

మనము మన ఉద్రేకముల ద్వారా పనిచేస్తున్నట్లయితే, సాతాను మన ఉద్రేకములను స్వాధీనపరచుకుంటాడు. వాడు మనకు చెడు భావనలను కలిగియుండునట్లు పనిచేస్తాడు మరియు దాని ప్రకారముగా మనము ప్రవర్తిస్తాము. ఖచ్చితముగా ఇది ఎన్నడూ సంభవించదని మీరు చూడగలరు. మనము మన భావనలకు అతీతంగా జీవించవలసియున్నది. మనము ఆ విధంగా చేయాలనుకుంటే మనలను గాయపరచినవారిని క్షమించగలము. మనకు ఇష్టమున్నా లేకపోయినా మనము మన శత్రువులను గురించి ప్రార్థించవచ్చు. మనము ప్రజలతో మాట్లాడగలము మరియు వారిని గురించి నిర్దయగా మాట్లాడుటను నిరోధించవచ్చు. మనమెలా భావించినా దేవుని చిత్తమును మనము చేయగలము.

మన ఉద్రేకములు మన ఆత్మలోని భాగములు మరియు అవి మేలుకరముగా ఉండి మేలుకరమైన భావనలను ఉత్పత్తి చేయవచ్చు కానీ, అవి కేవలం దీనికి వ్యతిరేకముగా ఉండవచ్చు. అవి దేవునిని లేదా సాతానును సేవించవచ్చు మరియు మనము అందులో ఏదో ఒకదానిని ఎంపిక చేసుకొనవచ్చు. ఒకరు నా భావనలను గాయపరచినప్పుడు నేను గాయపరచబడిన ఆ భావనలు నన్ను స్వాధీనపరచునట్లు అనుమతిస్తాను మరియు అప్పుడు నేను ప్రత్యక్షంగా సాతాను కబంధహస్తాలలో ఉన్నాను. దేవుడు ఆజ్ఞాపించిన దానిని నేను చేసినప్పుడు నా భావనలను ఎలా ఉన్నప్పటికీ నేను కేవలం నా భావోద్రేకములను మాత్రమే

కాక సాతానుపై కూడా అధికారము కలిగియుంటాము. త్వరగా క్షమించుట మరియు నన్ను గాయపరచిన ప్రజలకొరకు ప్రార్థించుటలోని శక్తి మరియు సంతృప్తిని గురించిన గొప్ప భావమును నేను కనుగొనియున్నాను. నేను ఎలాంటి భావనను కలిగియున్నప్పటికీ దీనిని చేయుట సరియైనదని నాకు తెలియును మరియు యధార్థమైన పనులను చేయుటయనునది ఎల్లప్పుడు అంతరంగములో ఆత్మీయ తృప్తిని కలిగిస్తుంది.

నీ భావనలు వాస్తవముగా నిన్ను చూపవు. మీ చిత్తము దేవుని చిత్తముద్వారా శక్తిని పొందుకున్నట్లయితే మీ భావోద్రేకమును కదిలించబడుతున్నప్పటికీ అది నీ నిర్ణయములకు గొప్ప యజమానునిగా ఉండును. అవి మునిగిపోతున్నప్పుడు మనము స్థిరముగానే నిలబడతాము. మనము సరియైన పనిని చేయాలని నిర్ణయించుకొనినప్పుడు మన భావనలు ఏవైనప్పటికీ మన నిర్ణయాలతో మన భావనలు కలిసివెళ్తాయి. మరోమాటలో చెప్పాలంటే, సరియైన పనిని చేయుటకు సరిగా భావించునట్లు వేచియుండము. మనము సరియైన పనిని చేస్తాము మరియు తరువాత వాటితో పాటుగా మన భావనలు తరువాత వస్తాయి. అవి ఇంకనూ మారవచ్చు కానీ దేవుని చిత్తమును చేయుటకు విధేయలుగా ఉండునట్లు మనము నిలబడినయెడల మన భావోద్రేకములు అభివృద్ధి పథంలో ఉంటాయి. దేవుడు నిన్ను చేయమని చెప్పిన దానిని నీవు చేయునప్పుడు మీ గాయపడిన భావనలను స్వస్థపరచుటకు నీవు ఆయనను నమ్మగలవు.

మీరు నిర్ణయములను తీసుకొనునప్పుడు మంచి ప్రణాళిక ఎప్పుడూ మీ భావనలను సంప్రదించదు. దేవుని ఆత్మ ద్వారా మరియు ఆయన జ్ఞానము ద్వారా నడిపించబడండి కానీ మీ భావనల ద్వారా కాదు.

ఇతరులు చేయుదానిని మనము నియంత్రించలేము మరియు మనల్ని వారు ఎలా చూస్తారనే దానిని కూడా మనము నియంత్రించలేము కానీ, వారికి మనమిచ్చే స్పందనను నియంత్రించగలము. వారు మీ ఆనందమును దొంగిలించుటకు అనుమతించకుడి. మీ కోపము వారిని మార్చదని మీరు జ్ఞాపకముంచుకోండి కానీ ప్రార్థన వారిని మార్చగలదు.

## మీ శతృవుల కొరకు ఎలా ప్రార్థించాలి?

మిమ్ములను గాయపరచిన వారిని గురించి ప్రార్థించాలనే తలంపును కూడా కష్టమని చెప్పుటకు నేను వ్యతిరేకించుటలేదు, వారు మీ స్నేహితులు కావచ్చు, పరిచయంలేని వ్యక్తి కావచ్చు లేక ప్రేమించే వ్యక్తి కావచ్చు కానీ, దానిని మనము చేయగలము. కేవలం అది మాత్రమే కాదు కానీ అటువంటి అనేక విషయములను అభ్యాసం ద్వారా చాలా సుళువుగా చేయగలము.

* * *

థెరెస్సా ఒక కష్టపడి పనిచేయు వ్యక్తి, అనేక దశాబ్దాలుగా ఆర్థిక సంబంధమైన పనిలో ఉండేది. ఆమె తన 40వ పడిలో ఉన్నప్పుడు ఆమె అతి పెద్ద కంపెనీలో అతిగొప్ప స్థాయిలో పనిలో గొప్ప వేతనముతో చేరింది. ఆమె ఆ కంపెనీలో దాదాపు 20 సంవత్సరములు పనిచేసింది మరియు ఆమె తన సహోద్యోగులుతో మరియు క్రింది పనివారితో గొప్ప గౌరవమును సంపాదించుకుంది. చాలా కదిలింపబడుతున్న ఆర్థిక సమస్యలున్నప్పటికీ, ఆమె ఆ కంపెనీలో పనిచేయుచున్న ఉద్యోగముద్వారా గొప్ప భద్రతను కలిగియున్నది. ఆమె మరొక ఉద్యోగములో చేరి నూతన బిడ్డగా ఆ కంపెనీలో ఉండుటకు ఇష్టపడుతుందా?

ఆ కంపెనీయొక్క సి.ఈ.వో స్టీవ్ దగ్గర ఆమె ఇంతకు ముందు పనిచేసియున్నది కాబట్టి ఆమెకు క్రొత్త ఉద్యోగమును ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నాడు. అతడు మంచి యజమానుడని మరియు స్పష్టత కలవాడని ఆమెకు తెలియును. ఆమె ఎల్లప్పుడూ బాగుగా చూడబడుతుందని ఆమెకు హామీ ఇచ్చాడు. చాలా ప్రార్థన మరియు నిశ్చయతతో థెరెసా మరియు ఆమె భర్త ఈ అవకాశమును అంగీకరించాలని నిర్ణయించుకున్నారు.

క్రొత్త ఉద్యోగం చాలా అద్భుతంగా ఉంది. ఆమెకు ఇవ్వబడిన బాధ్యతలు ఆమెకున్న తలాంతులకు సరిగ్గా సరిపోయాయి మరియు ఆమె క్రొత్త కంపెనీలో బాగుగా వర్ధిల్లింది. అక్కడ సహోద్యోగిగలదు మరియు ఆ స్త్రీ ఆమెతో బాగుగా వ్యవహరించేది కాదు. కానీ ఆ జాకీ అనే ఆ స్త్రీ ఎవరితోను బాగుగా వ్యవహరించేది కాదు. ఆమె ఎవరితోనైనా ప్రతికూలముగా ప్రవర్తించేదో వారంతా ఆమె వ్యక్తిగత ఫైల్‌లో ఆమెను గురించి ఫిర్యాదులు వ్రాసారు మరియు ఆమె భయంకరమైన స్త్రీ అని బాస్‌తో సహా అందరికీ తెలుసు. కానీ థెరెసా ఆమెతో బాగుగా మెలగాలని తనవంతు ప్రయత్నం చేసింది మరియు చింతపడలేదు.

కాలం గడుస్తున్నకొలదీ థెరెసాతో ఆమె ఇంకనూ అమర్యాదగా ప్రవర్తించడం మొదలుపెట్టింది మరియు థెరెసాను ఆమె ఆ కంపెనీలో ఉంచుటకు ఇష్టం లేనట్లు అనుమానించింది. ఒకరోజు ఒకపెద్ద కార్పోరేట్ మీటింగ్‌లో థెరెసాను జాకీ చాలా చులకనగా మాట్లాడుతూ ఆమె చేయని తప్పును థెరెసా పై రుద్దింది మరియు ఆమెను నిందించింది.

రెండురోజుల తరువాత, థెరెసాయొక్క బాస్ ఆమెను తన ఆఫీసులోనికి పిలిచి ఉద్యోగంలోనుండి తొలగించాడు. జాకీ అతనితో అదే అబద్ధము చెప్పి థెరెసా దానిని గురించి వివరణ జాకీ ఇవ్వకముందే ఈ తప్పును థెరెసా ఒప్పుకున్నట్లు చెప్పింది. థెరెసా జాకీ లేక స్టీవ్‌లలో ఎవరిమీద ఆమె కోపమును కలిగియున్నదో ఖచ్చితంగా చెప్పలేదు కానీ, తన 51 సంవత్సరములో తన ఉద్యోగమును పోగొట్టుకుంది మరియు ఆ కర్మాగారము ఆమెను తీసుకోలేదు.

థెరెసా ఆ రోజు రాత్రి చాలా బాధలో ఇంటికి వెళ్ళింది. ఆరోజు తాను నిద్రకుపక్రమించే ముందు, ఆమె భర్త గొంతెత్తి ప్రార్థించి ఆమెకు కూడా చేయమన్నాడు, దానిని వారు ప్రతిరోజు చేసేవారు. ఆమె ప్రార్థించినప్పుడు ఆమె స్టీవ్ మరియు జాకీల కొరకు ప్రార్థించేది. ఆ సమయంలో ఆమె వారిని ద్వేషించిందని ఆమెకు తెలియును. ఆమెకు సంబంధించినంత వరకు వారిద్దరూ ఆమెను పరిత్యజించారు. ఇప్పుడు ఆమె నిరుద్యోగురాలు వారి జీవితాలు అలాగే కొనసాగుతున్నాయి మరియు ఆమె వారికొరకు ప్రార్థించవలెనా?

ఆమె ప్రార్థించింది, "ప్రభువా," నేను నా శత్రువుల కొరకు ప్రార్థించాలని నాకు తెలియును. వారు జాకీ మరియు స్టీవ్, వారు ఏ కారణం లేకుండానే మా భవిష్యత్తును ప్రమాదంలో పడవేశారు, మరియు నేను వారికొరకు ప్రార్థించాలనుకోవడంలేదని నేను ఒప్పుకుంటున్నాను కానీ నేను చేయవలెను. వారు నాతో చేసిన దానిని బట్టి వారిని మీరు ఒప్పించండి, యేసు నామంలో ప్రార్థిస్తున్నాను, ఆమేన్!

థెరెసా తాను ప్రతిరాత్రి స్టీవ్ మరియు జాకీ గురించి ప్రార్థిస్తున్నానని మరియు ఆమె ప్రార్థనలో మార్పును కలిగిస్తున్నాయని నాతో చెప్పింది. ఎక్కువ ప్రార్థించకముందు ఆమె జాకీయొక్క విపరీత ఉబ్బస వ్యాధికొరకు ప్రార్థించడం మొదలుపెట్టింది. తరువాత ఆమె సహోద్యోగులయెడల జాకీయొక్క ప్రవర్తనను సౌమ్యంగా ఉండాలని మరియు దయను కలిగియుండునట్లు ప్రార్థించుట ప్రారంభించింది. థెరెసా తన బాస్‌ను గురించి ప్రార్థిస్తూ తన స్థానములో ఆయన ఒక మంచి ఉద్యోగిని పొందాలని మరియు ఆమెతో కలిసి పనిచేయువారు వారి క్రొత్తబాస్‌ను ఇష్టపడాలని ప్రార్థించింది. ఆమె అతనియొక్క సాధారణ వ్యక్తిగత సమస్యలకొరకు ప్రార్థించింది.

కొంచెం కొంచెంగా, స్టీవ్ మరియు జాకీల వైపు థెరెసా కలిగియున్న భావనలు మారుట ప్రారంభించాయి. వారి ద్వారా ఆమె పొందిన వేదన ఇంకనూ నిలిచియున్నప్పటికీ కాలము గడుస్తున్నకొలదీ అది తగ్గిపోతూ తాను వారిని దేవుడు ఆశీర్వదించాలని ప్రార్థిస్తునట్లు నాతో చెప్పింది. మరియు అది అర్ధవంతమైనది. రెండు సంవత్సరముల తరువాత జాకీ ఉద్యోగములోనుండి తీసివేయబడినప్పుడు, థెరెసా వాస్తవంగా జాకీని గురించి చాలా జాలిపడింది మరియు ఆమెను చేరుకుంది. థెరెసాతోపాటు ప్రతి ఒక్కరూ థెరెసాయొక్క మంచితనమును గురించి ఆశ్చర్యపడలేదు కానీ, దేవుడు ఆమెలో పనిచేశాడు మరియు నెమ్మదిగా మరియు ఖచ్చితంగా పనిచేశాడు.

కాబట్టి, నీవు నీ శత్రువుల కొరకు ఎలా ప్రార్థించుచున్నావు? కేవలం దానిని నీవు చేయుము, ప్రారంభంలోవలె నీవు దానిని గురించి భావించవు కానీ, థెరెసా వలె మీరు మీ స్వంత భావనలమీద కాక దేవునికి లోబడినట్లయితే నీ స్వంత ఆత్మలోనే స్వస్థతను నీవు అనుభవిస్తావు.

అధ్యాయము

# 11

# నిగూఢమైన క్షమించలేనితనమును కనుగొనుట

25 సంవత్సరముల క్రితము ఒక మంగళవారమునాడు నేను చర్చికి వెళ్ళినప్పుడు మనలను గాయపరచినవారిని క్షమించవలసిన అవసరతను గురించి మాట్లాడబోతున్నాడని పాస్టరు చేసిన ప్రకటనను నేను గుర్తుకు తెచ్చుకున్నాను. నేను నా మనస్సులో నా క్షమించలేని మనస్సే నాకు లేదని తలంచాను. నా మనస్సులో నేను నాకు ఈ వర్తమానమును వినవలసిన అవసరతయే లేదని అనుకున్నాను. సాయంకాలము పూర్తయ్యే సరికి నాలో క్షమాపణలేని తనమును కలిగియున్నానని నా హృదయంలో గ్రహించాను కానీ అది నా మనస్సులో దాచబడియున్నది. బహుశా నేను దానిని దాచిపెట్టియుంచానని చెప్పుట సబబుగా ఉంటుంది. మన పాపమును ఎదుర్కొనుటను మరియు దానిని గురించి వివరించుట చాలా తక్కువ సౌకర్యముగా భావిస్తాము. అవి మనలను ఎంత చెడ్డగా ప్రభావితము చేస్తున్నప్పటికీ హృదయాంతరంగములో వాటిని దాచేసి అవి ఉన్నాయనే విషయమును కూడా గుర్తించము. మనలను గురించి ఆలోచించాల్సిన రీతిలో ఆలోచించక చాలా అధికముగా ఆలోచిస్తాము మరియు ఇతరుల విఫలతకు న్యాయం తీర్చుటకు ప్రయత్నిస్తాము మరియు మన పాపమును చూచుటకు త్యజిస్తాము.

ఆ రాత్రి సమయంలో దేవుడు నాకు ప్రత్యేకమైన పరిస్థితులను బయలుపరచాడు మరియు నాలో క్షమించలేనితనమును కలిగియున్నానని స్పష్టంగా చూపించాడు.

బైబిల్లో తప్పిపోయిన ఇద్దరు అన్నదమ్ములను గురించి మనము చూస్తున్నాము. ఒకడు పాపము చేయుట ద్వారా తప్పిపోయాడు మరొకడు తన మతములో తప్పిపోయాడు. వారిద్దరూ దేవునినుండి విభిన్నమైన రీతుల్లో దేవునివద్దనుండి దూరమయ్యారు. ఈ కథ మనము సాధారణముగా తప్పిపోయిన కుమారుని గురించిన కథగా నానుడి ఉన్నది మరియు దృష్టియంతా సాధారణముగా పాపము జీవితశైలిలో జీవించునట్లు తండ్రివద్దనుండి తన ఆస్తినంతటిని తీసుకొనివెళ్ళిన చిన్నకుమారునిమీద ఉంచబడియున్నది. అందరు పాపులు చేసినట్లుగానే అతడు కూడా గజిబిజి గందరగోళముగా మారిపోయాడు. అతని ధనమంతయు అయిపోయింది మరియు అతడు పందులు మేపువాని దగ్గర పనిచేయుచు పందులు తినే పొట్టు తినేవాడు. తన విచారకరమైన పరిస్థితిని బట్టి అతడు తన తండ్రి వద్దకు వెళ్ళి అతని సేవకులలో ఒకడిగా ఉండుటకు సిద్ధపడివెళ్ళాడు (లూకా 15:11-21).

ఈకథలో దేవునికి సూచనగా ఉన్న తండ్రి, కుమారుడు తిరిగివచ్చినప్పుడు సంతోషానందములతోనిండి అతనిరాకను ఘనపరచునట్లుగా గొప్ప విందు సిద్ధం చేశాడు. ఏది ఏమైనప్పటికీ పెద్దకుమారుడు చాలా విచారముగా ఉండి తాను ఆ విందులో పాల్గొనరాదని నిశ్చయించుకున్నాడు మరియు అతడు తన తండ్రికి తన నమ్మకత్వమును గురించి గుర్తు చేస్తూ తన గురించి తండ్రి ఎప్పుడూ ఎటువంటి విందు చేయలేదని గుర్తుచేశాడు. మనము ఇక్కడ మత పరంగా చాలా నీతిగా జీవించిన సహోదరుడు తన తమ్ముడి రాకను గురించి చాలా అసంతోషంగా ఉన్నాడు మరియు వాస్తవంగా అతడు చాలా కోపముగా మరియు ఆగ్రహంతో నిండిపోయాడు. అతడు తన స్వనీతిలో తప్పిపోయాడు. అతడు తన మంచి కార్యములను గురించి చాలా గర్వమును కలిగియుండి అతని తమ్ముడు పొందుకుంటున్న గౌరవమర్యాదలకు పాత్రుడు కాదని నిర్ణయించుకున్నాడు. పెద్దకుమారుని వైఖరి చిన్నకుమారుని వైఖరికంటే చాలా హీనమైనదని అతడు గ్రహించలేదు.

ఎవరైనా అతనివద్దకు వచ్చి అతనితో "నీ హృదయములో క్షమాపణలేనితనము కలదని చెప్పినట్లయితే అతడు దానిని నమ్మేవాడు కాదు." అతడు న్యాయపరముగా నీతికలవాడని ఆలోచించుట ద్వారా పాపము చేసే గ్రుడ్డితనమును కలిగియున్నాడు. అతడు మంచివాడే మరియు అన్ని నిబంధనలు పాటించేవాడే గానీ అతని హృదయము యధార్ధముగా లేనందున దేవుడు అతనియెడల ఆనందించలేదు. అతని వైఖరిని గురించి పరీక్షించుటకు సమయమును కేటాయించినయెడల అతనికి కూడా క్షమాపణ అవసరమని గుర్తించేవాడు.

## క్షమాపణలేనితనమును బయలుపరచే ఆరు వైఖరులు

*క్షమాపణలేనితనము ఎల్లప్పుడు తన సంఖ్యను కలిగియుంటుంది*

పెద్దకుమారుడు తాను చేసిన నీతిక్రియలను గురించిన చిట్టాను తండ్రికి వినిపిస్తూ "అనేక

సంవత్సరాలు నీకు సేవచేశాను” అని చెప్పాడు. అతడు తన మంచి కార్యములన్నింటినీ లెక్కించాడు మరియు ఎన్ని సంవత్సరాలు సేవ చేసిన ఘనత అతనికి దక్కిందో అతనికి తెలియును. అతడు సంఖ్యను కలిగియున్నాడు మరియు మనము అదే ధోరణిని కలిగియున్నాము. మనము చేసిన గొప్పకార్యముల చిట్టాను గుర్తుంచుటకు ఇష్టపడతాము మరియు ఇతరుల పాపముల చిట్టాను కూడా గుర్తుంచుకుంటాము. మనము ఇతరులతో పోల్చుకుంటూ మనలను మనము వారికంటే ఉన్నతస్థానములో ఉంచుతాము.యేసు తారతమ్యమును నాశనము చేయుటకు వచ్చాడు. మనము పాపము చేసినట్లయితే మనకు సహాయం ఆయన ద్వారా మాత్రమే వస్తుంది మరియు మనము మంచి చేసినట్లయితే కేవలం మనము ఆయన సహాయం ద్వారా మాత్రమే చేయగలిగియున్నాము. మనము చేయు ఏ మంచిపనిలోనైనా ఆయన సమస్త ఘనతను పొందుకుంటాడు.ఆయన లేకుండా మనము దేనిని చేయజాలము మరియు ఆయనలో మనమేమైయున్నామో అది ఆయనలో మాత్రమే సాధ్యము కాబట్టి తారతమ్యము నశింపచేయబడినది మరియు మనమందరము క్రీస్తులో ఏకమైయున్నాము.

పెద్దకుమారుడు తన మంచికార్యములను మరియు తన తమ్ముడి పాపములను లెక్కించాడు. మన హృదయములలో క్షమాపణలేనితనమునకు ఇది ఎల్లప్పుడు గుర్తుగా ఉన్నది. పేతురు తన సహోదరుని ఎన్నిమారులు క్షమించాలని యేసు అడిగాడు (మత్తయి 18:21-22). అతడు ఖచ్చితముగా తప్పుల చిట్టాను కలిగియున్నాడు. ప్రేమ సమస్త పాపములను కప్పును (1 కొరింథీయులకు 13:5). మనము యేసుకు విధేయత చూపాలనుకుంటే ఆయన మనయెడల చూపినటువంటి ప్రేమను చూపుటకు సిద్ధపడాలి మరియు తప్పుల చిట్టాను కలిగియుండరాదు. మనము క్షమించినప్పుడు పూర్తిగా క్షమించాలి మరియు దాని అర్థమేదనగా దానిని మనము వెళ్ళనివ్వాలి మరియు ఇక దానిని జ్ఞాపకం చేసుకొనరాదు. మనము దానిని జ్ఞాపకముంచుకోవాలని ప్రయత్నిస్తే గుర్తుంచుకుంటాము కానీ దానిని జ్ఞాపకముంచుకోరాదు. మనము క్షమించగలము, దానినుండి దూరంగా వెళ్ళిపోగలము మరియు దానిని గురించి ఆలోచించరాదు మరియు మాట్లాడరాదు.

డేవ్ నామీద చూపిన కోపమును లెక్కించిన పరిస్థితులు నా జీవితములో ఉండెను. ఈ తప్పులన్నియు నాకు తెలియును—నమ్మినా నమ్మకపోయినా—నేను ఆయన మార్పు కొరకు ప్రతిదినము కావలసినంత ప్రార్థన చేసేదానిని. అవును, నేను ఆయన కొరకు ప్రార్థించాను మరియు నా చెడ్డ వైఖరి విషయములో గ్రుడ్డిగా మిగిలిపోయాను! డేవ్ చివరిగా నాపై చూపిన కోపమును ఇప్పుడు కూడా మీతో చెప్పలేను. నాకు ఒక ఉపకారమును చేసుకున్నాను మరియు అతని తప్పులను చిట్టాను ఉంచుకొనుట ఆపివేశాను. ఇప్పుడు నేను సంతోషముగా ఉన్నాను మరియు సాతానుడు అసంతోషంగా ఉన్నాడు ఎందుకంటే అతడు నా జీవితం మీద అధికారమును కోల్పోయాడు.

ఇప్పుడే మిమ్ములను మీరు ప్రశ్నించుకోండి మీరు ఇతరులకు చేసినవాటియెక్క మరియు ఇతరులు మీకు చేసినవాటియొక్క తప్పుల చిట్టాను కలిగియున్నారేమో. ఒకవేళ కలిగియున్నట్లయితే మీరు సంబంధాలలో సమస్యలకు కారణమవుతారు మరియు మీరు పశ్చాత్తాపపడవలసిన క్షమాపణలేనితనమును మీ హృదయములలో కలిగియున్నారు.

*క్షమించలేనితనము తన మంచి ప్రవర్తనను గురించి గొప్పలు చెప్పుకుంటుంది*

పెద్దకుమారుడు తన తండ్రితో అతడు ఎప్పుడూ తండ్రియొక్క ఆజ్ఞలకు అవిధేయత చూపలేదని చెప్పాడు... తన తమ్ముడి పాపములను విస్తరిస్తూ తన మంచి ప్రవర్తనను గురించి పొగుడుకుంటున్నాడు. తీర్పు అనునది ఎల్లప్పుడు తాను నీవు చెడ్డ మరియు నేను మంచి అని చెప్పుకుంటుంది. ఇతరులయెడల చేస్తున్న క్లిష్టమైన తీర్పులను గూర్చిన అపాయములను గురించిన పాఠములతో బైబిల్ నిండియున్నది. మనము దేనిని విత్తుతామో దానినే కోయుదుము మరియు మనమెలా తీర్పుతీరుస్తావో అదేవిధంగా మనము తీర్పు తీర్చబడతాము. మనము కనికరమును విత్తినయెడల కనికరమునే కోయుదుము కానీ, మనము తీర్పును విత్తితే తీర్పునే కోయుదము (మత్తయి 5:7, 7:1-2).

పెద్దకుమారునికి ఏమాత్రము కనికరములేదు, ఇది సాధారణముగా స్వనీతిపరులలో ఉంటుంది. యేసు తన కాలములో మతాధికారులకు చెప్పవలసిన కొన్ని తీవ్రప్రభావాన్ని చూపే నిజాయితీకి సంబంధించిన విషయాలను కలిగియున్నాడు. చేయవలసిన వాటిని గురించి వారు బోధిస్తారు గానీ వారు వాటిని ఆచరణలో పెట్టరు. మనుష్యులకు కనపడునట్లుగా వారి కార్యములన్నియు చేస్తారు. వారు ధర్మశాస్త్రమునంతటిని అనుసరించునట్లు నటిస్తారు కానీ ఇతరులకు సహాయపడుటకు వారు చిటికెన వ్రేలును కూడా ఎత్తరు. వారు పాత్రవెలుపల శుద్ధిచేస్తారు, మరియు లోపలంతా మురికిగానే ఉంటుంది. మరోమాటలో చెప్పాలంటే వారి ప్రవర్తన బాగుగానే కనపడవచ్చు గానీ వారి హృదయములు చెడ్డవి (మత్తయి 23). మతపరంగా స్వనీతిగల ప్రజలు ప్రపంచములోని హీనమైన వారిలో కొందరిగా లెక్కించబడ్డారు. మనము ఒక మతమును కలిగియుండునట్లు యేసు మనకొరకు మరణించలేదు కానీ మనము ఆయన ద్వారా దేవునితో సన్నిహిత సంబంధము కలిగియుండునట్లు ఆయన మనకొరకు మరణించియున్నాడు. దేవునితో కలిగియున్న నిజమైన సంబంధము మన హృదయములను ఇతరులయెడల సున్నితముగా మరియు కనికరముతో నిండియుండునట్లు మార్చును.

ఆ రాత్రి నేను చర్చిలో కూర్చుని నా హృదయములో ఏ మాత్రము క్షమాపణలేదని ఆలోచిస్తువున్నాను. ప్రతివారము ఎన్నిగంటలు నేను ప్రార్థించానో మరియు బైబిల్లో ఎన్ని అధ్యాయములు చదివానో నేను చెప్పగలను. అయినప్పటికీ దేవుని అంగీకరించిన హృదయవైఖరిని గురించి నేను ఎరుగకయున్నాను. నేను పెద్దకుమారుని రూపంలో

ఉండియున్నాను. కృతజ్ఞతాపూర్వకముగా దేవుడు నన్ను మార్చియున్నాడు కానీ, నేను ఎల్లప్పుడు నా హృదయమును పరీక్షించుటకు నేను సమయమును తీసుకుంటాను మరియు దేవుడు నా జీవితముద్వారా చేసిన మేలును బట్టి నేను ఘనతపొందాలనుకోవడం లేదు. బైబిల్ మనకు చెప్తున్నదేమనగా మనము మంచిపనులను చేసినప్పుడు మన కుడిచేయి చేసే దానిని ఎడమ చేతికి కూడా తెలియజేయుటకు అనుమతించరాదు. దీని అర్థమేదనగా మనము చేసిన దానిని గురించి ఆలోచించవలసిన అవసరతలేదు. సమస్త మహిమను దేవుడు పొందునట్లుగా అనుమతించి ఆయన మనకొరకు దాచిన మరియొక దానికొరకు ముందుకు సాగుదాం.

మీరు ఎంతమంచివారని మరియు ఇతరులు ఎంత చెడ్డవారనే విషయమును మీరు పోల్చుకుంటున్నారా? మీరు ఎప్పుడైనా ఇటువంటి మాటలు పలకడం మీకు గుర్తుందా, "వారు దీనిని చేస్తారని నేను నమ్మలేకపోతున్నాను. నేను ఎప్పుడు ఇలా చేయను?" అలా మాట్లాడితే నీవు సమస్యలో పడతావు. నీ గురించి నీవు ఎంత ఉన్నతంగా అలోచించి నట్లయితే ఇతరులను గురించి మీరు అంత తక్కువచేసి మాట్లాడుతారు. తగ్గించుకొనుట యనునది తనను గురించి అది మాట్లాడదు...అది స్వకేంద్రితము కాదు?

మనము ఇతరులకంటే ఉత్తమమని భావించినట్లయితే వారిని క్షమించుటకు మనము ఎల్లప్పుడు చాలా కష్టపడతాము కాబట్టి, మనము దేవుని యెదుట మనలను మనము తగ్గించుకొనవలెను మరియు మన మంచి కార్యములను గురించిన జ్ఞాపకాలను మనము తుడిపేద్దాము.

*క్షమించలేనితనము ఫిర్యాదులు చేస్తుంది*

పెద్దకుమారుడు తన తండ్రికిలా చెప్పాడు, "ఇదిగో ఇన్ని ఏండ్లనుండి నిన్ను సేవించుచున్నానే నీ ఆజ్ఞను నేనెన్నడు మీరలేదే, అయినను నా స్నేహితులతో సంతోషపడునట్లు నీవు నాకెన్నడును ఒక మేకపిల్లనైన ఇయ్యలేదు" (లూకా 15:29).

అతడు అమరవీరుడి లక్షణాన్ని కలిగయున్నాడు—"ఇతరులు ఆడుతూ ఆనందిస్తున్న సమయంలో పనంతా నేను చేశాను." అతడు ఒక వేళ పనిపిచ్చోడై జీవితంలో ఎలా ఆనందించాలో తెలియనివాడైయుండవచ్చు; కాబట్టి ఇతరులు ఆనందిస్తే అసూయపడుతూ ఉండవచ్చు. అతడు తండ్రి తనయెడల ప్రవర్తించిన తీరునుబట్టి ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తున్నాడు.

ఆ రాత్రివేళ చర్చిలో కూర్చుని క్షమాపణలేనితనమును గూర్చి చెప్పబడిన వర్తమానమును వింటూ అది నాకు అవసరంలేదని అనుకున్నాను కానీ, నేను కోరినంత ఆత్మీయస్థితిలో నా పెద్దకుమారుడు లేడని మరియు అతని విషయములో నేను క్షమాపణలేనితనమును కలిగియున్నానని దేవుడు నాకు బయలుపరచాడు.

మీరు ఒక ప్రత్యేకమైన వ్యక్తిమీద తరచూ ఫిర్యాదులు చేయుటను గుర్తించినట్లయితే ఆ వ్యక్తియెడల నీలో ఏదో క్షమించలేనితనమును కలిగియున్నావనుటకు మంచి అవకాశం కలదు. ఆ వ్యక్తి ఒక వేళ నీకు వ్యతిరేకముగా ఏదైనా ప్రత్యేకమైన కార్యమును లేదా కార్యములను చేసియుండవచ్చు, లేదా అతడు లేక ఆమె ప్రవర్తన మిమ్ములను చికాకుపెట్టవచ్చు. నా కుమారుని విషయములో అతని నిర్ణయములను గురించి నేను కోపముగా ఉన్నాను అయినప్పటికీ అతని వయస్సులో నేను ఉన్నప్పుడు నా నిర్ణయములు అతనికంటే ఘోరముగా ఉండియుండెను అను విషయమును నేను జ్ఞాపకముంచుకొనుటలో నేను విఫలమయ్యాను.

మీరు ఎవరిమీదనైతే కోపముగా ఉన్నారో వారిని క్షమించండి, మీరు మాట్లాడునట్లు, మీలో మరియు మీరు ప్రేమించే ప్రజలో దేవుడు పనిచేయునట్లు అనుకూలమైన వాటిని గురించి ధ్యానించండి.

*క్షమాపణలేనితనము దూరపరుస్తుంది, విభజిస్తుంది మరియు వేరుపరుస్తుంది*

పెద్దకుమారుడు తన తండ్రితో తన సహోదరుని గురించి ఈ 'నీ కుమారుడు' అని సంబోధించాడు. అతడు నా సహోదరుడని సంబోధించలేదు ఎందుకనగా అతడు తన సహోదరుని గురించి వేరు భావమును అప్పటికే కలిగియున్నాడు. అతడు విందునకు వెళ్ళి ఇతరులతో కలిసి ఆనందించే ఆలోచనను మానుకున్నాడు. అతడు తనను తాను కేవలం తన సహోదరుడినుండి మాత్రమే కాక అతనితో కలిసి ఆనందించేవారందరితో వేరయ్యాడు.

మీరెప్పుడైనా ఒకరితో కోపముతో ఉండి మరియు ఆ వ్యక్తితో కోపముగా లేని మరియొక వ్యక్తితో కూడా నీవెప్పుడైనా కోపముగా ఉన్నావా? నన్ను గాయపరచిన వారిని గురించి డేవ్‌కు ఫిర్యాదు చేసినప్పుడు ఆయన వారిని కాపాడే మాటలు మాట్లాడిన సంఘటనలున్నాయి. వారికి ఆ రోజు చెడ్డరోజుగా ఉండియుండవచ్చు మరియు వారికి ఆరోజు బాగుగా ఉండియుండకపోవచ్చు మరియు నేను వారిలోని మంచి విషయములను గురించి మాట్లాడియుండవచ్చు అని గుర్తుచేసేవాడు.

ఆయన ఎప్పుడూ ఒకేవైపు చూడరాదని నాకు నేర్పుటకు ప్రయత్నించేవాడు కానీ, నేను కోపముగా ఉన్న వ్యక్తిని గురించి ఫిర్యాదు చేస్తుంటే వారిని గురించి మంచి మాటలు మాట్లాడుట నాకు చాలా కోపము తెప్పించేది. నా కోపము కేవలం నేను కోపముగా ఉన్నవ్యక్తి నుండి కాక అతనిని ప్రేమించే వారినుండి కూడా నన్ను వేరుపరచింది. గాయపరచబడిన మరియు చేదుతో నింపబడియున్న ప్రజలు ఒంటరిగా జీవిస్తారు మరియు అనేకమందికి వేరుగా జీవిస్తున్నారు. వారికి మరే ఇతర పనిలేనట్లు తమ ఆగ్రహంతో తీరికలేకుండా జీవిస్తున్నారు.

పెద్దకుమారుడు విందుకు వచ్చుటకు సిద్ధముగా లేడు. అతడు వచ్చినట్లయితే అతనితో అతడు సంతోషించేవాడు మరియు అతడు ఫిర్యాదు చేయుటకు మరియు కృంగిపోవుటకు సిద్ధపడియుండెను. అనైక్యతయనే విషాదమునకు సంబంధించిన విషయం చాలా ప్రాముఖ్యమైనది మరియు తరువాత అధ్యాయములో దానిని గురించి ఎక్కువగా చెప్పబోతున్నాను.

*క్షమాపణలేనితనము నేరములను పెంచుటలో కొనసాగుతుంది*

మనము క్షమించలేనితముతో ఉన్నప్పుడు ప్రజలు మనకు దేనిని చేశారనే విషయాలను గురించి మాట్లాడునట్లు సాకులను వెదుకుతూ ఉంటాము. ఆ విషయాలను అవకాశము దొరికినప్పుడల్లా చర్చిస్తాము. వినే ప్రతివారికి వాటిని చెప్తాము. మనము దేవునికి అవిధేయత చూపుటకు ఈ ప్రవర్తనలన్నీ గుర్తుగా ఉంటున్నాయి మరియు ఈ నేర భావములు పోవాలంటే వెంటనే మనము ఆయన సహాయము కొరకు అడగాలి. హృదయములో నిండియున్నదే నోటినుండి బహిర్గతమవుతుంది. మనము చెప్పేది మనము వింటున్నప్పుడు మనలను గురించి మనము ఎంతో నేర్చుకుంటాము.

పెద్దకుమారుడు తన తండ్రికి తాను కుమారునిగా ఉండుటకు యోగ్యుడనని చెప్పుకున్నాడు మరియు దానికి తమ్ముడు యోగ్యుడుకాని వానియొక్క పాపములన్నింటిని గురించి మాట్లాడాడు (లూకా 15:30). అతని సంభాషణ ద్వారా అతడు కోపముగా ఉన్నాడని ఋజువైంది. మనము కోపముగా ఉన్నప్పుడు దానిని వదలిపెట్టాలని యేసు చెప్పాడు మరియు దాని అర్థము కోపమును పెంచకూడదని చెప్పాడు. మిమ్ములను బాధపెట్టినవారిని మీరు క్షమించిన తరువాత కూడా వారు మిమ్ములను మరలా నేరారోపణ చేసినప్పుడు వారు చేసిన పాత తప్పులు మీకు గుర్తువచ్చిన సంఘటనలేవైనా గుర్తున్నాయా? మనందరము దానిని చేసినవారమే. దాని అర్థము మనము పూర్తిగా వారిని క్షమించలేదు మరియు దాని నిమిత్తము మనము దేవుని సహాయమును కోరుకోవాలి.

*క్షమించలేనితనము అపరాధి ఆనందించిన ఆశీర్వాదములను అతనివద్దకే పంపిస్తుంది*

పెద్దకుమారుడు కోపము మరియు అసూయతో నిండియున్నాడు మరియు అతని తండ్రివద్దనుండి వచ్చే ఆశీర్వాదములను తన తమ్ముడివద్దకు తిరిగి పంపేశాడు. అతడు తన తప్పిపోయిన సహోదరుడు విందుచేసుకొనుటకు, క్రొవ్విన దూడ, నూతన వస్త్రములు, చెప్పులు మరియు అందమైన ఉంగరమును కలిగియుండుటకు ఇష్టపడలేదు. అతడు పూర్తిగా వాటిని పంపివేశాడు.

ఇతర ప్రజలమీదకు ఆశీర్వాదములను తిరిగిపంపుట అనునది స్వంత గుణలక్షణములను బాగుగా తెలియజేస్తుంది. సంతోషించువారితో సంతోషించుమని మరియు దు:ఖించువారితో దు:ఖించుమని దేవుడు చెప్పాడు. ప్రతి వ్యక్తికి ఏది యదార్థమైనదో దానిని చేయునట్లు

దేవుని మీద నమ్మకముంచుమని కోరుతున్నాడు. ఈ కథలో చిన్నకుమారుడు తప్పుచేశాడు గానీ ఇప్పుడు అతనికి క్షమాపణ, అంగీకరణ మరియు స్వస్థత అవసరము. అతని తండ్రి చిన్నకుమారుని తప్పును బట్టి అతనితో తర్వాత మాట్లాడవచ్చు కానీ ఇప్పుడు అతనికి ప్రేమ అవసరము. అతడు తన తండ్రియొక్క మంచితనము కనికరమును అతడు ఇప్పుడు అనుభవించవలసిన అవసరతను కలిగియున్నాడు. దేవుడు ఎల్లప్పుడు ప్రతివ్యక్తికి ఏది అవసరమో దానిని చేస్తాడు మరియు దేనినైనా ఎందుకు చేస్తాడు మరియు ఏయే మార్గములలో చేస్తాడు అను విషయములను గురించి కారణములను కలిగియుంటాడు. మనము కేవలం అంగీకరించము కాబట్టి లేక సరియైనదని ఆలోచించము గనుక ఎటువంటి తేడాను కలుగజేయదు. మనము ఆగ్రహ ప్రవర్తనను కలిగియున్నట్లయితే దానిని గురించి బాధపడేది మనమే.

చిన్నకుమారునికి తండ్రి ఇచ్చే విందులో అందరూ పాల్గొన్నారు కానీ కేవలం ఆ పెద్దకుమారుడు మాత్రమే దానిలో ఆనందించుటకు సిద్ధంగా లేడు. అతని చెడ్డ ప్రవర్తన అతడు ఆ విందులో ఆనందించునట్లు అనుమతించలేదు. అతడు నిజముగా తనకొరకు ఒక ఉపకారమును చేసుకొనవలెను మరియు క్షమించవలెను.

మీలో దాచబడిన క్షమాపణలేనితనమును లేదనుటకు నేను ప్రస్తావించిన విషయములను ధ్యానించండి మరియు వాటిని తెరువబడిన హృదయముతో చేయండి. మీరు కలిగియున్న చేదును, ఆగ్రహమును, క్షమాపణలేనితనమును మరియు ఏదైనా నేరాభావమును బయలుపరచమని దేవునిని వేడుకొనుడి. క్షమాపణలేని తనమును గురించి ఆనవాళ్ళేమైనా ఉన్నాయేమో పరీక్షించుకోండి, ఒక వేళ మీలో ఏదైనా ఉన్నట్లయితే ఆ తరువాత స్వస్థత కొరకు వైద్యుడైన యేసు యొద్దకు పరుగెత్తండి.

అధ్యాయము

# 12

# ఐక్యతలోని ఆశీర్వాదము మరియు శక్తి

ఐక్యత, ఒడంబడిక మరియు అనుసరణ అనునవి దేవుని వాక్యమంతటిలో ప్రోత్సహించబడినది మరియు ఆజ్ఞాపించబడినది. మనము వాటిని చేయుటకు మనము క్షమించుటలో త్వరపడుట మరియు కనికరము చూపుటలో ఉదారత కలిగియుండుటలో సిద్ధంగా ఉన్నట్లయితే మనము వాటిని పాటించుటకు ఒకే ఒక మార్గము. ప్రపంచం అసమ్మతితో నిండియున్నది. మనము క్రమముగా యుద్ధములు, ద్వేషము మరియు ప్రభుత్వములో, సంఘశాఖల్లో మరియు అన్ని రకాలైన వ్యాపారాల సంస్థలలో తిరుగుబాటును చూస్తున్నాము. అయినప్పటికీ వీటన్నింటినడుమ దేవుడు మనకు శాంతిని అనుగ్రహిస్తున్నాడు. మనము ఏ మార్గములో జీవించాలనే విషయమును మనము ఎన్నుకోవాలి.

> ఆహా, సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము!
>
> *కీర్తనలు 133:1*

ఎక్కడైతే ఐక్యత ఉంటుందో అక్కడే ఆశీర్వాదము మరియు శాశ్వతజీవితము కలదని కీర్తనాకారుడు చెప్పుచున్నాడు. ఎవరైతే ఐక్యతతో నివసించగోరుచున్నారో వారిని దేవుడు ఘనపరచును. సమాధానపరచువారు ధన్యులు వారు దేవుని కుమారులనబడుదరు అని యేసు చెప్పాడు. అనగా వారు ఆత్మీయపరిపక్వతగలవారని అర్థము. వారు తమ భావనలకతీతంగా జీవిస్తారు మరియు దేవుని బలమైన హస్తాలక్రింద జీవించుటకు మరియు

ఆయనకు విధేయులగు సమ్మతిని కలిగియుంటారు. వారు ముందుకు వచ్చి ఐక్యతను కలిగియుండుటలో ధృఢంగా ఉంటారు.

మీరు జీవించే మరియు పనిచేసే వాతావరణమును గురించి ఆలోచించండి. అది సమాధానముగా ఉంటుందా? ప్రజలు ఒకరితో ఒకరు కలిసిపోతారా? కానియెడల దానిని గురించి మీరేమి చేయుచున్నారు? మీరు ప్రార్థించగలరు; ఇతరులు కలిసి పనిచేయునట్లు మీరు ప్రోత్సహించగలరు మరియు ఎక్కడైనా సమతాళము లేకపోవుటకు నీవే కారణమైతే అప్పుడు నీవు మారవలెను. ఏమాత్రం అర్థంలేని విషయాలను గురించి మీరు వాదించడం మానివేయండి. మీరు మరియొక వ్యక్తితో అసమ్మతితో ఉన్నట్లయితే క్షమాపణ మొదటిగా నీవే అడుగవలెను. ఆ జ్ఞానము ఉత్పతిచేయు మొదటి మంచి ఫలము సమాధానము. మీరు జ్ఞానములో నడుచుచున్నట్లయితే మీ జీవితము ఆశీర్వదించబడుతుంది.

> ఆయితే పైనుండివచ్చు జ్ఞానము మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలముతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునై యున్నది.
>
> *యాకోబు 3:17*

## ఐక్యతను ఎన్నుకొనుట

నేను ప్రస్తావించినట్లుగా మనము వెళ్లు ప్రతిచోట శ్రమలు కలుగుతాయి కాబట్టి మనము ఐక్యతను కోరుకున్నట్లయితే అది సమాధానమును కలిగిస్తుంది, అప్పుడు మనము దానిని ఉద్దేశ్యపూర్వకముగా ఎంపికచేసుకొనవలెను. మనము దేవుని మార్గమును నేర్చుకొనవలెను మరియు సమాధానమును చూపే విధముగా పరిశుద్ధాత్మతో కలసి పనిచేయవలెను.

వివాహమైనవారు అనేక విషయాల్లో అసమ్మతిని కలిగియుండుటను అనేకసార్లు అనుభవించేయుంటారు. సాధారణంగా మనము మన వ్యక్తిత్వమునకు విరోధముగా ఉన్నవారిని వివాహమాడతాము మరియు దాని అర్థము మనము ఒకే విధంగా ఆలోచించము. మనము అసమ్మతిగా ఉండునట్లు మర్యాదపూర్వకముగా మరియు సమ్మతితోను అసమ్మతిని కలిగియుండాలి.

నేను మరియు డేవ్ చాలా విభిన్నమైనవారము మరియు మేము ఐక్యతలోని శక్తిని మరియు పగలోని అపాయమును గురించి నేర్చుకునేంతవరకు మేము వాగ్వివాదములతో అనేక సంవత్సరములను వ్యర్థం చేశాము. మేము మా సంబంధాలలో, గృహములో మరియు పరిచర్యలో సమాధానమును కలిగియుండాలని మేము సమర్పణ చేసుకున్నాము. మనము

విడిగా ఉన్నంతకాలము దేవుడు మనలను తాను ఆశించినరీతిలో మమ్ములను ఆశీర్వదించలేదని మేము దృఢంగా విశ్వసించాము. "ఐక్యతతో ఉంటే నిలబడగలము, విడిపోతే పడిపోతాము," అనేనానుడి మీరు వినేవుంటారు మరియు అది వాస్తవము. బైబిల్ చెప్పుచున్నదేమనగా ఒకడు వేయిమందిని పడవేస్తే ఇద్దరు కలిసి పదివేలమందిని పడవేయగలరు. మనము ఈ లేఖనభాగములో నుండి చూసినట్లయితే కలిసి జీవించుటకు సమ్మతిగా ఉన్నట్లయితే అందులో ఎంతో శక్తివుంటుంది.

మా వాదనలన్నింటికీ నేనే బాధ్యురాలిని. డేవ్ ఎల్లప్పుడు సమాధానకరమైన వ్యక్తి మరియు మా వాదము ముగిసి కోపముగా ఉన్నప్పుడు కలిగియున్న ఒత్తిడిని ఆయన పట్టించుకునేవాడు కాడు. నేను ఐక్యతలేని కుటుంబములో పెరిగియున్నాను మరియు సమాధానమనునది ఎలా ఉంటుందో నేను నేర్చుకొనవలసియున్నది. నేను సమాధానమును కలిగియుండాలంటే ఏయే విషయాల్లో నేను మార్పు చెందాలనే విషయాలను నేర్చుకొనునట్లు దేవుని వాక్యమును నేను ధ్యానించాను. తగ్గింపులేకుండా సమాధానము కలుగదని నేను కనుగొన్నాను. నమ్రత అనునది మనము వెదకవలసిన ప్రధాన ధర్మము మరియు దానిని పొందుటకు మరియు అందులో నిలిచియుండుటకు అది ఖచ్చితముగా చాలా కష్టమైన పని.

నిజమైన నమ్రత కలిగిన వ్యక్తి విలువలేని (వ్యర్థమైన, పనికిమాలిన, సోమరి) మాటలను అనుమతించడు ఎందుకనగా అవి మరింత భక్తిలేని జీవితమునకు నడిపిస్తాయి. అజ్ఞానమైన ప్రశ్నలకు ఫలితంగా వచ్చే మూర్ఖమైన వాదనలకు తావియ్యదు మరియు అవి ఘర్షణలను పెంచి పోషిస్తాయని వారికి తెలుసు.

ఇంతకుముందు ఒకరి విషయముపై జరిగిన ఒక వాదన చాలా ఘోరమైనది మరియు మిక్కిలి స్వల్పమైన విషయమని మీకు గుర్తుందా? బహుశా అది మీకు ఒక చెడ్డ దినమై యుండవచ్చు మరియు అతని ఒక మాట వాదనగా మారియుండవచ్చు. మీరు వెంటనే క్షమాపణ చెప్పియుండవలసియుండగా మీ గర్వము వలన అది మూర్ఖపు వాదనగా మారియుండవచ్చు. మరియు మీరే నిజమని ఋజువు చేయుటకు ప్రయత్నించియుండవచ్చు. మీరు మీ దినమును వ్యర్థము చేసుకున్నారు, ఒత్తిడికి గురయ్యారు, తలనొప్పి, కడుపునొప్పి మరియు ప్రార్థించుటకు మనస్సులేదు. మీ హృదయములో మీరు చాలా చెడ్డగా ప్రవర్తించారని మీకు తెలుసును మరియు మీలోని ఒక భాగము "నేను నిజంగా తప్పుచేశాను మరియు నన్ను క్షమించమని అడుగుతున్నాను" అని పలుకుతుంది కానీ, మరియొక భాగము మీ శరీరము అదేవిధంగా చేయుటకు వద్దని చెప్తుంది.

ఆవిధంగా నా జీవితంలో చాలాసార్లు జరుగుట నాకు గుర్తుంది కానీ, కృతజ్ఞతా పూర్వకంగా నేను ఇక ఆ విధంగా ఇప్పుడు జీవించట్లేదు. నేను ఘర్షణను, శ్రమను అనైక్యతను మరియు అసమ్మతిని ద్వేషిస్తాను. పైకి కనపడుట ద్వారా యదార్ధముగా ఉండలేము. మన

అసమ్మతిలో మనము చాలా యదార్ధమని ఋజువు చేయుటకు మనము అప్పుడప్పుడు ఇతరులతో ఘర్షణ పడతాము కానీ మనము ఆ విధంగా చేసినప్పటికీ మనము కేవలం గర్వభావము మరియు ఆత్మీయసంతృప్తి తప్ప మనమేమియు పొందలేము. మనము మనల్ని తగ్గించుకొని దేవుడే మన మధ్యవర్తిగా అనుమతించినట్లయితే అది ఎంతో ఉత్తమముగా ఉంటుంది. ఆయన ప్రణాళికలో మనము యధార్ధమైనవారమని దేవుని ఉత్తమ ప్రణాళికలో ఉన్నట్లయితే దానిని ఆయనే బాగుగా ఋజువు చేయును. ప్రేమ డంబముగా ప్రవర్తించదని దేవుని వాక్యము చెప్తుంది (1 కొరింథీయులకు 13:5). యదార్ధమని ఋజువు చేయుటకు తన హక్కులను అది ఉపయోగించదు. ఇతరులలో యదార్ధత లేనప్పటికీ తాము యదార్ధవంతులమని అనుకొనుటకు మీరు అనుమతిస్తారా లేక మీరు వారితో వాదనకు దిగుతారా? ఒకవేళ మీరు అలా అనుమతించినట్లయితే మీరు సమాధానము కలిగించు వారవుతారు మరియు ఐక్యతను పాటించేవారవుతారు.

మేము ఇటీవల మా 11మంది కుటుంబసభ్యులతో అనగా నేను, డేవ్, మాఇద్దరి పిల్లలు వారి భర్తలు మరియు మనవసంతానము వారిలో కొందరు టీనేజర్లు కలసి ఒకచోటికి ప్రయాణమై వెళ్ళాము. మేమందరము ఒకే ఇంట్లో ఉన్నాము గనుక మా అందరిలో అనైక్యత మరియు గాయపడిన భావములు కూడా చోటుచేసుకున్నాయి. అందరూ ఒకే పని చేయుటకు అంగీకరించరు మరియు టి.విలో ఒకే కార్యక్రమము చూచుటకు ఇష్టపడరు, ఒకే ఆట ఆడుటకు ఇష్టపడరు మరియు ఒకే చోట తినుటకు అంగీకరించరు. యవ్వనులలో కొన్నిసార్లు చికాకు పుడుతుంది మరియు ఆ వయస్సులో మనము ఉన్నప్పుడు వారికంటే ఏమాత్రమము ఉత్తమముగా లేమని మనము జ్ఞాపకముంచుకోవాలి.

ఆ ట్రిప్‌లో ఉన్న మేమంతా క్రైస్తవులమైనప్పటికీ మరియు దేవునికి విధేయత చూపాలని ప్రయత్నిస్తున్నప్పటికీ మరియు సమాధానముతో జీవించాలని ఆశిస్తున్నప్పటికీ మనము ఐక్యత కలిగియుండాలనుకుంటే దానికొరకు పనిచేయవలెను. నేను వివరించిన ఈ సన్నివేశములో అందరూ ఐక్యత కలిగి తమను తాము తగ్గించుకొని కనికరము మరియు క్షమాపణలో అంగీకారము కలిగియుండనియెడల సమాధాన వాతావరణంలో జీవించుట అసాధ్యము. దేవుడు తనవాక్యము ద్వారా మనలను త్వరగా క్షమించమని హెచ్చరించినప్పుడు ఆయన దేనిని చేయబోతున్నాడనే విషయమును ఆయన బాగుగా ఎరిగియున్నాడు. సాతాను ఎల్లప్పుడు సమస్యలతో సతమతం చేయుటకు చుట్టూ పరిభ్రమిస్తూ ప్రయత్నిస్తూ ఉంటాడు కానీ, వాడిని ఓడించుటకు దేవుడు మనకు మార్గములను అనుగ్రహించియున్నాడు. ఉదారముగా కనికరము చూపండి. దీర్ఘశాంతము మరియు సహనమును, అవగాహనను కలిగియుండండి, మీ పాపములను గుర్తించండి మరియు ఇతరులను త్వరగా న్యాయము తీర్చుటకు త్వరపడరు మరియు త్వరగా క్షమిస్తారు మరియు ఘర్షణయనే సాతాను ఉరిలోనికి మీరు చిక్కుకొనరు.

మనందరికీ సంబంధాలనేవి చాలా ప్రాముఖ్యమైనవి. చెడ్డ సంబంధాలు హింసకు, కానీ మంచి సంబంధాలు లోకములో చాలా ప్రయోజనకరమైనవిగాను మరియు ఆశీర్వాదకరమైనవిగాను ఉంటాయి. సాతాను సంబంధాలను నాశనం చేయుటకు ప్రయత్నిస్తాడు ఎందుకంటే ఐక్యతలోని శక్తి తెలుసు. మన వ్యక్తిత్వములోని విభిన్నతలను మనకు వ్యతిరేకంగా ఉపయోగించుకుంటాడు. మనకు చెప్పబడిన వాటిని సందర్భంలేకుండా వాడుకొనునట్లు చేస్తాడు మరియు అతడు గాయపు భావనలు, కోపము మరియు క్షమించుటకు వ్యతిరేకించే తిరుగుబాటు వైఖరిని మనలో కలిగిస్తాడు కానీ, మనకు సాతానుపై అధికారముకలదు మరియు మన జీవితాల్లో, గృహాల్లో, ఉద్యోగములో, స్కూల్‌లో, చర్చి మరియు మనం ఉండే ప్రతి స్థలములో విభజలు తెచ్చే అతడి పన్నాగములను ఎదిరించగలము.

హింసించబడుటలోని ప్రయోజనమేమిటో మిమ్మును మీరు ప్రశ్నించుకోండి. దాని వలన ఏదైనా మంచి జరుగుతుందా లేక పరిస్థితిని మారుస్తుందా? అనేకసార్లు ఘర్షణ మనకు చికాకు కలిగిస్తుంది మరియు ఏమాత్రం మంచి చేయదు. సమాధానమును కలిగియుండుటకు మరియు అందులో పనిచేయుటకు మనము ఒక నిర్ణయమును తీసుకుందాము. మనలో ఏ ఒక్కరూ లోకములోని హింసను పరిష్కరించలేరు కానీ మనలో ప్రతిఒక్కరము మన స్వంత జీవితాల్లో మరియు సంబంధాల్లో బాధ్యతగలవారముగా ఉండాలి. మీరు ప్రార్థించుట ప్రారంభించండి మరియు మీ జీవితములలో మిక్కిలి సమాధానమును కలిగియుండునట్లు మీరేమి మార్పును జరిగించాలనే విషయాలను దేవునిని అడగండి.

## అనువర్తనయోగ్యముగా ఉండండి

మనలో అనేకమంది మనకిష్టముగా పనులు జరుగునట్లు కోరుకుంటాము కానీ ఐక్యత కలిగియుండవలెనంటే మనము అనువర్తనయోగ్యముగా మరియు సర్దుకుపోవునట్లు ఉండవలెను. ఈ క్రింది లేఖనములను గమనించండి:

> ఒకనితో ఒకడు మనస్సు కలసియుండుడి, హెచ్చువాటియందు మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులైయుండుడి. మీకు మీరే బుద్ధిమంతులని అనుకొనవద్దు.
>
> కీడుకు ప్రతికీడెవనికినీ చేయవద్దు. మనుష్యులందరి దృష్టికి యోగ్యమైనవాటిని గూర్చి ఆలోచన కలిగియుండుడి. శక్యమైతే మీ చేతనైనంతమట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి.
>
> *రోమా 12:16-18*

ఈ లేఖనములను గూర్చి మనము క్షుణ్ణంగా పరిశీలించినట్లయితే మన వైఖరి యదార్థముగా లేనట్లయితే మనము ఇతరులతో మనసు కలిసి జీవించలేము. మనకు

తగ్గింపు వైఖరి అవసరమైయున్నది అనగా ఇతర ప్రజలు మరియు పరిస్థితులతో కలసిమెలిగే వైఖరి. మనము విశ్వసించునది సరియైనదనే విషయమునకు మనము ఎల్లప్పుడు నిలబడియుండవలెను కానీ చిన్న విషయాల్లో మరియు ఇతరులతో పొసిగే విషయాల్లో మనము ఆ విధంగా చేయుటకు కృషి చేయాలి.

ఎవరైనా ఎల్లప్పుడూ వారి స్వంత మార్గాల్లో ఉండుట మంచిది కాదు. మనము ఒకరికి ఒకరము ప్రేమతో లోబడవలసిన అవసరతయున్నది. మనము ఇతరులకు సమయమునివ్వాలి మరియు వారికి వారి అభిలాషలకు ప్రాముఖ్యతనివ్వాలి మరియు దానిని మనము మంచి వైఖరితో చేయవలెను.

మా వైవాహిక జీవితమంతటిలో మేము ఎక్కడికి వెళ్ళినా డేవ్ ఎప్పుడు ఏమి తినాలన్నా నా ఇష్టానికే ప్రాధాన్యతనిచ్చేవాడు. చాలా తేలికగా జీవించే వ్యక్తిగా ఆయనకు ఇది అంత పెద్ద ప్రాముఖ్యమైనదికాదు కానీ, అది నాకు ఎప్పుడూ ప్రాముఖ్యమైన విషయమే. గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని కారణాలవల్ల ఆయన ఎక్కడ ఏది తినాలనే విషయంలో కొన్నింటికే ప్రాధాన్యతనిచ్చేవాడు మరియు హఠాత్తుగా నేను ఏ ప్రదేశంలో తినాలని కోరుకుంటానో ఆ ప్రదేశమును ఆయన ఇష్టపడేవాడు కాదు. ఆయనకు వెల్లుల్లి తినటం ఇష్టంలేదని చెప్పేవాడు మరియు ఇటాలియన్ ఫుడ్ నాకు చాలా మక్కువ కాబట్టి, సమస్య ఎక్కడ తలెత్తుతుందో మీరిప్పుడు చూడగలరు. నాకు కూడా చైనీస్ ఆహారం అంటే ఇష్టం మరియు ఆయన కొన్నిసార్లు తినుటకు ఇష్టం చూపేవాడు మరియు అది మెరుగైనది మరియు వెనుకటి రుచిని గుర్తుచేస్తుంది. నేను మాట్లాడుటకు గోడమీద వ్రాసిన దానిని చూడగలను మరియు నాకు కూడా అనువర్తన అవసరమైయున్నది. నేను ఎల్లప్పుడూ ఎక్కడ తింటాననే విషయములో సణుగుతూనే ఉంటాను కాబట్టి ఇప్పుడు అనుకూలముగా ఉండుటకు ఆయన వంతు వచ్చిందని అనుకుంటాను.

నాకు ఇది కొంచెం కష్టమైనదని నేను ఒప్పుకుంటాను. ఏ సమయంలోనైనా మన స్వంత మార్గములోనే చాలాకాలం పనులు జరుగుతూ హఠాత్తుగా మార్పు జరిగితే చాలా కష్టముగా ఉంటుంది. కానీ డేవ్ నా ఇష్టమును నేను జరిగించుకొనుటకు 44 సంవత్సరములు నాకు అనుమతిచ్చాడు కాబట్టి ఇప్పుడు ఆయన వంతు అని నేను జ్ఞాపకం చేసుకున్నాను. మనము మన జీవితములో కలిగే మార్పులకు కొద్ది సమయం తీసుకొని ఉద్రేకముగా కాక వాటికి అనుగుణంగా అనువర్తన చెందినట్లయితే చాలా సులభముగా మన జీవితములో వాటికి అలవాటు పడగలము.

పైన చెప్పబడిన లేఖనములో మనలను మనము ఎక్కువగా భావించవద్దని చెప్పబడింది. మనము కోరునది ఇతరులు కోరుదానికంటే ప్రాముఖ్యమైనదని మనమెప్పుడూ తలంచరాదు. మనందరము సమాన విలువలు, సమాన హక్కులను కలిగియున్నాము మరియు దానిని

మనస్సులో ఉంచుకొనుట ద్వారా ఇతరుల ఇష్టములను మనము అనువర్తించుటకు సహాయపడుతుంది.

## మీ ప్రార్థనా శక్తిని పెంచండి

మనము కలిగియున్న గొప్ప ఆధిక్యత ప్రార్థన మరియు అది మన జీవితాల్లో మరియు ఇతరుల జీవితాల్లో అద్భుతమైన శక్తికి ద్వారములను తెరుస్తుంది. దేవుడు మన ప్రార్థనలను వింటాడు మరియు జవాబిస్తాడు గానీ, మనము ప్రార్థనను కోపముతో చేయక సమ్మతించి చేయవలెను.

> కావున ప్రతిస్థలమందును పురుషులు కోపమును సంశయమును లేనివారై, పవిత్రమైన చేతులెత్తి ప్రార్థన చేయవలెనని కోరుచున్నాను.
>
> *1 తిమోతి 2:8*

లేఖనములు మనలను కోపముతో ప్రార్థించరాదని చెప్తున్నాయి. మార్కు సువార్త 11వ అధ్యాయములో మనము ప్రార్థించునప్పుడు మనకు ఎవరిమీదైనా కోపము ఉంటే వారిని క్షమించి ఆ తరువాత ప్రార్థించాలని చెప్పబడినది. మరొక వచనములో మనము కోపము మరియు ఘర్షణను కలిగియుండి ప్రార్థిస్తూ మన ప్రార్థనలకు జవాబులు కావాలని కోరుకుంటే ఆ విధంగా మనము ప్రార్థించలేమని చెప్పబడింది.

ఈరోజు లోకములో అనేకమంది కోపిష్టులున్నారు మరియు వారిలో అనేకమంది దీనిని గురించి బాగుగా తెలిసిన క్రైస్తవులున్నారు. వారు ప్రార్థిస్తారు మరియు వారి కోపము లెక్కించదగినది కాదని తప్పుడుగా ఆలోచిస్తారు. వారు తమ కోపమును సమర్థించుకుంటారు కానీ దేవుడు దానిని ఖండిస్తాడు మరియు ప్రార్థించుటకు ముందు దానిని వెళ్ళగొట్టాలి. దేవునిని ఎదుర్కొనుటకు ఉత్తమమైన మార్గమేదనగా మొదటిగా మన పాపములన్నింటిని దేవుని సన్నిధిలో ఒప్పుకొని, మీ హృదయములో ఎవరియెడలను క్షమాపణలేనితనమును లేకుండునట్లు చూసుకొని ప్రార్థించుటకు సిద్ధపడవలెను. మనము ఇతరులను క్షమించుటకు వ్యతిరేకిస్తూ దేవుడు మనల్ని క్షమించాలని నీవెలా కోరుకుంటావు? ఇతరులు మనయెడల చేసిన తప్పులకంటే మనము దేవుని విషయములో కలిగియున్న నేరములు చాలా గంభీరమైనవి.

ఒక భర్త మరియు భార్య లేక వారి కుటుంబము కలిసి జీవించుటకు ఒడంబడిక చేసుకున్నయెడల వారి కుటుంబవ్యవస్థ అత్యద్భుతమైన ప్రార్థనాశక్తిని ప్రార్థనతో పొందుకుంటుంది.

> మీలో ఇద్దరు తాము వేడుకొను దేనినిగూర్చియైనను భూమిమీద ఏకీభవించిన యెడల అది పరలోకమందున్న నా తండ్రివలన వారికి దొరుకును.
>
> *మత్తయి 18:19*

ఈ లేఖనము నిజముగా ఆశ్చర్యమైనది మరియు మనలో ఒకరు అది చెప్తున్న దానిని నమ్మినట్లయితే మనము ఖచ్చితముగా ఐక్యత మరియు సమ్మతితో జీవించుటకు సమర్పించుకుంటాము. మన ప్రార్థనాశక్తిని కోల్పోయినందుకు చెల్లించవలసిన వెలతో మన గర్వము సరితూగదు.

ఒక్కసారి నా జీవితములో ఏ సమయములోనైనా డేవ్‌తో వాదించగలనని మూర్ఖముగా తలంచాను మరియు ఒక సమయంలో మా జీవితములో గొప్ప మార్పు అవసరమైనప్పుడు మేము కలిసి ఎప్పుడూ చేసినట్లుగా ఒడంబడిక ప్రార్థనను చేసాము కానీ, మేము మత్తయి 18:19 చూసినప్పుడు అటువంటి ప్రార్థన పనిచేయదని అర్ధమైనది. దేవుడు మాట్లాడుచున్న ఈ రకమైన శక్తి ఎవరిజీవితములో అందుబాటులో ఉంటుందంటే ఎవరైతే సమాధానపరచే వారుగా ఉంటారో మరియు దానిని వారి జీవితములో పోషించునట్లు సమర్పించుకుంటారో వారి జీవితములో అందుబాటులో ఉంటుంది. ఎవరైనా దీనిని చేసియున్నయెడల, దేవుడు అతడు లేక ఆమె ప్రార్థనలను ఒక ప్రత్యేకమైన విధంగా ఘనపరుస్తాడు. ఈ వచనము తరువాత పేతురు యేసును తన సహోదరుడు తప్పిదము చేస్తే ఎన్నిమార్లు క్షమించాలని అడిగాడు. పేతురు తన జీవితములో ఇటువంటి ప్రార్థనా శక్తిని కలిగియుండవలెనని ఆశించాడు కానీ, అతడు ఈ సమస్యను ఇతర శిష్యులతో కలిగియున్నట్లుగా తేటతెల్లమైనది. అతడు ఎంతవరకు సమాధానమును కలిగియుండవలెనని యేసును ఆశించుచున్నాడని తెలుసుకొనుటకు ప్రయత్నించాడు. యేసు ఇచ్చిన జవాబు ఏదనగా ఎన్నిసార్లు అతడు ఐక్యతతో జీవించాలని ఆశిస్తున్నాడో అన్నిసార్లు క్షమించాలని తెలియజేశాడు.

> ఆ సమయమున పేతురు ఆయనవద్దకు వచ్చి – ప్రభువా, నా సహోదరుడు నాయెడల తప్పిదము చేసినయెడల నేనెన్నిమారులు అతని క్షమించవలెను? ఏడుమారుల మట్టుకా? అని అడిగెను.
>
> *మత్తయి18:21*

పేతురు తాను చాలా ఉదారస్వభావుడని ఆలోచించియుంటాడని నేను ఖచ్చితముగా చెప్పగలను కాబట్టి యేసు ఇచ్చిన జవాబు అతనికి చాలా ఆశ్చర్యపరచియుండవచ్చు.

> అందుకు యేసు అతనితో ఇట్లనెను–ఏడుమారులుమట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారులమట్టుకని నీతో చెప్పుచున్నాను.
>
> *మత్తయి18:22*

అది నాలుగువందల తొంబైసార్లు అని వచ్చింది కానీ అది కేవలం యేసు చెప్పే విధానము అవసరమైన ప్రతిసారి క్షమించవలెను కానీ వాటికి హద్దులుంచవద్దని చెప్పాడు.

ప్రార్థన అనునది ఒక ప్రశస్తమైన బహుమానము మరియు శక్తివంతమైనది మరియు అసమ్మతితో నివసించుట ద్వారా మనము దానిని గందరగోళముగా చేయు ఆధిక్యతను కలిగియున్నాము. మీరు ప్రార్థించుటకు ముందు కొంత సమయం తీసుకొని మీ హృదయమును పరీక్షించుకోండి మరియు మీకు తెలిసిన వ్యక్తులవద్ద మిమ్మును మీరు సరిచేసుకొనవలసిన అవసరత ఉంటే సమాధానము తెచ్చు ధృఢమైనవానిగా ఉండుము.

దేవుడు మనకు తెలియజేయునదేమనగా మనము మన బహుమానములను బలిపీఠము వద్దకు తెచ్చునప్పుడు మన సహోదరుడు మనతో వ్యతిరేకిగా ఉన్నాడని మీకు జ్ఞాపకమున్నట్లయితే మనము బహుమానము బలిపీఠమువద్దనే పెట్టివెళ్ళి ముందు సహోదరునితో సమాధానము పొంది తరువాత వచ్చి బలియర్పించవలెను. (మత్తయి 5:24). ఇది ఖచ్చితముగా మనము సమాధానము కలిగియుండుటలో ధృఢమైనవారుగా ఉండుటయే.

## సేవలో శక్తి

దేవునికి మనము సేవచేయునట్లు మన జీవితాలను ఆయనకు సమర్పించినట్లయితే అక్కడ గొప్ప శక్తి మనకు అందుబాటులో ఉంటుంది. యేసు శిష్యులను ఇద్దరిద్దరుగా పంపి సువార్త ప్రకటించమని మరియు రోగులను స్వస్థపరచమని వారితో చెప్పెను. వారు సమాధానముగా ఉండునట్లు కలిసి ఉండునట్లు స్థలమును కనుగొనుమని వారితో చెప్పెను (లూకా 10:1-9). వారి హృదయాల్లో బాధవుండరాదని ఆయన ఎరిగియున్నాడు మరియు అదే సమయంలో వారిలో దేవుని శక్తి ప్రవహించవలెనని కోరుకున్నాడు. వారికి ఆయన అనుగ్రహించిన వాగ్దానము ఖచ్చితముగా యోగ్యమైనదే ఎందుకనగా వారు దేనిని చేయాలనుకున్నను ఐక్యతతో చేయవలెను.

> ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటిమీదను మీకు అధికారమును అనుగ్రహించియున్నాను, ఏదియు మీకెంతమాత్రము హానిచేయదు.
>
> *లూకా 10:19*

ఈ వాగ్దానము నా జీవితములో నెరవేర్చబడాలని నేను కోరుకుంటున్నాను మరియు మీరు కూడా దీనిని కోరుకుంటున్నారని నాకు నిశ్చయత కలదు. కాబట్టి మనము ఐక్యతలో, అన్యోన్యతలో మరియు సమ్మతితో జీవించుటకు సమర్పించుకుందాము. దీని అర్థము మనము ఎల్లప్పుడు ఇతరులవలె ఆలోచించాలని లేక వారి ఎంపికలను మనము ఎంచుకోవాలని

కాదు కానీ దానిని గురించి మనము ఘర్షణ పడవద్దని అర్ధము. కేవలం మన పనినే మనము దృష్టిలో ఉంచుట ద్వారా గొప్ప ఘర్షణయనే లావాదేవీలను మనము నిర్లక్ష్యం చేస్తాము. మనము గుర్తుంచుకునే గొప్ప విషయమేదనగా మనకు ఒక విషయముపై ఆలోచించవలసిన బాధ్యత మనపై లేనప్పుడు దానికి ఆలోచన చెప్పవలసిన అవసరతకూడా లేదు.

మనల్ని ఎవరూ అడగకపోయినా లేక కోరుకొనకపోయినా మనకు సంబంధంలేనివాటిలో మనము మన ఆలోచనలను ఇస్తూ ఉంటాము మరియు అది వాదనకు మరియు కోపమునకు దారితీస్తుంది. నేను నా ఉద్దేశ్యములను ఇతరులకు ఉచితంగా అందించే రకపు వ్యక్తిని నేను కాని, వారు అడిగితేతప్ప నాలోనే నేను ఉంచుకొనునట్లు నాకు సహాయపడమని పరిశుద్ధాత్మసహాయం కోరాను. ఈ విషయములో నేనింకా పరిపూర్ణతకు చేరుకోలేదు కానీ, అది ఎంత ప్రాముఖ్యమైనదనే విషయమును నేను నేర్చుకుంటూ ఉన్నాను.

అపోస్తలుడైన పౌలు ఫిలిప్పీ సంఘమునకు వ్రాసిన పత్రికలో యువొదియను మరియు సుంటుకేను అను ఇద్దరు స్త్రీలను ఐక్యతతో మెలగమని హెచ్చరించాడు. ఆయన ఇతరులను కూడా వారు కలిసి మెలగుటలో మరియు సువార్తను ప్రకటించుటలో సహాయపడమని ప్రోత్సహించాడు (ఫిలిప్పీయులకు 4:2-3). వారు దేని విషయములో ఘర్షణ పడుతున్నారనే విషయము మనకు ఖచ్చితంగా తెలియదు. పౌలు ఈ ఇద్దరు స్త్రీలు కలిసి మెలుగుటలో ఇబ్బంది పడుతున్నారనే విషయములు వినియుండవచ్చు మరియు అది పరిచర్యశక్తి బలహీనం చేస్తుందని యెరిగి ఆయన ఈ విధంగా వారికి ప్రత్యేకమైన సూచనలిచ్చుటకు సమయం తీసుకున్నాడు. పౌలు ఈ ఇద్దరు స్త్రీలకు వ్రాసిన దానిని మనకు కూడా వ్రాసియున్నాడు. దేవుని సేవచేయుటలో మనము శక్తిని కోరుకున్నట్లయితే మనము ఒకరితో ఒకరము కలిసి మెలగవలెను. మనము ఐక్యతను కలిగియుండవలెను!

ఫిలిప్పీయులకు అపోస్తలుడైన పౌలు వ్రాయుచున్నప్పుడు ఇలా చెప్పాడు:

> మీరు ఏకమనస్కులగునట్లుగా ఏక ప్రేమకలిగి, యేకభావముగలవారుగా ఉండి, ఒక్కదానియందే మనస్సుంచుచు నా సంతోషమును సంపూర్ణము చేయుడి.
>
> *ఫిలిప్పీయులకు 2:2*

మనము బైబిల్లో చదివిన స్త్రీ పురుషులందరు ఐక్యతతో సమర్పించుకొనినట్లు మనము చూస్తున్నాము. అది లేకుండా వారు దేవునికి చేయు సేవ శక్తిహీనమైనదని వారికి తెలియును. మా పరిచర్య ప్రారంభములో నేను మరియు డేవ్ ఘర్షణలోని అపాయములను గూర్చి దేవుని దగ్గరనుండి ప్రత్యక్షతను పొందుకున్నాము. ఘర్షణ అనునది కేవలం ఒక చిన్న సమస్య కాదు కానీ అది అపాయకరమైనది. దానిని ఆపివేయనియెడల అది అంటువ్యాధివలె వ్యాపిస్తుంది.

నేను ఘర్షణను మరియు అది ప్రజల జీవితాల్లో చేయు ప్రభావమును ద్వేషిస్తాను మరియు దానిని నా జీవితములోనుండి బయటపడవేయుటకు చాలా కృషి చేస్తాను.

> అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగియుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధతలేకుండా ఎవడును ప్రభువును చూడడు. మీలో ఎవడైనను దేవుని కృపను పొందకుండ తప్పిపోవునేమో అనియు చేదైన వేరు ఏదైనను మొలిచి కలవరపరచుట వలన అనేకులు అపవిత్రులై పోవుదురేమో అనియు...జాగ్రత్తగా చూచుకొనుడి.
>
> *హెబ్రీయులకు 12:14-15*

లేఖనములు మనకు బోధించుచున్నదేమనగా మన జీవితములోనుండి ఘర్షణను త్రోలివేయుటకు కృషిచేయవలెను మరియు నేను మీతో పంచుకొనినట్లుగా మీరు సమాదానపరచువారిగా ఉండవలెనంటే చాలా తగ్గింపు మరియు సమాధానపరుచుటలో సిద్ధపాటు అవసరమైయున్నది. దీని అర్ధము మనము యధార్ధముగా ఉండవలెనని మనము కలిగియున్న హక్కును త్యజించి, మన స్వంత పనిపై దృష్టినుంచి మనము కేవలం సమస్యల్లో పడతామనే ఈ విధంగా ఉండుటకు నిర్ణయించుకున్నామనే వ్యాఖ్యలనుండి దూరంగా ఉండవలసిన అవసరతయున్నది.

ఐక్యతను గురించి మాట్లాడే అనేకమందితో పాటు నేను కూడా ఈ విషయముమీద మంచి బోధనను ఇచ్చియున్నాను. మనకు సమాధానము లేనియెడల జీవితం చాలా దుర్భరంగా ఉంటుంది మరియు సత్యమేదనగా మనకు సమాధానము లేనియెడల మనకు శక్తికూడా ఉండదు.

ఘర్షణ నుండి దూరంగా జీవిస్తూ ఇతరులకు మనము సహాయపడగలము. మా స్టాఫ్‌లో అనేక అద్భుతకరమైన తలాంతులు గల పాస్టరు ఒకరు ఉన్నారు కానీ అతడు ఒక విషయములో అత్యంత ప్రావీణ్యము గలవాడు. అదేదనగా "ఘర్షణలను విడగొట్టుట", మా డిపార్టుమెంటులో లేక ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులమధ్య ఏదైనా మాటతేడా వచ్చి వాదనలోనికి దిగినట్లయితే అతడు వెంటనే జోక్యం కలుగజేసుకొని వారిలో అనైక్యతను మరియు ఘర్షణలను పరిష్కరించేవాడు. మనలో ఐక్యతలేనియెడల మనము దేవునికి చేయు సేవలో బలముండదని మనకు తెలుసు.

అనేకసార్లు ఆ ఘర్షణయనునది సమాచార లోపము నుండే కలుగుతుంది. దీనివలనే అనేక సంబంధాలు నాశనమయ్యాయి మరియు అది చాలా విచారకరమైనది. మనము నిజముగా ఆశించినట్లయితే మనము మంచి సమాచార సంబంధమైన నైపుణ్యతలను కలిగియుండగలము. మా పాస్టరు విభేధము తలెత్తినప్పుడు ఆ సమస్యను అతడు వెంటనే పరిష్కరిస్తాడు. ఆ సమస్య పరిష్కరింపబడకపోయినయెడల అందులో మరికొందరు కూడా

కలిసి ఆ ఘర్షణను మరింత జటిలం చేస్తారు మరియు అప్పుడు వారు పనిచేయుటకు జాయిస్ మేయర్ మినిస్ట్రీస్ సరియైన ప్రదేశం కాదని తెలుసుకుంటాము. మనము ఐక్యతను కలిగియుండాలని అప్పుడు మనము దేవుని కొరకు ప్రభావవంతముగా పనిచేయగలము.

బైబిల్‌లో మనము ఇద్దరు పురుషులను గురించి చదివాము. అబ్రాహాము మరియు లోతు వారి పశువుల కాపరుల మధ్యపుట్టిన కలహముతో వారి మధ్య విభేధము తలెత్తింది. జ్ఞానము గల అబ్రాహాము వెంటనే లోతు వద్దకు వెళ్ళి మనమిద్దరిమధ్యలో వైరము ఉండరాదని చెప్పాడు మరియు అతనికి కావలసిన భాగమును లోతును తీసుకొనుమని చెప్పి మిగిలిన దానిని తనకు వదిలిపెట్టమని చెప్పాడు. ఈ పరిస్థితిలో అబ్రాహాము తనను తాను తగ్గించుకున్నట్లు మరియు భవిష్యత్తులో వచ్చే అనైక్యతకు అతడు ద్వారమును మూసిపేసినట్లు మనము చూస్తున్నాము. లోతు తన కొరకు ఉత్తమమైన భాగమును కోరుకున్నాడు కానీ దేవుడు అబ్రాహామును మునపటికంటే ఎక్కువగా ఆశీర్వదించాడు ఎందుకనగా అతడు సమాధానము కలిగియుండుటకు అంగీకారముగా ఉన్నాడు (ఆదికాండము 13).

నాజీవితములో నుండి ఘర్షణను వెళ్ళగొట్టునట్లు నాకు జ్ఞాపకము చేయుటలో సహాయపడునట్లు ఈ సన్నివేశమును నేను ఉపయోగించాను మరియు నేను దీనిని అప్పుడప్పుడు నా బోధనలో వాడుతాను. మిమ్మునుమీరు తగ్గించుకొని మీ జీవితంలోనుండి ఘర్షణను వెళ్ళగొట్టినట్లయితే దేవుడు మిమ్ములను గొప్పగా ఆశీర్వదించును మరియు మీరు ప్రార్ధనలో మరియు సేవలో శక్తిని కలిగియుంటారు అదే విధంగా సమాధానములో ఆనందిస్తారు.

నేను ఈ అధ్యాయాన్ని ముగిస్తూ మనము ఐక్యతలో జీవించాలంటే జ్ఞాపకము చేసుకోవలసినదేమనగా మనము కనికరము మరియు క్షమించుటలో ఉదారముగా ఉండాలని తెలియజేస్తున్నాను. మనకు హానిచేసిన వారిని క్షమించుటను గురించి దేవుడు మనకు నేర్పిస్తూ ఆయన మనకు సమాధానమనే తాళపుచెవిని అనుగ్రహించాడు మరియు ఆయన మనకు న్యాయముచేయునని మరియు మన అవసరతలలో సమాధానమునిచ్చునని మనము ఆయనయందు పూర్తి విశ్వాసముంచవలెను. మన కర్తవ్యం క్షమించుట మరియు ఆయన కర్తవ్యం న్యాయం జరిగించుట. మీ పనిని మీరు చేయండి మరియు ఆయన తన పనిచేయునట్లు అనుమతించండి.

> మీరు పిలువబడిన పిలుపుకు తగినట్లుగా ధీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను.
>
> *ఎఫెసీయులకు 4:3*

అధ్యాయము

# 13

# ఓ దేవా, నన్ను కనికరించుము

మన పాపములను గురించి మరియు మన పొరపాటులను గురించి నిజముగా తెలుసుకున్నట్లయితే ఇతరుల తప్పులను క్షమించుట చాలా సులభతరమవుతుంది. దేవుడు మనకొరకు దేనినైతే చేయలేదో దానిని మనలను మరలా చేయమని చెప్పడు. మనము క్షమించవలసిన అవసరత కలదని మనకు చెప్పుటకు ముందు ఆయన క్షమాపణను చూపించాడు. దేవుడు మనతో సంబంధమును కలిగియుండాలని కోరుతున్నాడు, ఆయన మనతో ఐక్యత మరియు ఏకమనస్సును కలిగియుండాలని కోరుతున్నాడు, కాబట్టి ఆయన మనలను క్షమించును.

క్షమాపణ అనునది దేవుని గొప్ప కృప మరియు కనికరముతో వస్తుంది. కనికరము అనునది దేవుని గొప్ప లక్షణాలలో ఒకటి. కనికరము చాలా గొప్పది మరియు దానిని చూసి మనము ఎంతో ఆశ్చర్యపడతాము. ఈ భూమి మీద మనము ఎంతో కొంత దానికొరకు ఆశిస్తాము కానీ, పరలోకములో దేవదూతలు దేవుని కనికరములను చూసి ఆశ్చర్యపడతారని నేను తలంచుచున్నాను. క్రైస్తవ రచయిత మరియు పరిచారకుడు ఆండ్రూముర్రే–దేవుని సార్వభౌమత్వము చాలా ఆశ్చర్యమైనది, దేవుని సర్వశక్తి అద్భుతమైనది, దేవుని మచ్చలేని పరిశుద్ధత అమోఘమైనది కానీ, అన్నింటికంటే గొప్ప అద్భుతమైనదేదనగా దేవుని కనికరము.

దేవుడు సంపూర్తిగా క్షమించును మరియు పాపములలో ప్రథమ పాపులైన వారితో తన సహవాసమును తిరిగి సంపాదించుకొనును. ఏమాత్రము యోగ్యతలేనివారందరికీ ఆయన మంచివాడైయున్నాడు. ఒక్కరోజులో దేవుడు మనము ఆలోచించిన ఒక విషయమును గురించి మనలను ఎన్నిసార్లు క్షమించాడనే విషయమును మనము గుర్తించినట్లయితే మనము

మన విషయములో పాపము చేసిన వారిని క్షమించుటకు మనకు ఎంతో సులభతరమౌతుంది. ప్రతిరోజు మనము దేవునివద్ద "నన్ను కనికరించుము దేవా, ఇతరులపై కనికరముంచుము దేవా, ఇతరులపై కనికరముంచునట్లు నాకు సహాయము చేయుమని" స్వరములతో ఎలుగెత్తి అనేకసార్లు పలకాలి.

దేవుడు మనము చేయుటకు తర్ఫీదునియ్యకుండా దేనిని చేయమని ఎప్పుడూ చెప్పడు. దేవుడు మనకు దేనినైనా మొదట ఇవ్వకపోతే దానిని ఇతరులకు ఇవ్వమని ఎప్పుడూ చెప్పడు. ఆయన మనకు నిబంధనలేని ప్రేమను చూపించాడు గనుక ఇతరులకు కూడా నిబంధనలేని ప్రేమను చూపమని చెప్పాడు. ఆయన మనకు కనికరమునిచ్చి ఇతరులయెడల కనికరము కలిగియుండమని చెప్పాడు. ఆయన మనలను క్షమించాడు మరియు ఇతరులను క్షమించమని చెప్పాడు. దీనిని అడుగుట విపరీతముగా ఉన్నదా? కాదని నేననుకుంటున్నాను.

బైబిల్ మనకు తెలియజేయుచున్నదేమనగా ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో వానియొద్ద ఎక్కువగా తీయజూతురు (లూకా 12:48). దేవుడు మనకు ఎక్కువగా ఇచ్చును కాబట్టి మనయొద్ద నుండి ఎక్కువగా ఆశిస్తాడు. సమయం తీసుకుని మీ జీవితములో దేవుడు మిమ్మును దేనికొరకు ఎంతగా క్షమించాడో ఆలోచించుము. మీరు ఒకే పాపమును అనేకమార్లు చేయుట ద్వారా మీరు సిగ్గుపడుతున్నారా? దేవుడు తన కనికరముతో మీలో పనిచేయుచు మీరు యధార్ధమైన పనులు జరిగించేంతవరకు మీలో కార్యము జరిగించుచున్నాడా? అప్పుడు జవాబు అవునే. మనందరికీ జవాబు అవును అనే వస్తుంది.

## క్రీస్తులో దేవుడు మనకొరకు ఏమి చేసియున్నాడు?

యేసుక్రీస్తు బలియాగముద్వారా దేవుడు మనలను ఆయన యొద్దకు చీకటిలోనుండి వెలుగులోనికి నడిపించాడు. ఆయన మనలను మన పాపము మరియు చింతలలో ఉన్నప్పుడు చూశాడు మరియు మనకు సరిక్రొత్త నూతన జీవితమును అనుగ్రహిస్తానని చెప్పాడు. మనము కేవలం మన పాపములను ఒప్పుకున్నట్లైతే ఆయన మన పాపములన్నింటిని పూర్తిగా తుడిచివేసి ఆయన కృపా కనికరములతో మనలను తన కుడిపార్శ్వమున ఉంచుతాడు. ఆయన కేవలం మన పాపములను మాత్రమే క్షమించుటకాదు కానీ, పడమటికి తూర్పుకు ఎంత ఎడమున్నదో మన పాపములను అంత ఎడమ చేశాడు మరియు వాటిని మరెన్నడును జ్ఞాపకము చేసుకోనని చెప్పాడు. (హెబ్రీయులకు 10:17; కీర్తనలు 103:12). దేవుడు మనలను నిరాశయనే గుంటలోనుండి లేపి మన జీవితమునకు గుర్తింపునిస్తాడు (యాకోబు 4:10) మరియు అద్భుత సౌంధర్యం ఏమిటంటే మనము వాటిలో దేనికి పాత్రులముకాము. దేవునికృపకు యోగ్యముగా ఉండునట్లు మనము దేనిని చేయలేదు, లేక దానికి యోగ్యమైనదానిని ఎప్పుడూ చేయలేము. క్షమాపణయనునది ఖచ్చితముగా ఒక బహుమానమే.

అది మనము పొందుకునేది మరియు దానిని మనము తిరిగి ఇవ్వవలసియున్నది. మనము ఇతరులకు ఇచ్చేది కేవలం ఒక బహుమానము మాత్రమే కాదుగానీ అది నిజముగా మనకు మనము ఇచ్చుకునే బహుమానమే. మనము ఇతరులను క్షమించినట్లయితే మనము ఇతరులకు మనశ్శాంతిని, సమకూర్చబడని శక్తి మరియు కోపమును తెప్పించే పనులకంటే నిర్మాణాత్మకమైన పనులు చేయు సమయమును ఇతరులకు ఇస్తాము.

కారణోపేతమైన దానిని మించినది కనికరము. మరోమాటలో చెప్పాలంటే మనము దేవుని మంచితనము చూపుటకు కారణం ఉండదు. ఆయన దయగలవాడు మరియు మనము ఆయన దయనుపొందుకునేందుకు ఆశీర్వదింపబడినవారము.

క్రీస్తులో దేవుడు మనలను విమోచించాడు, నీతిమంతులుగా తీర్చాడు, పరిశుద్ధపరచాడు మరియు ఆయన ఎల్లప్పుడు మనలను సమకూర్చుచున్నాడు. దేవుని కృపనుబట్టి మనము ఎల్లప్పుడు దేవునికి కృతజ్ఞతాపూర్వకముగా ఉందాము. నాకు ఈరోజు మరియు దినదినము కనికరము అవసరము. నేను దేవుని గొప్ప కనికరముద్వారా ఆశ్చర్యమొందాను మరియు దేవుడు నాకు వాస్తవముగా దేనిని చేశాడనే విషయమును గురించి ఆలోచించుటకు నేను సమయం తీసుకున్నట్లయితే నా సంతోషం విస్తరించబడుతుంది.

నీయెడల తప్పిదము చేసి మరియు నిన్ను గాయపరచిన వ్యక్తిని క్షమించుటకు నీవు ఇప్పుడు కష్టపడుతున్నావా? ఒక వేళ అలా అయితే మీరు కేవలం ఒక 15 నిమిషములు తీసుకొని దేవుడు మిమ్మును ఎంత క్షమించాడనే విషయమును గురించి ఆలోచించమని మీకు చెప్తున్నాను. అది మిమ్ములను తగ్గించుకొనుటలో సహాయపడుతుందని నేను నమ్ముతున్నాను మరియు అప్పుడు మీయెడల తప్పిదములు చేసినవారిని సులభముగా క్షమించగలరు.

ఓ నాస్నేహితుడా, దయచేసి క్షమించుము. మీరు ఏ విషయములోనైనా ఎవరితో కోపముగా ఉన్నందువలన దానిని మీరు మార్చలేరు గనుక మరియొక రోజును మీరు అందులో గడపకండి. మీ జీవితమును మీరు వ్యతిరేకముగా జీవించకండి. మిమ్ములను ఉత్తమముగా చేయమని దేవునిని అడగండి గానీ చేదుగా కాదు. మీ జీవితములో జరిగిన ఎటువంటి అన్యాయములోనుండైనా దేవుడు మీకు మంచిచేయునట్లు ఆయనయందు నమ్మికయుంచండి. జ్ఞాపకముంచుకోండి, మీరు దేవునికి విధేయతచూపుట మరియు క్షమించుటయే మీ విధి మరియు ఆయన విధియేదనగా సమకూర్చుట మరియు నిర్మూలము చేయుట. క్షమించలేని ఆత్మతో మీ జీవితములో మరియొక విలువైన రోజును వ్యర్థము చేయకండి. ఆయన కలిగియున్నవైఖరినే మీకు అనుగ్రహించమని దేవునిని అడగండి...అదే కనికరముతోకూడిన మరియు క్షమించేవైఖరి.

యేసు కఠినమైన మరియు క్రూరమైన వాడుకాదు. ఆయన కనికరముగలవాడు, కోపపడుటకు త్వరపడడు, క్షమించుటకు సిద్ధంగా ఉండువాడు మరియు సహాయపడుటకు సిద్ధముగా ఉన్నాడు. (మత్తయి 11:28-30). యేసు మనకు బోధించునదేమనగా ఆయన కనికరమునే కోరుతున్నాడు గానీ బలిని కోరడంలేదు (మత్తయి 12:7). మనము ఇక్కడ ఈ లేఖనములను రెండు కోణములలో చూడగలము. మొదటిగా, దేవుడు మనకు కనికరము చూపాలనుకుంటున్నాడు మరియు ఆయన బలిని కోరడము లేదు. మనకు ఎల్లప్పుడు అవసరమయ్యే అంతిమ బలియాగమే యేసుక్రీస్తు, నూతన నిబంధన క్రింద మనము చేసే బలియాగములన్నీ వ్యర్థములే. మనము పాపము చేసినప్పుడు యేసువైపు తిరిగి ఆయన కనికరమునే కోరవలెను మరియు దయచేయుటకు ఆయన ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాడు. దేవుడు ఎప్పుడూ క్షమించుటకు సిద్ధముగా ఉన్నాడనే ఆలోచనే నాకు చాలా ఇష్టము. ఆయన సిద్ధపడునట్లు మనము ఆయన కొరకు వేచియుండనవసరములేదు మరియు దానికొరకు మనము మాట్లాడవలసిన అవసరము లేదు...ఆయన క్షమించుటకు సిద్ధముగా ఉన్నాడు. ఆయన ఎల్లప్పుడు కనికరము కలిగియుండుటకు మరియు క్షమించుటకు నిర్ణయించు కున్నాడు. మనము కూడా దానిని చేయగలము. మనము మనస్సును ముందుగానే సిద్ధపరుచుకొనవలెను ఎందుకనగా మన మార్గములలో కష్టములను ఎదుర్కొన్నప్పుడు మనము క్షమించుటకు సిద్ధముగా ఉండవలెను!

ఈలేఖనముపై మనము కలిగియున్న మరొక దృష్టి ఏదనగా దేవుడు ఇతరులకు కనికరము చూపమంటున్నాడు గానీ వారివద్దనుండి బలి కోరమని మనకు చెప్పుటలేదు. తప్పులు క్షమించుట అట్టివానికి ఘనతనిచ్చును. (సామెతలు 19:11). ఇతరులు మనలను గాయపరచిన విషయాలను పట్టించుకొనకుండా ఉండే ఆధిక్యతను కలిగియున్నాము. దానిని చేయునట్లు దేవుడు మనలను సిద్ధపరచియున్నాడు. మనమీద నేరములు మోపబడతాయి కానీ మనము వాటిని తీసుకోనవసరము లేదు.

మనలను ఎవరైనా గాయపరచినప్పుడు మనము వాటిని పదేపదే చెప్తూ వారు అపరాధభావనను కలిగియుండునట్లు చేసి వారిని మన జీవితములలోనుండి బయటకు పంపుతాము లేదా వారితో మాట్లాడుట మానివేస్తాము. ఇతరులు చేసిన పాపము నిమిత్తము వారు తిరిగి ఆ అపరాధమును మోయునట్లు చేయుట మానవులు కోరే బలియాగము కానీ, మనకు మరొక ఎంపిక కలదు. మనము కనికరము చూపగలము.

## దేవుడు మనవద్దనుండి ఏమి కోరుతున్నాడు?

మనము చేసే ప్రతి పాపమును మనము చేయకముందే దేవునికి తెలియును. ఆయనకు మనము చేయుప్రతి పని తెలియును మనము కేవలం దుమ్మువంటి వారము మరియు

మనము ఎన్నడూ తప్పుచేయమని దేవుడు మననుండి కోరడంలేదు. దేవుడు నా హృదయముతో మాట్లాడుతూ “జాయిస్, నీవు చేయునది నాకెంతమాత్రము ఆశ్చర్యము కలిగించదు” అని అన్నప్పుడు నేనెంతో ఆదరణ పొందాను. దేవుడు మన ప్రయత్నాల ద్వారా ఏమాత్రము ఆశ్చర్యపడటంలేదు కానీ, ఆయన మనము ఆ సమస్యలను పొందకమునుపే దానిలోనుండి బయటికితెచ్చే మార్గములను ఆయన కలిగియున్నాడు. దేవుడు మన పొరపాట్లు మరియు లోకపరమైన మార్గములను బట్టి ఏమాత్రము ఆశ్చర్యపడడు. ఆయన కనికరమును కలిగియుండాలని నిర్ణయించుకున్నాడు. దేవుడు మననుండి కోరేదేమనగా ఆయనను ప్రేమించుట మరియు ఆయన చిత్తమును జరిగించుట. ఆయన మనలను క్షమించుటలో త్వరపడమని మరియు ఆత్మీయ పరిపక్వతవైపు పరిశుద్ధాత్మతో కలిసి పనిచేయాలని కోరుతున్నాడు. మనము దానిని చేరుకోకపోయినచో కోపపడడు గానీ, మనలను పరిశుద్ధతవైపు సాగవలసినదిగా కోరుతున్నాడు.

అపోస్తలుడైన పౌలు వెనుకవున్నవి మరచి ముందున్నవాటికొరకై వేగిరపడుచు గురియొద్దకే పరుగెడుతున్నానని చెప్పాడు (ఫిలిప్పీయులకు 3:13). క్రొత్తనిబంధనలోని దాదాపు మూడు భాగములు పొందుకొని వ్రాసిన పౌలు కూడా ఇంకా గురియొద్దకే పరుగెత్తుటను ఊహించుకోండి. దేవుడు ఈ ఉదాహరణను తన పరిశుద్ధగ్రంథంలో ఉంచుటనుబట్టి నేను చాలా ఆనందిస్తున్నాను. దేవుడు నా గురించి చాలా బాగుగా ఎరిగియున్నాడని మరియు దేవుడు నా ఆత్మలో చేసిన గొప్ప కార్యమును నా శరీరము మరియు ప్రాణముతో తెలుసుకొని నూతనపరచబడిన హృదయమును కలిగి నేను తిరిగి జన్మించానని గ్రహించుటకు నేను ప్రోత్సహించబడ్డాను.

సత్యమేదనగా దేవుడు మనలను ఎల్లప్పుడు తప్పులు చేయకుండవలెనని కోరుటలేదు. మనము పాపము లేకుండా జీవించగలిగినట్లయితే మనకు యేసు అవసరం లేదు కానీ, ప్రతిరోజు ప్రతిక్షణము ఆయన మనకు అవసరమైయున్నాడు. ఆయన ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండి మనకొరకు విజ్ఞాపన చేయుచున్నాడు. (రోమా 8:34) మనము మన పాపమును ఒప్పుకొని పశ్చాత్తాపపడినయెడల ఆయన మన పాపములను నిరంతరము తుడిచివేయును (1 యోహాను 1:9) దేవుడు ఖచ్చితముగా మన పొరపాటుల నిమిత్తము తన అనుగ్రహమును కలిగియున్నాడు మరియు కేవలం ఆయన తన గొప్ప కృపద్వారా మనము ఇంకనూ మన ప్రవర్తనలో పరిపూర్ణులముకానప్పటికీ ఆయన సహవాసము మరియు సంబంధములో నిలిచియుందుము.

## మీరు ప్రజలనుండి దేనిని కోరుతున్నారు?

మనము ఇతరులకు కనికరమునిచ్చునట్లు కోరుకొనవలెను. వారు పరిపూర్ణులు కారు మరియు

వారు పొరపాట్లు చేస్తారు. వారు మనలను గాయపరుస్తారు మరియు నిరుత్సాహపరుస్తారు కానీ, నిజమేదనగా మనము కూడా వారితో అదేవిధంగా ప్రవర్తిస్తాము. మనము ఇతరులను ఏ విధంగా గాయపరుస్తామనే విషయమును మనము సాధారణంగా గుర్తించము కానీ, వారు మనలను ఎలా గాయపరచారనే విషయము మనకు బాగుగా తెలియును.

నేను పరిపూర్ణురాలనుకాను మరియు నేను ఎవరితో సంబంధమును కలిగియున్నానో వారినుండి నేనెలాగు పరిపూర్ణతను ఆశించగలను? దేవుడు మన అసంపూర్ణతలనుబట్టి త్వరగా క్షమించమని మనకు చెప్పాడని నేను నిజముగా నమ్ముతున్నాను. మనలను క్షమించుటకు ఆయన అన్ని రకాల సదుపాయములను ముందుగానే కల్పించాడు మరియు మనము ఇష్టపడినట్లయితే మనము కూడా ఇతరులను క్షమించునట్లు దేవుడు మనకు సామర్ధ్యమును అనుగ్రహించాడు. నేను మరియు డేవ్ కలిగియున్న 44 సంవత్సరాల వైవాహిక జీవితానుభవముతో నేను దీనిని వ్రాయుచున్నాను. ఆ సంవత్సరాల్లో మేము ఒకరినొకరము వేలకొలదిసార్లు క్షమించుకున్నాము మరియు మేమిద్దరము కలిసి జీవించబోతున్న మిగిలిన సంవత్సరాల్లో కూడా అనేకసార్లు క్షమించుకొనవలసిన అవసరత ఉన్నది.

మేము ఏయే విషయాలలో ఒకరినొకరము గాయపరచుకున్నామనే విషయములను ప్రస్తావించకుండానే మేము కొన్నిసార్లు ఒకరియెడల ఒకరము కనికరము చూపేవారము. మేము ఒకరి తప్పులను ఒకరము ఎత్తిచూపక వాటిని తగిన మూల్యములను చెల్లించుకునే వారము. ఇది చాలా అందమైన ఆలోచనయని నేను అనుకుంటున్నాను: "మేము ఒకరినొకరు తప్పులు చేయునట్లు అనుమతించేవారము."

> కాబట్టి మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుట యందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకరినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపుకు తగినట్లుగా ధీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెను.
>
> *ఎఫెసీయులకు 4:2*

అనేక సంవత్సరముల క్రితము నేను మరియు డేవ్ ఒకరినొకరము తప్పులు లేకుండునట్లు నడుచుకొనుటను ఆపివేశాము. దేవుడు మనయెడల ఎంత కనికరమును చూపాడనే విషయమును మేము గుర్తించాము మరియు మేము ఒకరితో నొకరము అలాగే చేయవలెనని నిర్ణయించుకున్నాము. ఒకరికి ఒకరము భత్యం చెల్లించుచు సహాయము చేసుకొనుట ద్వారా మేము సుధీర్ఘమైన మరియు మంచి వివాహ జీవితమును కలిగియుండుటకు సహాయపడింది. మీ హృదయాన్ని పరిశీలించండి. మీరు మీ భాగస్వామిని, కుటుంబమును లేక సన్నిహితులను పరిపూర్ణముగా ఉండమని లేదా పరిపూర్ణముగా చూడమని ఒత్తిడిచేస్తున్నారా? మీరు

కోపముగా లేక కఠినముగా లేక ఆజ్ఞాపూర్వకంగా ఉంటున్నారా? మీరు ప్రజల బలహీనతలకు భత్యమును కోరుతున్నారా? మీరు కనికరములో ఉదారముగా ఉన్నారా? మనలను మనము తరచుగా ప్రశ్నించుకొనవలసిన మంచి ప్రశ్నలివి. వాటకి నిజాయితీగా జవాబులివ్వండి మరియు మీ వైఖరి యేసువలె లేనట్లయితే ఆయన మిమ్ములను మార్చునట్లు ఆయనను అడగండి.

మన మనస్సును మరియు వైఖరిని దినదినము నూతనపరచుకొనవలెను. మనము ఒకేసారి మంచి స్వభావమును కలిగియుండము. కొన్నిసార్లు మన స్వంతమార్గములను ప్రక్కకు జరిపి మనము దేవుని మార్గములో పనిచేయునట్లు మన సమర్పణను నూతనపరచు కొనవలెను. మీరు ఇప్పుడే ఆ పరిస్థితిలో ఉన్నట్లయితే దానిని గురించి సిగ్గుపడవలసిన అవసరము లేదు. దేవుని సహాయములో ఆనందించండి, మిమ్ములను స్వతంత్రులనుగా చేయు సత్యమును మీరు చూస్తున్నారు.

## యేసు తన శిష్యులనుండి దేనిని ఆశించాడు?

యేసు తనతో కలసి పనిచేయునట్లు బలహీనమైనవారిని మరియు వెట్టివారిని ఎన్నుకున్నాడు, కాబట్టి ఎల్లప్పుడు దేవునికి మాత్రమే చెందవలసిన మహిమ వారు తీసుకొనలేకపోయారు. పేతురు అధికముగా మాట్లాడుచూ చాలా గర్వముగా ఉండేవాడు. ఒత్తిడి ఎక్కువైనప్పుడు అతడు మూడుసార్లు యేసు తెలియదని బొంకాడు కానీ, యేసు ఆయనయెడల కనికరమును మరియు దయను చూపాడు. ఆయన అతనిని క్షమించాడు మరియు పేతురు గొప్ప అపోస్తలుడుగా మారాడు.

యేసు చెప్పినదానిని తోమా చాలా సందేహించాడు కానీ, యేసు తోమాపై కనికరమును చూపి అతనితో కలిసి పనిచేశాడు. తోమా యొక్క సందేహములో అతనిని కలిసినప్పటికీ ఆయన తన దేహములోని గాయములను పునరుత్థానము తరువాత అతనికి చూపాడు. చూస్తే తప్ప నమ్మనని తోమా చెప్పినప్పుడు అతని సందేహాత్మనుబట్టి అతనిని నిరాకరించక యేసు తన గాయములను తోమాకు చూపించాడు.

యేసుతో కలిసి ప్రయాణం చేస్తున్న ఒక గుంపుతో శిష్యులు కొన్నిసార్లు కఠినముగా మాట్లాడారు. వారిలో వారు ఎవరుగొప్ప అని వాదించుకున్నారు. యేసుకు వారి అవసరత ఉన్నప్పుడు వారిని మేల్కొనియుండి ప్రార్థించమని అడిగినప్పుడు వారు నిద్రపోయారు.

వారు అసంపూర్ణతలో ఉన్నారు మరియు వారిని యేసు ఎన్నుకున్నప్పుడు ఆ విషయం యేసు యెరిగేయున్నాడు. తన మరణ పునరుత్థానముల తరువాత సువార్తను గురించి తెలియనివారికి సువార్తనందించుటకు 12మంది శిష్యులను ఆయన ఎన్నుకొనుటకు ముందు

యేసు ప్రార్థించాడు. కేవలం ఊహించండి, పరిపూర్ణతలేని ఆ 12మంది కొన్నిసార్లు జ్ఞానమును కోల్పోయారు, సందేహించారు, గర్వమును చూపారు, వారిలో వారే వాదించుకున్నారు మరియు ఎన్నిసార్లు ఒకరినొకరు క్షమించుకోవాలని అడిగారు. ఇది చాలా వరకు మనలాగే ఉన్నది.

## కనికరమును పొందుకొనుటను నేర్చుకొనుట

నావలనే మీరు కూడా అపరిపూర్ణమైనవారని మరియు మీకు ఎంతో కనికరము అవసరమని నాకు తెలియును. దేవుడు కనికరించుటకు సిద్ధంగా ఉన్నాడు గానీ, దానిని ఎలా పొందుకోవాలో మీకు తెలుసా? మన పాపములను క్షమించమని మనము దేవునిని అడుగవచ్చును కానీ మనలను క్షమించుట వలన మనము క్షమాపణను పొందుకుంటామా? మీయెడల మీరు గతంలో చేసిన అనేక గతించిన పాపములను దాచియుంచారా? నేను దానిని అనేక సంవత్సరములు చేసియున్నారు మరియు దానిద్వారా నేను ఇతరులకు కనికరమును చూపించలేకపోయాను. నేను తరచుగా “మనకు లేని దానిని ఇతరులకు ఇవ్వజాలము” అని అంటూ ఉంటాను.

నీవు కనికరమును పొందియున్నావా? మీరు ఈ పుస్తకమును చదువుచుండగా మీరు నిజాయితీగా పశ్చాత్తాపపడినప్పటికీ నీవు ఇంకనూ కొన్ని విషయాలలో అపరాధభావనను కలిగియున్నావా? దేవుని కనికరమును గురించి అడుగుటకు నీవు సమయమును తీసుకున్నావా మరియు సరిసమానంగా దేవునివద్దనుండి నీవు కనికరమును పొందుటకు సమయమును తీసుకున్నావా? కనికరము అనేది ఒక బహుమానము కానీ, దానిని మనము పొందనియెడల బహుమానమునకు విలువలేదు. యేసు చెప్పెను, “మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి మీకియ్యబడును” (యోహాను 16:24). మీరు ఎక్కువ అడుగుచూ తక్కువగా పొందుకొనుచున్నారా? అలాగైతే మార్పుచెందుటకు ఇదే సమయం. క్రీస్తులో మనకొరకు చేయవలసిన సమస్తమును దేవుడు చేసియున్నాడు. దీనిని విశ్వాసములో పొందుకొనుట మన బాధ్యతయైయున్నది. గొప్పతనము ద్వారా కాదు గానీ కేవలం విశ్వాసం ద్వారా మాత్రమే.

దేవుని మహాద్భుతమైన కనికరమును పొందుకోవాలంటే మనము ఇతరులకు ఇచ్చువారముగా ఉండాలి.

## కనికరముగల వైఖరుల గుణలక్షణములు

*కనికరము అవగాహన చేసుకొనును*

యేసు మన బలహీనతలను మరియు రోగములను అర్థం చేసుకొనదగిన కనికరముగల

ప్రధానయాజకుడైయున్నాడు ఎందుకనగా మనము ఎదుర్కొన్న ప్రతి శోధనను ఆయన ఎదుర్కొన్నాడు కానీ ఎన్నడూ పాపము చేయలేదు (హెబ్రీయులకు 4:15). యేసు నన్ను అర్థం చేసుకుంటాడనే వాస్తవమును నేను ప్రేమిస్తాను. మనందరము మన బలహీనతలను కలిగియుండగా ఇతరులు తప్పులు చేసినప్పుడు కూడా వారిని అర్థం చేసుకొని వారికి కూడా కనికరము మరియు క్షమాపణ అవసరమని తెలుసుకొనవలెను. అవగాహన చేసుకునే హృదయమును కలిగియుండుటయే గొప్ప కనికరముయొక్క ఒక గుణలక్షణము. ఇక మీదట మిమ్ములను ఎవరైనా గాయపరచినట్లయితే అర్థం చేసుకొనుటకు ప్రయత్నం చేయండి. బహుశా ఈ వ్యక్తి రోగముతో బాధపడుతున్నాడేమో లేక పనిచేసే ప్రదేశంలో నిరుత్సాహం పొందాడేమో అని అర్థం చేసుకోండి. తప్పు వైఖరి ఖచ్చితముగా మంచిది కాదు కానీ మృదువైన మాటలు క్రోధమును తగ్గించును. దయకు కోపమును తగ్గించే శక్తికలదు ఎందుకనగా మంచి ఎల్లప్పుడు చెడును జయిస్తుంది (రోమా 12:21).

నా చిన్నతనములో నేను అనుభవించిన లైంగిక వేధింపులను గురించిన భావనలనుండి స్వస్థపరచబడే సమయంలో డేవ్ నాయెడల ఎంతో అవగాహనను కలిగియున్నాడు. ఆయన నాకు కనికరము చూపనట్లయితే మేము వివాహము చేసుకొనియుండేవారము కాదు మరియు దేవుడు మాయెడల కలిగియున్న ప్రణాళికలను మేము కోల్పోయుండేవారము. మీ జీవితములో ఎవరైనా అర్థం చేసుకొనుటకు కష్టముగా ఉండుటను మీరు గ్రహించారా? వారి కథను మీకు చెప్పమని అడగండి. సాధారణంగా ప్రజలు క్రమముగా ప్రవర్తించకుండుటకు కారణం వారి జీవితములలో గాయపడియుంటారు మరియు వారెప్పుడును స్వస్థపరచబడరు.

మనము ప్రజల నేపథ్యమును గురించి ఎంతగా తెలుసుకుంటే వారు చూపించే ఇష్టపడని వైఖరిని అర్థం చేసుకొనడం సులభమవుతుంది.

*కనికరము ప్రజల పొరపాటులను బహిర్గతం చేయదు*

ఏ వ్యక్తియైనా పరిశుద్ధాత్మచే నడిపించబడనట్లయితే ఇతరుల తప్పులను అందరికీ చెప్పుటయనే తత్వము వారిలో ఎక్కువగా ఉంటుంది. ప్రేమ సమస్త పాపములను కప్పును అని బైబిల్ చెప్తుంది (1 పేతురు 4:8).

> పగ కలహమును రేపును. ప్రేమ దోషమున్నింటిని కప్పును
>
> *సామెతలు 10:12*

బైబిల్లో చెప్పబడిన ప్రతి సామెత జ్ఞానమునకు సంబంధించినదే మరియు దాని ద్వారా హెచ్చరించబడినట్లయితే మన జీవితమును ఉత్తమముగా చేయును. పేతురు చెప్పినట్లుగా పాపమును బహిర్గతము చేయక ప్రేమ దానిని కప్పునని చెప్పిన మాటను ఈ సామెత బలపరచును.

యోసేపు చివరిగా తనయెడల చేసిన క్రూరమైన కార్యములను గురించి సహోదరులతో మాట్లాడే అవకాశము వచ్చినప్పుడు అతడు దానిని రహస్యముగా చేశాడు (ఆదికాండము 45:1). అతడు తన సహోదరులతో మాట్లాడే అవకాశము వచ్చినప్పుడు వారు అతనికి ఎటువంటి హానిచేశారనే విషయము ఇతరులకు తెలియకుండు నిమిత్తము మిగిలిన వారందరినీ బయటకు వెళ్ళమని చెప్పాడు. వారిని పూర్తిగా క్షమించాలని ఆశించుట మాత్రమే కాదుకానీ ఇతరులు వారిని గౌరవించి ఇష్టపడునట్లు వారు చేసిన దానిని అతడు రహస్యంగా ఉంచాడు. వారు సిగ్గుపడుట అతనికి ఇష్టములేదు. యోసేపు చేసిన సహాయము ద్వారా మనకు ప్రత్యక్షపరచబడినదేవనగా దేవుడు అతనిని శక్తివంతముగా వాడుకోగలిగాడు. మనము నిజముగా దేవుని ద్వారా ఉపయోగించబడాలనుకుంటే మనకు కనికరముగల వైఖరియుండాలి.

మనపై నేరము మోపిన వారిపై మనము ద్వేషమును కలిగియున్నట్లయితే దానిని గురించి చర్చించుటకు రహస్యముగా ఆ వ్యక్తి దగ్గరకు వెళ్ళాలి. (మత్తయి 18:15). వారు వినుటకు నిరాకరించినట్లయితే అప్పుడు వారు మంచి హృదయము మరియు మనస్సుతో సమకూర్చబడునట్లు వారితో మాట్లాడునట్లు ఇతరులను వారియొద్దకు తీసుకెళ్ళవలెను.

ఇతరులు మీకు ఏమి చేయాలని మీరు ఆశించుచున్నారో దానిని మీరు ఇతరులకు చేయండి. మీరు ఏదైనా తప్పు చేసిన యెడల ఆ విషయమును ఇతరులు అందరికీ తెలియజేయాలని ఆశిస్తారా లేక వారిలో వారు దాచుకోవాలని ఆశిస్తారా? నాకు ఇప్పటికే దానికి సమాధానము తెలుసు ఎందుకంటే నాకేమి అవసరమో అది నాకు తెలియును. నా పాపములు కప్పబడవలెనని కోరుకుంటున్నాను కాబట్టి మీరు కూడా దానిని కలిగియుంటారని నాకు నిశ్చయత కలదు.

*కనికరము తీర్పుతీర్చుదు*

తీర్పుతీరుస్తూ ఇతరులు చేసిన తప్పులను గురించి క్లిష్టమైన తప్పులను గురించి క్లిష్టమైన అభిప్రాయములను కలిగియుండటం సులభమే కానీ, అది జ్ఞానయుక్తమైనదికాదు. మనము ఇతరులకు సహాయం చేయునట్లు దేవునిచే పిలువబడ్డాము. నేను ఈ పుస్తకములో గత అధ్యాయాల్లో ప్రస్తావించినట్లుగా పాపములగురించి మనము తీర్పుతీర్చగలము కానీ మనము వ్యక్తులను తీర్పుతీర్చలేము ఎందుకనగా వారి హృదయమును గురించి మరియు వారి జీవితములలో దేనిగుండా వెళ్తున్నారనే విషయము మనకు తెలియదు.

తీర్పుకంటే కనికరము గొప్పది!

> కనికరము చూపనివాడు కనికరములేని తీర్పు పొందును; కనికరము తీర్పును మించి అతిశయపడును.
>
> *యాకోబు 2:13*

మానవులు తీర్పుతీర్చుతారు కానీ దేవుడు కనికరమును చూపును. దేవుడు మీకు కనికరముగల హృదయమునిచ్చునట్లు అడగండి మరియు మీ జీవితములలో ప్రత్యేక లక్షణములను గురించి వెదకండి. తీర్పుతీర్చుటయనగా తనను దేవునితో సమానముగా హెచ్చించుకొనుట. ప్రజలను తీర్పుతీర్చుటకు కేవలం దేవునికి మాత్రమే హక్కుగలదు ఎందుకనగా ఆయన మాత్రమే సమస్త విషయములను ఎరిగియున్నాడు. ఇతరుల జీవితములో నేను దేవుడుగా ఉండి అపరాధభావనతో ఉండలేను కాబట్టి ఇతరులను తీర్పు తీర్చుటలో నేను ఖచ్చితముగా దూరంగా ఉంటాను. నేను ఇంతకుముందు అలా ఉండేదానిని కాదు. నేను ధీర్ఘకాలము చాలా తీర్పుతీర్చే వ్యక్తిగా ఉండేదానను కానీ దేవుని సహాయం ద్వారా మనము అందరము మార్చబడగలమనునది ఒక శుభవార్త.

*కనికరము ఉత్తమమైనదానినే నమ్ముతుంది*

ప్రేమ ఎల్లప్పుడు ప్రతివ్యక్తిలో ఉత్తమమైనదానినే కోరుతుంది మరియు కనికరమనునది ప్రేమయొక్క ప్రత్యేక లక్షణము. కనికరము స్పష్టమైన పరీక్షచేయకుండా తీర్పుతీర్చదు. కనికరము సత్యమును తెలుసుకోవాలనుకుంటుంది కానీ కేవలం వదంతులను కాదు. ఇతరులను గురించి ఎవరైనా చెడుగా నాతో చెప్తుంటే ప్రత్యేకంగా అది పనికిరాని వదంతు అయితే మరియు ఋజువవ్వని నిజమైతే నేను దానిని ఖండిస్తాను. చెడును వినిన తరువాత మంచిగా నమ్మాలంటే చాలా కష్టము. ఏదైనా వదంతి పూర్తిగా ఋజువు చేయబడేంతవరకు ఎల్లప్పుడు ఉత్తమమునే మనము నమ్మవలెను.

నేనుచేయనివాటిని గురించి బహిరంగముగా నేను తప్పుపట్టబడిన సంగతులు నాకు తెలియును మరియు వారు చెప్పిన ఈ సంగతులను బట్టి “జాయిస్ దీనిని చేస్తుందని నేను నమ్మను” అని, చెప్పినవారిని నేనెప్పుడు అభినందిస్తాను. కొంతమంది ప్రజలు వారు వినిన దానికి మరికొంత కలిపి ఇతరులతో పనికిరాని పుకార్లు చేసే వారిని నేనెప్పుడు అభినందించను.

మనలను ఎవరైనా సందేహించకుండా ఉత్తమమైన దానిని గురించి మనగురించి చెప్తే చాలా సంతోషిస్తాము మరియు ఇతరులను గురించి ఎవరైనా చెడు విషయాలను చెప్తుంటే దానిని వినుటకు వేగిరపడతాము.

*కనికరము అందరికీ చెందినది*

నేను ప్రేమించే మరియు నేను మంచి సంబంధములో ఉన్న ప్రజల మీద కనికరము చూపుట చాలా సులభమని నేను గ్రహించాను. నేను పట్టించుకోని ఒక వ్యక్తియెడల కనికరము చూపాలంటే అది నాకు చాలా కష్టము. ఏది ఏమైనప్పటికీ నిజమైన కనికరము అందరియెడల కనికరము చూపును. కనికరము చూపే వైఖరిలో కనికరము చూపడం లేక చూపకపోవడం

అనేదిలేదు...అది కేవలం మన గుణలక్షణములలోని ఒక భాగమే. మనమేమైయున్నామో అనుదానిని చూపిస్తుంది. నేను కనికరమును చేస్తాను అని ఎప్పుడూ అనము కానీ నేను కనికరమును కలిగియున్నానని చెప్తాము.

సమానత్వము అనునది దేవునికి ప్రాముఖ్యమైనది. ఆయన పక్షపాతికాడు మరియు మనము ఆ విధంగా ఉండాలనుకోవడంలేదు. ప్రజలందరూ దేవునికి సమానమైనవారే. వారందరూ ఆయన బిడ్డలే మరియు ఆయన వారందరికీ దానిని చూపును. భూమిపై ఆయన ప్రతినిధులుగా మనందరము దానినేచేయుటకు ప్రయత్నించాలి. మీరు ఒక వ్యక్తి గురించి ఎలాంటి "భావనను" కలిగియున్నారని ఆలోచించకండి కానీ కనికరమును కలిగియుండండి మరియు అది మీ స్వంత జీవితమును బలపరుస్తుంది.

బైబిల్లో మనందరము గుర్తించి మాట్లాడే ఉపమానమేదనగా మంచి సమరయుడు. గాయపడి రోడ్డుప్రక్కన పడివున్న వ్యక్తికి మరొక వ్యక్తి ఆగి సహాయపడుటను గురించి ఇది చెప్పబడింది. ఆయనకు తెలిసిన వ్యక్తికాదు కానీ, అతడు తన సమయమును మరియు ధనమును తాను ఎరుగని ఒక వ్యక్తికి సహాయపడుటకు వాడాడు (లూకా 10:27-37). నిజముగా కనికరముగల వ్యక్తి అందరికినీ కనికరము చూపును-కేవలం తాను ఎరిగిన, ఇష్టపడిన మరియు మంచిపొందుటకు వాడుకునే వ్యక్తులకే కాదు. ఈ మంచి సమరయుడు దేవుని దృష్టిలో చాలా గొప్పవాడు ఎందుకనగా కేవలం అతడు ఆ వ్యక్తిని గుర్తించాడు, ఆగాడు మరియు అతడు ఎన్నడూ చూడని ఒక క్రొత్త వ్యక్తికి మరియు తరువాత మరెన్నడూ చూడని వ్యక్తికి కనికరమును చూపాడు. గాయపడిన వ్యక్తికి సహాయపడునట్లు మంచి సమరయుని సమయము మరియు ధనము వెల చెల్లించింది. అతడు చేసిన క్రియలకు ఎటువంటి ఫలితమును పొందుకోలేదు కానీ అతడు కేవలం ఒక మంచి పనిని చేశాడు. మనమెప్పుడైనా ఒక మంచి పనిని చేసినయెడల అది మనకు అంతరంగంలో సమాధానమును కలిగిస్తుంది మరియు తగిన సమయంలో మనము బహుమానము పొందుకుంటాము. ఎక్కువమంది ప్రజలకు సహాయపడుటకు ప్రయత్నించండి. వారికి కనికరమును మరియు తిరిగి ఆశించని దేవుని ప్రేమను చూపండి. ప్రపంచమంతా అనేకమంది "మంచి సమరయుల" అవసరతను కలిగియుందని నేను ఖచ్చితముగా నమ్ముతున్నాను కాబట్టి అది మనతోనే ప్రారంభిద్దాం.

అధ్యాయము

# 14

# *మీ భారమును తేలికపరచుకొనుము*

నేను ఇటీవల ఒక సినిమా చూశాను అందులో ఒక వ్యక్తి ఒక రహస్యమును తనలో ఉంచుకున్నాడు మరియు అతడు గనుక ఆ రహస్యమును బయటపెడితే నేరము చేయకుండా యావజ్జీవ కారాగార శిక్షను అనుభవించే ఒక ఖైదీ విడుదలవుతాడు. ఏది ఏమైనప్పటికీ అతడు ఆ రహస్యమును చెప్పినట్లయితే అతడు గొప్ప అపాయములో పడతాడు మరియు అతడు కూడా జైలుపాలవుతాడు. తనకు ఏమాత్రము సంబంధములేని ఒక వ్యక్తిని విడిపించే ప్రయత్నంలో తానెందుకు ప్రమాదంలో పడాలని తనను తాను ప్రశ్నించుకున్నాడు. న్యాయవాది అతనితో సత్యముగానే పలకమని ప్రబోధిస్తున్నాడు "నీవు సత్యమును పలికినట్లయితే నీ భారమును నీవు తగ్గించుకొనగలవు మరియు నీవు నీ జీవితమంతయు ఒక పెద్ద భారమును తొలగించుకొని జీవించగలవు." అతడు ప్రధానంగా చెప్పేదేమనగా, "మీకొరకు ఒక ఉపకారము చేయండి మరియు సరియైన పనిని చేయండి."

మన జీవితములో పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తూ మనం మన జీవితములలో ఎంపికలను చేసుకుంటూ ఉంటాము. మనము సరియైన నిర్ణయాలను తీసుకోవలసినదిగా దేవుడు మనలను అడుగుతున్నాడు కానీ, ఆయన ఇంకనూ మనకు మన ఎంపికలకు అవకాశమిస్తున్నాడు. మన జీవితములో మనము క్షమించినా క్షమించకపోయినా మనకు శతృవు అను పేరుగల వారు మన జీవితములో ఉన్నారు గనుక అందులో మనకు ఎంపికలను మన జీవితములో ఎదుర్కొంటూనే ఉన్నాము. మనము సరియైన ఎంపికలను చేసుకున్నట్లయితే మన భారములను మనము తగ్గించుకొనగలము కానీ, మనము తప్పు

చేసినయెడల మనము వాస్తవముగా మనమీద భారమును పెంచుకొని మనలను మనము కష్టపెట్టుకుంటాము.

> అప్పుడు వాని యజమానుడు వానిని పిలిపించి— "చెడ్డదాసుడా, నీవు నన్ను వేడుకుంటివి గనుక నీ అప్పంతయు క్షమించితిని, నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీ తోడిదాసుని కరుణింపవలసి యుండెను గదా అని వానితో చెప్పెను. అందుచేత వాని యజమానుడు కోపపడి తనకు అచ్చియున్నదంతయు చెల్లించు వరకు బాధపరచువారికి వాని నప్పగించెను. మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీ యెడల చేయుననెను."
>
> *మత్తయి 18:32-35*

బైబిల్లోని ఈ అధ్యాయములో పేతురు యేసును తనయెడల తప్పిదము చేసిన తన సహోదరుని ఎన్నిసార్లు క్షమించవలెనని అడిగాడు. యేసు పేతురుతో పదివేల తలాంతులు (నేటి విలువ ప్రకారము పదివేల డాలర్‌లు) తన యజమానునికి అచ్చియున్న ఒక దాసుని గురించి చెప్పాడు. ఆ రాజు తన లెక్కచూచుకొన మొదలుపెట్టినప్పుడు అతడు అప్పుతీర్చుటకు నాయొద్ద ఏమిలేవని చెప్పి తనను క్షమించమని చెప్పాడు. ఆ రాజు హృదయము కనికరముతో నిండి అతని అప్పంతయు కొట్టివేసెను. అయితే ఆ దాసుడు బయట తనకు నూరు దేనారములు అచ్చియున్న వానిని గొంతుపట్టుకొని అచ్చియున్నదానిని చెల్లింపుమనెను.

అచ్చియున్నవాడు సాగిలపడి తన యెడల కనికరమును చూపమని ప్రాధేయపడ్డాడు గానీ, అతడు క్షమించుటకు బదులుగా రాజు వద్ద క్షమాపణ పొందుకున్న వ్యక్తి తనకు అచ్చియున్న వ్యక్తిని చెరసాలలో పెట్టించాడు. అతని ప్రవర్తనను రాజు చూసినప్పుడు తన కనికరమును గురించి అతనికి గుర్తుచేసి అతడు క్షమించుటకు సమ్మతిగా లేనందున అతనిని గాయపరచువానికి అప్పగించుదునని చెప్పాడు.

యేసు చెప్పిన ఈ కథను మనము లోతైన అధ్యయనం చేయవలసియున్నది. నేను ఈ పుస్తకములో దేనిని గురించి చెప్పాలనుకుంటున్నానో అది క్లుప్తంగా ఇక్కడ విస్తరించబడింది. మనము ఎవరికైతే అచ్చియున్నామో వారందరికంటే దేవుడు మనలను ఎంతగానో క్షమించాడు మరియు ఆయనవలె మనము కూడా క్షమించుట మరియు కనికరము చూపుటను నేర్చుకొనవలెను. మనలను గాయపరచుటకు ఇతరులేమిచేశారో దానికి వారే వెల చెల్లించునట్లు మనము ఎన్నడూ వారిని అనుమతించరాదు. యేసు మనము చెల్లించవలసిన వెలను తానే చెల్లించాడు మరియు మనలను క్షమించాడు మరియు మనము దీనిని ఇతరుల

విషయంలో చేయాలని ఆయన కోరుతున్నాడు. మనము చేయనియెడల యేసు మత్తయి 18వ అధ్యాయంలో చెప్పినట్లుగా మన ప్రాణములు హింసించబడతాయి. మనము సరియైన పనులు చేయుట ద్వారా మరియు క్షమించుట ద్వారా మన భారములు తేలిక చేసుకోగలము.

రాల్ఫ్ వాల్డో ఎమర్సన్ ఇలా చెప్పారు "మీరు కోపపడిన ప్రతి నిమిషములో 60 సెకన్ల సంతోషమును నీవు కోల్పోతున్నావు." మనం కోపములో నిలిచియుండుటకు మన ఆనందమును వెచ్చిస్తున్నాము అనునది వాస్తవము మరియు నా జీవితానుభవములో అది యోగ్యమైనది కాదని నేను చెప్పగలను. మార్కస్ ఆరేలియస్ ఇలా చెప్పాడు, "కోపముయొక్క కారణముల కంటే దాని పర్యావసానములు చాలా ధు:ఖించదగినవి." చిన్న సంఘటన జరిగితే ముందుగా కోపగించుకుంటాము కానీ మనము ఆ కోపపడిన వ్యక్తియొక్క కోపము మనము వ్యతిరేకముగా తీసుకున్నట్లయితే ప్రారంభంలో ఉన్న కోపముకన్నా ఈ కోపముయొక్క పర్యవసానము చాలా ఘోరంగా ఉంటుంది. బహుశా మనము ఇక్కడ చెప్పబడిన చైనీస్ సామెతవలె మనము జీవించాలేమో "మీరు ఒక సెకను కోపమునకు సహనము చూపిస్తే 100రోజుల దు:ఖమునుండి నీవు విడిపించబడతావు."

శతాబ్ధాలుగా గొప్ప పురుషులు మరియు స్త్రీలు క్షమించలేనితనములోని శ్రమను మరియు క్షమించుటలోని ఆనందమును అనుభవించారు. వారు చెప్పిన కొన్ని విషయాలు ఇక్కడ వ్రాయబడ్డాయి.

"తన కోపము అన్యాయమని భావించిన కోపిష్టి ఒకరు కూడాలేరు."
– సెయింట్ ఫ్రాన్సిస్ డీ సేల్స్

"దేని నిమిత్తము మీరు కోపమును మరియు చింతను కలిగియున్నారో దానికంటే ఇంకా ఎంత ఎక్కువగా మీరు మీ కోపము మరియు చింతయొక్క పర్యవసానముతో బాధించబడుతున్నారనే విషయమును గురించి గమనించండి." – మార్కస్ ఆంటోనియస్

"మీరు కోపమును అణచకపోయినట్లయితే దాని ద్వారా పొందే గాయముకంటే అది మనలను తరచుగా మరింత గాయపరుస్తుంది." – సెనెకా

"కోపములో ప్రారంభమైనదేదైనా అవమానముతో ముగుస్తుంది." – బెంజిమిన్ ఫ్రాంక్లిన్

ఆగ్రహముతో ఎగురుతున్న ప్రజలు ఎల్లప్పుడు అపాయకరమైన స్థలములో దిగుతారు
– విల్ రోజర్స్

"క్షమాపణయనునది జరిగిన గతాన్ని మార్చదు కానీ భవిష్యత్తును విస్తరింప జేస్తుంది." – పౌల్ బోజ్

"వివాహమనునది మూడూ భాగముల ప్రేమ మరియు ఏడు భాగముల క్షమాపణ." – లావ్ టుజ్

"క్షమాపణయనునది ప్రేమయొక్క అత్యున్నతమైన రూపముగా ఉన్నది. బదులుగా మీరు చెప్పశక్యమైన ఆనందమును మరియు సమాధానమును పొందుకుంటారు." – రాబర్ట్ ముల్లర్

నిన్ను గాయపరచిన వారిని గురించి ఆలోచించి వారు బాగుగా ఉండవలెనని కోరుకునే శక్తిని నీవు అనుభవించినప్పుడు నీలో క్షమాపణ ప్రారంభమైనదని నీవు తెలుసుకుంటావు. – లూయిస్ బి. స్మీడ్స్

## కోపము పెరుగుతూ ఉంది

కోపముయొక్క స్టాటిస్టిక్స్‌ను చూసినట్లయితే మన చుట్టూ చాలా ఉందని బలముగా జ్ఞాపకము చేసుకోవలసియున్నది. దాదాపు ప్రజల్లో మూడువంతుల ప్రజలు తమకు చెందిన స్నేహితులు కోపమును నిగ్రహించుకోలేక సతమతమవుతున్నారని (32%) తెలియజేశారు. ప్రతి ఐదుగురిలో ఒకరు 20% మంది ప్రజలు తాము అవతలివారు కోపములో ఉన్నప్పుడు ప్రవర్తించిన తీరునుబట్టి తమ సంబంధాలను మరియు స్నేహమును ముగించుకున్నామని తెలియజేశారు. నీవు కోపిష్టివైన యెడల నీవు ప్రేమించే ప్రజలు ఎల్లప్పుడు మీతో కలిసి ఉండరు మరియు మీ కోపమును భరిస్తూ ఉండరని గుర్తించుట జ్ఞానయుక్తమైనది. విచారకరముగా, మరియు తరచుగా ఎక్కువగా ప్రేమించేవారి మీద మన కోపమును ప్రదర్శిస్తూ ఉంటాము. ఒకవేళ మనము ఈ విధంగా ప్రవర్తించినట్లయితే వారు క్షమిస్తూ మరియు మనలను అర్థం చేసుకుంటారని మనము ఆలోచిస్తాము కానీ అది ఎల్లప్పుడు నిలిచియుండదు. ప్రతిఒక్కరికి వారి పరిధులుంటాయి మరియు వాటిని మనము దాటినట్లయితే జరిగే నష్టమును పూడ్చజాలము.

ఈరోజు కొంతమంది ప్రజలు కోపగించుకునే విధానములు నిజముగా ఘోరమైనవి. ప్రజలు వారి సెల్‌ఫోన్‌లు సరిగ్గా పనిచేయకపోతే వాటిని గదిలో లేక నీళ్ళలో విసిరికొట్టడం చేస్తారు. మేము కారును నడుపుతున్నప్పుడు ఎవరికైనా ఫోన్ చేయాలంటే డబ్బుకట్టి రోడ్డు ప్రక్కన ఫోన్‌బూత్ కోసం కనిపెట్టేవారము. కారును ఒక ప్రక్కన ఆపి, దిగి ఫోన్ చేయుటకు సరిపడా చిల్లర ఉందో లేదా అని చూసుకుని ఫోన్ చేసేవారము. వాతావరణము వేడిగా లేక చల్లగా ఉన్నట్లయితే మనము చాలా అసౌకర్యముగా భావించేవారము. దానిని గురించి

మనము ఏ మాత్రము ఆలోచించేవారము కాదు ఎందుకనగా ఎవరైనా కారును నడిపేటప్పుడు ఫోన్ చేయాల్సివస్తే ఆ విధంగా చేసేవారము. ఇప్పుడు మనము ఏదైనా ఒక ప్రదేశములో నుండి వెళ్తున్నప్పుడు అక్కడ సెల్‌ఫోన్ టవర్ లేకపోతే మనము ఫోన్ చేయడం అసౌకర్యముగా ఉందని భావించి లైన్ కలిసేవరకూ వేచివుంటాము.

ఇప్పుడు మనకు “రహదారి ఆగ్రహము”, “వెబ్ ఆగ్రహము” మరియు “ఆఫీసు ఆగ్రహమును” కలిగియున్నాము. యేసు దైవికము కాని ప్రవర్తనయని దేనినైతే పిలిచాడో ఇప్పుడు మనము దానిని ఉద్రేకపరమైన వ్యాధి అని పిలుస్తాము మరియు దానికి ఆలోచనాపరులు అవసరము. మనము ఆశానిగ్రహము లేకపోవుటవలన సాకులను చెప్పుచున్నామా? మన జీవితములో జరిగేపనిని మనము కోరినవిధముగానే ప్రతిసారి జరుగవలెనని మనము చాలా స్వార్ధముగా మారిపోయామా?

చాలామంది ప్రజలు వారు ఆనందముగా లేనందున కోపముగా ఉంటున్నారు మరియు వారు కోపముగా ఉన్నందున వారు అసంతోషంగా ఉంటున్నారు. అది చివరకు అత్యధిక కోపములో చక్రముగా మారుతుంది మరియు దీనికి ఒకే ఒక జవాబు ఏదనగా సరియైన (వాఖ్యానుసారమైనా) మనస్తత్వమును కలిగియుండుట మరియు మనలను సంతోషపెట్టని ప్రజలను మరియు వారి ద్వారా జరిగినవాటిని క్షమించుటకు సిద్ధపడుటయే.

జూలై 16, 2006 *ఆదివారము టైమ్స్ మాగజీన్* ప్రకారము 45% మంది ప్రజలు క్రమముగా వారి పని సమయంలో సహనం కోల్పోతున్నారు. వారు ప్రజలతో కోపముగా ఉన్నారు! వారు ఎవరితో పనిచేస్తారో, ఎవరికొరకు పనిచేస్తారో వారితో పనిలో తమ నిబంధనలను తయారు చేసుకుంటారు. మీరు కోపిష్టియైనట్లయితే కోపపడుటకు మీరు ఒకరిని లేక ఒక విషయమును కనుగొనుట కష్టమైనదేమి కాదు.

బ్రిటన్ ఆఫీసులో పనిచేయు వారిలో 64% మంది ఆగ్రహముతో నిండియుంటారు. ఈ సమస్యలు బహుశా అన్ని దేశాల్లో మరెక్కువగా ఉంటున్నది. నేను భారతదేశములో మరియు ఆఫ్రికాలో బీదరికముతో ఉన్న ప్రదేశాలకు వెళ్ళాను. భారతదేశములో ఉన్న ఒక వ్యక్తి ఉద్యోగమును పొందుటకు చాలా ఆశీర్వదించబడినవాడే కానీ అతడు రోజుకు ఒకటి కంటే తక్కువ డాలరుకు పనిచేయుచున్నాడు. ఒక స్త్రీ ప్రతిరోజు ఎండలో రోడ్లు ఊడుస్తుంది మరియు రోడ్లు ఊడ్చే కోపము ఆమెలో ఖచ్చితముగా లేదు. మనము దానిని ఎంతగా కలిగియుంటే అంతగా కోపమును కలిగియుంటామని అర్ధము. నలభై సంవత్సరముల క్రితము నాకు సెల్‌ఫోన్ మరియు కంప్యూటర్లమీద కోపము తెచ్చుకునే అవసరతలేదు ఎందుకంటే అవి అప్పుడు నాకు లేవు. ఆరోజుల్లో ప్రజలు ఒత్తిడిని కలిగియుండలేదు మరియు అంత కోపమును కూడా కలిగియుండలేదు. మనము నిజముగా అభివృద్ధి

పొందుకున్నామా? మనము కొన్ని విధాలుగా పొందుతున్నాము కానీ కొన్ని విధాలుగా మనము ఇంకనూ దిగజారిపోతున్నాము.

ప్రస్తుతము ఇంటర్నెట్‌ను ఉపయోగించువారు 71 శాతముమంది నెట్ మీద విపరీతమైన కోపమును కలిగియుంటున్నారు మరియు 50% మంది మనలో కంప్యూటర్‌ను కొట్టుట ద్వారా సమస్యలకు ప్రతిస్పందిస్తున్నారు మరియు వాటిలో భాగములు పాడవటం వలన సహోద్యోగులమీద కేకలేస్తున్నారు. అది చాలా విచారకరముగా లేనట్లయితే అది సంతోషకరమైన హాస్యముగా ఉండేది. దాదాపు 33% మంది బ్రిటన్లు తమ పొరుగువానితో మాట్లాడరు మరియు అమెరికా మరియు ఇతర నాగరికత కలిగిన ఇతర దేశాల్లో కూడా దీనిశాతము ఏమాత్రము తక్కువలేదని నా అంచనా.

80% కంటే ఎక్కువ మంది డ్రైవర్లు రహదారిలో జరిగే పోరాటాలను కలిగి యుంటున్నారని మరియు 25% మంది రోడ్డు మీద కలహాలను కలిగియున్నారని చెప్పటం జరిగింది. ఒక వాహనమును నడిపేటప్పుడు సరియైన విధంగా సిగ్నల్‌ను ఇచ్చియుండక పోవచ్చు లేక మరియొకరు తమ మార్గములో వాహనమును నడిపినట్లయితే సిగ్నల్ ఇచ్చుటకు వీలుపడకపోయియుండవచ్చు. ప్రమాదవశాత్తు ఇతర వాహనాలకు అడ్డుగా వెళ్ళవలసి వచ్చివుండవచ్చు. ఒక వాహనములోని డ్రైవర్ సరిగ్గానడపనందున మరియొక వాహనమును నడిపేవారికి ఇబ్బంది కలిగినందున అక్కడ ఒకరికి కోపము చూపుటకు ప్రయత్నించవచ్చు.

ప్రపంచము ఇదేవిధంగా ఉంటుంది మరియు ఈ విధంగానే పనులు జరుగుతూ ఉంటాయి. వీటిలో మార్పు కలుగకపోవచ్చు కానీ, మనము ఎదుర్కొనే సమస్యలకు జవాబులేదని మాత్రము మనము భావించలేము. ఒక వేళ ప్రపంచమంతయు మారకపోయినా మనము మారగలము. మనము బయటజరిగే ప్రకంపనలకు మనలో ప్రతి ఒక్కరము ఎలా స్పందించాలనే విషయమును మనము బాధ్యత వహించవలెను మరియు మనము సమాధానము మరియు ఐక్యతయనే జీవితమును జీవించుటకు ఎంపికచేసుకొనవలెను. మనము ప్రతిరోజు 100 సార్లు క్షమించవచ్చును కానీ, మనలో కోపమును ఉంచుకొని అనేక విధాలుగా దానిని మనము వ్యక్తీకరించుచునట్లయితే అది మనలను చాలా చికాకులో పడేస్తుంది.

## అక్కడికి వెళ్ళకుము

ఇరుకు ద్వారమున ప్రవేశించండి, నాశనమునకు పోవుద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునైయున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవుద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమైయున్నది, దాని కనుగొనువారు కొందరే.

*మత్తయి 7:13-14*

ఈ లేఖనములలో మనము చూసినట్లయితే మన జీవితములలో తీసుకొనవలసిన రెండు మార్గములున్నాయి. వాటిలో విశాలమైనది అందులో సులభముగా వెళ్ళవచ్చును. మన ఉద్రేకములనిమిత్తము అందులో ఎన్నో గదులు కలవు మరియు ఇందులో అనేకమంది ప్రజలు ప్రవేశిస్తారు కాబట్టి మనము ఒంటరిగా భావించము. మన కోపము చేదుతనము, ఆగ్రహము మరియు క్షమాపణలేనితనమునకు అక్కడ స్థానము కలదు కానీ ఆ మార్గము నాశనమునకు దారితీయును. మీరు ఈ లేఖనభాగమును మరలా చదవండి…అవును, అది నాశనమునకు నడుపును. మనము ఎంపిక చేసుకొను మరొక మార్గముకలదు…ఇది యేసు ప్రయాణించిన మార్గము.

ఇరుకుమార్గమును ఎన్నుకున్న స్త్రీ మరియు పురుషులు కలరని మనకు చరిత్ర చెప్తుంది మరియు వారిని మనమెప్పుడు జ్ఞాపకముంచుకుంటాము మరియు వారిని మన జీవితములలో ఆదర్శంగా తీసుకుంటాము. మీగురించి నాకు తెలియదుగానీ, నేనెప్పుడూ హిట్లర్‌లా ఉండాలని అనుకోను లేక బోస్టన్ స్ట్రాంగ్లర్‌లా ఉంటానని కూడా అనుకోను. వారు చాలా కోపిష్టులు మరియు వారు ఇతరులను వేధించుట ద్వారా కీర్తిని గడించారు. వారి జీవితములు నాశనముతో ముగించబడ్డాయి ఎందుకనగా వారు తప్పు మార్గములను అనుసరించారు. లేదు, నేనెప్పుడూ వారిని అనుసరించాలనుకోవడం లేదు కానీ నేను రూతు, ఎస్తేరు, యోసేపు లేక పౌలులను అనుసరించాలనుకుంటున్నాను. నేను యోసేపు జీవితమును డజన్లకొద్దిసార్లు చదివాను మరలా చదువుతున్నాను మరియు యోసేపు చూపిన క్షమాపణను గురించి ధ్యానించాను. దేవుడు యోసేపును తన జీవితకాలములో బలముగా ఆశీర్వదించాడు మరియు అతడు ఇరుకుమార్గమును ఎన్నుకున్నాడు కాబట్టి అతని సంతానమును కూడా ఆశీర్వదించాడు.

ఈరోజు మనము ఆనందించే ప్రతి ఆశీర్వాదము ఎవరో ఒకరి త్యాగము మరియు బాధనుండి మనము పొందుకున్నాము. నన్ను లైంగికంగా వేధించిన నా తండ్రిని క్షమించుటకు దేవుడు నాకు తన కృపను అనుగ్రహించుటనుబట్టి నా పిల్లలు, మనవ సంతానం మరియు ముదిమనవసంతానం ఎప్పటికీ మెరుగైన అనుభవములను కలిగియుందురని నేను నమ్ముతున్నాను. నేను విశాలమైన దారిని ఎన్నుకోగలను. అది నా యెదుట నిలబడి గగ్గోలు పెడుతుంది “నాలో ప్రయాణించు నీవు వెళ్ళిన మార్గముకంటే ఇందులో సులభముగా నీవు ప్రయాణించగలవు” కానీ, ఈ మార్గము మోసకరమైనది. అది మొదట్లో చాలా సులభముగా కనపడుతుంది కానీ ముగింపులో అది మనస్తాపమునకు దారితీస్తుంది.

ఈ పుస్తకము ముగింపు ఆధ్యాయంలో నా తండ్రిని క్షమించునట్లు దేవుడు నన్నెట్లా నడిపించి నేర్పించాడనే విషయమును మీకు పూర్తిగా వివరించబోతున్నాను కానీ, ఇప్పుడు కేవలం నేను జీవమునకు నడిపించే ఇరుకుమార్గమును ఎంచుకున్నానని మాత్రమే చెప్పగలను.

అది కొన్నిసార్లు చాలా ఒంటరి మార్గముగా కనపడుతుంది, సౌకర్యముతో ప్రయాణించలేము కానీ నేను మరొక మైలు ప్రయాణించాలని అనుకున్నప్పుడు అక్కడ యేసు నాముందు ఉండి నన్ను వెంబడించుము నిన్ను సమాధానకరమైన స్థలములోనికి నడిపిస్తానని చెప్పుట నేను వింటిని.

ఇప్పుడు నేను నా జీవితములో కోపము మరియు చేదుతో జీవించుటకు శోధించ బడినప్పుడు, నాలో నేను (కొన్నిసార్లు గట్టిగా) జాయిన్, అక్కడికి వెళ్ళకుము అని చెప్పుకుంటాను. మనలో మనము చేదుతో నిండిన చీకటిలోకి జారిపోతున్నట్లు భావిస్తాము. మనము అందులో ప్రయాణించినప్పుడు, మనము మురికి నిండిన నీళ్ళలో తలవరకు మునిగిపోవునట్లు లోతునుండి లోతునకు దింపబడుతున్నాము. ఆత్మన్యూనత, మనస్తాపము మరియు ఇతర వ్యతిరేక ఉద్రేకములు మనకు స్నేహితులుగా నివసిస్తాయి.

## "అక్కడ" అను పేరుగల ప్రదేశము అక్కడ కలదు

"అక్కడ" అను పేరుగల ప్రదేశము కలదు మరియు మనమందరము అక్కడ ఉంటాము. ఒకవేళ మీలో కొందరు ఇప్పుడు ఆ ప్రదేశములో నివసిస్తూ ఉండవచ్చు. అది చాలా విశాలమైన ప్రదేశము కానీ మీ జీవితము చాలా చిన్నగా మరియు పరిమితముగా కనపడుతుంది. "అక్కడ" అను ప్రదేశములో అక్కడ ఒక పెద్ద పర్వతము కలదు మరియు అది మీ విశాల ప్రదేశమును ఆక్రమించుకొనును. మీరు ఆ పర్వతము చుట్టూ చుట్టూ తిరుగునట్లు చాలా సమయమును కోల్పోతారు మరియు ఆ ప్రయాణములో ఎటువంటి అభివృద్ధి ఉండదు. "అక్కడ" నివసించు మీకు మీ ఉద్రేకములు చాలు. పనులు మీరనుకున్న విధంలో జరుగనియెడల కోపమును కలిగియుండుము లేక ప్రజలు మీయెడల అన్యాయముగా ప్రవర్తించినయెడల వారిని క్షమించకుడి. కరుణ చూపించకుడి అప్పుడు మీకు "అక్కడ" ఉత్తమమైన స్థానము లభిస్తుంది.

ఇశ్రాయేలీయులు "అక్కడ" నలభై సంవత్సరములు జీవించారు. వారు దానిని అరణ్యము అని పిలిచారు కానీ నేను దానిని "అక్కడ" అని పిలిచాను. "అక్కడ" అనునది ఎక్కడైనా ఉండవచ్చు మరియు మనము యేసు ఆశించిన విధంగా జీవించనియెడల ఎన్నిసార్లైనా "అక్కడ"కు మనము వెళ్ళగలము. దాని ద్వారా మనము మనస్తాపము, స్వార్థము, అత్యాశ, కోపము, నిరుత్సాహము, ద్వేషము, ప్రతీకారము లేక అసూయ కావచ్చు. "అక్కడ"కు ఇవ్వబడిన పేర్లకు ముగింపు లేదు, కానీ ''అక్కడ'' నివసించుట ద్వారా కలిగే ఫలితములన్నియు సమానమే. చింత, శ్రమ, నిరాశ మరియు ఖాళీ అనునది నాశనమునకు నడిపించే విశాలమార్గములో నిండియున్న వాతావరణమే.

నేను మీకు చెప్పినట్లుగా నేను "అక్కడ"నుండి బయటపడుటకు ముందు అనేక సంవత్సరములు "అక్కడ" నివసించియున్నాను. నా ఉద్రేకము నన్ను మరలా అందులో ప్రవేశించుటకు మరలా పురికొల్పినప్పుడు దేవుని కృప మరియు శక్తిని పిలుచుట ద్వారా నేను వాటిని ఎదిరించవలెను కానీ, నేను నా జీవితములో మరియొక రోజును "అక్కడ" నిజాయితీగా వ్యర్థము చేయలేను.

## "వారిని" నిందించవలెను!

ఇశ్రాయేలీయులు వారి శత్రువులను నిందించారు. వారి అసంతోషమునకు మరియు చింతకు ఎల్లప్పుడు వారి శత్రువులు చేసిన తప్పే కారణము. వారు కలిగియున్న నిజమైన శత్రువు వారి చెడ్డ ప్రవర్తనయే. వారు విశ్వసించరు, చాడీలు చెప్పుట, అత్యాశ, అసూయ, కృతజ్ఞతలేకపోవుట, భయముతో నిండియుండుట, ఆత్మన్యూనతా భావము, కోపము మరియు అసహనము కలిగియుండేవారు. మన సమస్యలకు ఇతరులను నిందించుట చాలా సౌకర్యముగా ఉంటుంది. వారే మన సమస్యకు కారణమని చెప్పినంతకాలము మనవైపు మనము ఎప్పుడూ చూడము మరియు మన క్రియలకు మనము బాధ్యత వహించము.

అనేక సంవత్సరాలు నేను నాతండ్రి నాయెడల చేసిన దానిని గురించే ఆలోచిస్తూ ఉండేదానిని మరియు దానికి నా ప్రతిక్రియలను గురించి ఏమాత్రము ఆలోచించేదానిని కాదు. దేవుడు నాకు ఒక సమాధానమును అనుగ్రహించాడు గానీ, ఆయనమార్గమేదనగా నేను అక్కడ నుండి బయటపడవలెను మరియు "వారు" నా సమస్య అని ఆలోచించుటకు మానివేయుట. నాతండ్రి నన్ను చాలా భయంకరముగా గాయపరచాడన్నమాట వాస్తవమే కానీ దేవుడు నాకు స్వస్థత మరియు సమకూర్పును అందుబాటులో ఉంచాడు...దానిని ఎంపిక చేసుకొనవలసినది నేనే! మీ జీవితములో మీరు ప్రస్తుతము అదే పరిస్థితిలో ఉన్నారా? ఆ విధంగా చేయుటవలన మనలను నాశనమునకు నడిపించే విశాల మార్గములోనికి బయటకు వచ్చి జీవమునకు నడిపించే ఇరుకు మార్గములోనికి నేను ప్రవేశించగలను.

మనము మన సమస్యలన్నింటికి మనము నిందించే "వారు" ఎవరు? మీరు మీ మాటలను మరియు ఇతరుల మాటలను వినినట్లయితే వారు అనువారు మీ జీవితములో గందరగోళం మరియు "వారు" దానిని సరిచేయవలెను. "వారు" చేశారు, "వారు" చెప్పారు మరియు మనము భయపడినప్పుడు వారు దాని లేక దీనిని చేయజాలరు కానీ, వారు ఎవరు? ఓహ్, "వారు" ఎవరైనా కావచ్చు, ఏదైనా కావచ్చు లేక ఏ ప్రదేశమైనా కావచ్చు. సత్యమేదనగా మనము యేసును అనుసరిస్తూ సరియైన మార్గములో నిలిచియున్నయెడల మనలను చివరిగా హానిచేయుటకు "వారి"కి శక్తి ఉండదు. చెప్పశక్యమైన ఆనందమునకు, సమస్త జ్ఞానమునకు

మించిన దేవుని సమాధానమునకు ఆయనే మార్గము మరియు దానిని వివరించుటకు మాటలు చాలనంతగా అద్భుతమైన జీవితమును మనకు అనుగ్రహించును. నేను అక్కడ నివసించిన అన్ని సంవత్సరాల్లో నా చింతకు వారిని నిందించేదానిని మరియు దీని ద్వారా యేసుక్రీస్తు ద్వారా దేవుడు మనకు అనుగ్రహించిన కృపనుబట్టి పుస్తకాల తర్వాత పుస్తకాలు వ్రాయుటకు సహాయం చేశాడు. సత్యము మిమ్ములను స్వతంత్రులుగా చేయుననే సత్యమును మీరు తెలుసుకోవాలని కోరుతున్నాను. సత్యమేదనగా మిమ్మును ఎవరైనా గాయపరిచినప్పుడు మీరు కోపపడవలసిన పనిలేదు మరియు వారియెడల చేదును కలిగియుండవలసిన పనిలేదు. మీకు మరొక ఎంపిక కలదు... మీరు క్షమించగలరు! ఈ సారి మీ ఉద్రేకములు మండుచున్నప్పుడు మీరు క్షమాపణను ఆహ్వానించండి మరియు మీరు అక్కడకు వెళ్ళకుండునట్లు నిర్ణయించుకోండి.

మీ జీవితములో ఏది జరిగినను, మంచి వైఖరిని అలవరచుకోండి. పౌలు చెప్పినరీతిగా మీరేస్థితిలో ఉన్ననూ సంతృప్తిగా ఉండుట నేర్చుకొనుడి (ఫిలిప్పీయులకు 4:11). మనము చేసిన ప్రతి పనిని పౌలు చేసియుంటాడని నేను అనుకుంటున్నాను. సరియైన నిర్ణయములు తీసుకొనుటకు చివరగా అతడు జ్ఞానమును పొందువరకు తప్పు నిర్ణయాలను తీసుకునే ఎంపికలను తీసుకొనునట్లు అదే చింతలను అనుభవించియుంటాడు. అతడు దానిని చేసినప్పుడు అతనికి సంతృప్తిని కలిగించింది.

## జీవితము గాయములను కలుగజేస్తుంది

మన జీవితములోని ప్రజలు మరియు పరిస్థితులు గాయపడునట్లు మనకు అవకాశములను కల్పిస్తారు కానీ, మనము 'అక్కడ' కు వెళ్ళవలసినపనిలేదు. మీరెలా స్పందిస్తారు? మీరు "వారి"ని నిందిస్తారా లేక మీ వైఖరుల మీద మీ బాధ్యతవహిస్తారా? వారు మిమ్ములను నడిపిస్తారా? దేవుని వాక్యము ద్వారా మనము మన హృదయాన్ని అన్నింటికంటే భద్రముగా కాపాడుకొనవలెనని హెచ్చరిక చేయబడ్డాము (సామెతలు 4:23). దేవునియెడల మరియు మనుష్యుల యెడల మనము నేరాభావము కలిగియుండకుండునట్లు మనము పరిశుద్ధాత్మ కలసి పనిచేయుట మన బాధ్యతయైయున్నది. రాజైన దావీదు తన జీవితములో అనేక మార్లు నేరములనుండి దూరముగా పారిపోయినట్లు విజేతలు కూడా దానిని చేస్తారు.

మీరు దేవునియెదుట నిలబడి మీ జీవితమును "అక్కడ" ఎందుకు వ్యర్థం చేసారని అడిగి మీరు జవాబివ్వగలరా? మీరు నిజముగా "వారు" నన్ను పురికొల్పారని జవాబును చెప్పి ఆయన ఆ జవాబు అంగీకరించునట్లు చేయగలరా? మనందరికీ దానికంటే ఉత్తమమైన జవాబును కలిగియున్నామని అనుకుంటున్నాను. మన స్వంత జీవితములో

క్రియను జరిగించుటకు మరియు ఇక ఎన్నడూ కోపము మరియు చేదుతనములో జీవించకుండా ఉండునట్లు నిర్ణయము తీసుకొనుటకు ఇదే సమయము.

ఆ మార్గము చాలా విశాలమైనది మరియు అది అక్కడకు చేరుస్తుంది, అది చాలా చిన్న స్థలమైనప్పటికీ "అక్కడికి" చేరుటకు చాలా విశాలమైన మార్గములో అనుకూలముగా ప్రవేశించగలము. అందులో అతి పెద్ద పర్వతము కలదు మరియు "అక్కడకు" చేరుటకు కేవలం చింతిస్తూ ఉంటే చాలు!

మీరు గనుక అక్కడ ఉండియున్నట్లయితే లేక ప్రస్తుతము అక్కడే ఉన్నట్లయితే అది మిమ్ములను ఎంత విచారముతో నింపుతుందో మీరు తెలుసుకుంటారు కాబట్టి అక్కడనుండి బయటకు రండి మరియు మీరు "అక్కడ" నుండి బయటకు వచ్చినప్పుడు "నేను మరలా తిరిగిరాను" అని చెప్పండి!

# అధ్యాయము
# 15
# దేవుని బహుమానము

బైబిల్ ప్రకారము విశ్వాసములేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము, దేవునియొద్దకు వచ్చువాడు ఆయనయున్నాడనియు తన్నువెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా (హెబ్రీయులకు 11:6).

దేవుడు బహుమానమును దయచేయువాడు! ఆ ఆలోచననే నేను ప్రేమిస్తాను, మీరు కూడా ప్రేమిస్తున్నారా? మన కష్టమునకు మనము బహుమానమును కోరుకుంటాము మరియు క్షమించే జీవితశైలిని కలిగియుండుటయే కష్టపడి పనిచేయుట. మనము కేవలం కొన్నిసార్లు మంచిపనులు చేసి ఆ తరువాత వెనక్కి తగ్గడం కాదు. ఇది మనము మన జీవితకాలమంతయు చేయవలసినది మరియు సాధారణంగా మనకు చేయాలనిపించినప్పుడు మాత్రమే కాక చాలా తరచుగా చేయవలసిన పని. నేను కష్టమైనదానిని చేయుచున్నప్పుడు అది నాకు ఎల్లప్పుడు బాధకు ఆవలివైపున బహుమానమున్నదని గుర్తుచేయుచున్నది.

జిమ్‌లో వారమునకు మూడుసార్లు పనిచేయుట కష్టమైనదైనప్పటికీ మరియు నొప్పిగా ఉన్నప్పటికీ చేస్తారు ఎందుకనగా వారు మంచి ఆరోగ్యమును మరియు మంచి కండరాలు కలిగిన దేహమును కలిగియుండుయనే ఫలము కొరకు ఎదురుచూస్తారు.

మనము ఉద్యోగమునకు వెళ్ళునప్పుడు మంచి జీతమనే ఫలము పొందుటకు ఆశిస్తాము. మన ఇంటిలో భుజించుటకు అవసరమైనవస్తువులు కొనుటకు దుకాణమునకు వెళ్తాము. మనకు బహుమానము కలుగుతుందనే వాగ్దానము లేనియెడల మన జీవితములో ఎక్కువ దేనిని చేయగలమని నేను సందేహిస్తాను. ప్రతివ్యక్తీ తను మంచి పని లేక చెడుపని చేసినప్పటికీ ఆపనులకు అతడు బహుమానము పొందుకుంటాడని దేవుడు చెప్పాడు (ప్రకటన 22:12).

దేవుడు అబ్రాహామును పిలిచి తన ఇంటివారిని తమ దేశమును విడిచి దేవుడు చూపించు దేశమునకు వెళ్ళుమని చెప్పాడు. అతని విధేయతకు బహుమానముంటుందని దేవుడు అబ్రాహాముతో వాగ్దానం చేశాడు (ఆదికాండము 12:1-2, 15:1).

ఒక బిడ్డ తాను స్కూల్‌లో ఇవ్వబడిన ప్రతి పరీక్షలో విజయమును సాధించినట్లయితే అతని బహుమానము డిగ్రీ పొందుకొనుటయే. మనము కూడా ఈ జీవితములోని పరీక్షలలో విజయం సాధించాలి కానీ, అది చాలా ప్రాముఖ్యమైనది మరియు మనము దానిలో విజయం సాధించినట్లయితే మనము దేవుని బహుమానము పొందుకుంటాము. బహుమానము ఏ మార్గములోనైనా ప్రత్యక్షపరచబడవచ్చు. అది సమాధానము మరియు ఆనందమనే రూపములో రావచ్చు కానీ అది జీవితములో ఉన్నతస్థాయిని పొందుకొనుటయనే రూపములో కూడా రావచ్చు. యోసేపు ఐగుప్తులో శక్తి మరియు అధికారమనే స్థాయిని పొందుటకు కొన్ని క్షమించుటయనే పరీక్షలగుండా అతడు వెళ్ళవలసి వచ్చింది. మీరు మీ జీవితములో పైస్థాయికి ఎదగాలనుకుంటున్నారా, కానీ మీరు కోపముగా ఉన్నారు? మీరు అలా ఉన్నట్లయితే మీరు మీ బహుమానమును కోల్పోతారు.

మనందరము మన స్వంత కథలను కలిగియుంటాము కానీ, నేను ఈ పుస్తకమును వ్రాయుచున్నందున, నేను నా కథను చెప్తాను మరియు అది మీకు సహాయపడుతుందని నేను ప్రార్థించుచున్నాను.

* * *

నేను జూన్ 3, 1943వ సంవత్సరములో జన్మించాను. నేను జన్మించిన నాటికి నా తండ్రి 2వ ప్రపంచయుద్ధంలో సైనికుడుగా ఉండునట్లు విదేశాలకు పంపబడ్డాడు. నేను అతనిని నా మూడవ సంవత్సరము వరకు మరలా చూడలేదని నేను తెలుసుకున్నాను. నేనెప్పుడు నా తండ్రికి భయపడుట నాకు గుర్తుంది. ఆయన ఎప్పుడూ ఏదో ఒక విషయమును గురించి కోపంతో అరుస్తూనే ఉండేవాడు. అవును, నేను మరియు నాతల్లి ఎల్లప్పుడు ఏదో తప్పుచేశామని ఊహించుకుంటూ ఉండేవారము కానీ తరువాత మాకు అర్థమైనదేమనగా మేమేమి చేసినను ఆయన కోపగించుకొనుటకు కారణమును కనుగొనేవాడు. నా జీవితములో మొదటి తొమ్మిది సంవత్సరములు నా ముసలితండ్రితోపాటు నేను మరియు నా తల్లి ఉండేవారము, ఆ సమయంలో నా తమ్ముడు వచ్చాడు.

అప్పటికే నాతండ్రి నన్ను లైంగికంగా వేధించేవాడు మరియు నాతల్లి మరియొక బిడ్డకు జన్మనిచ్చినప్పుడు ఆమెకు కుమార్తె జన్మిస్తుందని ఎదురుచూశాను. నా చిన్నతనపు అమాయకత్వముతో ఆ బిడ్డ అమ్మాయి అయితే నాతండ్రి ఆమెను నాకంటే ఎక్కువగా

ప్రేమించి నేను చెడ్డగా మరియు మురికిగాభావించే పనులు నాతో చేయక నా చెల్లితో చేస్తాడని ఎదురుచూశాను.

ఆ బిడ్డ అబ్బాయి గానీ అమ్మాయి కాదు మరియు ఆ కారణముచేత నేను అతనిపై చాలా కాలము ఆగ్రహము కలిగియున్నాను. మేము తిరిగి కలుసుకున్నప్పుడు డేవిడ్ అను పేరుగల నా తమ్ముడు మా ఇంట్లో నాకు ఒకే స్నేహితుడుగా ఉండేవాడు. నా తండ్రి నాకు చేయుచున్న దానిని గురించి అతనికేమియు తెలియదు కానీ, అతడు చేయుటకు అతనికి సరిపడా పోరాటాలున్నాయి. అతడు నా తండ్రియొక్క కోపపు దెబ్బకు చిన్న వయస్సులోనే త్రాగుడుకు మరియు మత్తుపదార్థములకు బానిసయ్యాడు. అతడు 17 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు, అతడు మెరైన్ పోలీసు దళంలో చేరి వియత్నాం యుద్ధంలో పోరాడుటకు వెళ్ళాడు మరియు అతడు మరలా తిరిగి రాలేదు. (వాస్తవంగా నేను ఈ పుస్తకంలో వ్రాసేటప్పటికి నా తమ్ముడు కాలిఫోర్నియలో ఇల్లులేని అనాథగా తన 57వ సంవత్సరంలో మరణించాడు).

మీలో ఎవరైనా ఒకరు “ఈ జాయిస్ పరిచర్య ద్వారా ప్రపంచంలో అనేక మందికి సహాయం చేస్తుండగా ఆమె సహోదరుడు ఇల్లులేని అనాథగా ఎందుకు మరణించాడని?” అనుకుంటూ ఉండవచ్చు. నాతమ్ముడు ఆశ్రయం లేని స్థితిలో మరణించుటకు కారణం జీవపుమార్గమునకు నడిపించే ఇరుకు మార్గమును ఎన్నుకొనుటకు నిరాకరించాడు. నేను డేవిడ్ జీవితములో అనేక విధాలుగా సహాయం చేయుటకు ప్రయత్నించాము మరియు అతనిని మాతో పాటు ఉంచుకొనుటకు కూడా ప్రయత్నించాము కానీ చివరిలో ఫలితము అదే వస్తుంది. ఒకసారి అతడు నాతో ఇలా అన్నాడు, “అక్కా నేను నీచమైనవాడిని కాదు గానీ కేవలం మూర్ఖుడిని అన్నాడు.”

అతడు తప్పుడు నిర్ణయాలు తీసుకున్నాడని అతనికి తెలియును కానీ, అతడు వాటిని ఎందుకు చేస్తూవున్నాడనే విషయమును నేను ఒక కారణం నిమిత్తము పూర్తిగా అర్థం చేసుకోలేకపోతున్నాను. నా జీవితము మరియు నాతమ్ముడి జీవితము సమాంతరముగా ఉందని నేను భావిస్తున్నాను. దేవుని కృపవలన నేను ఇరుకు మార్గమును ఎన్నుకున్నాను మరియు ఇప్పుడు నాజీవితము దేవుని బహుమానముతో నిండియున్నది. నేను సంతోషము, సంతృప్తి, ఆశీర్వాదమును కలిగియున్నాను మరియు దేవుని ప్రేమను మరియు క్షమాపణను మరియు వారి జీవితములో దేవుని బహుమానమును తెలుసుకొనునట్లు ప్రజలకు సహాయపడే ఆధిక్యతను కలిగియున్నాను. నాతమ్ముడు విశాలమైన మార్గమును ఎన్నుకొని నాశనమునకు నడిపించబడ్డాడు మరియు దేవుని బహుమానమును పూర్తిగా గ్రహించకుండానే తన 57వ సంవత్సరమున మరణించాడు. అతడు తన జీవితమును వ్యర్థపరచుకున్నాడని మరియు అతనిని ఆపుటకు ఎవరితరముకాలేదని నేను నిజముగా చెప్పగలుగుతున్నాను. అతడు

మాతో నివసించిన కాలంలో కొన్ని మంచి సంవత్సరములు జీవించాడు కానీ అతడు తన స్వంతంగా ప్రయాణించడం మొదలుపెట్టాడో అతడు చెడ్డ నిర్ణయాలకు మరియు చెడు ఫలితాలకు తిరిగి వెళ్ళిపోయాడు.

మేమిద్దరము చిన్నారులుగా చాలా గాయపరచబడ్డాము మరియు దేవుడు మా ఇద్దరికీ సహాయము మరియు సమకూర్పును అనుగ్రహించాడు కానీ మా స్వంత నిర్ణయముల ప్రకారము మేము మా జీవితమును విభిన్న స్థలములలో ముగించాము. దేవుడు మా ఇద్దరిని ప్రేమించాడు మరియు ఇంకనూ ప్రేమిస్తున్నాడు కానీ నా సహోదరుడైన డేవిడ్‌ను గురించి చాలా విచారముగా ఉంటాడు మరియు ఆయనను కోల్పోయాడు కూడా. దాని ద్వారా నేను చాలా విచారపడుతున్నాను కానీ, దాని ద్వారా మేము వాస్తవమును ప్రజలతో మరిఎక్కువగా సత్యమును పంచుకొనునట్లు నిర్ణయించుకున్నాము. మేము మంచితో చెడును జయించియున్నాము (రోమా 12:21) మరియు నా తమ్ముడు మరణముతో నా స్పందన “నేను ముందుకన్నా ఇప్పుడు ఇంకా వీలైనంత ఎక్కువమంది ప్రజలకు నేను సహాయపడాలనుకుంటున్నాను” అని చెప్పగలుగుతున్నాను. మీకు జీవితములో ఎటువంటి నిరుత్సాహములున్నను అవి మిమ్ములను ఉదాసీనత మరియు ఉత్సాహములేని స్థితికి తీసుకువెళ్తున్నను, ఎదిరించి ఇంతకు ముందు చాలా బలముగా ఉన్న మీ హృదయావేదన నుండి మిమ్ములను బయటకు వచ్చే స్థితికి వచ్చునట్లు మీ నిశ్చయతను పొందండి. మీ నిరుత్సాహములు మిమ్ములను చేదునకు నడిపించునట్లు చేయకండి కానీ దానికి బదులుగా అవి మిమ్ములను బాగుచేయునట్లు అనుమతించండి.

నేను నా 18వ ఏట నా ఇంటిని వదిలిపెట్టే సమయం వరకు నేను నాతండ్రి ద్వారా లైంగికముగా వేధించబడుతూ ఉన్నాను. నా 13 నుండి 18 ఏండ్ల వరకు అతడు నన్ను వరుసగా దాదాపు 200కంటే ఎక్కువసార్లు బలాత్కారం చేసియున్నాడు. అంతకంటే ముందు నన్ను లైంగికంగా హింసించాడు. నాతండ్రి నన్ను శారీరకంగా హింసించలేదు కానీ అతడు నన్ను భయపెట్టి పిరికిగా చేసి బలవంతం చేసేవాడు మరియు దాని ఫలితం చాలా కఠినముగా ఉండేది.

నేను సహాయం నిమిత్తము నాతల్లి వద్దకు వెళ్ళేదానిని కానీ నేను ఆమెతో దేనిని గురించి చెప్తున్నాననే విషయము ఆమెకు అర్థమయ్యేది కాదు కాబట్టి ఆమె నేను చెప్పేది నమ్మకూడదని ఎంపిక చేసుకుంది కాబట్టి దానికి ప్రత్యామ్నాయంగా ఏమియు చేయలేకపోయింది. ఆమె దానిని గ్రహించేసరికి 30 సంవత్సరాలు పట్టింది మరియు అప్పుడు దానిని గురించి నన్ను క్షమాపణ అడిగింది మరియు అప్పటికే నేను దేవుని సహాయంతో బయటపడగలిగాను. కాబట్టి నన్ను వేధించిన తండ్రిని మరియు నాకు సహాయపడని తల్లిని కలిగియున్నాను మరియు అప్పుడు వారిద్దరినీ పూర్తిగా క్షమించునట్లు సహాయపడిన దేవునిని నేను

కలిగియున్నాను. మీరు ఒక క్షణం ఆగి నా మిగిలిన కథను వినుటకు ఒక నిమిషం ఆలోచించండి.

## దేవునికి విధేయత కావాలి కానీ బలులు కాదు

"నేను నా శత్రువులను క్షమించుమని" చెప్పే ప్రార్థనను చేసియున్నాను మరియు కొంతవరకు నేను వారి కొరకు ప్రార్థించియున్నాను."గాయపడే ప్రజలు ఇతరులను గాయపరుస్తారు" నా తండ్రి చాలా భయంకరమైన వ్యక్తియని మరియు అతడు కేవలం గాయపడిన వ్యక్తిమాత్రమే కాక అతడు అతని వంశపారంపర్యంగా పైశాచికాత్మతో నిండియున్నాడని నేను గ్రహించాను. నేను నాతో చాలా మాట్లాడుతూ మరియు చాలా ప్రార్థిస్తూ మరియు నా తండ్రిని ద్వేషించుట మానివేసియున్నాను కానీ అనేక సంవత్సరాల వరకు నేను ఇంకనూ ముందుకు ప్రయాణించవలసినది ఎంతో ఉన్నదని గ్రహించాను. నేను దేవునికి బలి అర్పించాను కానీ ఆయన సంపూర్ణ విధేయతను కోరుతున్నాడు.

ఒక్కసారి నేను ఇంటివద్దనుండి బయటపడే వయస్సుకురాగానే నేను ఎంత సమయం నా తల్లిదండ్రులతో గడపాలో అంతకంటే తక్కువ సమయమును వారితో గడిపేదానిని. వారు ముసలివారగుచుండగా మరియు వారి ఆరోగ్యము క్షీణించుచుండగా నేను అప్పుడప్పుడు వారికి కొంతడబ్బును పంపేదానిని మరియు ఎప్పుడైనా శెలవుదినములలో వారిని సందర్శించేదానిని. వారు సెయింట్ లూయిస్ నుండి సౌత్ ఈస్ట్ మిస్సోరికీ వెళ్ళిపోయారు మరియు అది నాకు చాలా ఆనందాన్నిచ్చింది. నేను వారినుండి 200 మైళ్ళదూరంలో నివసించుట ద్వారా వారికి సమీపంలో ఉండకుండుటకు అవకాశముగా మారింది.

ఇలా జరుగుతుండగా, మాపరిచర్య వృద్ధి చెందుతుండగా మేము ప్రజలకు సహాయపడవలెననే ఉత్సాహములో ఉన్నాము. దేవుడు మమ్ములను టెలివిజన్ పరిచర్యలోనికి నడిపించాడు మరియు నేను ఇతరులకు సహాయపడే నిమిత్తము నా జీవిత కథను టెలివిజన్ కార్యక్రమములో చెప్పాలని ఆశించినప్పుడు నేను నా తల్లిదండ్రులతో ముఖాముఖిగా కలిసివారిని ఒప్పించవలసిన అవసరత కలిగింది. అది ఎలా పనిచేస్తుందో నాకైతే తెలియదు గానీ అది బాగుగా పనిచేస్తుందని నేను అనుకోలేదు. నా తండ్రి నాతో నీవేమి చేయాలను కున్నావో దానిని చేయమని నాతో చెప్పినప్పుడు నేను చాలా ఆశ్చర్యపడ్డాను. అది నన్ను ఎలా గాయపరిచిందనే విషయమును అతనికి ఏమాత్రము తెలియదని చెప్పాడు కానీ అతడు ఏమాత్రము అపరాధభావనను కలిగియుండలేదు లేక ఎటువంటి పశ్చాత్తాపము పొందుటకు ముందుకు రాలేదు మరియు దేవునితో సంబంధమును కలిగియుండుటకు కూడా సిద్ధపడలేదు.

మరికొన్ని సంవత్సరములు గడచిన తరువాత మా పరిచర్య ఎదుగుతూ ఉన్నది మరియు నాకు, నా తల్లిదండ్రులకు మధ్య ఉన్న సంబంధములో ఎటువంటి మార్పులేదు. వారు ముసలివారగుతూ ఉన్నారు మరియు వారి ఆరోగ్యము క్షీణించిపోతుంది మరియు సరిగ్గా జీవించుటకు వారికి సరిపడా ఆర్థిక వనరులు లేవు. మేము వారికి క్రమముగా ధన సహాయమును చేస్తూవున్నాము. నేను మాత్రం సహాయం చేస్తూ చాలా మంచి పనిని చేస్తున్నానని అనుకుంటున్నాను కానీ దేవుడు నన్ను దానికంటే ఎక్కువ సహాయం చేయమని చెప్పినప్పుడు నేను చాలా ఆశ్చర్యపడ్డాను.

## మీ శతృవులను ఆశీర్వదించుటలో నిజమైన అర్థము

> మీరైతే ఎట్టివారిని గూర్చియైనను నిరాశ చేసికొనక మీ శత్రువులను ప్రేమించుడి, (కొంతమంది తిరిగి ఆశించి ఇతరులకు మేలుచేస్తారు), మేలుచేయుడి, అప్పు ఇయ్యుడి; అప్పుడు మీ ఫలము గొప్పదైయుండును మీరు సర్వోన్నతుని కూమారులై యుందురు. ఆయన కృతజ్ఞత లేనివారియెడలను దుష్టులయెడలను ఉపకారియై యున్నాడు.
>
> *లూకా 6:35*

మనము అప్పుడప్పుడు చేయునట్లుగా లేఖనములను చదువుటలో పరుగెత్తక దయచేసి వెనక్కి వెళ్లి అదేమి చెప్తుందో నిజముగా గమనించుము. మన ఫలము ఎప్పుడు కలుగును? మనము మన శతృవులకు మంచి వైఖరితో మేలు చేసినప్పుడు మాత్రమే కలుగుతుంది.

ఒకరోజు ఉదయమున నేను ప్రార్థిస్తుండగా దేవుడు నా హృదయములో నా తల్లిదండ్రులను సెయింట్ లూయిస్‌కి తిరిగి తీసుకురమ్మని చెప్పినట్లు, వారికొరకు ఒక ఇంటిని మాకు సమీపములో కొని వారు మరణించేంతవరకు వారిని చూసుకొనమని చెప్పినట్లు నేను భావించాను. వెంటనే నేను సాతానుడు నన్ను శోధించుటకు ఈ తలంపును తెచ్చాడని నేను భావించాను మరియు నేను దానిని బలముగా నిరాకరించాను మరియు దానిని మరచిపోవుటకు ప్రయత్నించాను. ఏది ఏమైనప్పటికీ, దేవుడు మనతో మాట్లాడుటకు ప్రయత్నించునప్పుడు మనము దానిని వినేంతవరకూ వినిపిస్తూనే ఉంటాడు. ఆ ఆలోచన నేను ముఖ్యంగా ప్రార్థిస్తున్నప్పుడు మరలా మరలా నాకు స్ఫూర్తిస్తూనే ఉంది. నేను ప్రార్థించుచున్నప్పుడు దేవుడు నాతో మాట్లాడుటకు ప్రయత్నిస్తున్నాడని ఊహిస్తున్నాను. నేను ప్రార్థించునప్పుడు దేవుడు నాతో మాట్లాడుతున్నాడని ఊహించుకుంటాను! దేవునికి నేను ఎల్లప్పుడు నాకు అవసరమైనదానిని మాత్రమే చెప్పుటలో నిమగ్నమైయున్నాను మరియు నేను ప్రార్థించే సమయంలో ఆయన చెప్పాలని ఆశించినదానిని చెప్పుటకు ప్రయత్నించుచున్నాడు.

నేను చివరకు ఈ ఆలోచనను దేవ్‌తో చెప్పాలని నిర్ణయించుకున్నాను మరియు నేను చెప్పిన వెంటనే ఆయన తెలివితక్కువ అంటాడు కాబట్టి ఈ ఆలోచన ఇంతటితో ముగించబడుతుందనుకున్నాను. ఆ ఒక్కసారి మాత్రం నేను పూర్తిగా నా భర్తకు లోబడుటకు సిద్ధపడియున్నాను! ఆయన నాతో వద్దని చెప్తాడని ఆశించుచున్నాను కానీ ఆయన అలా చెప్పలేదు. ఆయన సునాయాసంగా "ఒకవేళ దేవుడు నిన్ను దీనిని చేయమని చెప్తున్నట్లయితే ఆయన మాటకు మనం విధేయత చూపించడం మంచిది" అని అన్నాడు.

దేవ్ మరియు నేను ఎక్కువ ధనమును కూడబెట్టలేదు మరియు దానిని చేయాలంటే మాకు కలిగినదానిలో ఎక్కువ శాతం వెచ్చించాలి లేక కలిగినదంతా వెచ్చించి దేవుడు మాతో చేయమని చెప్పినదానిని చేయాలి. నాతల్లిదండ్రులకు కేవలం ఇల్లు మాత్రమే కాక కారు మరియు ఫర్నిచర్ (సామాన్లు) కూడా అవసరమే ఎందుకనగా వారు కలిగియున్నదంతా ఏదియు అంత బాగోలేదు. వారికి అవసరమైన విధంగా మంచి జాగ్రత్తలు వారియెడల తీసుకొనవలెనని దేవుడు మాకు తెలియజేశాడు మరియు వారు ప్రపంచములో ఉత్తమమైన తల్లిదండ్రులుగా భావించి వారికి శ్రద్ధతీసుకోమని చెప్పాడు.

నా శరీరమంతయు గగ్గోలు పెడుతుంది! దీనిని చేయమని దేవుడు మాకెలా చెప్తాడు? వారు నాకేదియు చేయలేదనే విషయమును ఆయన మరచిపోయాడా? వారు నన్ను భయంకరంగా బాధించారని మరియు నాకు వారు అవసరమైనప్పుడు అండగా ఉండలేదని దేవునికి తెలియదా? నేనెలా భావిస్తున్నాననే విషయం దేవునికి తెలియదా లేక పట్టించుకోవడం లేదా?

నాలో ఎటువంటి అనుకూల ఉద్రేకములు పనిచేయడం లేదు, దేవుడేది చేయమని నాకు చెప్పాడో దానంతటినీ నేను చేసియున్నాను. నా తల్లిదండ్రులు సెయింట్ లూయిస్‌కు తిరిగివచ్చారు. మాఇంటినుండి ఎనిమిది నిమిషముల దూరంలో ఉండేవారు మరియు మేము వారి ప్రతి అవసరతను పట్టించుకున్నాము. వారు వృద్ధులవుతుండగా వారి అవసరతలు పెరుగుతూ ఉండేవి. నా తండ్రి కొంత మాటపూర్వక అభినందనలు తెలిపేవాడు కానీ అతడు ఇంకా అదే విధమైన మొరటు మరియు చికాకును కలిగియుండేవాడు.

వారిని చూచుకొనుట మొదలుపెట్టిన మూడు సంవత్సరాలైంది మరియు కృతజ్ఞతాదినము నాడు నాతల్లి నాకు ఫోన్‌చేసి నా తండ్రి వారమంతయు ఏడుస్తూనేవున్నాడు మరియు మేము అతనివద్దకు వస్తే అతడు మాతో ఏదో మాట్లాడాలనుకన్నట్లు తెలియజేసింది. నేను మరియు దేవ్ వెళ్ళాము. నేను పసివయస్సులో ఉన్నప్పుడు నా తండ్రి నాకేది చేశాడో దాని విషయములో నన్ను క్షమాపణ అడిగాడు. ఆయన చాలా రోదించాడు మరియు దేవ్‌ని కూడా క్షమించమని అడిగాడు. ఆయన ఇలా చెప్పాడు. "దాదాపు పురుషులందరూ నన్ను ద్వేషించారు కానీ దేవ్, నీవు నాకేమీ చేయలేదుగానీ కేవలం నన్ను ప్రేమించావు" అని

చెప్పాడు. మేము ఆయనను క్షమించామనే నిశ్చయతను తెలియజేశాము మరియు దేవునిని క్షమించమని అడిగి ఆయనను స్వంతరక్షకునిగా అంగీకరించమని చెప్పాము. ఆయన మాకు నిశ్చయతనిచ్చి దానిని చేశాడు మరియు మేము ప్రార్థించాము మరియు అక్కడే ఆ ప్రదేశములోనే నా తండ్రి తిరిగి జన్మించాడు. బాప్తిస్మము ఇవ్వగలరా అని మమ్ములను అడిగాడు మరియు పదిరోజుల తరువాత సెయింట్ లూయిస్‌లోని మా సంఘములో మేము ఇచ్చాము. తరువాత నాలుగు సంవత్సరములు నా తండ్రిలో నిజమైన మార్పును మేము చూడగలిగామని నేను నిజముగా చెప్పగలము. ఆయన 86 సంవత్సరముల వయస్సులో మరణించాడు మరియు ఆయన పరలోకంలో ఉన్నాడని మాకు తెలియును.

వారికి ఒక ఇంటిని కొనమని దేవుడు నాతో మాట్లాడినప్పుడు క్రమేణా దాని ఫలమును నేను చూస్తానని నేను గుర్తించలేదు. దేవుని కృపతో నా ద్వారా ఆయనపై చూపిన ప్రేమ అతని కఠినమైన హృదయమును కరిగించి వెలుగును చూచునట్లు అతనికి మార్గమును తెరచింది. దీనిని వ్రాయచుండగా నా తల్లి ఇంకనూ బ్రతికేయున్నది. ఆమె 87 సంవత్సరాల వయస్సులో ఉన్నది మరియు మేము అద్దె చెల్లించుచున్న ఇంటిలో నివసించుచున్నది. ఆమె దేవుని బిడ్డ మరియు ఆమె ఆరోగ్యము అంతగా బాగుండగకపోయినప్పటికీ ఆమె తన జీవితములో ప్రతిరోజును ఆనందముతో గడుపుతున్నది. ఆమె నా సహోదరుని మరణమును భరించాల్సి వస్తుందని చాలా విచారించాను కానీ, దేవుడామెకు ఎంతో కృపనిచ్చాడు మరియు ఆ వార్త విన్నాక ఆమె బాగుగానే ఉన్నది.

నేను పైన చెప్పిన లేఖనములు మనకు తెలియజేయుచున్నదేమనగా మన శతృవులకు అనుగ్రహమును చూపవలెను మరియు వారియెడల దయకలిగియుండవలెను...అప్పుడు మన బహుమానము గొప్పదైయుండును! నేను సంవత్సరాలుగా దేవునికి బలిని అర్పిస్తూవుండియున్నాను కానీ విధేయత చూపలేదు. నేను నా తల్లిదండ్రులకు ఖచ్చితముగా చేయవలసిన దానిని చేసియున్నాను మరియు నేను కొంచెం అయిష్టముగా చేసియున్నాను కానీ దానిని గురించి దేవుడు తన మనస్సులో అధికముగా ఆలోచనను కలిగియున్నాడు. ఆయన నా ద్వారా ఈ పనిని చేయించుటకు తన మనస్సులో అధికముగా ఆలోచనను కలిగియున్నాడు మరియు నేను ఎక్కువగా దానిని పొందుకోవలసియున్నది. నేను దేవునికి పూర్తిగా విధేయతను చూపియున్నానని తెలుసుకొనుటద్వారా నా ఆత్మలో నేను గొప్ప విడుదలను కలిగియున్నాను. దాదాపు 200 సార్లు నన్ను బలత్కరించిన నా తండ్రిని దేవునియొద్దకు నడిపించుటలో మరియు బాప్తిస్మము పొందునట్లు సహకరించిన ఆనందమును నేను పొందుకొనియున్నాను. మేము దేవునికి పూర్తిగా విధేయత చూపిన తరువాత మేము మిలియన్లమంది ప్రజలకు సహాయపడునట్లు దేవుడు మార్గమును తెరచాడని స్థిరముగా నమ్మాము. మేము మా టెలివిజన్ కార్యక్రమమును అనేక దేశ బాషల్లో తర్జుమా చేయుట

ప్రారంభించాము మరియు మేము 40 కంటే ఎక్కువ భాషల్లో ప్రపంచములోని మూడింట రెండు వంతుల ప్రజలకు ప్రసారం చేయగలుగుతున్నాము. బహిరంగ కార్యక్రమముల ద్వారా కోట్లమంది ప్రజలు యేసును తమ స్వంత రక్షకుడుగా అంగీకరించారు మరియు దేవుని వాక్యమును నేర్చుకుంటారు.

దేవుడు నిజముగా గొప్పవాడు! మనలో మనము చేయని మరియు ఎన్నడూ చేయలేమనే కార్యములను మనద్వారా చేయిస్తాడు. నా శ్రమకు కారకుడైన ఒక పురుషుని నేనెలా ప్రేమించగలను? నా శ్రమలో నాకు సహాయము అవసరమైనప్పుడు నన్ను విడిచిపెట్టిన నా తల్లిని నేనెలా ప్రేమించగలను? ఎందుకనగా మనకంటే విభిన్నమైన ప్రణాళికను దేవుడు మనయెడల కలిగియున్నాడు మరియు మనము ఎన్నడూ చేయలేమని తలంచే పనులను మనతో చేయించుటకు మరియు మనలను వేధించి తప్పుగా వ్యవహరించిన వ్యక్తులను క్షమించుటలో మనకు సహాయం చేయుటకు సమర్థుడైయున్నాడు. దేవుడు మంచివాడు మరియు మనము ఆయనను అనుమతించినయెడల మన ద్వారా ఇతరులకు దేవుని మంచితనమును ప్రవహించునట్లు ఆయన అనుమతించును.

మీరు నా గత జీవితములో జరిగిన కథను క్లుప్తంగా వినియున్నారు. మీలో అనేక మంది మీ స్వంత కథలను మీరు కలిగియున్నారని నాకు తెలియును మరియు బహుశా మీ కథ నాకంటే ఎక్కువగా ఆశ్చర్యపరచే కథయైయుండవచ్చు. మీ గత సమస్యలకు ఫలితంగా మీకు రెట్టింపు ఆశీర్వాదములనిచ్చుటకు దేవుడు ఆశించుచున్నాడు. ఆయన సమృద్ధియైన బహుమానములో మీరు నివసించాలని ఆశించుచున్నాడు. ఏదియు మిమ్ములను ఆపునట్లు అనుమతించకండి, మీకొరకు మీరు ఒక ఉపకారము చేయండి...క్షమించండి!

# రచయితను గురించి

జాయిస్ మేయర్ ప్రపంచప్రసిద్ధిగాంచిన అనుభవపూర్వక బోధకులలో ఒకరు. న్యూయార్క్ టైమ్స్ ఉత్తమముగా అమ్ముడైన పుస్తకాల రచయిత, ఆమె 90 కంటే ఎక్కువ ఉత్తేజభరితమైన పుస్తకములను వ్రాశారు. అందులో *లివింగ్ బియాండ్ యువర్ ఫీలింగ్స్, పవర్‌థాట్స్, మనస్సే ఒక యుద్ధరంగం* అనే పుస్తకాలున్నాయి మరియు రెండు నవలలు కూడా ఉన్నాయి. *ది పెన్నీ* మరియు *ఎనీ మినిట్* వంటి అనేక పుస్తకాలున్నాయి. ఆమె వేలకొలది ఆడియో బోధనలతో పాటు సంపూర్ణ వీడియో లైబ్రరీని కలిగియున్నారు. జాయిస్ యొక్క *ఆనందించండి, ప్రతిదిన జీవితం* అను రేడియో మరియు టెలివిజన్ కార్యక్రమములు ప్రపంచమంతటా ప్రసారం చేయబడుతున్నాయి మరియు ఆమె సదస్సులను నిర్వహించుటకు విస్తారంగా ప్రయాణిస్తారు. జాయిస్ మరియు ఆమె భర్త డేవ్ ఎదిగిన నలుగురు సంతానమునకు తల్లిదండ్రులు మరియు వారి గృహము మిస్సోరిలోని సెయింట్ లూయిస్ నందు ఉంది.

# ప్రభువుతో వ్యక్తిగతమైన సంబంధం కొరకైన ప్రార్థన

అన్నిటికంటే ముఖ్యంగా యేసు ప్రభువు నిన్ను రక్షించి, నిన్ను తన ఆత్మతో నింపగోరుచున్నాడు. సమాధానకర్తయగు అధిపతియైన యేసును నీ జీవితములో రక్షకునిగా ప్రభువుగా నుండుటకు నీవు ఇంతవరకు ఆహ్వానించనియెడల, ఇప్పుడైనా ఆలాగు చేయాలని నిన్ను కోరుచున్నాను. ఈ క్రింది ప్రార్థన నీవు యదార్థంగా చేసినట్లయిన నీవు క్రీస్తులో నూతన జీవితం అనుభవిస్తావు.

*ప్రియ తండ్రీ,*

*నీవు లోకమును ఎంతో ప్రేమించావు. ఆయనయందు విశ్వాసముంచు వారందరు నశింపక నిత్యజీవము పొందునట్లు నీ ప్రియకుమారుని అనుగ్రహించావు.*

*మేము కృపద్వారా విశ్వాసమును బట్టి రక్షణ పొందాము అని, అది దేవుని వరమని నీ వాక్యము సెలవిస్తుంది. రక్షణ సంపాదించుకొనుటకు మా స్వంత క్రియలు ఏవియు పనికిరావు.*

*నీ కుమారుడైన యేసు క్రీస్తు లోకరక్షకుడని, నమ్మి నా నోటితో ఒప్పుకొనుచున్నాను. ఆయన సిలువపై చనిపోయి నా పాపములన్ని సిలువపై మోసి వాటి కొర్రకైన క్రయమును చెల్లించాడు. నీవు యేసును మృతులలో నుండి లేపావని నా హృదయపూర్వకంగా నమ్ముచున్నాను.*

*నా పాపములు క్షమించుమని నేను మనవి చేయుచున్నాను. యేసు నా ప్రభువని ఒప్పుకొనుచున్నాను. నీ వాక్యం చెప్పిన రీతిగా నేను రక్షణ పొందాను. నిత్యత్వంలో నీతోనే ఉంటాను. తండ్రి నీకు స్తోత్రములు, నీకు కృతజ్ఞుడను. యేసు నామమున ఈ ప్రార్థన చేయుచున్నాను. ఆమెన్.*

యోహాను 3:16, ఎఫెసీ 2:8,9, రోమా 10:9,10, 1 కొరింథీ 15:3,4, 1 యోహాను 1:9, 4:14-16, 5:1,12,13.

# Other Books By Joyce Meyer

## Books Available In English

A Celebration of Simplicity

Approval Addiction

Battlefield of the Mind - KIDS

Battlefield of the Mind - TEENS

Battlefield of The Mind - Devotional

Be Anxious for Nothing

Be Healed in Jesus Name

Beauty for Ashes

Do it Afraid

Don't Dread

Eat and Stay Thin

Enjoy where you are on the way…

Expect a move of God Suddenly

Eat the Cookie, Buy the Shoes

Filled with the Holy Spirit

Healing the Brokenhearted

Help Me! I'm Married

Help Me, I'm Afraid

How to Succeed at Being Yourself

I Dare you

If not for the Grace of God

In Pursuit of PEACE

Knowing God Intimately

Life in the Word - Devotional

Life in the Word - Journal

Life in the Word - Quotes

Look Great Feel Great
Managing Your Emotions
Me and My Big Mouth
Never Lose Heart
Nuggets of Life
PEACE
The Penny
Power of Simple Prayer
Prepare to Prosper
Power Thoughts
Reduce Me To Love
Secrets to Exceptional Living
Seven Things That Steal Your Joy
Start Your New Life Today
Teenagers are People Too
Tell them I Love Them
The Confident Woman
The Every Day Life BIBLE
The Joy of Believing Prayer
The Secret to True Happiness
The Confident Woman
When God When
Why God Why
Woman to Woman

## Books Available In Telugu

A Leader in the Making
Battlefield of the Mind
Beauty for Ashes
Reduce Me to Love
Secrets to Exceptional Living
The Battle Belongs to the Lord
The Power of Simple Prayer
The Secret Power of Speaking God's Word
The Word, The Name, The Blood
The Love Revolution
The Confident Woman
New Day New You
Never Give Up
100 Ways to Simplify your Life

To contact the author in the United States, please write:
Joyce Meyer Ministries
P.O. Box 655,
Fenton, Missouri 63026
or call: (636) 349-0303
or log on to: www.joycemeyer.org

To contact the author in India, please write:
Joyce Meyer Ministries
Nanakramguda,
Hyderabad - 500 008
or call: 2300 6777
or log on to: www.jmmindia.org